శ్రీరస్తు.

# చన్ద్రాలోకము

## సవ్యాఖ్యానము

శ్రీ అక్కిరాజు ఉమాకాన్తముగారి

ఆంధ్రవివరణసహితము.

చెన్నపురి:

వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్ వారిచే

ప్రకటితము.

1938

*All Rights Reserved.*

# విషయానుక్రమణికా.


| విషయము. | పుట. |
|---|---|
| 1 ఉపమాలఙ్కారః. | 1 |
| (లుప్తోపమాలఙ్కారః). | 2 |
| 2 అనన్వయాలఙ్కారః. | 5 |
| 3 ఉపమేయోపమాలఙ్కారః. | 6 |
| 4 ప్రతీపాలఙ్కారః. | 7 |
| 5 రూపకాలఙ్కారః. | 10 |
| 6 పరిణామాలఙ్కారః. | 14 |
| 7 ఉల్లేఖాలఙ్కారః. | 15 |
| 8,9,10 స్మృతిభ్రాన్తిసన్దేహాలఙ్కారాః. | 16 |
| 11 అపహ్నవాలఙ్కారః. | 18 |
| (హేత్వపహ్నవాలఙ్కారః). | 19 |
| (పర్యస్తాపహ్నవాలఙ్కారః). | 20 |
| (భ్రాన్తాపహ్నవాలఙ్కారః). | 21 |
| (ఛేకాపహ్నవాలఙ్కారః). | 22 |
| (కైతవాపహ్నవాలఙ్కారః). | 23 |
| 12 ఉత్ప్రేక్షాలఙ్కారః. | 24 |
| (స్వరూపోత్ప్రేక్షాలఙ్కారః) | 24 |
| (హేతూత్ప్రేక్షాలఙ్కారః). | 26 |
| (ఫలోత్ప్రేక్షాలఙ్కారః). | 28 |
| 13 అతిశయోక్త్యలఙ్కారః. | 29 |
| (సాపహ్నవాతిశయోక్త్యలఙ్కారః). | 31 |
| (భేదకాతిశయోక్త్యలఙ్కారః). | 31 |
| (సంబన్ధాతిశయోక్త్యలఙ్కారః). | 32 |
| (అసంబన్ధాతిశయోక్త్యలఙ్కారః). | 33 |
| (అక్రమాతిశయోక్త్యలఙ్కారః). | 34 |
| (చపలాతిశయోక్త్యలఙ్కారః). | 35 |
| (అత్యన్తాతిశయోక్త్యలఙ్కారః). | 36 |
| 14 తుల్యయోగితాలఙ్కారః. | 37 |
| 15 దీపకాలఙ్కారః. | 40 |
| 16 ఆవృత్తిదీపకాలఙ్కారః. | 42 |
| 17 ప్రతివస్తూపమాలఙ్కారః. | 43 |
| 18 దృష్టాన్తాలఙ్కారః. | 44 |
| 19 నిదర్శనాలఙ్కారః. | 45 |
| 20 వ్యతిరేకాలఙ్కారః. | 49 |
| 21 సహోక్త్యలఙ్కారః. | 49 |
| 22 వినోక్త్యలఙ్కారః. | 51 |
| 23 సమాసోక్త్యలఙ్కారః. | 52 |
| 24 పరికరాలఙ్కారః. | 53 |
| 25 పరికరాఙ్కురాలఙ్కారః. | 54 |
| 26 శ్లేషాలఙ్కారః. | 54 |
| 27 అప్రస్తుతప్రశంసాలఙ్కారః. | 58 |
| 28 ప్రస్తుతాఙ్కురాలఙ్కారః. | 59 |
| 29 పర్యాయోక్తాలఙ్కారః. | 61 |
| 30 వ్యాజస్తుత్యలఙ్కారః. | 62 |
| 31 వ్యాజనిన్దాలఙ్కారః. | 64 |
| 32 ఆక్షేపాలఙ్కారః. | 65 |
| 33 విరోధాభాసాలఙ్కారః. | 69 |
| 34 విభావనాలఙ్కారః. | 69 |
| 35 విశేషోక్త్యలఙ్కారః. | 74 |
| 36 అసంభవాలఙ్కారః. | 75 |
| 37 అసఙ్గత్యలఙ్కారః. | 75 |
| 38 విషమాలఙ్కారః. | 78 |
| 39 సమాలఙ్కారః. | 80 |
| 40 చిత్రాలఙ్కారః. | 81 |
| 41 అధికాలఙ్కారః. | 84 |

| | విషయము. | పుట. |
|---|---|---|
| 42 | అల్పాలఙ్కారః. | 85 |
| 43 | అన్యోన్యాలఙ్కారః. | 86 |
| 44 | విశేషాలఙ్కారః. | 86 |
| 45 | వ్యాఘాతాలఙ్కారః. | 89 |
| 46 | కారణమాలాలఙ్కారః. | 91 |
| 47 | ఏకావళ్యలఙ్కారః. | 93 |
| 48 | మాలాదీపకాలఙ్కారః. | 95 |
| 49 | సారాలఙ్కారః. | 96 |
| 50 | యథాసంఖ్యాలఙ్కారః. | 96 |
| 51 | పర్యాయాలఙ్కారః. | 97 |
| 52 | పరివృత్త్యలఙ్కారః. | 99 |
| 53 | పరిసంఖ్యాలఙ్కారః. | 101 |
| 54 | వికల్పాలఙ్కారః. | 102 |
| 55 | సముచ్చయాలఙ్కారః. | 103 |
| 56 | కారకదీపకాలఙ్కారః. | 105 |
| 57 | సమాధ్యలఙ్కారః. | 106 |
| 58 | ప్రత్యనీకాలఙ్కారః. | 107 |
| 59 | కావ్యార్థాపత్త్యలఙ్కారః. | 108 |
| 60 | కావ్యలిఙ్గాలఙ్కారః. | 109 |
| 61 | అర్థాన్తరన్యాసాలఙ్కారః. | 110 |
| 62 | వికస్వరాలఙ్కారః. | 112 |
| 63 | ప్రౌఢోక్త్యలఙ్కారః. | 114 |
| 64 | సంభావనాలఙ్కారః. | 115 |
| 65 | మిథ్యాధ్యవసిత్యలఙ్కారః. | 115 |
| 66 | లలితాలఙ్కారః. | 116 |
| 67 | ప్రహర్షణాలఙ్కారః. | 117 |
| 68 | విషాదనాలఙ్కారః. | 120 |
| 69 | ఉల్లాసాలఙ్కారః. | 120 |
| 70 | అవజ్ఞాలఙ్కారః. | 123 |
| 71 | అనుజ్ఞాలఙ్కారః. | 124 |
| 72 | లేశాలఙ్కారః. | 125 |
| 73 | ముద్రాలఙ్కారః. | 126 |
| 74 | రత్నావళ్యలఙ్కారః. | 127 |
| 75 | తద్గుణాలఙ్కారః. | 128 |
| 76 | పూర్వరూపాలఙ్కారః. | 129 |
| 77 | అతద్గుణాలఙ్కారః. | 130 |
| 78 | అనుగుణాలఙ్కారః. | 131 |
| 79 | మీలితాలఙ్కారః. | 132 |
| 80 | సామాన్యాలఙ్కారః. | 133 |
| 81 | ఉన్మీలితాలఙ్కారః. | 134 |
| 82 | విశేషాలఙ్కారః. | 135 |
| 83 | గూఢోత్తరాలఙ్కారః. | 136 |
| | (చిత్రోత్తరాలఙ్కారః.) | 136 |
| 84 | సూక్ష్మాలఙ్కారః. | 138 |
| 85 | పిహితాలఙ్కారః. | 140 |
| 86 | వ్యాజోక్త్యలఙ్కారః. | 141 |
| 87 | గూఢోక్త్యలఙ్కారః. | 142 |
| 88 | వివృతోక్త్యలఙ్కారః. | 143 |
| 89 | యుక్త్యలఙ్కారః. | 144 |
| 90 | లోకోక్త్యలఙ్కారః. | 145 |
| 91 | ఛేకోక్త్యలఙ్కారః. | 146 |
| 92 | వక్రోక్త్యలఙ్కారః. | 147 |
| 93 | స్వభావోక్త్యలఙ్కారః. | 149 |
| 94 | భావికాలఙ్కారః, | 150 |
| 95 | ఉదాత్తాలఙ్కారః. | 151 |
| 96 | అత్యుక్త్యలఙ్కారః. | 152 |
| 97 | నిరుక్త్యలఙ్కారః. | 153 |
| 98 | ప్రతిషేధాలఙ్కారః. | 154 |
| 99 | విధ్యలఙ్కారః. | 155 |
| 100 | హేత్వలఙ్కారః. | 156 |

శ్రీ ర స్తు.

# చన్ద్రాలోకః

బుధరఞ్జనీనామక వ్యాఖ్యాసంగ్రహసహితః.

---

## మఙ్గళమ్.

పరస్పరతపస్సంపత్ఫలాయితపరస్పరౌ,
ప్రపఞ్చమాతాపితరౌ ప్రాఞ్చౌ జాయాపతీ స్తుమః.
అలఙ్కారేషు బాలానామవగాహనసిద్ధయే,
లలితః క్రియతే తేషాం లక్ష్యలక్షణసంగ్రహః.

## 1. ఉపమాలఙ్కారః.

ఉపమా యత్ర సాదృశ్యలక్ష్మీరుల్లసతి ద్వయోః,
హంసీవ కృష్ణ తే కీర్తిస్స్వర్గఙ్గామవగాహతే. 1

అమరీకబరీభారభ్రమరీముఖరీకృతమ్,
దూరీకరోతు దురితం గౌరీచరణపఙ్కజమ్.

అథార్థాలఙ్కారాణాం మధ్యే ప్రధానత్వాత్ప్రథమముపమా నిరూప్యతే, సా చ సంక్షేపతో ద్వివిధా, పూర్ణా లుప్తా చేతి. తత్రోపమానోపమేయ సాధారణధర్మోపమావాచకానాం చతుర్ణాం ప్రయోగే. పూర్ణేత్యుచ్యతే. తేషామన్యతమానుపాదానే లుప్తేతి. తత్ర తావదేకేన శ్లోకేన ఉపమా సామాన్యలక్షణోక్తిపూర్వకం తాముదాహరతి. ఉపమా యత్రేతి. అత్ర ప్రథమార్ధం లక్షణమ్ ద్వితీయార్ధముదాహరణమ్. ఏవముత్తరత్రాపి ప్రా

యశః పూర్వార్ధం లక్షణమ్. ఉత్తరార్ధం లక్ష్యమిత్యవగన్తవ్యమ్, లక్షణ వాక్యం వ్యాఖ్యాయతే యత్ర ద్వయోః ప్రసిద్ధోపమానోపమేయయోస్సా దృశ్యలక్ష్మీరుల్లసతి సహృదయహృదయాహ్లాదిత్వేన చారుతరం సాదృశ్య ముద్భూతతయా భాతి వ్యఙ్గ్యమర్యాదాం వినా స్పష్టం ప్రకాశతఇతి యత్. సా ఉపమేత్యధ్యాహారేణ యోజనా యత్తదోర్నిత్యసంబన్ధాత్. అథోదా హరణం వ్యాఖ్యాయతే హేకృష్ణ తే తవ కీర్తిః హంసీవ హంసాంగనేవ స్వర్గఙ్గాం ఆకాశగఙ్గాం అవగాహతే తస్యాం నిమజ్జతీత్యర్థః. తావత్పర్యంతం వ్యాప్నోతీతి యావత్. అత్ర కీర్తిహంస్యోస్సాదృశ్యస్య స్పష్టత్వాదుపమా లక్షణసంగతిః అత్ర హంసీ ఉపమానం, కీర్తిరుపమేయం. స్వర్గఙ్గావగాహ నం సాధారణో ధర్మః ఇవశబ్ద ఉపమావాచక ఇతి చతుర్ణామప్యుపాదానాది యం పూర్ణోపమా.

ఉపమానమునకు నుపమేయమునకు సామ్య మెచ్చట నుండునో యచ్చట నుపమాలంకారము. ఓకృష్ణుఁడా ! నీకీర్తి హంసవలె నాకాశ గంగ యందు మునుఁగుచున్నది. ఇచ్చట హంస యుపమానము కీర్తి యుపమే యము. ఈరెండింటికి సామ్య మభ్రగంగావగాహనము.

(లుప్తోపమాలఙ్కారః, తద్భేదాః.)

వర్ణ్యోపమానధర్మాణాముపమావాచకస్య చ,
ఏకద్విత్ర్యనుపాదానాద్భిన్నా లుప్తోపమాష్టధా. 2

అవతారికా. అథ లుప్తోపమాం లక్షయన్ తద్భేదాన్ సంఖ్యయా పరిచ్ఛినత్తి. వర్ణ్యేతి. వర్ణ్యోపమానధర్మాణాముపమేయోపమానసాధారణ ధర్మాణాం ఉపమావాచకస్య ఇవశబ్దస్య చేత్యేతేషాం చతుర్ణాం మధ్యే ఏకస్య, ద్వయోస్త్రయాణాం వా అనుపాదానాదప్రయోగాత్ భిన్నా సతీ లుప్తో పమాష్టధా అష్టవిధా భవతీత్యర్థః. అయమత్ర నిష్కర్షః. ఉపమేయాదీనాం చతుర్ణాం మధ్యే వాచకస్య వా ధర్మస్య వా ధర్మవాచకయోర్వా వాచ కోపమేయయోర్వా ఉపమానస్య వా వాచకోపమానయోర్వా ధర్మోపమాన

యోర్వా ధర్మోపమానవాచకానాం వా ఉపాదానాభావే యథాక్రమం వాచకలుప్తా ధర్మలుప్తా ధర్మవాచకలుప్తా వాచకోపమేయలుప్తా ఉపమానలుప్తా వాచకోపమానలుప్తా ధర్మోపమానలుప్తా ధర్మోపమానవాచకలుప్తా చేత్యష్టవిధా లుప్తోపమా భవతీతి.

తటిద్గౌరీన్దుతుల్యాస్యా కర్పూరన్తీ దృశోర్మమ,
కాన్త్యా స్మరవధూయన్తీ దృష్టా తన్వీ రహో మయా. 3

అ. తత్రాద్యాంశ్చతురో భేదాన్ శ్లోకేనోదాహరతి. తటిదితి. అస్యార్థః తటిద్గౌరీ విద్యుదివ పీతవర్ణా ఇన్దుతుల్యాస్యా చన్ద్రసదృశముఖీ మమ దృశోః కర్పూరన్తీ కర్పూరమివాచరన్తీ కర్పూరమివ మదీయనేత్రానన్దకరీత్యర్థః. కాన్త్యా స్మరవధూయన్తీ శోభయాత్మానం కామవధూమివ ఆచరన్తీ ఆత్మని స్మరవధూసౌన్దర్యం ప్రకటయన్తీత్యర్థః ఏవంవిధా తన్వీ సున్దరీ రహః విజనస్థలే మయా దృష్టా విలోకితా. అత్ర తటిద్గౌరీత్యత్ర తటిదివ గౌరీత్యర్థే వివక్షితే సమాసే సతి ఇవశబ్దలోపాత్ వాచకలుప్తా అత్ర తటిదుపమానం గౌరత్వం సాధారణో ధర్మః తన్వీ ఉపమేయమ్. ఏతేషాముపాదానమస్తి వాచకస్య తు నోపాదానమ్. అతో వాచకలుప్తా. ఇన్దుతుల్యాస్యేత్యత్ర ఇన్దురుపమానమ్ తుల్యేతివాచకశబ్దః ఆస్యముపమేయమ్. ఏతేషాముపాదానమస్తి. కాన్త్యాదిసాధారణధర్మస్య తు నోపాదానమ్ కాన్త్యా ఇన్దుతుల్యాస్యేతి ప్రయోగాభావాత్. అతః ఇన్దుతుల్యాస్యేత్యత్ర ధర్మలుప్తా కర్పూరన్తీ దృశోర్మమేత్యత్ర కర్పూరమివాచరన్తీత్యర్థే వివక్షితే క్విపి సతి కర్పూరతన్వ్యోరుపమానోపమేయయోరుపాదానమస్తి. సాధారణధర్మవాచకయోస్తు నోపాదానమ్. అతః కర్పూరన్తీత్యత్ర ధర్మవాచకలుప్తా కాన్త్యా స్మరవధూయన్తీత్యత్ర కాన్త్యా ఆత్మానం కామవధూమివాచరన్తీత్యర్థే వివక్షితే క్యచి సతి స్మరవధూకాన్త్యోరుపమానసాధారణధర్మయోరుపాదానమస్తి. ఉపమేయస్యాత్మనః వాచకస్య ఇవశబ్దస్య తు నోపాదానమ్. అతోత్ర వాచకోపమేయలుప్తా ఏవ

ముపమానలోపరహితాశ్చత్వారో భేదాః తటిద్గౌరీత్యాదినా ఉదాహృతాః.

యత్తయా మేళనం తత్ర లాభో మే యచ్చ తద్రతేః,
తదేతత్కాకతాళీయమవితర్కితసమ్భవమ్. 4

అ. ఇదానీముపమానలోపసహితాంశ్చతురో భేదానేకేనోదాహరతి:

యదితి. తత్ర విజనస్థలే తయా పూర్వోక్తయా తన్వ్యా సహ మే మమ మేళనం సంఘటనమితి యత్ తదా మే మమ తద్రతేః తన్వీసురతస్య చ లాభః ప్రాప్తిరితి యత్. అవితర్కితసమ్భవమ్. అవితర్కితః అవిచారితః సమ్భవో యస్య తత్ అయత్నసిద్ధమిత్యర్థః. తదేతత్ తన్మేళనతత్సురతలాభరూపం వస్తు కాకతాళీయమ్. కాకాగమన తాళపతన సదృశం కాకకృత తాళఫలోపభోగసదృశం చేత్యర్థః. మమ తన్వ్యా సహ సమాగమ ఇతి యత్. తత్కాకాగమన తాళఫలపతనసదృశమితి సమాసార్థః. మమ తన్వీసురతలాభ ఇతి యత్. తత్కాకకృతతాళఫలోపభోగసదృశమితి ఛప్రత్యయార్థ ఇతి నిష్కర్షః. తథాచ యథా కాకాగమనసమయే తాళఫలపతనం తథా స్వస్య క్వచిద్గమనసమయే దైవాత్తత్రైవ రహసి తన్వ్యవస్థానమితి స్వాగమనం కాకాగమనతుల్యం తన్వ్యా అవస్థానం చ తాళఫలపతనతుల్యమితి నిష్పన్నమ్. తతః స్వస్య తన్వ్యాశ్చ సమాగమః కాకాగమనతాళఫలపతన సమాగమసదృశ ఇతి ఫలితస్సమాసార్థః. తతః కాకతాళమివ కాకతాళమితీవార్థకసమాసాత్ ద్వితీయస్మిన్నివార్థే ఛప్రత్యయే సతి కాకతాళీయమితి రూపమ్. తథాచ పతనదళితం తాళఫలం యథా కాకేనోపభుక్తం తథా రహోదర్శనక్షుభితహృదయా తన్వీ స్వేనోపభుక్తేతి ఛప్రత్యయార్థః పర్యవసన్నః. తతశ్చ స్వస్య తన్వ్యా సహ సమ్భోగః కాకకృతతాళోపభోగ సదృశ ఇతి ఫలితోర్థః. అత్ర ఛప్రత్యయగతా ఉపమా తత్ర తన్వీసంభోగ ఉపమేయమ్. అవితర్కితసమ్భవత్వం సాధారణో ధర్మః. ఇవార్థకఛప్రత్యయ ఉపమావాచకః తేషాం త్రయాణాముపాదానమస్తి. తాళోపభోగస్య

Acc. 378

తు నోపాదానం అత్ర ఛప్రత్యయార్థోపమాయాముపమానలుప్తా సమాసార్థోపమాయాం తు తన్వీసమాగమరూపస్య ఉపమేయస్య అవితర్కిత సమ్భవత్వరూపసాధారణధర్మస్య చోపాదానమస్తి. కాకాగమనతాళఫలపతనసమాగమరూపోపమానస్య ఇవశబ్దస్య చ నోపాదానమ్. అతస్సమాసార్థోపమాయాముపమానవాచకలుప్తా తదేతత్కాకతాళీయమితి జానీహి హేసఖే ఇతి పాఠే ఉభయత్రాపి సాధారణధర్మో నోపాత్తః. తత్పక్షే ఛప్రత్యయార్థోప మాయాం ధర్మోపమానలుప్తా సమాసార్థోపమాయాం ధర్మోపమానవాచకలుప్తా మిళిత్వా కాకతాళీయమిత్యత్ర లుప్తోపమాశ్చతస్ర ఇతి సూక్ష్మదృష్ట్యానుసంధేయమ్. ఏవం తటిద్గౌరీత్యాది శ్లోకద్వయేనాష్టవిధా లుప్తోపమాస్సంగృహీతాః.

## 2. అనన్వయాలఙ్కారః.

ఉపమానోపమేయత్వం యదేకస్యైవ వస్తునః,
ఇన్దురిన్దురివ శ్రీమానిత్యాదౌ తదనన్వయః. 5

అథానన్వయముదాహరణపూర్వకం లక్షయతి. ఉపమానోపమేయత్వమితి. ఇన్దురిన్దురివ శ్రీమానిత్యాదినా 'గగనం గగనాకారం సాగరస్సాగరోపమః, రామరావణయోర్యుద్ధం రామరావణయోరివ' ఇత్యాదిసంగ్రహః. ఏకస్యైవ వస్తునః ఉపమానోపమేయత్వవర్ణనమితి యత్. తదుపమానోపమేయత్వవర్ణనమనన్వయః. కాన్తిమత్త్వవిషయే ఇన్దురేవ ఇన్దుతుల్యః నాన్యస్తత్తుల్యోఽస్తి ఏవం వైపుల్యవిషయే గగనమేవ గగనతుల్యం నాన్యత్. విస్తారవిషయే సాగరఏవ సాగరతుల్యః నాన్యః, ఘోరతావిషయే రామరావణయుద్ధమేవ రామరావణయుద్ధతుల్యం నాన్యదిత్యేకస్యైవ వస్తునః ఉపమానోపమేయత్వవర్ణనాల్లక్షణసంగతిః. లోకే హి ద్వయోరేవ ఉపమానోపమేయత్వయోగ్యతా ఏకస్య తూపమానోపమేయత్వం నాన్వేతీత్యనన్వయపదం సార్థకమ్. అనన్వయస్యాప్యర్థస్య వర్ణనం సదృశాన్తరవ్యవచ్ఛేదేన సర్వోత్కృష్టత్వద్యోతనార్థం అతో నానుపపత్తిః.

ఒకటేవస్తువు ఉపమానము నుపమేయము నైనయెడల ననన్వయా లంకారము. చంద్రుఁడు చంద్రునివలెఁ గాంతిమంతుఁడు. ఇచ్చట నుపమానమును చంద్రుఁడే. ఉపమేయమును చంద్రుఁడే. అనఁగాఁ దేలినయర్థమేమి? చంద్రునికిసాటి చంద్రుఁడేకాని మఱియొకవస్తువులేదు.

## 3. ఉపమేయోపమాలఙ్కారః.

పర్యాయేణ ద్వయోస్తచ్చేదుపమేయోపమా మతా,
ధర్మోఽర్థ ఇవ పూర్ణశ్రీరర్థో ధర్మ ఇవ త్వయి. 6

అ. అథోపమేయోపమాం లక్షయతి. పర్యాయేణేతి. ద్వయోర్మధ్యే అన్యతరేణాన్యతరస్య సాదృశ్యముపవర్ణ్య పునరన్తరేణాన్యతరస్య సాదృశ్య వర్ణనం పర్యాయః తేనక్రమేణ ద్వయోరుపమానోపమేయయోః తచ్చేత్ ఉపమానోపమేయత్వం యది తదా ఉపమేయోపమా మతా కవిసమ్మతా. ఉదాహరతి ధర్మ ఇతి. హేరాజన్! ధర్మః అర్థ ఇవ పూర్ణశ్రీః సమృద్ధస్సన్ ప్రవర్తతే తథార్థోఽపి ధర్మ ఇవ పూర్ణశ్రీః త్వయి వర్తతే పూర్ణతావిషయే ధర్మోఽర్థతుల్యః తథార్థో ధర్మతుల్యః ఏవముభయవ్యతిరిక్తం తృతీయం నాస్తీత్యర్థః అత్ర ప్రథమం అర్థధర్మయోరుపమానోపమేయత్వం వర్ణయిత్వా పునర్ధర్మార్థయోస్తద్వర్ణనాల్లక్షణసంగతిః.

ఉపమేయము (వర్ణింపఁదలఁచినవస్తువు), ఉపమానము. (సదృశవస్తువు), ఈరెండింటిని మార్చి, యుపమానము నుపమేయముగను నుపమేయము నుపమానముగను జెప్పిన నుపమేయోపమ యగును. అర్థము ధర్మమువలెను ధర్మమర్థమువలెను నీయందు లక్ష్మీసమన్వితముగా నున్నది. మొదట అర్థ ముపమేయము, ధర్మ ముపమానము. రెండవపర్యాయము ధర్మ ముపమేయము, అర్థ ముపమానము, ధర్మ మర్థమును బోలుచున్నది. అర్థము ధర్మమును బోలుచున్నది. అంతియకాని వీనికి సదృశమైనది మూఁడవది లేదని భావము. మన్మథుఁడు చంద్రునివలెను జంద్రుఁడు మన్మథునివలెను విరహుల బాధించుటయందు దక్షులు. ఈయుదాహరణమందుఁ బైయట్లే యలంకారము నూహించుకొనవలయును.

## 4. ప్రతీపాలఙ్కారః. (తద్భేదాః).

ప్రతీపముపమానస్యోపమేయత్వప్రకల్పనమ్,
త్వల్లోచనసమం పద్మం త్వద్వక్త్రసదృశో విధుః. 7

అ. ప్రతీపం పంచవిధం ఉపమానస్యోపమేయత్వవర్ణనం అవర్ణ్యముపమేయం ప్రకల్ప్య వర్ణ్యతిరస్కారవర్ణనం వర్ణ్యస్యోపమేయలాభేనావర్ణ్యతిరస్కారవర్ణనం వర్ణ్యేన సహావర్ణ్యస్య సామ్యానిష్పత్తివర్ణనం ఉపమేయలాభేన ఉపమానస్య ఆనర్థక్యవర్ణనంచేతి. తత్ర ప్రథమం లక్షయతి. ప్రతీపమితి. ఉపమానస్య చన్ద్రాదేరుపమేయత్వ ప్రకల్పనమితి యత్తత్ప్రతీపమిత్యర్థః లోకే వర్ణ్యస్య ముఖాదేరుపమేయత్వం అవర్ణ్యస్య చన్ద్రాదేరుపమానత్వమితి మర్యాదా. తా ముల్లఙ్ఘ్య ప్రాతిలోమ్యేన వర్ణ్యస్యైవోపమానత్వం అవర్ణ్యస్య ఉపమేయత్వమితి కల్పనాదన్వర్థా ప్రతీపసంజ్ఞా. ఉదాహరతి త్వల్లోచన సమమితి. హేసుందరి ! పద్మం త్వల్లోచనసమం భవన్నేత్రతుల్యం తథా విధుశ్చన్ద్రః త్వద్వక్త్రసదృశః భవన్ముఖతుల్యః.

అన్యోపమేయలాభేన వర్ణ్యస్యానాదరశ్చ తత్,
అలం గర్వేణ తే వక్త్ర కాన్త్యా చన్ద్రోఽపి భవాదృశః. 8

అ. ద్వితీయం లక్షయతి. అన్యేతి. అన్యచ్చ తదుపమేయం చ అన్యోపమేయం తస్య లాభేన ప్రాప్త్యా వర్ణ్యస్య ప్రకృతస్య అనాదరస్తిరస్కారః ఇతియత్ తత్ప్రతీపమిత్యర్థః కాన్త్యాదినా అహమేవోత్కృష్టో న తు మత్తుల్యోఽన్యోస్తీత్యభిమానినః ప్రకృతస్య వక్త్రాదేః అన్యదప్రకృతం చన్ద్రాదికముపమేయం పరికల్ప్య తేన ప్రకృతస్య తిరస్కారఇతి యత్. తదపి ప్రతీపమితి నిష్కర్షః. ఉదాహరతి. అలమితి. హేవక్త్ర హేముఖ తే తవ గర్వేణ అహంకారేణ అలం కాన్త్యా మత్తుల్యో నాస్తీతిగర్వం జహీహి, కుతః? కాన్త్యా శోభయా భవాదృశః త్వత్తుల్యః చన్ద్రః విద్యత ఇతి శేషః. అత్రాప్యుపమేయ భూతచన్ద్రస్య లాభేన ప్రకృతముఖతిరస్కారవర్ణనా ల్లక్షణసంగతిః.

వర్ణ్యోపమేయలాభేన తథాన్యస్యాప్యనాదరః,
కః క్రౌర్యదర్పస్తే మృత్యో త్వత్తుల్యాస్సన్తి హి స్త్రియః. 9

అ. తృతీయం లక్షయతి. వర్ణ్యేతి. వర్ణ్యంచ తదుపమేయం చ తస్య లాభేన అన్యస్య అవర్ణ్యస్యానాదరస్తిరస్కారోఽపి తథా. ప్రతీపమిత్యర్థః. అత్యుత్కృష్టగుణతయా అన్యదుపమేయమసహమానస్య అవర్ణ్యస్య వర్ణ్యముపమేయం ప్రదర్శ్య తిరస్కారోఽపి ప్రతీపభేదఏవేతి నిష్కర్షః. ఉదాహరతి. కఇతి. హేమృత్యో, తే తవ క్రౌర్యదర్పః క్రూరత్వాగతో గర్వః క్రౌర్యవిషయే మత్తుల్యో నాస్తీత్యభిమానః కః కిమర్థః? కుతః? హి యస్మాత్కారణాత్ త్వత్తుల్యాః క్రౌర్యవిషయే త్వత్సమాః స్త్రియస్సంతి త్వత్తుల్యానాం క్రూరస్త్రీణాం సంభవాదహమేవ క్రూరఇతి వృథాభిమానం మా కృథాః ఇత్యర్థః అత్ర వర్ణ్యానాం క్రూరస్త్రీణాం లాభేన అవర్ణ్యస్య మృత్యోస్తిరస్కారవర్ణనాల్లక్షణసంగతిః.

వర్ణ్యేనాన్యస్యోపమాయాం అనిష్పత్తివచశ్చ తత్,
ముధాపవాదో ముగ్ధాక్షి త్వన్ముఖాభం కిలామ్బుజమ్. 10

అ. చతుర్థం లక్షయతి. వర్ణ్యేనేతి. వర్ణ్యేన ముఖాదినా సహాన్యస్యావర్ణ్యస్య పద్మాదేః ఉపమాయాః సామ్యస్యానిష్పత్తివచః సామ్యాభావవర్ణనం చ తత్ ప్రతీపమిత్యర్థః. ఉదాహరతి. హేముగ్ధాక్షి! చారులోచనే ముధా అసత్యభూతః అపవాదః జనవాదః తత్ర శ్రూయత ఇతిశేషః కీదృశోపవాద ఇత్యత ఆహ. త్వదితి. అమ్బుజం పద్మం త్వన్ముఖాభం కిల, కిలేతివార్తాయాం, పద్మం త్వన్ముఖతుల్యమితి వార్తా శ్రూయత ఇత్యర్థః. ముధేత్యనేనానిష్పత్తిరుక్తేతి లక్షణసంగతిః.

ప్రతీపముపమానస్య కైమర్థ్యమపి మన్వతే,
దృష్టం చేద్వదనం తస్యాః కిం పద్మేన కి మిన్దునా 11

అ. పఞ్చమం లక్షయతి. ప్రతీపమితి. ఉపమానస్య పద్మాదేః కైమర్థ్యమపి ప్రతీపం మన్వతే మన్యంతే, ఉపమేయస్యైవ ఉపమావకార్యకారిత్వా

దుపమానం కిమర్థమితి వర్ణనమపి ప్రతీపమితి కవయో మన్యతే. ఉదాహరతి. దృష్టంచేదితి. తన్వ్యాః సున్దర్యాః వదనం ముఖం దృష్టం చేత్ పద్మేన కిం? కిం ప్రయోజనమ్? ఇన్దునా వాపి కిం? కిం ప్రయోజనమిత్యర్థః, తన్వ్యా ముఖ దర్శనేనైవ చన్ద్రాదిదర్శనజనితనేత్రానన్దరూపకార్యస్య సంభవాచ్చన్ద్రపద్మాదికం వ్యర్థమితి నిష్కర్షః.

(అ) ఉపమానమును ఉపమేయముగాఁ జెప్పితిమేని ప్రతీపాలంకార మగును. 'పద్మములు నీకన్నులతో సమానమైనవి' అని యుదాహరణము. వర్ణనీయము (వర్ణింపవలసినది) కన్నులు. కాని యిచ్చట పద్మములను వర్ణనీయముగాఁ జేసి కన్నుల నుపమానముగాఁ జెప్పినాఁడు కనుక ప్రతీపము, ఉపమాలంకారమును దలక్రిందుచేసినయెడలఁ బ్రతీపమగునని చెప్పవచ్చును. 'చంద్రుఁడు నీముఖసముఁడు' అను నుదాహరణమం దిట్లే యూహించికొనవలయును.

(ఇ) అవర్ణ్యమైన యుపమానము నుపమేయముగాఁ గైకొని వర్ణింపవలసిన వస్తువున కనాదరము చూపినయెడల నదికూడఁ బ్రతీపాలంకారమే యగును. ఓ మొగమా! కాంతియందు నిన్నుఁ బోలినవాఁడు చంద్రుఁడున్నాఁడు ఏల గర్వపడెదవు? అనినప్పు డిచ్చట వర్ణింపవలసినది మొగము. కాని గైకొనిన యుపమేయము చంద్రుఁడు వర్ణింపఁదలచిన మొగమునకే యనాదరము కనఁబఱుపఁబడినది.

(ఉ) వర్ణ్యమువలన మఱియొకవస్తువున కనాదరము కలిగినను బ్రతీపమే. ఓమృత్యువా! నీతో సమానములైన కాంతాజనములు కలరు. క్రౌర్యదర్పము నీకేల? అనినప్పుడు వర్ణ్యము కాంతాజనము. మఱియొక వస్తువు మృత్యువు, మృత్యువున కనాదరము చూపఁబడినది.

(ఋ) ఉపమానమైన మఱియొకవస్తువు నుపమానతకు వర్ణ్యముచే భంగము కలుగునట్లు చెప్పఁబడినను బ్రతీపమే. ఓకాంతా! పద్మము నీమొగముతో సమానమైన దఁట. ఇది నిజము కాదు. యట్టి యపవాదము. అని

నప్పుడు వర్ణ్యము మొగము. ఉపమానాన్యవస్తువు పద్మము. ముఖవర్ణనముచేఁ బద్మమున కుపమానానిష్పత్తి కలిగినది.

(ఇ) ఉపమానమువలనఁ బ్రయోజనమేమి? అనిచెప్పినను బ్రతీపమే. ఈ స్త్రీముఖమును జూచితిమేనిఁ బద్మమెందులకు ? చంద్రుఁ డెందులకు ? అనునప్పు డుపమానములైన పద్మచంద్రబింబములవలనఁ బ్రయోజనమేమి. యని చెప్పఁబడినది గనుక ప్రతీపము.

## 5. రూపకాలఙ్కారః.

విషయ్యభేదతాద్రూప్యరఞ్జనం విషయస్య యత్,
రూపకం తత్త్రిధాధిక్యన్యూనత్వానుభయోక్తిభిః. 12

అ. అథ శ్లోకేనైకేన రూపకం లక్షయన్విభజతే. విషయీతి. విషయస్యోపమేయస్య విషయ్యభేదరఞ్జనం ఉపమానాభేదరఞ్జనం తథా విషయస్య ఉపమేయస్య విషయితాద్రూప్యరఞ్జనం ఉపమానతాద్రూప్యరఞ్జనం చేతి యత్తద్రూపకం, తచ్చాధిక్యన్యూనత్వానుభయోక్తిభిః త్రిధా, విషయస్య విషయ్యపేక్షయాధిక్యవర్ణనేన న్యూనత్వవర్ణనేన తదుభయానుక్త్యా చ తద్ద్వివిధమపి రూపకం ప్రత్యేకం త్రివిధం భవతీత్యర్థః. అయమత్ర నిష్కర్షః. విషయిరూపేణ విషయస్య రఞ్జనం రూపకం తచ్చ సంక్షేపతః అభేదరూపకం తాద్రూప్య రూపకం చేతి ద్వివిధం తత్ర యత్స్వపదేనోపాత్తస్య విషయస్య విషయిరూపేణ రఞ్జనం తద్విషయ్యభేదపర్యవసన్నత్వాదభేదరూపకమిత్యుచ్యతే. యచ్చ స్వపదోపాత్తయోః విషయవిషయిణోః భేదే ప్రతీయమానే సత్యేవ విషయిరూపేణ. విషయస్య రఞ్జనం తత్ తద్ధర్మారోపమాత్రపర్యవసితత్వాత్తాద్రూప్యరూపకమిత్యుచ్యతే. తద్ద్వివిధమపి. విషయ్యపేక్షయా విషయస్యాధిక్యోక్త్యా న్యూనతోక్త్యా తదుభయానుక్త్యా చ ప్రత్యేకం త్రివిధం తథాచ అధికాభేదరూపకం న్యూనాభేదరూపకం అనుభయాభేదరూపకం చేతి అభేదరూపకం త్రివిధం. అధికతాద్రూప్యరూపకం న్యూనతాద్రూప్యరూపకం అనుభయతాద్రూప్యరూపకం చేతి

త్రివిధం. తాద్రూప్యరూపకం, ఏవం సతి రూపకం షడ్విధం భవతీతి పర్యవస్యతి.

అయం హి ధూర్జటిస్సాక్షాద్యేన దగ్ధాః పురః క్షణాత్,
అయమాస్తే వినా శమ్భుస్తార్తీయీకం విలోచనమ్. 13

తత్ర సార్ధశ్లోకేనానుభయన్యూనాధికాభేదరూపకాణి ఉద్దేశక్రమప్రాతిలోమ్యేనోదాహరతి-అయంహీతి. అయం పురోవర్తీ సాక్షాద్ధూర్జటిః శివఏవ ధూర్జటిరేవ భూలోకం రక్షితుం రాజా సన్ స్థిత ఇత్యర్థః. కుతః? హి యస్మాత్ యేన పురః శత్రుపురాణి క్షణాద్దగ్ధాః అతః పురదాహకత్వాదేవ సాక్షాద్ధూర్జటిరేవేత్యభేదరఞ్జనాత్ న్యూనాధిక్యయోరవర్ణనాచ్చ అనుభయాభేదరూపకం. అథ న్యూనాభేదకరూపకముదాహరతి. అయమితి. తార్తీయీకం తృతీయం విలోచనం నేత్రం వినా శమ్భురేవాయమాస్తే తిష్ఠతి. శమ్భురేవాయం ప్రభుస్సన్ ఉదితః కింతు అస్యామవస్థాయాం తృతీయలోచనం పరిహృతమితి పూర్వావస్థాతో రాజత్వావస్థాయాం న్యూనత్వవర్ణనాచ్చ న్యూనాభేదరూపకమ్.

శమ్భుర్విశ్వమవత్యద్య స్వీకృత్య సమదృష్టితాం,
అస్యా ముఖేన్దునా లబ్ధే నేత్రానన్దే కిమిన్దునా. 14

అథాధికాభేదరూపకముదాహరతి. శమ్భురితి. శమ్భుశ్శివ ఏవ అయం సమదృష్టితాం స్వీకృత్య సమదృష్టిస్సన్నిత్యర్థః. విశ్వం భూమణ్డలం అవతి రక్షతి కింతు పూర్వావస్థాయాం విషమదృష్టిః ఇదానీం సమదృష్టిరిత్యభేదదార్ఢ్యాత్ పూర్వావస్థాతః రాజత్వావస్థాయాం సమదృష్టిస్వీకారేణాధిక్యప్రతిపాదనాచ్చ అధికాభేదరూపకం అథ తాద్రూప్యరూపకం పూర్వవదుద్దేశక్రమప్రాతిలోమ్యేనోదాహరతి. అస్యా ఇతి. అస్యాః సున్దర్యాః ముఖమేవేన్దుః చన్ద్రః తేన నేత్రానన్దే లబ్ధే ప్రాప్తే సతి ఇన్దునా చన్ద్రేణ కిమ్? కిం ప్రయోజనమ్? ముఖస్యైవ చన్ద్రకార్యకారిత్వాచ్చన్ద్రో వ్యర్థఏవేత్యర్థః.

అత్ర ముఖచన్ద్రయోర్భేదే ప్రతీయమానే సత్యేవ ముఖేన్దునేతి చన్ద్రరూపేణ ముఖస్య రఞ్జనాదుభయోస్తాదాత్మ్యాచ్చ అనుభయతాద్రూప్యరూపకమ్.

సాధ్వీయమపరా లక్ష్మీరసుధాసాగరోదితా,
అయం కళఙ్కినశ్చన్ద్రాన్ముఖచన్ద్రోఽతిరిచ్యతే. 15

న్యూనతాద్రూప్యరూపకముదాహరతి. సాధ్వీతి. ఇయం పురోవర్తినీ సాధ్వీ పతివ్రతా అపరా ద్వితీయా అసుధాసాగరోదితా సుధాబ్ధేరనుత్పన్నా లక్ష్మీః, అపరా లక్ష్మీరితి భేదే ప్రతీయమానే సత్యేవ సాధ్వ్యాం లక్ష్మీరూపత్వరఞ్జనాత్ అసుధాసాగరోదితేతి న్యూనత్వప్రతిపాదనాచ్చ న్యూనతాద్రూప్యరూపకం. అధికతాద్రూప్యరూపకముదాహరతి అయమితి. అయం పురోవర్తీ ముఖచన్ద్రః ముఖేన్దుః కళఙ్కినః కళఙ్కసహితాచ్చన్ద్రాదతిరిచ్యతే అతిశేతే అతిశయితో భవతీత్యర్థః. అత్ర ప్రసిద్ధచన్ద్రస్తు కళఙ్కీ ముఖచన్ద్రస్తు నిష్కళఙ్క ఇతి విషయ్యపేక్షయా వర్ణ్యస్యాధిక్యవర్ణనాదధికతాద్రూప్యరూపకమ్.

విషయమునకు విషయియొక్క యభేదముచేతను తాద్రూప్యముచేతను రంజనము-రూపకాలంకారము. విషయియనఁగా నుపమానము. అనఁగాఁ బద్మము, చంద్రుఁడు మొదలగునవి విషయ మనఁగా నుపమేయము. ముఖము మొదలగునవి. రంజన మనఁగా రంగువేయుట. రంగువేయుట కిక్కడ నేమి ప్రసక్తి కలదని శంకరావచ్చును. ఎఱ్ఱరంగు దేనికి వేయఁబడునో అది యెఱ్ఱనగును. ఎఱ్ఱరంగుయొక్క తాద్రూప్యముచేత వస్త్రమునకు రంజనమైనది. అట్లే ఉపమానము (విషయి) యొక్క తాద్రూప్యముచేత నుపమేయమునకు (విషయము) నుపమానముయొక్క రంగు (అనఁగా నుపమానత్వము)గలిగెనేని రూపకము. రంగుకలుగుటయే రంజనము. కనుక రంజనశబ్ద మిచ్చట గౌణముగాఁ బ్రయోగింపఁబడినది. క్షణములోఁ బురములు భస్మీభూతముచేసిన సాక్షాద్భూతేశుఁ డితఁడే కదా! అని యుదాహరణము. ఇచ్చట వర్ణ్యము (విషయము) రాజు ఉపమానము (విషయి) శివుఁడు. శివునకు రాజునకు నభేదము చెప్పఁబడినది. అనఁగా

రాజునకు శివత్వము చెప్పఁబడినది. కనుక రూపకాలంకారము. ఈరూప కాలంకార మభేదరూపకాలంకారము, తాద్రూప్యరూపకాలంకారమునని రెండు విధములు. పైనుదాహరించిన వాక్య మభేదరూపకమున కుదాహరణము. ఈ స్త్రీయొక్క ముఖచంద్రునిచేత లభించిన నేత్రానంద ముండఁగాఁ జంద్రునితో నేమిపని?అనినప్పుడు ముఖమునకుఁ జంద్రునియొక్క తాద్రూప్యముచెప్పఁబడినది. కనుక తాద్రూప్యరూపకాలంకారము. అభేదరూపకము మూఁడువిధములు. అధికాభేదము, న్యూనాభేదము, అనుభయాభేదము నని, క్షణములోఁ బురములు భస్మీభూతముచేసిన భూతేశుఁ డితఁడేకదా యనినప్పుడు రాజునకు శివునకు నభేదము వచింపఁబడినది.ఇందులో రాజునకు శివునికంటె న్యూనతగాని యాధిక్యముగాని చెప్పఁబడలేదు. కావున నిది యనుభయాభేదరూపకము. "ఈతఁడు మూఁడవకన్నులేని శంభువు" అన్నచో రాజునకు శివునకు నభేదము చెప్పుచు మూఁడవకన్ను లేకుండుట యను నొక న్యూనత రాజునకు సూచింపఁబడినది కావున న్యూనాభేదరూపకము. ఈన్యూనత్వముకూడ నభేదమును దృఢపఱచుచున్నది. కావున జమత్కారముగా నున్నది. "ఈతఁడు సమదృష్టి స్వీకరించి విశ్వమేలుచున్నాఁడు" అనునప్పుడు రాజునకు శివునకు నభేదమాపాదింపఁబడినను శివునికి లేని సమదృష్టి శివుఁడు త్రినేత్రుఁడు కావున విషమదృష్టి కలవాఁడు) రాజున కధికముగాఁ జెప్పఁబడి నందున నధికాభేదరూపకము. తాద్రూప్యరూపకాలంకారముకూడ నధిక న్యూనానుభయ భేదములచే మూఁడు విధములుగా నున్నది. తాద్రూప్యరూపకమునకుఁ బైనుదాహరింపఁబడిన వాక్యములో ముఖమునకుఁ జంద్రునికంటె న్యూనతగాని యాధిక్యముగాని చెప్పఁబడలేదు. కావున ననుభయతాద్రూప్యము. "ఈమె పాలసముద్రమునందుఁ బుట్టని యపరలక్ష్మి" అనుచో క్షీరసముద్రమునఁ బుట్టకుండుట యను నొకన్యూనత యామెకుఁ జూపఁబడినది కావున న్యూనతాద్రూప్యరూపకము. "ఈముఖచంద్రుఁడు కళంకసహితుఁడైన చంద్రుని మీఱెడును" అనినప్పుడు చంద్రునకులేని కళంకరాహిత్యము

ముఖమున శోకయాధిక్యముగఁ జెప్పఁబడినది కావున నధికతాద్రూప్యరూప కాలంకారము. ఇవ్విధమున రూపకాలంకార మాఱువిధములుగ నిర్వచింపఁ బడియెను.

## 6. పరిణామాలఙ్కారః.

పరిణామః క్రియార్థశ్చేద్విషయీ విషయాత్మనా,
ప్రసన్నేన దృగబ్జేన వీక్షతే మదిరేక్షణా. 16

అథ పరిణామం లక్షయతి. పరిణామ ఇతి. విషయీ ఉపమానం విషయాత్మనా ఉపమేయాత్మనా ఉపమేయైక్యేనేతి యావత్, క్రియార్థశ్చేత్ ప్రకృతకార్యార్థస్స్యాద్యది పరిణామాలంకార ఇత్యర్థః. యత్ర విషయీ ప్రకృతకార్యోపయోగిత్వేన నిబద్ధస్సన్ స్వరూపేణ తత్కార్యకరణసామర్థ్యాభావాత్ తదర్థముపమేయాత్మతామపేక్షతే తత్ర పరిణామాలఙ్కార ఇతి నిష్కర్షః ఉదాహరతి ప్రసన్నేనేతి. మదిరే మత్తే ఈక్షణే యస్యాస్సా అఙ్గనా ప్రసన్నేన నిర్మలేన దృక్ లోచనమేవ అబ్జం తేన వీక్షతే స్వకాన్తం పశ్యతీత్యర్థః. అత్ర ప్రధానస్య ఉత్తరపదార్థస్య అబ్జస్య వీక్షణకార్యాన్వయః ప్రాప్తః సచ పద్మస్య స్వరూపేణ న సంభవతి అచేతనస్య వీక్షణకరణత్వాసంభవాత్, అతః స్వస్య వీక్షణోపయోగసిద్ధయే పూర్వపదార్థలోచనాత్మనా పరిణామాపేక్షణాల్లక్షణసఙ్గతిః. అత్ర విషయిణో విషయాత్మనా పరిణామ ఇత్యన్వర్థసంజ్ఞా.

విషయి (ఉపమానము), విషయు (ఉపమేయ) తాదాత్మ్యమునుబొంది క్రియతోఁగూడి యుండినట్లైనఁ బరిణామాలంకారము. విషయతాదాత్మ్యమనఁగా విషయతాపరిణామము. "విశాలనేత్రములుగలస్త్రీ ప్రసన్నమైన యీక్షణాంబుజముతోఁ జూచెడిని" అనువాక్యమునఁ జూచునది యంబుజము కాని నేత్రముకాదు. అయినను, అంబుజము స్వయముగాఁ జూడలేదు. కావున నంబుజము నేత్రముగాఁ బరిణమించెనని చెప్పవలయును.

అంబుజము విషయి. నేత్రము విషయము. విషయి విషయతాపరిణామము నొంది క్రియా విశిష్టమై యున్నది కావునఁ బరిణామాలంకారము.

## 7. ఉల్లేఖాలఙ్కారః.

బహుభిర్బహుధోల్లేఖాదేకస్యోల్లేఖ ఇష్యతే,
స్త్రీభిః కామోర్థిభిస్స్వర్ద్రుః కాలశ్శత్రుభిరైక్షి సః. 17

అథోల్లేఖః. సచ ద్వివిధః ఏకస్యానేకైరనేకధోల్లేఖనరూపః ఏకస్యైకేనైవానేకధోల్లేఖనరూపశ్చేతి, తత్రాద్యం లక్షయతి. బహుభిరితి. ఏకస్య వస్తునః సౌన్దర్యాదార్యాద్యనేకధర్మవిశిష్టస్య బహుభిరనేకైః గ్రహీతృపురుషైః బహుధా కామకల్పతరుత్వాదిబహుప్రకారైః ఉల్లేఖాదుద్ఘాటనాదుల్లేఖః ఉల్లేఖాఖ్యోలఙ్కారః ఇష్యతే కవిభిరఙ్గీక్రియతే. ఉదాహరతి. స్త్రీభిరితి. సః సౌన్దర్యవితరణపరాక్రమశాలీ రాజా స్త్రీభిః కాముకీభిః కామో మదనః ఐక్షి మదనత్వేన దృష్ట ఇత్యర్థః. తత్సౌన్దర్యమోహితాభిస్తాభిస్సురతాభిలాషాదయం కామ ఏవేతి తర్కిత ఇతి నిష్కర్షః. తథార్థిభిః స్వర్ద్రుః కల్పతరురైక్షి కల్పతరుత్వేన దృష్టః తథా వితరణజనితతృష్ణాపరవశైరర్థిభిః అయం కల్పవృక్ష ఏవేతి తర్కిత ఇత్యర్థః. తథా శత్రుభిః కాలః ఐక్షి యమత్వేన నిశ్చిత ఇత్యర్థః. తదీయతీవ్రప్రతాపజనితభయపరవశైః శత్రుభిరయమన్తక ఏవేతి తర్కిత ఇతి నిష్కర్షః. అత్ర ఏకఏవ సౌన్దర్యాదార్యప్రతాపవిశిష్టో రాజా స్త్రీప్రభృతిభిస్సురతాభిలాషాదిహేతునా కామత్వాదిబహుప్రకారైరుల్లిఖిత ఇతి లక్షణసంగతిః.

ఏకేన బహుధోల్లేఖేప్యసౌ విషయభేదతః,
గురుర్వచస్యర్జునోయం కీర్తౌ భీష్మశ్శరాసనే. 18

అథ ద్వితీయం లక్షయతి. ఏకేనేతి. అత్ర ఏకస్యేత్యనుషజ్యతే, ఏకేనైవ గ్రహీత్రా ఏకస్య వాగ్మిత్వకీర్తిమత్త్వధన్విత్వాదియుక్తస్య రాజ్ఞః విషయభేదతః వాక్కీర్త్యాదివిషయభేదాత్ బహుధా గురుత్వాదిబహుప్రకారైరుల్లేఖే ఉద్ఘాటనేసతి అసావుల్లేఖాలఙ్కారః. ఉదాహరతి. గురురితి

అత్ర ఏకఏవ గ్రహీతృపురుషః వాగ్మిత్వయశస్విత్వధన్విత్వయుక్తం ప్రభుం దృష్ట్వైవముల్లిఖతి, కిమితి? అయం రాజా వచసి వాక్యే విషయే గురుః మహాన్ బృహస్పతిశ్చ, తథా కీర్తౌ విషయే అర్జునః శుభ్రః పార్థశ్చ, తథా శరాసనే ధనుషి విషయే భీష్మః భయఙ్కరః గాఙ్గేయశ్చ, అత్ర ఏకేనైవ గ్రహీత్రా ఏకఏవ రాజా వాగాదివిషయభేదాత్ బహుధా గురుత్వార్జునత్వ భీష్మత్వప్రకారైరుల్లిఖిత ఇతి లక్షణసంగతిః.

ఒకవస్తువునే యనేకు లనేకవిధములఁ జెప్పిన నది యుల్లేఖాలంకారము. ఆతనిని స్త్రీలు మన్మథునిఁగను, యాచకులు కల్పతరువుగను, శత్రువులు యమునిఁగను జూతురు; అని యుదాహరణము. అనేకవిధముల గ్రహించు ననేకులు లేకపోయినప్పటికి నొకఁడే వస్తువును వివిధముగ నుల్లేఖించినను నుల్లేఖాలంకారమే యగును. అతఁడు వాక్కులందు బృహస్పతి, కీర్తియందర్జునుఁడు, చాపమున భీష్ముఁడు: అను వాక్యమున నొకనిచేతనే యనేకవిషయము లుల్లేఖింపఁబడినవి గనుక నుల్లేఖము. మొదటి యుదాహరణములో స్త్రీలని, యాచకులని, శత్రువులని గ్రహీత లనేకులున్నారు. రెండవవాక్యములో గ్రహీతయొక్కఁడే. (అనుకొనువాఁడు)

## 8, 9, 10. స్మృతిభ్రాన్తిసన్దేహాలఙ్కారాః

స్యాత్ స్మృతిభ్రాన్తిసన్దేహైస్తదఙ్కాలఙ్కృతిత్రయమ్.
పఙ్కజం పశ్యతః కాన్తా ముఖం మే గాహతే మనః. 19

అథ స్మృతిమద్భ్రాన్తిమత్సన్దేహాలఙ్కారాన్ లక్షయతి. స్యాదితి. స్మృతిభ్రాన్తిసన్దేహైర్హేతుభిః స్మరణభ్రమసన్దేహవర్ణనాద్ధేతోరిత్యర్థః. తదఙ్కాలఙ్కృతిత్రయం స్మృతిభ్రాన్తిసన్దేహపదాఙ్కితమలఙ్కృతిత్రయం స్యాత్, క్రమేణ స్మృతిమాన్భ్రాన్తిమాన్ సన్దేహ ఇతి స్మృత్యాదిపదఘటితనామకమలఙ్కారత్రయం భవతీత్యర్థః. యత్ర కవిసమ్మతసాదృశ్యాద్విషయవిషయిణోరన్యతరదర్శనేనాన్యతరస్మృతిర్నిబధ్యతే తత్ర స్మృతిమదలఙ్కారః. యత్ర విషయే ముఖాదౌ పద్మాదిభ్రమో నిబధ్యతే, తత్ర భ్రాన్తిమదల

ఙ్కారః. యత్ర విషయవిషయిణోస్సాధారణధర్మదర్శనాద్విశేషాదర్శనాచ్చ సన్దేహో నిబధ్యతే తత్ర సన్దేహాలఙ్కార ఇతి నిష్కర్షః. తత్ర ప్రథమముదాహరతి. పఙ్కజమితి. పఙ్కజం పశ్యతః మే మనః కాన్తాముఖం ప్రియావదనం గాహతే స్మరతీత్యర్థః. పద్మముఖయోరత్యన్తసాదృశ్యాత్ పద్మసన్దర్శనే సతి తత్సదృశం ప్రియాముఖం మయా స్మర్యత ఇత్యర్థః. అత్ర ముఖసదృశపద్మదర్శనేన తత్సదృశస్య ముఖస్య స్మృతివర్ణనాల్లక్షణసఙ్గతిః.

అయం ప్రమత్తమధుపస్త్వన్ముఖం వేత్తి పఙ్కజం,
పఙ్కజం వా సుధాంశుర్వేత్యస్మాకం తు న నిర్ణయః. 20

అ. ద్వితీయముదాహరతి:—అయమితి. హేకాన్తే అయం పురోవర్తీ ప్రమత్తః మధుపః మధుపానపరవశో భ్రమరః త్వన్ముఖం పఙ్కజం వేత్తి, అత్ర ముఖే పఙ్కజత్వప్రతిపత్తివర్ణనాద్భ్రాన్తిమదలఙ్కారః. తృతీయముదాహరతి—పఙ్కజమితి. పఙ్కజం వా-ఉత సుధాంశుశ్చన్ద్రో వా ఇత్యేవం ప్రకారేణాస్మాకం తు ననిర్ణయః అనిశ్చయః పఙ్కజం వా సుధాంశుర్వేత్యాకారకస్సంశయో భవతీత్యర్థః. అత్ర ముఖే పఙ్కజత్వసుధాంశుత్వకోటికసన్దేహనిబన్ధనాత్సన్దేహాలఙ్కారః.

ఒకదానినిఁజూచి మఱియొకవస్తువును స్మరించినచో స్మృతిమదలంకార మగును.

ఉ. పద్మమునుజూచుచున్న నాయొక్క మనస్సు కాంతాముఖమున కధీనమగుచున్నది (స్మరించుచున్నది.).

ఒకవస్తువును భ్రాంతిచేత వేఱొకవస్తువుగాఁ దలంచిన భ్రాంతిమదలంకార మగును.

ఉ. ఈమదించిన తుమ్మెద నీమొగమును గమలమనుకొనుచున్నది. ఇచ్చటఁ దుమ్మెదకు ముఖమునందుఁ బద్మభ్రాంతి.

ఒకవస్తువును జూచి యదియా యిదియా యని సందేహించినయెడల సందేహాలంకారమగును.

ఉ. ఆపెమొగము కమలమో, చందమామయో మాకును నిర్ణయము లేదు.

ఇచ్చట ముఖము పద్మమా ? చంద్రుఁడా ? యని సందేహము.

## 11. అపహ్నవాలఙ్కారః (తద్భేదాః).

శుద్ధాపహ్నుతిరన్యస్యారోపార్థో ధర్మనిహ్నవః,
నాయం సుధాంశుః కిం తర్హి వ్యోమగఙ్గాసరోరుహమ్. 21

అథాపహ్నుతిః, సా చ షడ్విధా శుద్ధాపహ్నుతిః, హేత్వపహ్నుతిః, పర్యస్తాపహ్నుతిః, భ్రాన్తాపహ్నుతిః, ఛేకాపహ్నుతిః, కైతవాపహ్నుతిశ్చేతి.

తత్ర శుద్ధాపహ్నుతిం లక్షయతి:—శుద్ధాపహ్నుతిరితి. అన్యస్యా ప్రకృతధర్మస్య ఆరోపార్థః ఆరోపఫలకో యో ధర్మనిహ్నవః ప్రకృతధర్మాపహ్నవః సా శుద్ధాపహ్నుతిః. యత్ర వర్ణనీయే చన్ద్రాదౌ అవర్ణ్యపద్మత్వాద్యారోపార్థః తదీయచన్ద్రత్వాద్యపహ్నవః క్రియతే తత్ర శుద్ధాపహ్నుతిరిత్యర్థః. ఉదాహరతి. నేతి. అయ మాకాశే దీప్యమానః సుధాంశు ర్న భవతి, కిం తర్హి ? కిం తు వ్యోమగఙ్గా సరోరుహం ఆకాశగఙ్గా పద్మం, వర్ణనీయే చన్ద్రే తత్సదృశనియన్నదీపుణ్డరీకగతస్య పుణ్డరీకత్వస్యారోపాయ తదీయ చన్ద్రత్వాపహ్నవః క్రియతే అత ఇయం శుద్ధాపహ్నుతిః.

ఇతరధర్మమును వర్ణనీయవస్తువునందు నిలుపుటకై యావస్తువుయొక్క స్వధర్మము దానియందు లేదని చెప్పినచో శుద్ధాపహ్నుత్యలంకారము.

ఉ. ఇతఁడు చంద్రుఁడుగాఁడు. అయిన, ఏమది ? ఆకాశగంగలోని పద్మము.

చంద్రుఁడు వర్ణనీయవస్తువు. ఇతనియం దితరధర్మమైనయభ్రగంగా సరోరుహత్వము నిల్పుటకై స్వధర్మమైన చంద్రత్వము లేదని చెప్పఁబడినది కావున శుద్ధాపహ్నుతి.

## (హేత్వపహ్నవాలఙ్కారః.)

సఏవ యుక్తిపూర్వశ్చేదుచ్యతే హేత్వపహ్నుతిః,
నేన్దుస్తీవ్రో న నిశ్యర్క స్సిన్ధోరౌర్వోఽయముత్థితః. 22

అ. హేత్వపహ్నుతిం లక్షయతి:—

సఇతి. సఏవ అన్యస్యారోపార్థః ప్రకృతధర్మనిహ్నవః యుక్తిపూర్వశ్చేత్ సహేతుకో యది తర్హి హేత్వపహ్నుతిరిత్యుచ్యతే. యత్ర ప్రకృతధర్మం యుక్తిపూర్వకమపహ్నుత్యాన్యధర్మః తత్ర ఆరోప్యతే తత్ర హేత్వపహ్నుతిరితి నిష్కర్షః. ఉదాహరతి. నేతి. విరహతప్తాయాః కస్యాశ్చిత్ స్త్రియాః చన్ద్రం ప్రత్యుపాలమ్భవచనమిదం, తీవ్రః తీక్ష్ణః అయం పరిదృశ్యమానః ఇన్దుర్న భవతి, తీవ్ర ఇతి హేతుగర్భవిశేషణం, తీక్ష్ణత్వాదిన్దుర్న భవతీత్యర్థః, తర్హి సూర్యోఽస్త్విత్యత ఆహ. నేతి. నిశి రాత్రౌ, స్థిత ఇతి శేషః. అయం పరిదృశ్యమానః నైశత్వాత్సూర్యో న భవతీత్యర్థః, తర్హి చన్ద్రసూర్యవ్యతిరిక్త స్సముద్రాదుత్థితోఽయం కో వా భవేదిత్యాశఙ్క్య నిశ్చినోతి. సిన్ధోరితి. అయం పరిదృశ్యమానః తీవ్రపదార్థః సిన్ధోస్సముద్రాదుత్థితః ఔర్వః బడబానలఏవ సముద్రాదుత్థితత్వాన్నైశత్వాత్తీవ్రత్వాచ్చ బడబాగ్నిరేవాయం భవితుమర్హతి న తు చన్ద్రసూర్యావిత్యర్థః. అత్ర తీవ్రత్వ నైశత్వయుక్తిపూర్వకం చన్ద్రత్వాద్యపహ్నవః బడబానలత్వారోపార్థ ఇతి భవతి హేత్వపహ్నుతిః.

పైని వివరింపఁబడిన శుద్ధాపహ్నుతియే యుక్తిపూర్వముగా నుండెనేని హేత్వపహ్నుత్యలంకార మందురు.

ఉ. విరహతాపాకులమైన వనిత యిట్లనుకొనుచున్నది. ఈప్రకాశించునది యేమిటి? చంద్రుఁ డనుకొందమా దారుణముగా నున్నాఁడు.

కావునఁ జంద్రుఁడుకాఁడు. దారుణముగానున్నాఁడు కనుక సూర్యుఁడను కొందమా రాత్రికాలమున సూర్యుఁ డెచ్చటనుండి వచ్చును? కనుక నిది సముద్రమునుండి పైకి వచ్చిన బడబానలము.

ఇందుఁ జంద్రునియందుఁ దద్ధర్మముల నపహ్నవించి బడబానలత్వమా రోపించుటకుఁ గొన్నికారణములు వివరింపఁబడినవి కావున హేత్వపహ్నుతి యైనది.

## (పర్యస్తాపహ్నవాలఙ్కారః)

అన్యత్ర తస్యారోపార్థః పర్యస్తాపహ్నుతిస్తు సః;
నాయం సుధాంశుః కిం తర్హి సుధాంశుః ప్రేయసీముఖమ్.

అ. అథ పర్యస్తాపహ్నుతిం లక్షయతి.—

అన్యత్రేతి. సః క్వచిద్ధర్మాపహ్నవః అన్యత్ర వర్ణనీయే కాన్తాముఖాదౌ తస్యాపహ్నుతిధర్మస్యారోపార్థశ్చేత్పర్యస్తాపహ్నుతిరిత్యర్థః. యద్వా, యః అవర్ణ్యగత చన్ద్రత్వాద్యపహ్నవః అన్యత్ర వర్ణనీయే ముఖాదౌ తస్యాపహ్నుత చన్ద్రత్వాదేరారోపార్థః ఆరోపఫలకో భవతి, సతు పర్యస్తాపహ్నవ ఇతియోజనా, యత్తదోర్నిత్యసంబన్ధాత్. ఉదాహరతి. నేతి అయం పరిదృశ్యమానః సుధాంశుః చన్ద్రో నభవతి, కిం తర్హి? కింతు ప్రేయసీముఖం కాన్తావదనమేవ, సుధాంశుః, తన్ముఖదర్శనం వినా పరిదృశ్యమానేన్దోః ప్రత్యుత సన్తాపకరత్వాత్ప్రేయసీవదనదర్శనస్య తు నేత్రానన్దకరత్వాదిదమేవ సుధాంశురితి భావః. అత్ర సుధాంశౌ సుధాంశుత్వాపహ్నవస్య స్త్రీముఖే తద్ధర్మారోపార్థత్వాత్పర్యస్తాపహ్నుతిః

వర్ణనీయ వస్తువునం దారోపించుటకై యొకవస్తువుయొక్క ధర్మము నపహ్నవించినఁ (లేదని చెప్పిన) బర్యస్తాపహ్నుత్యలంకార మని చెప్పుదురు.

ఉ. ప్రేయసి ముఖము చంద్రుఁడు గాని యీతఁడు చంద్రుఁడు కాఁడు.

ఇందు వర్ణనీయవస్తువు ముఖము. ముఖమునందుఁ జంద్రత్వమునారోపించుటకై చంద్రునియందుఁ జంద్రత్వములేదని చెప్పఁబడినది.

## (భ్రాన్తాపహ్నవాలఙ్కారః.)

భ్రాన్తాపహ్నుతిరన్యస్య శఙ్కాయాం భ్రాన్తివారణే,
తాపం కరోతి సోత్కమ్పం జ్వరః కిం న సఖి స్మరః. 24

భ్రాన్తాపహ్నుతిరితి. అన్యస్య ఇతరజనస్య శఙ్కాయాం తత్త్వాజ్ఞానేన అయథార్థవస్తునః భ్రాన్తౌ సత్యాం భ్రాన్తివారణే సతి తత్త్వస్వరూపకథనేన భ్రాన్తివారణే కృతే సతి భ్రాన్తాపహ్నుతిః. కేనచిద్వక్త్రా కిఞ్చిత్ప్రకృతముద్దిశ్య వృత్తాన్తే కథితే సతి తస్య ప్రకృతసాధారణ్యాదితరజనస్య శ్రోతుస్తత్త్వాజ్ఞానాదనుద్దేశ్యవిషయకశఙ్కాయాం సత్యాం వక్త్రా తత్త్వకథనేన తద్భ్రాన్తివారణే కృతే సతి భ్రాన్తాపహ్నవాఖ్యోఽలఙ్కారః. ఉదాహరతి తాపమితి. కాచిన్నాయికా స్మరం మనసి నిధాయ స్వసఖీం ప్రతి తద్వృత్తాన్తమాహ. హేసఖి ! సోత్కమ్పం సగాత్రకమ్పం యథాతథా తాపం శరీరసన్తాపం కరోత్యుత్పాదయతి, తతస్సఖీ నాయికా తాత్పర్య మజానానా పృచ్ఛతి. హేముగ్ధే ! జ్వరః కిం భవత్సన్తాపకరః కిం జ్వరో భవేత్ కథయేతి ప్రశ్నః. అథ నాయికా ఆర్జవేనైవోత్తరమాహ. నేతి జ్వరో నభవతీత్యర్థః. కిన్తు హేసఖి స్మరః, తాపం కరోతీత్యనుషఙ్గః. మత్సన్తాపకారీ మన్మథ ఏవ నతు జ్వర ఇత్యర్థః. అత్ర స్మరపదమనుపాదాయ నాయికయా సామాన్యేన తాపం కరోతీత్యుక్తే తాపస్య జ్వరసాధారణ్యాదకుటిలయా సఖ్యా జ్వరః కిమితి శఙ్కితే సతి న సఖిస్మర ఇతి నాయికయా సఖీభ్రాన్తిర్నివారితా అతో భ్రాన్తాపహ్నుతిరియమ్.

పరుఁడు శంకించినప్పుడు నిజముచెప్పి భ్రాంతినిఁ బోఁగొట్టుదుమేని భ్రాంత్యపహ్నుతాలంకార మగును.

ఉ. మిత్త్రుఁడా ! సోత్కంపముగ నాకుఁ దాపము కలుగుచున్నది.

మిత్త్రు—దేనివలన ? జ్వరమువలననా ?

వక్త—కాదు. మన్మథునిచేత.

ఇందు జ్వరమువలననా యని మిత్త్రుఁ డడుగగాఁ, గాదు. మన్మథుని వలన నని నిజముచెప్పి భ్రాంతి వారించినాఁడు.

(ఛేకాపహ్నవాలఙ్కారః.)

ఛేకాపహ్నుతి రన్యస్య శఙ్కాత స్తథ్యనిహ్నవే,
ప్రజల్ప న్మత్పదే లగ్నః కాన్తః కిం నహి నూపురః. 25

అ. అథ ఛేకాపహ్నుతిం లక్షయతి.—

ఛేకాపహ్నుతి రితి. అన్యస్య శ్రోతృజనస్య శఙ్కాతః వక్త్రభిప్రేతార్థవిషయాత్ప్రకాశాత్ శ్రోత్రా వక్త్రభిప్రేతార్థే పృష్టే సతీత్యర్థః, తథ్యనిహ్నవే అయథార్థకథనపూర్వకం వక్త్రా స్వాభిప్రేతార్థనిహ్నవే కృతే సతి ఛేకాపహ్నుతిః. కేనచిత్కస్మైచిదాప్తజనాయ స్వరహస్యే నివేద్యమానే సతి దైవాదాగతేన కేనచిత్పరిచితేన యథార్థే పృష్టే సతి స్వరహస్య ప్రకాశభీతేన విదగ్ధేన వక్త్రా అతథ్యం నివేద్య తథ్యనిగూహనే కృతే సతి ఛేకాపహ్నుతిరలఙ్కారఇతి నిష్కర్షః. ఉదాహరతి ప్రజల్పన్నితి. నాయికా స్వకాన్తం మనసి కృత్వా ఆప్తసఖీముద్దిశ్యాహ, హేసఖి ప్రజల్పన్ శబ్దాయమానస్సన్ మత్పదే మదీయపాదే లగ్నః సంగతః, ఇతి, అథ దైవాదాగతా కాచి దనాప్తా తథ్యమేవ పృచ్ఛతి కాన్తః కిమితి. హే సున్దరి. ప్రజల్పన్నిత్యాదినా త్వదుక్తః కాన్తః కిం త్వత్ప్రియః కిం భవేదితి ప్రశ్నః, అథ కాన్తా స్వరహస్య ప్రకాశభీరుస్సతీ తథ్యం నిగూహ్యాసత్యమావేదయతి.

నహీతి. జల్పన్నిత్యాదినా మయోక్తః కాన్తో నభవతి కింతు నూపురః నూపురాభిప్రాయేణ మయోక్తం నతు వల్లభాభిప్రాయేణేతి. అత్ర స్వప్రియమేవోద్దిశ్య వదన్త్యా నాయికయా తమేవ పృచ్ఛన్తీమనాప్తాం ప్రతి అతథ్య నూపురం నివేద్య తథ్యకాన్తనిహ్నవాత్ ఛేకాపహ్నుతిర్భవతి.

పరులు శంకించినప్పుడు నిజము దాఁచి మాయచేసితిమేని ఛేకాపహ్నుతి. ఛేకుఁ డనఁగా నేర్పరి అతని యపహ్నుతి ఛేకాపహ్నుతి.

ఉ. ఒకనాయిక చెలికత్తెతోఁ దననాయకుని వృత్తాంతమును జెప్పుతఱి "గొదచేయుచు నాపదములయందుఁ దగుల్కొనెను" అని నుడువఁగా నీమాటలు హఠాత్తుగా మఱియొకస్త్రీ విని "నీకాళ్లయందుఁ దవిలినది నీపెనిమిటియా" యని యడిగెను.

నాయిక నిజమును గప్పిపుచ్చుటకై "నాపెనిమిటి కాదు అందె చప్పుడుచేయుచు నాపదములయందుఁ దగుల్కొనెను" అని ప్రత్యుత్తర మిచ్చెను.

స్త్రీ పెనిమిటియా యని శంకించినప్పుడు నాయిక నిజమును గప్పిపెట్టెను గావున ఛేకాపహ్నుతి.

(కైతవాపహ్నవాలఙ్కారః.)

కైతవాపహ్నుతిర్వ్యక్తౌ వ్యాజాద్యై ర్నిహ్నుతేః పదైః,
నిర్యాన్తి స్మరనారాచాః కాన్తాదృక్పాతకైతవాత్. 26

కైతవాపహ్నుతిం లక్షయతి. కైతవాపహ్నుతిరితి. వ్యాజాద్యైః వ్యాజచ్ఛలకైతవాదిభిః పదై ర్నిహ్నుతేః ధర్మనిహ్నవస్య వ్యక్తౌ సత్యాం స్ఫుటత్వే సతి కైతవాపహ్నుతిరిత్యుచ్యతే, యత్ర కవినా కణ్ఠతోఽపహ్నవస్యాభావేఽపి అసత్యత్వప్రతిపాదకకైతవాదిపదైరేవ ధర్మాపహ్నవః క్రియతే తత్ర కైతవాపహ్నుతిరితి నిష్కర్షః. ఉదాహరతి నిర్యాన్తీతి కాన్తాదృక్పాతకైతవాత్ ప్రియాదృష్టి ప్రసారవ్యాజాత్ స్మరనారాచాః మదనబాణవిశేషా ఏవ నిర్యాన్తి లోచనాన్నిర్గచ్ఛన్తీత్యర్థః. అసత్యత్వవాచినా కైతవపదేన నేమే కటాక్షా ఇతి నిహ్నవః ప్రతీయతే. అత్ర వ్యాజాదిమధ్యపతితకైతవపదేన కటాక్షత్వం నిహ్నవస్య వ్యక్తత్వా ల్లక్షణ సంగతిః.

వ్యాజము. మిష, కైతవము, ఛలము మొదలగు పదములచేత నపహ్నవ ముండెనేనిఁ గైతవాపహ్నుతి యందురు.

ఉ. స్త్రీలయొక్క చూపులను వ్యాజముచే మన్మథుని బాణములు వెలువడుచున్నవి.

ఇందు స్త్రీల వీక్షణములందు వ్యాజశబ్దముచేత మన్మథబాణత్వ మారోపింపంబడినది. వీక్షణత్వ మపహ్నవింపఁబడినది (కప్పిపుచ్చఁబడినది) కనుక కైతవాపహ్నుతి.

## (12. ఉత్ప్రేక్షాలఙ్కారః తద్భేదాః.)

సంభావనా స్యాదుత్ప్రేక్షా వస్తుహేతు ఫలాత్మనా,
ఉక్తానుక్తాస్పదాద్యాత్ర సిద్ధాసిద్ధాస్పదే పరే. 27

అథోత్ప్రేక్షాం లక్షయన్ ప్రథమం సంక్షేపతః తాం త్రిధావిభజతే. సంభావనేతి. వస్తుహేతుఫలాత్మనా వస్త్వాత్మనా హేత్వాత్మనా ఫలాత్మనా సంభావనా వితర్కః ఉత్ప్రేక్షాస్యాత్. అయమత్రనిష్కర్షః అన్యధర్మసంబన్ధేన హేతునాన్యస్యాన్యతాదాత్మ్యసమ్భావనోత్ప్రేక్షేతి సామాన్యలక్షణం సాచ కస్యచిద్వస్తునో వస్త్వన్తరతాదాత్మ్యగోచరత్వేన అహేతోర్హేతుభావగోచరత్వేన అఫలస్య ఫలభావగోచరత్వేన చ త్రివిధా. తత్రాద్యా స్వరూపోత్ప్రేక్షా ద్వితీయా హేతూత్ప్రేక్షా తృతీయా ఫలోత్ప్రేక్షేతి. త్రివిధామిమాం పునర్ద్విధా విభజతే ఉక్తాస్పదేతి అత్ర త్రివిధాసు మధ్యే ఆద్యా స్వరూపోత్ప్రేక్షా ఉక్తానుక్తాస్పదా ఉక్తానుక్తే ఆస్పదే విషయౌ యస్యాస్సా ఉక్తవిషయానుక్తవిషయా చేతి ద్వివిధేత్యర్థః. పరే అవశిష్టహేతుఫలోత్ప్రేక్షే సిద్ధాసిద్ధాస్పదే సిద్ధాసిద్ధే ప్రసిద్ధాప్రసిద్ధే (విద్యమానావిద్యమానే) ఆస్పదే విషయౌ యయోస్తే. సిద్ధవిషయే అసిద్ధవిషయే చేతి ద్వివిధేత్యర్థః.

## (స్వరూపోత్ప్రేక్షాలఙ్కారః.)

ధూమస్తోమం తమశ్శఙ్కే కోకీవిరహశుష్మణామ్,
లిమ్పతీవ తమోఙ్గాని వర్షతీవాఞ్జనం నభః. 28

అ. తథాచ ఉక్తవిషయాం స్వరూపోత్ప్రేక్షాముదాహరతి. ధూమస్తోమమితి. అహం తమః అన్ధకారం కోకీనాం చక్రవాకాఙ్గనానాం విరహ

శుష్మాణః విరహానలాః తేషాం సంబన్ధినం ధూమస్తోమం శఙ్కే, ఇదం తమః చక్రవాకీ విరహాగ్నిధూమసమూహ ఇతి తర్కయామీత్యర్థః. అత్ర సర్వతః ప్రవర్ధమానాన్ధకారస్య నైల్యదృష్టిప్రతిరోధకత్వాదిధర్మసంబన్ధ గమ్యమానం నిమిత్తీకృత్య తత్సమయే ప్రియవిఘటిత కోకీహృదయగత ప్రజ్వలిష్యద్విరహానలసంబన్ధిధూమస్తోమతాదాత్మ్యసంభావనోత్ప్రేక్షా. సా చ ధూమస్తోమానాత్మకస్య తమసస్తదాత్మతాగోచరత్వాత్స్వరూపోత్ప్రేక్షా సా చ తమసో విషయస్య ఉక్తత్వాదుక్తవిషయా, అథానుక్తవిషయే ద్వే స్వరూపోత్ప్రేక్షే ఉదాహరతి. లిమ్పతీవేతి. తమః అఙ్గాని గాత్రాణి లిమ్పతీవ, అఙ్గలేపనం కరోతీవ తథా నభః అఞ్జనం వర్షతీవ, తమోవ్యాపనం దృష్ట్వా ఏవముత్ప్రేక్ష్యతే, ఇదం తు తమః కర్తృకాఙ్గలేపనమివ నభఃకర్తృకాఞ్జనవర్షణమివేతి చ. అత్ర నభఃప్రభృతిభూమిపర్యన్తసకలవస్తుమలినీకరణధర్మసంబన్ధం నిమిత్తీకృత్య తమోవ్యాపనస్య తమఃకర్తృకాఙ్గలేపనతాదాత్మ్యోత్ప్రేక్షా నభః కర్తృకాఞ్జనవర్షణ తాదాత్మ్యోత్ప్రేక్షా చ వర్తతే, అతః తమోవ్యాపనరూపవిషయస్యానుపాదానాదిమే అనుపాత్తవిషయే స్వరూపోత్ప్రేక్షే.

అన్యధర్మసంబంధ నిమిత్తముచేత నన్యవస్తువున కన్యతాదాత్మ్య సంభావన ముత్ప్రేక్ష యనంబడును.

ఇది వస్తూత్ప్రేక్ష, హేతూత్ప్రేక్ష, ఫలోత్ప్రేక్ష యని మూఁడు విధములు ఒకవస్తువునకు మఱియొకవస్తువుయొక్క తాదాత్మ్యము చెప్పుట వస్తూత్ప్రేక్ష, లేక స్వరూపోత్ప్రేక్ష యందురు.

పైయుదాహరణములో జీఁకటికి, ధూమతాదాత్మ్యము నుడువఁబడి నది కావున నది స్వరూపోత్ప్రేక్ష కుదాహరణముగాఁ దీసికొనవచ్చును.

మరల వస్తూత్ప్రేక్ష ఉక్తవిషయవస్తూత్ప్రేక్ష. అనుక్తవిషయ వస్తూత్ప్రేక్ష అని రెండువిధములుగాఁ విభజింపవచ్చును. చక్రవాకీవియోగాగ్ని యను నుదాహరణములో విషయమైన చీఁకటి చెప్పఁబడినది కావున నది యుక్తవిషయ వస్తూత్ప్రేక్ష.

విషయము (వర్ణ్యము) చెప్పఁబడనియెడల ననుక్తవిషయవస్తూత్ప్రేక్ష.

ఉ. అంగములకుఁ బూఁతపూయుచున్నట్లు (చీఁకటి వ్యాపించుచున్నది) ఆకాశము కాటుకను వర్షించుచున్నట్లు (చీఁకటి వ్యాపించుచున్నది.)

ఇచ్చటఁ బూయుచున్నట్లు, వర్షించుచున్నట్లు అని విషయి యున్నది కాని విషయములేదు. చీఁకటి వ్యాపించుచున్నదను విషయ మనుక్తముగా నున్నది. కనుక ననుక్తవిషయ వస్తూత్ప్రేక్ష.

"వలె, నిజముగా శంకించెదను, తలఁచెదను" మొదలగు పదములులేని యుత్ప్రేక్ష గమ్యోత్ప్రేక్ష యనంబడును.

విషయి కున్నధర్మములు విషయమునం దుండుటచేత విషయియొక్క తాదాత్మ్యమును విషయమునకుఁ జెప్పుట యుత్ప్రేక్ష.

ఉ. ఈచీఁకటినిఁ జక్రవాకియొక్క విరహాగ్నినుండి పుట్టిన పొగయని నేనుదలంచెదను.

ఇచ్చటఁ జీఁకటి విషయము, పొగ విషయి. ఆఁడుచక్రవాకములు దేశమునందంతట నుండుటచేతఁ దద్విరహానలధూమము సర్వత్ర నిండియుండును. ధూమము గనుక నీలముగా నుండును. మఱియు దృష్టి ప్రతిరోధకముగా నుండును. ఇవి విషయిధర్మములు. సర్వత్ర వ్యాపించుట, నైల్యము కలిగి యుండుట, దృష్టినిఁ బ్రతిరోధించుట, యీధర్మములు చీఁకటియందున్నవి; అనఁగా విషయమునం దున్నవి. కావున విషయియొక్క, తాదాత్మ్యము విషయమునకుఁ జెప్పఁబడినది. అనఁగాఁ జీఁకటి చక్రవాకీవియోగానలజనిత ధూమమని నుడువఁబడినది. కనుక నుత్ప్రేక్షాలంకారము.

(హేతూత్ప్రేక్షాలఙ్కారః.)

రక్తౌ తవాఙ్ఘ్రీ మృదులౌ భువి విక్షేపణాద్ధ్రువమ్,
త్వన్ముఖాభేచ్ఛయా నూనం పద్మైర్వైరాయతే శశీ. 29

అ. సిద్ధవిషయాం హేతూత్ప్రేక్షాముదాహరతి—

రక్తావితి. హేసున్దరి మృదులౌ కోమలౌ తవాఙ్ఘ్రీ పాదౌ భువి విక్షేపణాత్ సంచారాత్ రక్తౌ లోహితౌ భవతః, ధ్రువమిత్యుత్ప్రేక్షా వ్యఞ్జకం. అత్ర కాన్తాపాదయోః లౌహిత్యస్య స్వతస్సిద్ధత్వాత్తత్ర విక్షేపణం నహేతు అతః అహేతు భూతస్య హేతుత్వసంభావనాత్ హేతూత్ప్రేక్షా, సాచ విక్షేపణరూపవిషయస్య ప్రసిద్ధత్వాత్ సిద్ధవిషయా.

హేతువు కానిదానిని హేతువుగా భావించుట, హేతూత్ప్రేక్ష యగును.

ఉ. ఓకాంతా ! నీమృదుపదములు భూమిమీఁద మోపుటవలన నరుణములుగా నున్నవి (ఎఱ్ఱగా నున్నవి) యని తలఁచుచున్నాను.

ఇందుఁ బదము లరుణముగా నుండుటకు భూవిక్షేపణము హేతువు కాదు. కోమలాంగుల మృదుపదములు స్వతస్సిద్ధముగానే యరుణములుగా నుండును. హేతువుకాని భూవిక్షేపణము హేతువుగాఁ జెప్పెను గావున హేతూత్ప్రేక్ష.

అసిద్ధవిషయాం హేతూత్ప్రేక్షాముదాహరతి.

త్వదితి. హేకాన్తే శశీ చన్ద్రః త్వన్ముఖాభేచ్ఛయా త్వన్ముఖసౌన్దర్య లిప్సయా పద్మైర్వైరాయతే పద్మైస్సహ వైరం కరోతీత్యర్థః, అత్ర చన్ద్ర పద్మవిరోధస్య స్వాభావికత్వాత్ తత్ర తన్ముఖకాన్తిలిప్సా న హేతుః, అతః అహేతోఃహేతుభావవర్ణనాచ్చన్ద్రస్య కాన్తాముఖకాన్తిలిప్సాయా అప్రసిద్ధత్వా దసిద్ధవిషయా హేతూత్ప్రేక్షా.

హేతు వసిద్ధమైనయెడల నసిద్ధవిషయ హేతూత్ప్రేక్ష యగును.

ఉ. ఓయువతీ! నీముఖకాంతినిఁ బొందఁ గోరి చంద్రుఁడు పద్మములతో విరోధము పెట్టికొనినాఁడు.

ఇందు విరోధమునకు యువతీముఖకాంతినిఁ బొందఁగోరుట హేతువు. నిజముగా నాలోచింపఁగా చంద్రుఁ డచేతనపదార్థము కావున నిట్టి కోరిక యుండుటయే యసంభవ మని తేలును. కావున ''ముఖకాంతినిఁ బొంద

గోరుట" యను హేతువు సిద్ధము కాదు. అందుచే నిది యసిద్ధహేతూత్ప్రేక్ష.

హేతూత్ప్రేక్షయు సిద్ధవిషయము నసిద్ధవిషయము నని రెండువిధములు. "ఓకాంతా! నీమృదుపదములు భూమిమీఁద మోపుట వలన నరుణములుగా నున్న వని తలఁచెదను" అను నుదాహరణమందుఁ జరణములకు భూవిక్షేపణము సిద్ధము గనుక నిది సిద్ధవిషయహేతూత్ప్రేక్ష.

(ఫలోత్ప్రేక్షాలఙ్కారః.)

మధ్యః కిం కుచయో ర్ధృత్యై బద్ధః కనకదామభిః,
ప్రాయోఽబ్జం త్వత్పదేనైక్యం ప్రాప్తుం తోయే తపస్యతి. 30

సిద్ధవిషయాం ఫలోత్ప్రేక్షాముదాహరతి.

మధ్య ఇతి. కశ్చిత్స్వకాన్తావళిత్రయావరణం కనకదామబన్ధనత్వేనాధ్యవస్యోత్ప్రేక్షతే, హేకాన్తే మధ్యోవలగ్నం కుచయోః ధృత్యై ధారణాయ కనకదామభిః స్వర్ణరజ్జుభిః బద్ధః కిల ? అన్యథాతిసౌక్ష్మ్యాత్స్వయమేవ కుచభారాద్భఙ్గమాయాదితి భావః. అత్ర మధ్యః స్వతఏవ కుచౌ వహతి నతు కనకదామబన్ధనత్వేనాధ్యవసితవళిత్రయవేష్టనబలాత్ అతః కనకదామబన్ధనాఫలస్య కుచధారణస్య తత్ఫలత్వేనోత్ప్రేక్షణాత్ ఫలోత్ప్రేక్షా కుచధారణస్య ప్రసిద్ధత్వాత్సిద్ధవిషయా.

ఫలముకాని దానిని ఫలముగాఁ జెప్పినచో ఫలోత్ప్రేక్ష.

ఉ. ఓ వనితా! కుచములను ధరించుటకై నీనడుము బంగారుగొలుసులచే బిగింపఁబడినదా యేమి?

ఇట నడుము స్వయముగానే కుచములను మోయుచున్నది కాని బంగారుగొలుసులచేత బిగింపఁగా నేర్పడిన ముడతల (వళిత్రయము) బలముచేతఁ గాదు కనుకఁ గుచధారణము బంగారుగొలుసులచే నడుమును బిగించుట వలన నైన ఫలము కాదు. కాకపోయినను, ఫలముగాని కుచధారణమునకు ఫలత్వము చెప్పెను గావున ఫలోత్ప్రేక్ష.

ఫలోత్ప్రేక్షకూడ సిద్ధవిషయము నసిద్ధవిషయము నని రెండువిధములుగా విభాగింపవచ్చును. "ఓవనితా! కుచములను ధరిం.........యేమి?" అను పై యుదాహరణములోఁ గుచధారణము సిద్ధము కనుక నిది సిద్ధవిషయ ఫలోత్ప్రేక్ష కుదాహరణముగాఁ గైకొనవచ్చును.

అసిద్ధవిషయాం ఫలోత్ప్రేక్షాముదాహరతి.

ప్రాయ ఇతి. అత్ర పద్మస్య జలావస్థానం అమ్భోవాసం తపస్త్వేన అధ్యవస్య ఉత్ప్రేక్షతే. హేకాన్తే అబ్జం పద్మం త్వత్పదేన త్వత్పాదేన సహ ఐక్యం సాయుజ్యం ప్రాప్తుం ప్రాయః భూమ్నా తోయే జలే తపస్యతి తపః కరోతి, అమ్భోవాసరూపం తపః కరోతీత్యర్థః. అత్ర పద్మస్య తపస్త్వేనాధ్యవసితం జలేఽవస్థానం స్వభావాదేవ నతు కామినీపదసాయుజ్యప్రాప్త్యర్థం అతోఽఫలస్య కామినీపదసాయుజ్యస్య తత్ఫలత్వేనోత్ప్రేక్షణాత్ కామినీ పదసాయుజ్యస్య అత్యన్తాప్రసిద్ధత్వాచ్చ అసిద్ధవిషయా ఫలోత్ప్రేక్షా.

ఫల మసిద్ధమైనయెడల నసిద్ధఫలోత్ప్రేక్ష యనంబడును.

ఉ. ఓపడఁతీ! అనేకవిధముల నీపదముతో నైక్యము పొందుటకుఁ బద్మము నీటియందుఁ దప మాచరించుచున్నది.

ఇందుఁ దపమాచరించుటగా నుత్ప్రేక్షింపఁబడిన పద్మముయొక్క జలావాసమునకు నిజముగా నాలోచించితి మేనిఁ గామినీపదైక్యము ఫలము కాదు. జలజమునకట్టి ఫలప్రాప్తి కుండేటికొమ్ము వంటిది.

జలజ మీఫలమును గోరుటయు నాఫలమును బొందుటయు నే నాఁడును సంభవింపవు, "కామినీపదైక్యప్రాప్తి" యను ఫలము హుళక్కి కావున నిది యసిద్ధవిషయఫలోత్ప్రేక్ష.

## 13. అతిశయోక్త్యలఙ్కారః.

రూపకాతిశయోక్తిస్స్యా న్నిగీర్యాధ్యవసానతః,
పశ్య నీలోత్పలద్వన్ద్వా న్నిస్సరన్తి శితాశ్శరాః. 31

అ. అథాతిశయోక్తిరలఙ్కారః. సా చ సప్తధా, రూపకాతిశయోక్తిః, భేదకాతిశయోక్తిః, సంబన్ధాతిశయోక్తిః, అసంబన్ధాతిశయోక్తిః, అక్రమాతిశయోక్తిః, చపలాతిశయోక్తిః, అత్యన్తాతిశయోక్తిశ్చేతి. తత్రాద్యా ద్వివిధా శుద్ధా సాపహ్నవా చేతి, తత్ర శుద్ధాం లక్షయతి.—

రూపకాతిశయోక్తిరితి. నిగీర్య విషయనిగరణం కృత్వా అధ్యవసానతః విషయిరూపేణ విషయస్య నిశ్చయాద్రూపకాతిశయోక్తిస్స్యాత్, యత్రోపమేయం ముఖాదికం తద్వాచిముఖాదిపదేనానుపాదాయ ఉపమానపద్మాదిపదైరుపాదానపూర్వకం పద్మాదిరూపేణావధార్యతే తత్ర రూపకాతిశయోక్తిర్నామాలఙ్కారఇతి నిష్కర్షః. ఉదాహరతి పశ్యేతి. హే సఖి నీలోత్పలద్వన్ద్వాత్ కువలయద్వన్ద్వాత్ శితాః తీక్ష్ణాః శరాః బాణాః నిస్సరన్తి నిర్గచ్ఛన్తి పశ్య ఇదమాశ్చర్యం విలోకయేత్యర్థః. అత్ర కాన్తాయా లోచనయుగళాత్ కటాక్షాః నిర్గచ్ఛన్తీతి వక్తవ్యే లోచనకటాక్షాణాం తద్వాచిపదేనోపాదానం వినా తదుపమాననీలోత్పలశరశబ్దాభ్యాముపాదానపూర్వకం నీలోత్పలశరత్వేనాధ్యవసానాదియం రూపకాతిశయోక్తిః.

ఉపమానము మాత్రముచెప్పి యుపమేయమును (వర్ణ్యము) మఱుఁగుపఱచినచో రూపకాతిశయోక్తి యనంబడును.

ఉ. నల్లకలువల జతనుండి వాఁడియైన బాణములు వెలువడుచున్నవి.

ఇందు నల్లకలువలజత యుపమానము. యువతీనేత్రద్వయ ముపమేయము. వాఁడిబాణము లుపమానము. కలికి చూపు లుపమేయము. ఉపమానములు మాత్రము చెప్పఁబడినవి. ఉపమేయములు వ్రాయఁబడలేదు. ఉపమానములను బట్టి యుపమేయములను గ్రహింపవలసియున్నది. ఇట నుపమేయముల కుపమాన రూపతచే నధ్యవసానము. అనఁగా నుపమేయముల కుపమానతాద్రూప్యము చెప్పఁబడినది. ఇట్టిపట్టుల రూపకాతిశయోక్త్యలంకారము.

## (సాపహ్నవాతిశయోక్త్యలఙ్కారః).

యద్యపహ్నుతిగర్భత్వం సైవ సాపహ్నవా మతా,
త్వత్సూక్తిషు సుధా రాజన్ భ్రాన్తాః పశ్యన్తి తాం విధౌ.

సాపహ్నవాతిశయోక్తిం లక్షయతి.

యదీతి. అపహ్నుతిగర్భత్వం యది రూపకాతిశయోక్తేరపహ్నవఘటితత్వం చేదిత్యర్థః, సైవ రూపకాతిశయోక్తిరేవ సాపహ్నవా సాపహ్నవరూపకాతిశయోక్తిరితి కవీనాం మతేత్యర్థః. ఉదాహరతి. త్వదితి. హేరాజన్ త్వత్సూక్తిషు భవదీయమృదువాక్యేష్వేవ సుధా స్థితేతి శేషః. త్వదీయమధురవచస్యేవామృతం వర్తతే నాన్యత్రేత్యర్థః. నను చన్ద్రే సుధాస్తీతి ప్రవాదః కథమిత్యత ఆహ — భ్రాన్తా ఇతి. భ్రాన్తాః అజ్ఞానోపహతాః జనాః విధౌ చన్ద్రే తాం సుధాం పశ్యన్తి చన్ద్రే సుధాస్తీతి వ్యవహారో భ్రమమూలక ఏవేత్యర్థః. అత్ర సా చన్ద్రే గతా సుధా న భవతీత్యపహ్నవగర్భేతి సాపహ్నవా.

ఈ యతిశయోక్తియే అపహ్నుతితోఁ గూడియుండు నేని సాపహ్నవాతిశయోక్తి యగును.

ఉ. ఓరాజా! అమృతము నీమాటలయం దుండఁగా భ్రాంతియుక్తులు దానినిఁ (అమృతమును) జంద్రునియందుఁ జూతురు. ఇందు నీ మాటలయందలి మాధుర్యమే యమృతమను నతిశయోక్తి. చంద్రమండలములో నున్నది యమృతము కాదను నపహ్నుతి (పర్యస్తాపహ్నుతి) తోఁ గూడి యున్నది కావున సాపహ్నవాలంకారము.

## (భేదకాతిశయోక్త్యలఙ్కారః).

భేదకాతిశయోక్తిస్స్యాత్తస్యైవాన్యత్వవర్ణనం,
అన్యదేవాస్య గామ్భీర్యమన్యద్ధైర్యం మహీపతేః. 33

అథ భేదకాతిశయోక్తిం లక్షయతి.

భేదకాతిశయోక్తిరితి. తస్యైవ లోకసిద్ధస్యైవ అన్యత్వవర్ణనమితి యత్ సా భేదకాతిశయోక్తిస్స్యాదిత్యర్థః. ఉదాహరతి అన్యదితి. అస్య మహీపతేః గామ్భీర్యమన్యదేవ లోకవిలక్షణమేవ, తథా ధైర్యమప్యన్యదేవ లోకవిలక్షణమేవ, అత్ర రాజగామ్భీర్యధైర్యయోః లోకసాధారణత్వేఽపి తద్భేదో వర్ణితః.

ఆజాతి వస్తువునకే యన్యత్వవర్ణనము చేయఁబడునెడల భేదకాతిశయోక్తి యగును.

ఉ. ఈరాజుయొక్క గాంభీర్యవిలసనము వేఱు ఈతని ధైర్య వైభవము వేఱు. అనఁగా లోక ప్రసిద్ధములైన గాంభీర్యధైర్యములకంటె నితని గాంభీర్య ధైర్యములు భిన్నము లని యర్థము. రాజునకు లోకోత్తరత్వము ప్రతిపాదించుట కిట్లు చెప్పఁబడినది. లోకములో నున్న గాంభీర్యధైర్యములు నీరాజుయొక్క గాంభీర్యధైర్యములు నొక జాతిలోఁ జేరినవే. అయినప్పటికి భేదము వర్ణింపఁబడెను గావున భేదకాతిశయోక్త్యలంకారము.

## (సంబన్ధాతిశయోక్త్యలఙ్కారః.)

సంబన్ధాతిశయోక్తిస్స్యా దయోగే యోగకల్పనమ్,
సౌధాగ్రాణి పురస్యాస్య స్పృశన్తి విధుమణ్డలమ్. 34

సంబన్ధాతిశయోక్తిరితి. అయోగే అసంబన్ధే యోగకల్పనం సంబన్ధవర్ణనమితి యత్ సా సంబన్ధాతిశయోక్తిస్స్యాత్. ఉదాహరతి. సౌధాగ్రాణీతి. అస్య పురస్య సౌధాగ్రాణి రాజగృహశిఖరాణి విధుమణ్డలం చన్ద్రమణ్డలం స్పృశన్తి తాదృగున్నతాని భవన్తీత్యర్థః. అత్ర సౌధాగ్రాణాం విధుమణ్డలస్పర్శాసంబన్ధేఽపి తత్సంబన్ధో వర్ణితః.

సంబంధము లేని పట్టుల, సంబంధమున్నదని వర్ణించినచో సంబంధాతిశయోక్తి యగును.

ఉ. ఈపురముయొక్క మేడల యగ్రములు చంద్రమండలమును దాఁకుచున్నవి.

నిజముగా సౌధాగ్రములకుఁ జంద్రమండలమునకు యోగము (కూడిక, స్పర్శనము), అనఁగా సంబంధములేదు. లేకపోయినను సంబంధమున్నట్లు (తాఁకుచున్నట్లు) వర్ణింపఁబడినది కావున సంబంధాతిశయోక్తి.

## (అసంబన్ధాతిశయోక్త్యలఙ్కారః.)

యోగేప్యయోగోఽసంబన్ధాతిశయోక్తిరితీష్యతే.
త్వయి దాతరి రాజేన్ద్ర స్వర్ద్రుమాన్నాద్రియామహే. 35

అథాఽసంబన్ధాతిశయోక్తిం లక్షయతి.

యోగేపీతి. యోగే సంబన్ధే సత్యపి అయోగోఽసంబన్ధవర్ణనమితి యత్ సా అసంబన్ధాతిశయోక్తిరిష్యతే కథ్యతే. ఉదాహరతి. త్వయీతి. హేరాజేన్ద్ర సకలపృథ్వీపాలకేన్ద్ర రామచన్ద్ర త్వయి దాతరి వితరణశాలిని సతి వయం స్వర్ద్రుమాన్ కల్పవృక్షాన్ నాద్రియామహే న యాచామహే, భవదీయవితరణే దృష్టే సతి కల్పవృక్షేష్వప్యాదరో నాస్తీత్యర్థః. అత్ర స్వర్ద్రుమేష్వాదరసంబన్ధేఽపి తదసంబన్ధవర్ణనాదసంబన్ధాతిశయోక్తిః.

సంబంధ ము (యోగము) న్నప్పుడు, సంబంధము లేదని వర్ణించిన నసంబంధాతిశయోక్తి యగును.

ఉ. "ఓరాజా ! నీవు దాతవయి యుండఁగా మేము (యాచకులము) కల్పవృక్షాదుల నాదరింపము (లెక్కసేయము.)"

యాచకులకుఁ గల్పవృక్షాదులయం దాదర ముండుట సహజము. కల్పవృక్షాద్యాశ్రయము నభిలషింపని యర్థియుండఁడు గదా. ఇట్లు యాచకులకుఁ గల్పశాఖ్యాదులం దాదరసంబంధము సిద్ధమైయుండఁ దత్సంబంధము లేదని పై యుదాహరణములో వర్ణింపఁబడెను గనుక నసంబంధాతిశయోక్తి.

(అక్రమాతిశయోక్త్యలఙ్కారః)

అక్రమాతిశయోక్తిస్స్యాత్సహత్వే హేతుకార్యయోః,
ఆలిఙ్గన్తి సమం దేవ జ్యాం శరాశ్చ పరాశ్చ తే. 35

అక్రమాతిశయోక్తిం లక్షయతి — అక్రమాతిశయోక్తిరితి. హేతుకార్యయోస్సహత్వే యౌగపద్యే వర్ణితే సతి అక్రమాతిశయోక్తిః. కారణం పూర్వం కార్యం పరమితి లోకమర్యాదా తాముల్లఙ్ఘ్య యత్ర కార్యకారణయోరేకకాలత్వం వర్ణ్యతే తత్రాక్రమాతిశయోక్తిరిత్యర్థః. ఉదాహరతి ఆలిఙ్గన్తీతి. హేదేవ రామస్వామిన్ తే తవ శరాః పరాశ్శత్రవశ్చ జ్యాం సమం యుగపదాలిఙ్గన్తి, శరపక్షే జ్యాం మౌర్వీం శత్రుపక్షే జ్యాం భూమిం ఆలిఙ్గన్తీత్యర్థః. అత్ర శరసన్ధానరూపకారణస్య పరేషాం భూపతనకార్యస్యచ పౌర్వాపర్యక్రమం విహాయ యౌగపద్యవర్ణనాదక్రమాతిశయోక్తిః.

హేతువునకుఁ గార్యమునకు సమకాలత్వము చెప్పినయెడల నక్రమాతిశయోక్తి యగును. హేతువునకుఁ బిమ్మటఁ గదా కార్యము జరుగవలసినది. అనఁగాఁ గారణము ముందు, తరువాతఁ గార్యము సంభవించును. అట్లుగాక, కార్యకారణములు రెండు నొక్కసారియే సంభవించెనని చెప్పుట యక్రమాతిశయోక్తి యగునని యర్థము.

ఉ. ఓరాజా ! నీశరములు నీశత్రువులు నొక్కపర్యాయమే జ్యాపరీరంభణము చేయుదురు. జ్యాపరీరంభణ మనఁగా భూమినిఁ గౌఁగిలించుట, వింటినారినిఁ గౌఁగిలించుట. కౌఁగిలించుట కిచ్చటఁ బడుట యని లక్ష్యార్థము చెప్పవలయును.

ఓరాజా ! నీబాణములు వింటినారిమీఁద నెప్పుడు పడునో (ఎప్పుడు మౌర్వియందు శరసంధానము చేయుదువో) యప్పుడే శత్రువులు భూమిమీఁద బడుదురని యర్థము. ఇచ్చట శరసంధానము కారణము, శత్రువులు పడుట కార్యము. ఈ రెండును నేకకాలమునందు జరిగెనని వర్ణింపఁబడినది కావున నక్రమాతిశయోక్తి యాయెను.

## (చపలాతిశయోక్త్యలఙ్కారః.)

చపలాతిశయోక్తిస్స్యాత్కార్యే హేతుప్రసక్తిజే,
యాస్యామీత్యుదితే తన్వ్యా వలయోఽభవదూర్మికా.

చపలాతిశయోక్తిం లక్షయతి—చపలాతిశయోక్తిరితి. కార్యే హేతుప్రసక్తిజే సతి హేతుప్రసక్తిమాత్రేణ కార్యే జాతే సతి చపలాతిశయోక్తిః. యత్ర కారణే భవిష్యత్యేవ కార్యం వర్ణ్యతే తత్ర చపలాతిశయోక్తిః ఉదాహరతి. యాస్యామీతి. అహం యాస్యామి గమిష్యామీతి నాయకేన ఉదితే ఉక్తే సతి తన్వ్యాః ప్రియాయాః ఊర్మికా అఙ్గుళీయకం వలయః కఙ్కణమభవత్, నాయక ప్రయాణశ్రవణే సతి తత్క్షణమేవ భావివిరహప్రతిసన్ధానజనితఖేదాత్యన్తకృశాయాః తస్యాః కరే అఙ్గుళిప్రాయే సతి ఊర్మికా కఙ్కణమభూదిత్యర్థః. అత్ర హేతుభూతస్య నాయకప్రయాణస్య ప్రసఙ్గమాత్రేణ తత్కార్యస్య కార్శ్యస్య కార్యముఖేన వర్ణనాచ్చపలాతిశయోక్తిః.

కారణజ్ఞానమాత్రముచేతఁ గార్య ముత్పత్తియైన దని చెప్పినచోఁ జపలాతిశయోక్తి యగును.

ఉ. నేను బ్రయాణమై పోవుచున్నానని పెనిమిటి చెప్పఁగానే యువతి కుంగరము కడియ మాయెను.

ఆపె భర్తృప్రయాణవార్త వినఁగనే కృశించినది అవయవములు సన్నములైనవి. అందువలన వ్రేలికిఁ బెట్టికొను నుంగరము దండచేతికిఁ బట్టినది యని దీనియర్థము. నిజ మాలోచింపఁగాఁ బెనిమిటి పయనమైపోయిన తరువాతఁ గొన్నిదినములు భర్తృవియోగచింతచేఁ గృశించినఁగాని యవయవములు సన్నపడవు. కనుక నాయువతి చిక్కిపోవుటకుఁ గారణ మేమియుండవలయును? పెనిమిటి వెళ్లుట కారణముగా నుండవలయును. అయిన, పెనిమిటి వెళ్లక పూర్వమే, వెళ్లు నను వార్త వినినంతమాత్రమునఁ (వెళ్లు నను జ్ఞానము కలిగినంతమాత్రమునఁ) గృశించె నని యుదాహరణ

ములోఁ జెప్పఁబడినది. అనఁగాఁ గారణజ్ఞానమాత్రమునఁ గార్య ముత్పత్తి యైనట్లు నుడువఁబడినది కనుకఁ జపలాతిశయోక్త్యలంకారము. ఇందుఁ జెనిమిటి పోక కారణము. భార్య సన్నపడుట (చిక్కిపోవుట) కార్యము.

### (అత్యన్తాతిశయోక్త్యలఙ్కారః)

అత్యన్తాతిశయోక్తిస్స్యాత్పౌర్వాపర్యవ్యతిక్రమే,
అగ్రే మానో గతః పశ్చాదనునీతా ప్రియేణ సా. 33

అత్యన్తాతిశయోక్తిం లక్షయతి.—అత్యన్తాతియోక్తిరితి. తయోః కారణకార్యయోః యత్పౌర్వాపర్యం పూర్వోత్తరభావః తస్య వ్యతిక్రమే ఉల్లఙ్ఘనే సతి అత్యన్తాతిశయోక్తిః, కారణం పూర్వం కార్యం పరమితి నియమ ముల్లఙ్ఘ్య వైపరీత్యేన కార్యం పూర్వం కారణం పరమితి యత్ర వర్ణ్యతే తత్రాత్యన్తాతిశయోక్తిస్స్యా దిత్యర్థః. ఉదాహరతి అగ్ర ఇతి. మానః ప్రణయ కోపః అగ్రే ప్రథమమేవ అనునయాత్ప్రాగేవేత్యర్థః. గతోపసృతః, పశ్చాన్మానత్యాగానన్తరం సా కాన్తా ప్రియేణ అనునీతా ఉపలాలితా.

కారణమును ముందుగను దరువాతఁ గార్యమును జెప్పుట క్రమము గదా. ఈక్రమమును మార్చి కార్యము ముందుగను దరువాతఁ గారణమును జెప్పినచో నత్యంతాతిశయోక్తి యగును.

ఉ. నాయికయొక్క కోపము (మానము) పోయినది. తరువాత నాయకుఁడు నాయిక నూఱడించెను. (ఇది మూలములోని యుదాహరణము.)

నాయకుఁడు నాయిక నూఱడించినంగాని యామెకోపము పోదు. ఊఱడించుట కారణము. కోపము పోవుట కార్యము. కారణము లేనిది కార్యము జరుగదు. కావునఁ గారణమునే క్రమప్రకారము ముందుగాఁ జెప్పవలయును. మన యుదాహరణములోఁ గార్యమే (కోపముపోవుట) ముందు చెప్పఁబడినది. కారణము (నాయకుఁ డూఱడించుట) తరువాత వాక్రువ్వఁబడినది. కనుక నత్యంతాతిశయోక్తి.

## ౼ 14. తుల్యయోగితాలఙ్కారః. (తద్భేదాః). ౼

వర్ణ్యానామితరేషాం వా ధర్మైక్యం తుల్యయోగితా,
సంకుచన్తి సరోజాని స్వైరిణీవదనాని చ. 39

తుల్యయోగితాం లక్షయతి సా త్రివిధా వర్ణ్యావర్ణ్యైక ధర్మాన్వయ రూపా హితాహితవృత్తితౌల్యరూపా ఉత్కృష్టసమీకరణోక్తిరూపా చేతి. తత్రాద్యాం లక్షయతి.—వర్ణ్యానామితి. వర్ణ్యానాం ప్రకృతానామితరేషామప్రకృతానాం వా ధర్మైక్యం ఏకధర్మత్వం తుల్యయోగితేత్యర్థః. ఇయమపి పునర్ద్వివిధా కేవలప్రకృతగోచరా కేవలాప్రకృతగోచరాచేతి, యత్ర కేవల ప్రకృతానామేకధర్మాన్వయః తత్ర కేవలప్రకృతగోచరా, యత్ర కేవలాప్రకృతానామేకధర్మాన్వయః తత్ర కేవలాప్రకృతగోచరా. ఉదాహరతి. సంకుచన్తీతి. చన్ద్రోదయప్రస్తావాచ్చన్ద్రోదయ ఇతి పూరణీయం, సరోజాని పద్మాని స్వైరిణీవదనాని జారస్త్రీముఖాని చ సంకుచంతి పద్మేషు సంకోచో ముకుళనం వదనేషు వైవర్ణ్యం, చన్ద్రోదయస్య స్వేచ్ఛయా కాముకస్థాన గమనవిరోధిత్వాత్. అత్ర చన్ద్రోదయవర్ణనప్రస్తావాత్తత్కార్యత్వేన స్వైరిణీముఖసరోజ సంకోచవర్ణనస్య ప్రకృతత్వాద్వర్ణ్యానాం సఙ్కోచ క్రియారూపైకధర్మాన్వయః, అతః ప్రకృతగోచరా తుల్యయోగితా.

ఈ తుల్యయోగితాలంకారము వర్ణ్యావర్ణ్యైక ధర్మాన్వయరూపయు, హితాహితవృత్తి తౌల్యరూపయు, నుత్కృష్టసమీకరణోక్తరూపయు నని మూఁడువిధములు.

అందు మొదటిది కేవల ప్రకృతగోచరయుఁ, కేవలాఽప్రకృతగోచరయు నని ద్వివిధము.

ప్రకృతములకుఁ (వర్ణ్యంబులకుఁ) గాని, అప్రకృతములకుఁగాని, ఏక ధర్మాన్వయము కనఁబడునేని తుల్యయోగితయగును.

ఇది, ఎచట కేవలప్రకృతములకు నేకధర్మాన్వయము కనఁబడునో యది కేవల ప్రకృతగోచరయనియు, ఎచట కేవలాప్రకృతములకు నేకధర్మాన్వయము కనఁబడునో యది కేవలాప్రకృతగోచరయనియు నెఱుంగునది.

ఉ. చంద్రుఁ డుదయముకాఁగానే, పద్మములును, జారస్త్రీల మొగములును సంకుచిత మయ్యెననుట కేవల ప్రకృతగోచరయగును.

ఇచటఁ చంద్రోదయవర్ణన ప్రస్తావమువలన దానికార్యమైన పద్మముల యొక్కయు, జారస్త్రీల ముఖములయొక్కయు సంకుచితము (ముడుఁగు కొనుట) ప్రకృతమైన యేకధర్మాన్వయము కలది కావున, నిది కేవల ప్రకృత గోచరయగు తుల్యయోగితాలంకారము.

త్వదఙ్గమార్దవే దృష్టే కస్య చిత్తే న భాసతే,
మాలతీశశభృల్లేఖాకదళీనాం కఠోరతా, 40

అథ కేవలాప్రకృతగోచరాముదాహరతి. త్వదితి. హే ప్రియే త్వదఙ్గమార్దవే దృష్టే సతి కస్య వా చిత్తే మాలతీశశభృల్లేఖాకదళీనాం సుమనోలతాచన్ద్రరేఖారంభాణాం కఠోరతా కాఠిన్యం న భాసతే న స్ఫురతి, త్వద్దేహసౌకుమార్యదర్శినాం మాలత్యాదిషు అతీవానాదరో భవతీత్యర్థః. అత్రోపమానత్వేన అప్రకృతానాం మాలత్యాదీనాం తిరస్కారరూపైక క్రియాన్వయః.

అప్రకృతములను ప్రకృతమైనదానితో నుపమించుట కేవలాప్రకృత గోచరతుల్యయోగిత. అనఁగా అప్రకృతతుల్యయోగిత యగును.

ఉ. ఓవనితా! నీశరీరమార్దవమును జూచినంతనే, మాలతీలత యొక్కయు, చంద్రరేఖయొక్కయు, అరఁటిచెట్టుయొక్కయు కాఠిన్యము ఎవరికి తోఁచకుండును ?

ఒకానొక సుందరవతియొక్క సౌకుమార్యమును జూచి, ఆమెతో మాలతీలతాదులు సాటిరావని తిరస్కారముగఁ జెప్పఁబడినందున నిది అప్రకృత తుల్యయోగిత యనఁబడెను.

హితాహితే వృత్తితౌల్యమపరా తుల్యయోగితా,
ప్రదీయతే పరాభూతి ర్మిత్రశాత్రవయో స్త్వయా. 41

ద్వితీయం లక్షయతి. హితాహిత ఇతి. హితాహితే మిత్రేఽమిత్రే చేత్యర్థః, వృత్తితౌల్యం వ్యాపారసామ్యమేకవిధవ్యాపార ఇతి యావత్, అపరా అన్యా తుల్యయోగితా, యత్ర శత్రుమిత్రయోర్విషయే ఏక వ్యాపారో వర్ణ్యతే తత్రాన్యా తుల్యయోగితేత్యర్థః. ఉదాహరతి. ప్రదీ యతఇతి. హేరాజన్ త్వయా మిత్రశాత్రవయోః సుహృద్ద్విషో ర్విషయే మిత్రేభ్య శ్శత్రుభ్య శ్చేత్యర్థః. పరాభూతి రుత్కృష్టైశ్వర్య పరాభవశ్చ ప్రదీయతే వితీర్యతే, అత్రోత్కృష్టభూతిదానస్య పరాభూతిదానరూపవ్యా పారస్తుల్యఇతి లక్షణసంగతిః.

శత్రులయందును, మిత్రులయందును సమానవృత్తి వర్ణింపఁబడిన యెడల హితాఽహితవృత్తి తుల్యయోగిత యగును.

ఉ. ఓరాజా! నీవు నీశత్రులకును, మిత్రులకును, పరాభూతి నిచ్చి తివి. శత్రువులకు, పరాభూతి=పరాజయమును, మిత్రులకు, పర=ఉత్కృష్ట మైన, ఆభూతి=సంపూర్ణైశ్వర్యమును ఇచ్చినాఁడవు.

ఇచ్చట రాజుశత్రువులకు పరాభూతినిచ్చెను, మిత్రులకును పరాభూతి నిచ్చెను. కనుక రాజు శత్రువులయందును, మిత్రులయందును సమానముగా వర్తించె నని తేలును గనుక హితాఽహితవృత్తితుల్యయోగిత.

(ఇచ్చటఁ గేవల శబ్దసామ్యమే కాని, నిజముగాను రాజు శత్రువుల యందును మిత్రులయందును సమానముగా వర్తింప లేదు. అట్టి యుదా హరణములే మఱికొన్నిచోటులఁ గాన వచ్చుచున్నవి గనుక నీదృశోదా హరణముల యౌచిత్యము విచార్యము.)

గుణోత్కృష్టైః సమీకృత్య వచోఽన్యా తుల్యయోగితా,
లోకపాలో యమః పాశీ శ్రీద శ్శక్రో భవానపి. 42

తృతీయాం లక్షయతి. గుణోత్కృష్టైరితి. గుణోత్కృష్టైశ్శౌర్యౌ దార్యాదిగుణగరిష్ఠైః సమీకృత్య సమానీకృత్య వచః ఉక్తిః అపరా తుల్య

యోగితా, యత్ర ప్రవర్ణనీయో రాజాదిః ఉత్కృష్టగుణైరిన్ద్రాదిభిస్సహధర్మతః సమానీకృత్యవర్ణ్యతే తత్రాన్యాతుల్యయోగితేత్యర్థః. ఉదాహరతి లోకపాలఇతి. హే ప్రభో! యమః అన్తకః పాశీ వరుణః శ్రీదః కుబేరః శక్రః ఇన్ద్రః భవానపి త్వంచ లోకపాలః, లోకపాలసామ్యేనైవ త్వం లోకం పాలయసీత్యర్థః, అత్రోత్కృష్టైశ్శక్రాదిభిః ప్రభోర్లోకపాలత్వేన సమీకృత్య వర్ణనా తుల్యయోగితా.

ఉత్కృష్ట గుణములు గలవారితో సామ్యమును వివక్షించి ప్రతిపాదించినచో ఉత్కృష్టసమీకరణోక్తరూపతుల్యయోగిత యగును.

ఉ. ఇంద్రుఁడు, యముఁడు, వరుణుఁడు, కుబేరుఁడు వీరిలో నొక్కొకఁడు లోకపాలుఁడు ఓరాజా నీవును లోకపాలుఁడవు.

ఇందు "ఇంద్రాదులు లోకపాలురు, నీవును లోకపాలుఁడవు" అని నుడువుటలో నింద్రాదులతో రాజునకు సామ్యము వివక్షింపఁ బడినది. (చెప్పుట కిచ్ఛగింపఁబడినది.) కనుక ఉత్కృష్టసమీకరణోక్త రూపతుల్యయోగిత.

## 15. దీపకాలఙ్కారః.

వదన్తి వర్ణ్యావర్ణ్యానాం ధర్మైక్యం దీపకం బుధాః,
మదేన భాతి కలభః ప్రతాపేన మహీపతిః. 43

అథ దీపకం లక్షయతి. వదన్తీతి. వర్ణ్యావర్ణ్యానాం ప్రకృతాప్రకృతానాం ధర్మైక్యం ఏకధర్మాన్వయం దీపకం బుధాః వదన్తి దీపకమితి సహృదయాః కథయన్తీత్యర్థః. ఉదాహరతి. మదేనేతి. మదేన కలభః గజపోతః భాతి శోభతే మహీపతిః రాజా ప్రతాపేన శౌర్యేణభాతి. అత్ర వర్ణ్యోరాజా అవర్ణ్యఃకలభః ఉభయోరపి భాతీతి శోభారూపైకధర్మాన్వయః తేన ఉభయోస్సాదృశ్యం గమ్యతే, అత్ర ధర్మస్య దీపఇవానేకత్రాన్వయాద్దీపకమిత్యన్వర్థసంజ్ఞా.

వర్ణ్యమునకు, అవర్ణ్యమునకు ధర్మైక్యము నుడివినచో దీపకాలంకార మగును. వర్ణ్యమనఁగా వర్ణింపఁదలఁచినది. అవర్ణ్యమనఁగాఁ దద్భిన్నమైనది. ఈరెండిటికి నేకధర్మాన్వయము కలిగెనేని దీపకాలంకారము.

ఉ. ఏనుఁగు మదముచేతను, రాజు ప్రతాపముచేతను బ్రకాశించును.

ఇందు వర్ణ్యము రాజు-అవర్ణ్యం బేనుఁగు. ప్రకాశించుట ధర్మము. ఈధర్మము గజభూపతుల కేకము కనుక వర్ణ్యమునకు నవర్ణ్యమునకు నేక ధర్మాన్వయము కలిగినది.

ప్రకాశించుట క్రియ గనుక గజభూభర్తల యేకధర్మాన్వయము క్రియారూపమైనది.

మేడలో వెలుతురు కలుగుటకై యెత్తైన భాగమునఁ బెట్టిన దీపము వీథికిఁగూడ నెట్లు దీపమైనదో యట్లే రాజుతో నన్వయించుటకై చెప్పిన క్రియారూపధర్మము, గజముతోఁగూడ నన్వయించినది. దీనికి మేడమీఁది దీపముతో సాదృశ్యము కలిగినది గనుక దీపకాలంకారమని పేరు పెట్టిరి.

అయినను, పైయుదాహరణములో "ప్రకాశించును" అను క్రియ మొదట గజముతో నన్వయించి పిమ్మట రాజుతో నన్వయించినది గజవర్ణనము ప్రధానమా యేమి? అని శంక రావచ్చును. రాజునుగుఱించి ప్రసంగము చేయునప్పుడు పైయుదాహరణము చదివినచో రాజవర్ణనమే ప్రధాన మనుకొనవలయును. గజమునుగూర్చి ప్రసంగించుతఱిఁ బైయుదాహరణము పఠించి నచో గజవర్ణనమే ప్రధాన మనుకొనవలయును. సరియే. "ఏనుఁగు మదము చేతను, రాజు ప్రతాపముచేతను బ్రకాశించును" అను పఙ్క్తులు రాజప్రసం గావసరమునఁ జెప్పఁబడిన వనుకొనుఁడు. కనుక నిందు రాజవర్ణనమే ప్రధాన మనవలయునుగదా అప్పుడు క్రియ రాజుతో మొదట నన్వయింపవలయునే. పైయుదాహరణములో రాజుతో మొదట నన్వయించుట లేదే. రాజవర్ణనము ప్రధానమని యెట్లు చెప్పఁగలము? అని కొందఱు శంకింపవచ్చును. అట్లుఁడు.

వచ్చినాఁడని గౌరవముకొఱకు వండినపప్పు నతిథిబ్రాహ్మణుని విస్తరిలో మొదట వడ్డించి, తరువాత నల్లుని విస్తరిలో వడ్డించినమాత్రమున సూప మల్లునికొఱకు వండినదికాదు, బ్రాహ్మణుని కొఱకే వండిరని చెప్పవచ్చునా? అట్లే ప్రకాశించు నను క్రియ గజముతో మొదట నన్వయించినను రాజ ప్రసంగావసరమునఁ జెప్పఁబడినది కావున రాజవర్ణనమే ప్రధానమనుట తర్కమునకు విరుద్ధము కాదు.

## 16. ఆవృత్తిదీపకాలఙ్కారః (తద్భేదాః.)

త్రివిధం దీపకావృత్తౌ భవేదావృత్తిదీపకమ్,
వర్షత్యమ్బుదమాలేయం వర్షత్యేషా చ శర్వరీ. 41

ఆవృత్తిదీపకం లక్షయన్ విభజతే. త్రివిధమితి. దీపస్య అనేకోప కారకత్వాద్దీపస్థానీయస్య పదస్య వా అర్థస్య వా పదార్థయోరుభయోర్వా ఆవృత్తౌ సత్యాం క్రమేణ పదావృత్తిదీపకమర్థావృత్తిదీపకం శబ్దార్థోభయా వృత్తిదీపకం చేతి త్రివిధమావృత్తిదీపకం భవేదిత్యర్థః. తత్రాద్యాముదా హరతి. వర్షతీతి. వర్షాసమయే విరహార్తా కాచిత్కాఞ్చిదాహ. ఇయంపురో వర్తినీ అమ్బుదమాలా మేఘపఙ్క్తిః వర్షతి జలం ముఞ్చతీత్యర్థః. ఏషా వర్త మానా శర్వరీ రాత్రిశ్చ వర్షతి, వర్షః సంవత్సర ఇవాచరతి, విరహార్తానాం. రాత్రౌ నిద్రాభావాచ్చిరకాలేనాపి తదనపగమాద్రాత్రిస్సంవత్సరప్రాయా భవతీత్యర్థః, అత్ర వర్షతీత్యేకంపదం వాక్యద్వయే వర్తతే అర్థస్యభిన్నత్వాత్ పదావృత్తిదీపకమ్.

దీపకమున కావృత్తికలిగెనేని "ఆవృత్తి దీపకాలంకార" మగును. ఆవృత్తి యనఁగా మరల వచ్చుట.

ఆవృత్తిదీపకాలంకారము ముత్తెఱంగులు అనఁగా, 1 పదావృత్తి దీపకము, 2 అర్థావృత్తిదీపకము, 3 పదార్థోభయావృత్తిదీపకము. అని.

ఉ. విరహిణియగు నాయిక చెలికత్తెను జూచి, వర్షాసమయమందు "ఈ మేఘపంక్తి వర్షరూపమగుచున్నది."

విరహతప్తులకు రాత్రియందు నిద్రలేమివలన, రాత్రి వర్షము (సంవత్సరము) గాఁ దోఁచుట. ఈవర్షశబ్దమే మేఘపంక్తియందును వర్తించుచున్నది. కనుక పదావృత్తిదీపకము.

అనఁగా, వర్షమగుచున్నది యనునొకపదమే రెండువాక్యములందును ఆవృత్తి యగుచున్నది.

ఉన్మీలన్తి కదమ్బాని స్ఫుటన్తి కుటజోద్గమాః,
మాద్యన్తి చాతకాస్తృప్తా మాద్యన్తి చ శిఖావళాః. 45

ద్వితీయముదాహరతి. ఉన్మీలన్తీతి. కదమ్బాని కదమ్బకుసుమాని ఉన్మీలన్తి వికసన్తి తథా కుటజోద్గమాః గిరిమల్లికాః స్ఫుటన్తి వికసన్తి శబ్దయోః భేదేపి వికాసరూపార్థస్య ఏకత్వాత్తస్యావృత్తత్వేన ఇదమర్థావృత్తిదీపకమ్.

ఇచట వికసించుటయు, స్ఫుటమగుటయును నీరెండుశబ్దములును భేదముగాఁ గన్పట్టినను అర్థమొకటి యగుటంజేసి అర్థావృత్తిదీపకము.

ఉ. కదంబములు వికసించెను. కొండమల్లియలు స్ఫుటమయ్యెను.

తృతీయముదాహరతి—మాద్యన్తీతి. చాతకాః తృప్తాః అన్తరాళఏవ మేఘోదకపానేన సన్తుష్టాస్సన్త మాద్యన్తి మదం గచ్ఛన్తి తథా శిఖావళాః మయూరాశ్చ మాద్యన్తి అత్ర మదప్రాప్తిరూపస్య అర్థస్య మాద్యన్తీతి పదస్య ఉభయస్యాప్యావృత్తత్వాదుభయావృత్తిదీపకమ్.

ఉ. తృప్తిచెందిన చాతకములు, మదించుచున్నవి. నెమళ్లును మదించుచున్నవి. "మదించుచున్నవి" "మదించుచున్నవి" యని రెండుసారు లావృత్తియున్నది కనుక ఉభయావృత్తిదీపకము.

## 17. ప్రతివస్తూపమాలఙ్కారః.

వాక్యయోరేకసామాన్యే ప్రతివస్తూపమా మతా,
తాపేన భ్రాజతే సూరః శూరశ్చాపేన రాజతే. 46

అథ ప్రతివస్తూపమాం లక్షయతి. వాక్యయోరితి. వాక్యయోః ఉపమానోపమేయవాక్యయోః ఏకసామాన్యే ఏకసామాన్యధర్మస్యాన్వయే సతి ప్రతివస్తూపమా మతా ఇష్టా, యత్రోపమానోపమేయపదఘటితవాక్యయో రేకః సాధారణధర్మః పృథఙ్నిర్దిశ్యతే శబ్దభేదేన ప్రతిపాద్యతే తత్ర ప్రతివస్తూపమేత్యర్థః. ఉదాహరతి తాపేనేతి. సూరస్సూర్యః తాపేనాతపేన భ్రాజతే ప్రకాశతే శూరః వీరపురుషః చాపేన ధనుషా రాజతే ప్రకాశతే తేన ఉభయోస్సామ్యం గమ్యతే, సూరఉపమానం శూర ఉపమేయం తత్ప్రతిపాదకవాక్యయో రేకః ప్రకాశనరూపస్సాధారణధర్మః రాజతే భ్రాజతే ఇతి భిన్నపదాభ్యాం నిర్దిశ్యతఇతి ప్రతివస్తూపమా, ప్రతివస్తు ప్రతివాక్యార్థం ఉపమా సాధారణధర్మః యస్యాస్సా ఇతి వ్యుత్పత్తేరన్వర్థసంజ్ఞా.

రెండువాక్యముల కేకసామ్య ముండెనేనిఁ బ్రతివస్తూపమ యగును.

అనఁగా, నుపమానోపమేయభావముగల రెండువాక్యముల కేకసమాన ధర్మ మున్నప్పు డా సమానధర్మమును భిన్నశబ్దములచేతఁ జెప్పుదు మేనిఁ బ్రతి వస్తూపమ యగునని యర్థము.

ఉ. సూర్యుఁడు తాపముచేత నలరును. శూరుఁడు చాపముచేత నొనరును.

సూర్యుఁడు తాపముచేత నెట్లు ప్రకాశించునో శూరుఁడు చాపము చేత నట్లు ప్రకాశించు నని యర్థము గనుక, నీవాక్యములయందు నేకసమాన ధర్మ మేదనఁగాఁ బ్రకాశించుటయే. ఈ ప్రకాశించుటయనునది "అలరుట" "ఒనరుట" అని వేఱు వేఱు పదములచే నుపపాదింపఁబడినది కావునఁ బ్రతివస్తూపమాలంకారము.

## 12. దృష్టాన్తాలఙ్కారః.

చేద్బిమ్బప్రతిబిమ్బత్వం దృష్టాన్తస్తదలఙ్కృతిః;
త్వమేవ కీర్తిమా న్రాజ న్విధురేవహి కాన్తిమాన్. 47

అథ దృష్టాన్తం లక్షయతి చేదితి. అత్ర వాక్యయోరిత్యనుషజ్యతే. వాక్యయోః బిమ్బప్రతిబిమ్బత్వం చేత్ వస్తుతో భిన్నత్వేపి సాదృశ్యాదభి

న్నయోర్ధర్మయోస్సామాన్యధర్మత్వేన పృథగ్వాక్యద్వయేన నిర్దేశో యది తత్ర హి దృష్టాన్తాలఙ్కృతిరిత్యర్థః, యత్ర వాక్యద్వయే భిన్నావేవ ధర్మౌ బిమ్బప్రతిబిమ్బభావేన పృథఙ్నిర్దిష్టౌ తత్ర దృష్టాన్తాలఙ్కారఇతి నిష్కర్షః. ఉదాహరతి. త్వమితి. హేరాజన్ త్వమేవ కీర్తిమాన్ విధుశ్చన్ద్ర ఏవ కాన్తిమాన్ అత్రోపమేయభూతో రాజా ఉపమానభూతో విధుః తద్వాక్యయోర్భిన్నయోరపి కీర్తికాన్త్యోస్సాదృశ్యాదభిన్నయోస్సామాన్యధర్మత్వేన పదభేదేన నిర్దేశాద్దృష్టాన్తాలఙ్కారః.

వాక్యములకు బింబప్రతిబింబత్వ ముండు నేని దృష్టాంతాలంకారమగును.

అనఁగా నుపమానోపమేయవాక్యములయొక్క వేఱువేఱగు ధర్మములను బింబప్రతిబింబభావముచేఁ జెప్పినచో దృష్టాంతాలంకార మగునని యర్థము.

ఉ. ఓరాజా ! నీవే కీర్తిమంతుఁడవు. చంద్రుఁడే కాంతిమంతుఁడు.

---

ఈరెండు వాక్యములకు నుపమానోపమేయభావము కలదు. ఈరెండు వాక్యములయందలి కీర్తిమత్త్వ, కాంతిమత్త్వములు భిన్నధర్మములు. ఈధర్మములు బింబప్రతిబింబభావముచే నిర్దిష్టింపఁబడినవి. కాన దృష్టాంతాలంకారమయ్యెను.

## 19 నిదర్శనాలఙ్కారః (తద్భేదాః).

వాక్యార్థయోస్సదృశయోరైక్యారోపో నిదర్శనా,
యద్దాతుస్సౌమ్యతా సేయం పూర్ణేన్దోరకళఙ్కతా. 48

అథ నిదర్శనా. సా చ త్రివిధా, వాక్యార్థవృత్తినిదర్శనాపదార్థవృత్తినిదర్శనా సదసదర్థబోధనరూపా చేతి. తత్రాద్యాం లక్షయతి. వాక్యార్థయోరితి. సదృశయోర్వాక్యార్థయోరైక్యారోపః అభేదారోపఇతి యత్ సా నిదర్శనేత్యర్థః. ఉదాహరతి. యదితి. దాతుర్వితరణశీలస్య సౌమ్యతా అపరుషత్వమితి యత్ సేయం సౌమ్యతా పూర్ణేన్దోః రాకాచన్ద్రస్య అకళఙ్కతా

కళఙ్కరాహిత్యం యథాపూర్ణేన్దోరకళఙ్కత్వమసమ్భావితం తథా దాతురపి సౌమ్యతా అసమ్భావితా. యో దానశీలః తస్య వినయసమ్పత్తిర్దుర్లభేతియా వత్. ఇదంచ ధనలిప్సయా దాతారం ప్రతిగత్వా తస్మిన్నధిక్షిపతి సతి నిర్విణ్ణస్య యాచకస్య వచనం. అత్ర దాతృసౌమ్యత్వపూర్ణేన్దుకళఙ్కవిధురత్వయోః వాక్యార్థయోర్యత్తచ్ఛబ్దాభ్యామైక్యారోపాదియం వాక్యార్థవృత్తినిదర్శనా.

సమానములైన వాక్యార్థముల కైక్యారోపణము చేసినచో నిదర్శనాలంకార మగును.

అనఁగా నుపమానవాక్యార్థమునకు నుపమేయవాక్యార్థమునకు నభేదము చెప్పుట (అదే యిది యని చెప్పుట) నిదర్శనాలంకారమని యర్థము.

ఉ. దాత కేది సౌమ్యతయో యదియే పూర్ణచంద్రున కకలంకత.

మొదటి వాక్యమున కర్థమైన దాతయొక్క సౌమ్యతకును, రెండవ వాక్యమున కర్థమైన చంద్రాకలంకతకు నభేదము చెప్పఁబడినది. 'అదే యిది' యని చెప్పఁబడినది. దాతృసౌమ్యత యుపమేయము. చంద్రనిష్కళంకత యుపమానము. సదృశము లైన యీ రెండిటికిని నైక్యారోపణము (అదే యిది యని చెప్పుట) చేయఁబడెను గనుక వాక్యార్థవృత్తి నిదర్శనాలంకారము.

పదార్థవృత్తిమప్యేకే వద న్త్యన్యాం నిదర్శనాం,
త్వన్నేత్రయుగళం ధత్తే లీలాం నీలామ్బుజన్మనోః. 49

ద్వితీయం లక్షయతి. పదార్థవృత్తిమితి. ఏకే కేచిదాలంకారికాః పదార్థవృత్తిమపి నిదర్శనామన్యాం వదంతి,యత్రాన్యస్మిన్ పదార్థేఽన్యధర్మస్య ఆరోపోవర్ణ్యతే సా పదార్థవృత్తినిదర్శనేత్యర్థః. ఉదాహరతి. త్వదితి. హే కాన్తే త్వన్నేత్రయుగళం నీలామ్బుజన్మనోః నీలాబ్జయోః లీలాం విలాసంధత్తే అత్రాన్యధర్మస్య లీలారూపస్య అన్యస్మిన్ నయనయుగళే అసంభవతోపి స్థితివర్ణనాదియం పదార్థవృత్తినిదర్శనా.

పదార్థవృత్తితోఁ గూడియున్నచో వేఱొక నిదర్శనయగును. సదృశములైన వాక్యార్థముల కైక్యారోపము నిదర్శన యగునని చెప్పితిమి గదా. పదార్థారోపముకూడ నిదర్శన యగును. మొదటిది, వాక్యార్థవృత్తి నిదర్శన. రెండవది, పదార్థవృత్తినిదర్శన. పదార్థవృత్తి యనఁగాఁ బదార్థ సంబంధము.

ఉ. నీ నేత్రయుగము నల్లకలువలలీలను దాల్చుచున్నది.

ఇట నేత్రయుగళమునందు, నల్లకలువలయందున్న లీలాపదార్థ మారోపింపఁబడినది. అనఁగా శోభ యారోపింపఁబడినది. కనుక పదార్థవృత్తి నిదర్శనాలంకారము.

అపరాంబోధనం ప్రాహుః క్రియయాఽసత్సదర్థయోః, 50
నశ్యేద్రాజవిరోధీతి క్షీణం చన్ద్రోదయే తమః.

తృతీయం లక్షయతి—అపరామితి. యత్కిఞ్చిత్క్రియావిశిష్టస్య కస్యచిదర్థస్య క్రియయా అసత్సదర్థయోరసదర్థస్య సదర్థస్య బోధనం జ్ఞాపనమితియత్, తదపరాం నిదర్శనామేకే ఆహుః. అయమత్ర నిష్కర్షః, యః కశ్చిదర్థః కాఞ్చిత్క్రియాం కుర్వన్ సన్ తయా క్రియయా దృష్టాన్తభూతయా పరాన్ప్రతి అసన్తం సన్తం వా అర్థం జ్ఞాపయంత్సన్నిబద్ధశ్చేత్తద్బోధనమప్యన్యాం నిదర్శనామన్యే మన్యంతే ఇతి. తథా చ అసదర్థబోధనరూపా సదర్థబోధనరూపా చేతి ద్వివిధా తత్రాద్యాముదాహరతి. నశ్యేదితి. చన్ద్రోదయే తమః రాజవిరోధి నశ్యేత్ నాశం ప్రాప్నుయాదితి బోధయదేవ క్షీణం నష్టమభూదిత్యక్షరార్థః, బోధయదిత్యస్య ఇతినైవ గమ్యమానత్వాదప్రయోగః. అయమర్థః-రాజ్ఞా చన్ద్రేణ సహావిరోధి తమః స్వయం క్షీణం సత్ స్వనాశక్రియయా దృష్టాన్తభూతయా యః కోఽప్యహమివ రాజవిరోధిచేత్ నశ్యేదితి పరాన్ప్రత్యనర్థపర్యవసాయినమర్థం జ్ఞాపయత్సదేవ నష్టమభూదితి. అత్ర రాజవిరోధేన నాశవిశిష్టస్య తమసః స్వనాశక్రియయా పరాన్ప్రతి రాజవిరోధ్యేవం నశ్యేదితి అసదర్థబోధనత్వ వర్ణనాదియ మసదర్థబోధనరూపా నిదర్శనా.

ఏదేని యొకకార్యమును జేయుచు, దానిని దృష్టాంతముగాఁ గనం బఱచి యాకార్యముచేతనే యితరులనుగూర్చి కీడునుకాని మేలునుగాని బోధించునో యాబోధనములు అసదర్థబోధనరూపయనియు, సదర్థబోధన రూపయనియు నిరుతెఱంగు లగును.

ఉ. చంద్రుఁ డుదయింపఁగా చీఁకటియు, రాజవిరోధియు నశించును.

ఇందు రాజగు చంద్రునకు విరోధియైన చీఁకటి చంద్రోదయము కాఁగానే తనంత నశించునసెడి దృష్టాంతముచేత రాజవిరోధియు నశించునని లోకులకు బోధమగునట్లు వర్ణింపఁబడుటవలన నిది అసదర్థబోధనరూపానిదర్శనాలంకార మగును.

ఉదయన్నేవ సవితా పద్మేష్వర్పయతి శ్రియమ్,
విభావయన్సమృద్ధీనాం ఫలం సుహృదనుగ్రహమ్. 51

అథ ద్వితీయామేకేన శ్లోకేనోదాహరతి. ఉదయన్నితి. సవితా సూర్యః ఉదయన్ ప్రాదుర్భవన్ అభ్యుదయం గచ్ఛంన్సన్నేవ సమృద్ధీనాం సంపదాం సుహృదనుగ్రహం ఫలం విభావయన్ పరాన్ప్రతి బోధయన్ పద్మేషు శ్రియం కాన్తిం సమృద్ధిం చ అర్పయతి దదాతి. అయమర్థః-సవితా స్వస్యోదయసమయ ఏవ పద్మేషు లక్ష్మీం నిదధానస్సన్ తయా లక్ష్మ్యాధాన క్రియయా సమృద్ధీనాం సుహృదనుగ్రహ ఏవ ముఖ్యం ఫలం అన్యోపి స్వో దయకాల ఏవ స్వసుహృద్భ్యః అహమివ సమృద్ధిం దద్యాదితి పరాన్ప్రతి శ్రేయస్కరమర్థం బోధయన్నిబద్ధ ఇతి ఇయం సదర్థబోధనరూపా నిదర్శనా.

సూర్యుఁడు తనయుదయముననే లేక, సంపద నొందునపుడే, పద్మములకుఁ గాంతి నిచ్చుట స్వభావమేయైనను, ఆకాంతినిఁ గలుగఁజేయుట యను కార్యముచేత సంపదలకు ఫలము స్నేహితులయందు దయ యుంచ వలయునని బోధించుటచే నిది సదర్థబోధనరూపనిదర్శనాలంకారమగును.

ఉ. సూర్యుఁ డుదయముకాఁగానే. స్నేహితులకు అనుగ్రహముజేసెను.

## 20. వ్యతిరేకాలఙ్కారః.

వ్యతిరేకో విశేషశ్చేదుపమేయోపమానయోః,
శైలా ఇవోన్నతాస్సన్తః కింతు ప్రకృతికోమలాః. 52

అథ వ్యతిరేకం లక్షయతి. వ్యతిరేకఇతి. ఉపమేయోపమానయోః విశేషః వైలక్షణ్యం వర్ణితం చేదయం వ్యతిరేక ఇత్యర్థః. అయంత్రిప్రకారః, ఉపమేయాధిక్యపర్యవసాయీ ఉపమేయన్యూనత్వపర్యవసాయీ అనుభయపర్యవసాయీ చేతి. తత్రాద్యముదాహరతి శైలాఇతి. సన్తః సత్పురుషాః శైలాః పర్వతా ఇవోన్నతాః కింతు ప్రకృత్యా కోమలాః శైలాస్తు ప్రకృతికఠినా ఇతి భావః అత్రోపమానశైలాపేక్షయా ప్రకృతికోమలత్వేన సతామాధిక్యవర్ణనాదయముపమేయాధిక్యపర్యవసాయీ వ్యతిరేకః, ఏవమన్యత్రాప్యూహనీయమ్.

విషయి (ఉపమానము), విషయము (ఉపమేయము), ఈరెండిటిలో దేనికైన నొకదాని కాధిక్యము చెప్పుదుమేని వ్యతిరేకాలంకారమగును.

ఉ. ఆర్యులు కొండవలె సమున్నతులు కాని, వారు స్వభావముచేఁ గోమలులు.

ఇట నుపమానము కొండలు. ఉపమేయ మార్యులు. కొండలకు లేని కోమలత్వ మార్యులకుఁ జెప్పఁబడినది. అనఁగా నార్యుల కాధిక్యము చెప్పఁబడినది. ఆర్యు లుపమేయము కావున నిం దుపమేయమున కాధిక్యము స్పష్టము. అందుచే వ్యతిరేకాలంకారము.

ఇట్లే యుపమానమున కాధిక్యము చెప్పినను వ్యతిరేకాలంకారమగును.

## 21. సహోక్త్యలఙ్కారః.

సహోక్తి స్సహభావశ్చేద్భాసతే జనరఞ్జనః,
దిగన్తమగమత్తస్య కీర్తిః ప్రత్యర్థిభి స్సహ. 53

సహోక్తిం లక్షయతి సహోక్తిరితి. జనరఞ్జనః లోకానన్దకరః సహభావః సాహిత్యం భాసతేచేత్సహోక్తిర్నామాలఙ్కారఇతి నిష్కర్షః. యత్ర సహృదయహృదయాహ్లాదకరః కస్యచిత్కేనచిత్సహభావః వర్ణ్యతే తత్ర సహోక్తిః జనరఞ్జన ఇతి విశేషణాదనేనసార్ధమిత్యాదిప్రయోగే న సహోక్తిః, తత్ర సహభావస్య చమత్కారకారిత్వాభావాత్. ఉదాహరతి. దిగన్తమితి. తస్య రాజ్ఞః కీర్తిః ప్రత్యర్థిభిః శత్రుభిస్సహ దిగన్తమగమత్ ప్రాప్తా. అత్ర యదా నిజప్రతాపాదిజనితా కీర్తిర్దిగన్తం వ్యాప్తా తదానీమేవ శత్రవః పలాయ్య దిగన్తానేవ ప్రాప్తా ఇత్యేవంవిధతాత్పర్యగర్భత్వేన చమత్కారకారిణస్సహభావస్య వర్ణనాత్సహోక్తిః.

సహభావము జనరంజకముగా (ఆహ్లాదజనకముగా) నుండునేని సహోక్త్యలంకార మని యాలంకారికులు చెప్పుదురు.

ఒకదానికిఁ బ్రాధాన్యముచేత నన్వయము కలుగుచుండఁగా, నప్రధానమైన యింకొకదానికి సహశబ్దార్థముచేత నన్వయము కలుగవలయును. అట్లు కలిగినప్పుడు జనరంజకముగఁ గూడ నుండవలయును. చమత్కృతిజనకముగా నుండవలయు నని యర్థము.

ఉ. అతని శత్రువులతోఁగూడ నతనికీర్తి దిగంతములయందు వ్యాపించెను.

ఇందుఁ గీర్తి వ్యాపించె ననుట ప్రధానవిషయము. వ్యాపించెను అనునది ప్రధానమైనకీర్తితో నన్వయించుచు, తో అను సహార్థబలముచేత శత్రువులుకూడ వ్యాపించి రని తేలునుగాన నప్రధానత్వముగల శత్రువులతోఁ గూడ నన్వయించుచున్నది. శత్రువులు దిగంతములవఱకుఁ బాఱిపోయి రనియు, కీర్తి దిగంతములవఱకు వ్యాపించె ననియును దాత్పర్యము. ఇట్లు చెప్పుటలోఁ జమత్కారము కలదని చదువరులకు వేఱుగ నుడువవలసినపని లేదు. మఱియొక యుదాహరణము నిచ్చుచున్నాను.

కుముదములతోఁబాటు కామము నుల్లసింపఁజేయుచుఁ, జీఁకటిగుంపులతోఁబాటు ధైర్యము నుత్సారించుచు, సరోజషండములతోఁబాటు చిత్తము నామీలనముచేయుచుఁ జంద్రకిరణము లంతట సంచరించుచున్నవి.

ఇందు సహార్థబలముచేత నప్రధానమునకుఁ గూడ నన్వయమును, జమత్కృతి జనకత్వమును గలవు గనుక సహోక్త్యలంకారము.

రాముఁడు లక్ష్మణునితోఁగూడి గహనమైన యడవికిఁబోయెను. అను వాక్యములో సహార్థమున్నదిగాని సామాన్యవాక్యమే. చమత్కారమేమియు లేదు. జనరంజనమును లేదు. కనుక నీవాక్యములో నలంకారము లేదు.

## 22. వినోక్త్యలఙ్కారః (తద్భేదాః)

వినోక్తిశ్చేద్వినా కించిత్ప్రస్తుతం హీనముచ్యతే,
విద్యా హృద్యాపి సావద్యా వినా వినయసమ్పదమ్. 54

అథ వినోక్తిః. సాచ ద్విధా, కించిద్వినా హేయస్వరూపా కించిద్వినా రమ్యస్వరూపా చేతి. ఆద్యాం లక్షయతి. వినోక్తిరితి. కించిద్వినా ప్రస్తుతం వర్ణ్యం హీనం నికృష్టం ఉచ్యతే చేత్ హీనత్వేన వర్ణ్యతే యదీత్యర్థః. తర్హి వినోక్తిర్నామాలఙ్కారః. ఉదాహరతి విద్యేతి. హృద్యా మనోహరాపి యా విద్యా వినయసంపదం వినా వినయసమృద్ధిమన్తరా వర్తత ఇతి శేషః, సా అవద్యా దుష్టా, అత్ర విద్యాయాః వినయసంపత్తిం వినా హైన్యవర్ణనాద్వినోక్తిః.

అల్పమైన వస్తువు సెడఁబాయుటవలనఁ బ్రస్తుతము (వర్ణ్యము) నకు హైన్యము చెప్పుదుమేని వినోక్తి యగును.

ఉ. వినయసంపదలేనివిద్య మంచిదైనప్పటికి నవిద్యయేకదా? విద్య కానిదే కదా.

ఇట విద్య ప్రస్తుతము (వర్ణ్యము). అల్పమైనది వినయము. అల్పమైన అనఁగా నంతగాఁ బ్రధానముకాని, వినయము లేకపోవుటవలన విద్యకు హైన్యము (దుష్టత్వము) చెప్పఁబడినది కావున వినోక్త్యలంకారము.

తచ్చేత్కిఞ్చిద్వినా రమ్యం వినోక్తిస్సాపి కథ్యతే,
వినా ఖలైర్విభాత్యేషా రాజేన్ద్ర భవతస్సభా. 55

ద్వితీయాం లక్షయతి. తదితి. తత్ ప్రస్తుతం కిఞ్చిద్వస్తు వినా రమ్యం చేత్ సున్దరం యది తర్హి సాపి వినోక్తిరితి కథ్యత ఇత్యర్థః. ఉదాహరతి.

వినేతి. హే రాజేన్ద్ర భవత ఏషా సభా ఆస్థానమణ్డపః ఖలైర్వినా దుర్జన సమ్పర్కం వినా విభాతి. అత్ర సభాయాః ఖలసమ్పర్కం వినా రమ్యత్వ వర్ణనాద్వినోక్తిః.

అల్పవస్తువును బాయుటవలనఁ బ్రస్తుతమునకు రమ్యత్వము చెప్పఁబడు నేని నదియు వినోక్తియే యగును.

ఉ. పాపులను బాసి యీ నీసభ, ఓరాజా ! ప్రకాశించుచున్నది.

ఇటఁ బ్రస్తుతము సభ. అల్పత్వముగల పాపులు లేనికారణమున సభకు రామణీయకము చెప్పఁబడినది కావున వినోక్తి యాయెను.

## 23. సమాసోక్త్యలఙ్కారః.

సమాసోక్తిః పరిస్ఫూర్తిః ప్రస్తుతేఽప్రస్తుతస్య చేత్,
అయమైన్ద్రీముఖం పశ్య రక్తశ్చుమ్బతి చన్ద్రమాః. 56

అథ సమాసోక్తిం లక్షయతి. సమాసోక్తిరితి. ప్రస్తుతే ప్రస్తుతవృత్తాన్తే వర్ణితే సతి అప్రస్తుతస్యాప్రకృతస్య పరిస్ఫూర్తిశ్చేత్ ప్రతీతిర్యది తర్హి సమాసోక్తిః, సమాసేన సంక్షేపేణ ప్రకృతాప్రకృతవృత్తాంతవర్ణనాదియ మన్వర్థసంజ్ఞా. ఉదాహరతి. అయమితి కస్యచిత్కాముకస్య కాంచి త్కాముకీముద్దిశ్య ఇయముక్తిః హే ప్రియే అయం పరిదృశ్యమానః చన్ద్రమా శ్చన్ద్రః రక్తః లోహితస్సనైన్ద్ర్యాః ప్రాచ్యాః ముఖం అగ్రభాగం చుమ్బతి స్పృశతి పశ్యవిలోకయేతి ప్రస్తుతే వృత్తాన్తే వర్ణ్యమానే ముఖశబ్దస్య ప్రారమ్భ వదనసాధారణ్యాత్ చుమ్బతీత్యస్య సంస్పర్శవదనసంయోగసాధారణ్యా ద్రక్తశబ్దస్య లోహితకాముకసాధారణ్యాచ్చన్ద్రమశ్శబ్దగతపుల్లిఙ్గేన ఐన్ద్రీ శబ్దగత స్త్రీలిఙ్గేన చ రక్తః కాముకస్సన్ ఐన్ద్ర్యాః ఇన్ద్రసంబన్ధోపస్కృత పరాఙ్గనాయాః ముఖం వదనం చుమ్బతి స్వవదనేన తద్వదనం సంయోజయతీ త్యేవం ప్రకారః ఇన్ద్రసంబన్ధోపస్కృతపరవనితాసక్తకాముకవృత్తాన్తః ప్రతీ యత ఇతి సమాసోక్తిః.

ప్రస్తుతము (వర్ణ్యము) చెప్పినప్పు డప్రస్తుతము మనకుఁ బ్రస్తుతము కానిది) స్ఫురించు నేని సమాసోక్తి యనంబడును.

ఉ. ప్రాచీ (ఐంద్రి) ముఖమునుఁ జంద్రుఁడు రక్తుఁడై (అరుణకాంతి గలవాఁడై) ముద్దుపెట్టుకొనుచున్నాఁడు చూడు.

ఇటఁ బ్రస్తుతము చంద్రోదయవర్ణనము. ఈవర్ణనము వినఁగానే మన కప్రస్తుత మొకటి తోఁచుచున్నది. చంద్రుఁ డనుటవలన నొకనాయకుఁడును, చంద్రసంబంధిత్వముగల వనితను జంద్రుఁడు ముద్దుపెట్టుకొనె ననుట వలన నాయకుఁడు స్వభార్యను గాక పరవనితను ముద్దుగొనె ననుటయుఁ, రక్తుఁడై యనుటవలన నాయకునికాముకత్వమును దోఁచుచున్నవి. మొత్తము మీఁదఁ బరవనితాసక్తుఁ డైన యొకపురుషునివృత్తాంతము స్ఫురించుచున్నది. చంద్రోదయము ప్రస్తుతము, పరవనితను నాయకుఁడు కాముకుఁడై చుంబించుట యప్రస్తుతము. కనుక సమాసోక్త్యలంకారము.

## 24. పరికరాలఙ్కారః.

అలఙ్కారః పరికరస్సాభిప్రాయవిశేషణైః,
సుధాంశుకలితోత్తంస స్తాపం హరతు వశ్శివః. 57

పరికరం లక్షయతి.

అలఙ్కారఇతి. సాభిప్రాయవిశేషణైః అర్థవిశేషవిషయకతాత్పర్యగర్భై ర్విశేషణైర్హేతుభిః పరికరః పరికరాఖ్యోఽలఙ్కారః, యత్ర సాభిప్రాయవిశేషణాని ప్రయుజ్యన్తే తత్ర పరికరాలఙ్కార ఇత్యర్థః. ఉదాహరతి. సుధాంశ్వితి. సుధాంశుకలితః చన్ద్రకృతః ఉత్తంసః శేఖరో యస్య స తథోక్తః శివః వః తాపం మనస్తాపం హరతు నివర్తయతు. అత్ర సుధాంశుకలితేత్యాది విశేషణం తాపహరణసామర్థ్యాభిప్రాయగర్భం అతః పరికరః.

విశేషము సాభిప్రాయమయ్యెనేనిఁ బరికరాలంకార మగును.

ఉ. చంద్రుని శిరస్సున ధరించిన శివుఁడు మీతాపమును బోఁగొట్టును గాక.

చంద్రుని శిరస్సున ధరించిన యనువిశేషణము సాభిప్రాయము. చంద్రుఁడు చల్లనివాఁడనియుఁ, జల్లనివానిని ధరించినవానికిఁ దాపహారణ

సామర్థ్య ముండుననియు నభిప్రాయము. ఈయభిప్రాయ మంతయుఁ జంద్రుని శిరస్సునధరించిన యనువిశేషణములో నిమిడి యున్నది.

### 25. పరికరాఙ్కురాలఙ్కారః

సాభిప్రాయే విశేష్యే తు భవేత్పరికరాఙ్కురః,
చతుర్ణాం పురుషార్థానాం దాతా దేవశ్చతుర్భుజః. 58

పరికరాఙ్కురం లక్షయతి.

సాభిప్రాయ ఇతి. విశేష్యే తు సాభిప్రాయే సతి పరికరాఙ్కురాఖ్యోఽలఙ్కారో భవేత్, యత్ర విశేష్యమభిప్రాయగర్భం స్యాత్తత్ర పరికరాఙ్కురస్స్యాదిత్యర్థః. ఉదాహరతి. చతుర్ణాం పురుషార్థానాం ధర్మార్థకామమోక్షాణాం దాతా దేవః తద్దానసమర్థా దేవతా చతుర్భుజః విష్ణురేవ. అత్ర చతుర్భుజత్వాద్విష్ణురేవ యుగపచ్చతుర్విధపురుషార్థప్రదానసమర్థః నాన్యో దేవ ఇత్యభిప్రాయగర్భం చతుర్భుజ ఇతి విశేష్యమ్.

విశేష్యము సాభిప్రాయ మయ్యేనేని బరికరాంకురాలంకార మగును.

ఉ. చతుర్విధపురుషార్థముల నిచ్చువాఁడు దేవుఁడు. చతుర్భుజుఁడు.

చతుర్భుజునికి నాలుగుహస్తము లుండుననియు నాల్గు హస్తములతో నాల్గు పురుషార్థముల నిచ్చుటకు సమర్థుఁ డనియు నభిప్రాయము. ఈయభిప్రాయమంతయు "చతుర్భుజుఁడు" అను విశేష్యమునందే యిమిడియున్నది. కనుక, పరికరాంకురము.

### 26. శ్లేషాలఙ్కారః (తద్భేదాః).

నానార్థసంశ్రయశ్శ్లేషో వర్ణ్యావర్ణ్యోభయాశ్రితః,
సర్వదో మాధవః పాయాత్సయో గఙ్గా మదీధరత్. 59

అథ శ్లేషః. సచ త్రివిధః ప్రకృతానేకగోచరః, అప్రకృతానేకగోచరః, ప్రకృతాప్రకృతానేకగోచరశ్చేత్యభిప్రాయేణ తం లక్షణోక్తిపూర్వకం విభజతే.

నానార్థేతి. నానార్థసంశ్రయః అనేకార్థగోచరః వర్ణ్యావర్ణ్యో భయాశ్రయః కేవలప్రకృతగోచరః కేవలాప్రకృతగోచరః తదుభయవిషయ శబ్దవిన్యాసరూపః ఇతి త్రివిధః శ్లేష ఇత్యర్థః. తత్ర కేవలప్రకృతగోచర ముదాహరతి సర్వదో మాధవ ఇతి. సర్వదః సర్వార్థప్రదః సః మాధవః పాయాత్ రక్షతు యః అగం గోవర్ధనాఖ్యగిరిం గాం భువం అదీధరత్ భృశం బిభర్తి స్మ, శివపక్షేతు ఉమాధవః సర్వదా పాయాత్ యః శివః గఙ్గాం అదీధరత్ శిరసా వహతి స్మ.

నానార్థసంశ్రయము శ్లేషము. అనఁగా ననేకార్థములుగల శబ్దముల నుపయోగించితిమేని శ్లేషాలంకార మగును.

ఉ. రాజు కువలయానందకరుఁడు.

ఇట రాజు కువలయశబ్దములకు నానార్థములు కలవు. రాజనఁగాఁ జంద్రుఁడు, ఱేఁడు, కువలయ మనఁగా భూమి, కలువపువ్వు. ఒకటి కంటె నెక్కువ యర్థము లిందున్నవి గాన శ్లేషాలంకారము.

ఈశ్లేషము కేవల ప్రకృతశ్లేషము, కేవలా ప్రకృతశ్లేషము, ప్రకృతా ప్రకృతశ్లేషము నని మూఁడువిధములుగా నున్నది.

అబ్జేన త్వన్ముఖం తుల్యం హరిణాహితసక్తినా,
ఉచ్చరద్భూరికీలాలశ్శుశుభే వాహినీపతిః. 60

ద్వితీయముదాహరతి. అబ్జేనేతి. హే ప్రియే హరిణా సూర్యేణ ఆహితా నిహితాసక్తిరాసక్తిర్యస్య తేన అబ్జేన పద్మేన, తథా హరిణేన మృగేణ ఆహితాసక్తిర్యస్య తేన అబ్జేన చన్ద్రేణ చ త్వన్ముఖం త్వద్వదనం తుల్యం సమం. అత్ర అబ్జపదస్యోపమానత్వేన అప్రకృతపద్మచన్ద్రగోచ రత్వాదప్రకృతశ్లేషః, అత్రాబ్జేనేత్యత్ర ఏకనాళావలమ్బిఫలద్వయాపదర్థ ద్వయప్రతీతేరర్థశ్లేషః. హరిణాహితసక్తినేత్యత్ర జతుకాష్ఠవచ్ఛబ్దశ్లేషః.

తృతీయముదాహరతి. ఉచ్చరదితి. ఉచ్చరదుద్గచ్ఛత్ భూరి బహుళం కీలాలం శోణితం యస్య సః * 'శోణితేమ్భసి కీలాల'మిత్యమరః. వాహినీ పతిః సేనాపతిః శుశుభే దిదీపే, తథా ఉజ్జృమ్భమాణం భూరికీలాలముదకం

యస్య సః వాహినీపతిః సముద్రః శుశుభే. అత్ర సేనాపతేః ప్రకృతత్వం సముద్రస్యాప్రకృతత్వమతః ప్రకృతాప్రకృతగోచరశ్లేషః.

రెండర్థములను బ్రకృతములు (ప్రస్తుతములు) గా నుండునేని బ్రకృత శ్లేష మనంబడును. అనఁగా రెండర్థములును బ్రధానములుగా నుండునేని కేవలా ప్రకృతశ్లేషమగును.

**N. B.** ఇచ్చట ఆంధ్రచంద్రాలోక మర్యాద ననుసరించి కొన్ని యుదాహరణము లుదహరింపఁబడినవి.

ఉ. పుష్కరనేత్రుఁడు, భువనరక్షణ చతురాత్మభుజపటిష్ఠుఁడు, అసమ బాణాంతకుఁడు, ఉడుకలాపావతంసుఁడు. అవనివాసుఁడు, మాధవుఁడు మమ్మనుదినము ప్రోవుతను.

(1) పుష్కర (2) నేత్రుఁడు = సర్పములు వస్త్రములుగాఁగలవాఁడు (ఉత్తరీయములుగా వేసికొనువాఁడు); భువన=లోకములను, రక్షణ=రక్షించుట యందు, చతుర=చాతుర్యముగల, ఆత్మ = స్వకీయమైన, భుజ = భుజములచేత, పటిష్ఠుఁడు = మిక్కిలి సామర్థ్యము కలవాఁడు; అసమ బాణాంతకుఁడు = అసమబాణుఁడైన మన్మథునిఁ గూల్చినవాఁడు; ఉడుకలాప = నక్షత్రకళల కధిపతియైన చంద్రుఁడు, అవతంసుఁడు = శిరోభూషణముగాఁ గలవాఁడు; (3) అవనివాసుఁడు = భూమియే వస్త్రముగాఁ గలవాఁడని చెప్పవచ్చునుగాని శివునికి ధరాంబరుఁడని ప్రసిద్ధిలేదు. దిగంబరుఁడని ప్రసిద్ధి యున్నది. కనుక నవనివాసుఁ డనఁగా భూమియందంతట నుండువాఁడని యర్థము చెప్పికొనవల యును. ఉమాధవుండు=పార్వతీ భర్తయైన శివుఁడు; అనుదినము=ప్రతిదినము; మమ్ముఁ బ్రోవుతక్ = మమ్ము రక్షించుఁగావుత. ఇది శివుని పరమైన యర్థము. ఈ యర్థముకూడఁ బ్రకృతమే అనఁగాఁ బ్రధానమే. హరిహరుల పరములైన రెండర్థములు ప్రకృతములు కావున నిది ప్రకృతశ్లేష మనంబడును.

ఒక యర్థము ప్రకృతమై యుండఁగా నప్రకృతార్థము మఱియొకటి తోఁపట్టినయెడల నప్రకృతశ్లేష మగును.

ఉ. ఆకామిని యబ్జసుందరముఖ, ప్రవాళాధరోష్ఠ, కాంచనాభాంగి, అచలోరుకటి.

ఆకామిని పద్మమువలె సుందరమైన ముఖము కలది యని, పవడము వంటి పెదవి కలది యని, బంగారముతో సమానమైన దేహము కలది యని, కొండవలెఁ బెద్దదైన నితంబము కలది యని యర్థము.

1. 'పుష్కరమంబునిద్వీపే, భేషజభేదేసారసతీర్థాహికరికరాగ్రేషు' అని నానార్థరత్నమాల.

2. 'నేత్రం వస్త్రేక్షి వైశాఖే' అని నానార్థరత్నమాల.

అవనివాసుఁ డనుటకంటె, అగనివాసుఁడన్న యుక్తము. అగనివాసుఁడు = పర్వతము నివాసము గలవాఁడు. అగ = పాముమీద, నివాసుఁడు = శయనించువాఁడు.

అబ్జమునకుఁ జంద్రుఁడనియుఁ, బ్రవాళమునకుఁ జిగురనియుఁ, గాంచనమునకు సంపెంగయనియు, నచల యనఁగా భూమి యనియు నర్థాంతరములు గలవు గాన, నాపె చంద్రునివలె సుందరమైన ముఖము కలదియని, చిగురుటాకువంటి పెదవి కలది యని, సంపెఁగ పూవువలెఁ బరిమళము కలిగి మృదువైన దేహము కలది యని, భూచక్రమంత పెద్దపిఱుఁదులు కలది యని మఱి యొక యర్థము చూపట్టుచున్నది. ఇది ప్రధానమైన యర్థము కాదు. అనఁగాఁ బ్రకృతము కాదన్నమాట. కనుక నప్రకృతశ్లేష మనంబడును.

ప్రకృతము, అప్రకృతము రెండును గీర్తింపఁబడినచోఁ బ్రకృతాప్రకృతశ్లేష మగును.

ఉ. ఉచ్చరద్భూరికీలాలుఁడైన వాహినీశుఁడు రాజిల్లెను.

ఉచ్చరత్ = పైకిఁ గారుచున్న; భూరికీలాలుఁడు = చాలరక్తము కలవాఁడు; ఐన; వాహినీశుఁడు = సేనాపతి; రాజిల్లెను = ఒనరెను.

ఇది ప్రకృతార్థము. అనఁగా వర్ణింపఁదలఁచిన దీవిషయమే. సేనాపతి వర్ణనమే ప్రకృతమన్నమాట.

ఉచ్చరత్=పైకిలేచుచున్న; భూరికీలాలుఁడు=చాల జలముకలవాఁడు; ఐన, వాహినీశుఁడు=నదుల భర్తయైన సముద్రుఁడు; రాజిల్లెన్=ఒనరెను

ఇది యప్రకృతార్థము. ఇవ్విధమునఁ బ్రకృతాప్రకృతార్థములు రెండును స్ఫుటముగఁ గన్పట్టుచున్నవి. ఇయ్యది ప్రకృతాప్రకృతశ్లేష మనం బడును.

## —॰ 27. అప్రస్తుతప్రశంసాలఙ్కారః. ॰—

అప్రస్తుతప్రశంసా స్యాత్సా యత్ర ప్రస్తుతాశ్రయా,
ఏకః కృతీ శకున్తేషు యోఽన్యం శక్రా న్న యాచతే. 61

అథాప్రస్తుతప్రశంసాం లక్షయతి. అప్రస్తుతప్రశంసేతి. తత్రాప్రస్తుతప్రశంసా స్యాదితి యోజనా ప్రథమం జ్ఞేయా. కుత్రేత్యత్రాహ. సేతి. యత్ర సా అప్రస్తుతప్రశంసా అప్రస్తుతవృత్తాంతవర్ణనం ప్రస్తుతాశ్రయా ప్రస్తుతవృత్తాంతప్రతీతిపర్యవసాయినీ స్యాదితి సంబన్ధః. యత్ర ప్రస్తుతవృత్తాంతప్రత్యాయనాయాప్రస్తుతవృత్తాన్తో వర్ణ్యతే తత్రాప్రస్తుత ప్రశంసాఖ్యోఽలఙ్కార ఇతి నిష్కర్షః. అత్రాప్రస్తుతసామాన్యాత్ప్రస్తుత విశేష ప్రతీతిః అప్రస్తుతవిశేషా త్ప్రస్తుతసామాన్యప్రతీతిః అప్రస్తుతకారణాత్ ప్రస్తుతకార్యప్రతీతిః అప్రస్తుతకార్యాత్ప్రస్తుతకారణప్రతీతిః అప్రస్తుతసరూపాత్ప్రస్తుతసరూపప్రతీతిశ్చేత్యప్రస్తుతప్రశంసా పఞ్చప్రకారా. తత్ర సారూప్యనిబన్ధనాప్రస్తుతప్రశంసాముదాహరతి. ఏక ఇతి. యశ్చాతకః శక్రాదిన్ద్రాదన్యమితరం ప్రభుం న యాచతే. * 'సర్వంసహాపతితమమ్బు నచాతకానా' మితి వచనాదిన్ద్రో యదా వర్షతి తావత్పర్యన్తం ప్రతీక్ష్య తదుత్సృష్టోదకమన్తరాళ ఏవ చాతకో గృహ్ణాతీతి ప్రసిద్ధిః సః ఏక ఏవ చాతకః శకున్తేషు పక్షిషు మధ్యే కృతీ నిపుణః నత్వన్యే పక్షిణ ఇత్యర్థః. అత్ర సార్వభౌమం వినాన్యం క్షుద్రం రాజానం న ప్రార్థయామీత్యభిమానశాలినో వృత్తాన్తస్య వర్ణనీయస్య ప్రత్యాయనార్థం తత్సరూపాప్రస్తుతచాతకవృత్తాన్తో వర్ణిత ఇతీయమప్రస్తుతప్రశంసా. ఉదాహరణాన్తరాణ్యూహ్యాని.

ప్రస్తుతము దోఁచునట్లుగా నప్రస్తుతమును జెప్పుదుమేని నప్రస్తుత ప్రశంస యగును.

ఉ. పక్షులలో నొక్కటియె, సుకృతి. అది యింద్రునిఁ దప్ప మఱి యొక్కరిని యాచింపదు.

ఇట నింద్రుని యాచించుపక్షి చాతకము. వర్షముకొఱకుఁజాతకమెదురు చూచును గావునను, వర్షమును గురియించునది యింద్రుఁడు గావునను చాతకపక్షి యింద్రుని యాచించు నని చెప్పఁబడినది. చాతకవర్ణనముచేత క్షుద్రులను యాచింపని యొకపురుషుఁడు గోచరించుచున్నాఁడు. క్షుద్రులను యాచింపని పురుషునిఁ బ్రశంసింపఁ దలఁచి దానికి బదులుగ నప్రస్తుతమైన చాతకమును బ్రశంసించినాఁడు. అనఁగా చాతకపక్షి యెదుట లేకపోయినను, దానిని వర్ణించుట యుద్దేశము కాకపోయినను దానినిఁ బ్రశంసించినాఁడు. కనుక నప్రస్తుత ప్రశంస చేయఁబడినది. ఆ యప్రస్తుత ప్రశంస, ప్రస్తుతమైనక్షుద్రులయాచింపనిసుకృతిప్రశంసయందుఁ బర్యవసించినది. కావున నప్రస్తుతప్రశంసాలంకారము.

## 28. ప్రస్తుతాఙ్కురాలఙ్కారః.

ప్రస్తుతేన ప్రస్తుతస్య ద్యోతనే ప్రస్తుతాఙ్కురః,
కిం భృఙ్గ సత్యాం మాలత్యాం కేతక్యా కణ్టకేద్ధయా. 62

అథ ప్రస్తుతాఙ్కురం లక్షయతి.

ప్రస్తుతేనేతి. ప్రస్తుతేన. ప్రస్తుతవర్ణనేన ప్రస్తుతస్య ప్రస్తుతవృత్తాన్తస్య ద్యోతనే సతి ప్రస్తుతాఙ్కురాలఙ్కారః, యత్ర ప్రస్తుతవృత్తాన్తప్రత్యాయనాయ ప్రస్తుతాన్తరవృత్తాంతఏవ వర్ణ్యతే తత్ర ప్రస్తుతాఙ్కురాలఙ్కారః. ఉదాహరతి. కిమితి. హేభృఙ్గ మాలత్యాం సుమనోలతాయాం సత్యాం విద్యమానాయాం కణ్టకైస్సూచికల్పైస్సూక్ష్మావయవైరిద్ధ

యా వ్యాప్తయా కేతక్యా కేతకీముకులేన కిం? కిం ప్రయోజనం? అతిమృదులాం సౌన్దర్యశాలినీం సుమనోలతాం విహాయ తీక్ష్ణకణ్టకావృతే కేతకీముకుళే క్రీడా యత్నో వ్యర్థ ఏవేతి భావః. అత్రోద్యానే స్వకాన్తేన సాకం రమమాణాయాస్సౌన్దర్యాభిమానిన్యాస్స్వకాన్తస్య పరవనితాసక్తత్వం నివర్తయితుమిచ్ఛన్త్యాః కస్యాశ్చిత్కాముక్యా వచనమిదం. తతశ్చ. హే కాన్త అతిసౌన్దర్యవత్యాం మయి స్థితాయాం శ్వశురదేవరాదిక్రూరజనపరివృతాయాం పరవనితాయాం కిమిత్యనురక్తోసీతి ప్రస్తుతవృత్తాన్తే వర్ణనీయే సతి తత్ప్రత్యాయనార్థం తత్సరూపః ప్రస్తుత ఏవ భృఙ్గవృత్తాన్తో వర్ణిత ఇతి భవతి ప్రస్తుతాఙ్కురః.

ప్రస్తుతమైనదానినిఁ బ్రశంసించుటచేఁ దత్ప్రశంస ప్రస్తుతమైన మఱియొకదాని ప్రశంసయందుఁ బర్యవసించెనేనిఁ బ్రస్తుతాంకురమగును.

ఉ. ప్రియునితోఁగూడి యుద్యానవనమున విహరించెడు నొకకామిని తుమ్మెదను జూచి యిట్లనుచున్నది.

ఓతుమ్మెదా! మాలతియుండఁగా ముండ్లతో నిండియున్న కేతకి (మొగలి) నేల నీవు కాంక్షించెదవు?

మాలతిని విడిచి కేతకిమీఁదవాలెడు తుమ్మెదను జూచి చెప్పినమాటలు గాన నిది ప్రస్తుతప్రశంసయే యగును.

ఈమాటలవలన "ఓ ప్రియుఁడా! సౌందర్యవతినైన నేనుండఁగా, ధనారోగ్యాదినాశనకారణమైన వేశ్యాసంగమముకాని, యుద్వేగ కారణమైన పరవనితాసంగముకాని యేల కోరెదవు?" అని యాకామిని తన భర్తను గూర్చి ప్రశంసించుటకూడఁ దోఁచుచున్నది. ఇందు భృంగమును జూచి సంబోధించి చెప్పెనుగాన భృంగప్రశంసయుఁ బ్రస్తుతమే. భర్త తన యుద్దేశమును గ్రహింపవలెనని భర్తృసన్నిధానమున నీమాటలుచెప్పెను గాన భర్తృపరవనితాసంగమప్రశంసయుఁ బ్రస్తుతమే. ఒక ప్రస్తుత ప్రశంసవలన నొక ప్రస్తుతప్రశంస తోఁచుచున్నది. కావునఁ బ్రస్తుతాంకురాలంకారమైనది.

## 29. పర్యాయోక్తాలఙ్కారః (తద్భేదాః)

పర్యాయోక్తం తు గమ్యస్య వచో భఙ్గ్యన్తరాశ్రయమ్,
నమస్తస్మై కృతౌ యేన ముధా రాహువధూకుచౌ. 63

అథ పర్యాయోక్తం.

తద్ద్వివిధం గమ్యస్య రూపాన్తరవర్ణనరూపం వ్యాజేనేష్టసాధనరూపం చేతి. తత్రాద్యం లక్షయతి. పర్యాయోక్తమితి. గమ్యస్య భఙ్గ్యన్తరాశ్రయం రూపాన్తరప్రతిపాదకం వచనం వర్ణ్యమిత్యేతత్ పర్యాయోక్తమిత్యర్థః. యో యద్రూపేణ గమ్యః తస్యైవ రూపాన్తరేణ వర్ణనమితి యత్తత్పర్యాయోక్తం. ఉదాహరతి నమ ఇతి. తస్మై వాసుదేవాయ నమః యో రాహుం స్వచక్రేణ శిరోమాత్రావశేషం కృత్వా తం తదఙ్గనాలిఙ్గనజనితసుఖాన్నివర్త్య తద్వధూస్తనయోర్వైయర్థ్యం సమ్పాదితవాన్ తస్మై రాహువధూస్తనవైయర్థ్యకారిణే భగవతే నమ ఇత్యర్థః. అత్ర వాసుదేవస్య అసాధారణధర్మేణ లక్ష్మీపతిత్వాదినా గమ్యస్య రాహువధూకుచవైయర్థ్యకారిత్వేన ప్రతిపాదనం పర్యాయోక్తమ్.

ప్రకారాంతరముచేత గమ్యార్థసిద్ధి యయ్యెనేని బర్యాయోక్త్యలంకారమగును. ప్రకారాంతరముచేత ననఁగా మఱియొకవిధముచేత గమ్యార్థమనఁగా వ్యంగ్యార్థము.

ఉ. ఎవనిచేత రాహుభార్యయొక్కకుచములు వ్యర్థము కావింపఁబడినవో (నైష్ఫల్యము నొందింపఁబడినవో) వానికి నమస్కారము.

పెనిమిటి లేనియప్పుడు భార్య కుచములు నిరర్థకము లగును గావున రాహుభార్య కుచములను నిష్ఫలములు చేసినవాఁ డనఁగా రాహువును జంపిన విష్ణువని వ్యంగ్యార్థము. రాహువును జంపిన విష్ణువని సూటిగాఁజెప్పక, రాహుభార్య కుచములను వ్యర్థము చేసినవాఁడని మఱియొక విధముచేత వ్యంగ్యార్థము స్ఫుటముగాఁ బ్రతిపాదింపఁబడినది. కావునఁ బర్యాయోక్తాలంకారము.

పర్యాయోక్తం తదప్యాహుర్యద్వ్యాజేనేష్టసాధనమ్,
యామి చూతలతాం ద్రష్టుం యువాభ్యామాస్యతామిహ.

ద్వితీయం లక్షయతి.

పర్యాయోక్తమితి. వ్యాజేనాన్యకార్యచ్ఛలేన ఇష్టస్యార్థస్య సాధనమితియత్ తదపి పర్యాయోక్తం కవయ ఆహురిత్యర్థః, యత్ర స్వాభీష్టకార్యం కార్యాన్తరవ్యాజేన సాధ్యతే తదపి పర్యాయోక్తమితి నిష్కర్షః. ఉదాహరతి. యామీతి కస్యాశ్చిత్సఖ్యాః స్వసన్నిధౌ లజ్జాపరయోర్దంపత్యోః స్వస్య చూతలతాదర్శనార్థం గమనవ్యాజేన యథేచ్ఛవిహారసమ్పాదనమిచ్ఛన్త్యా ఇదం వచనం. అహం చూతలతాం సహకారశాఖాం ద్రష్టుం యామి గచ్ఛామి యువాభ్యాం భవద్భ్యామత్రైవ కుసుమితసీరన్ధ్రి కుఞ్జగృహే ఏవ ఆస్యతాం స్థీయతామితి.

వ్యాజముచేతఁ (మిషచేతఁ) దనయొక్కగాని యితరులయొక్కగాని యిష్టసాధన మగునేని నదియును బర్యాయోక్త్యలంకారమే యగును.

ఉ. మీరిద్దఱిచ్చట నుండుఁడు. నేను మామిడిగున్నను జూచుటకుఁ బోవుదును. ఇవి నాయికయొక్క చెలికత్తె నాయికకును, నాయకునికినిఁ జెప్పిన మాటలు. తాను దగ్గఱనుండినచో నాయికానాయకు లిద్దఱు క్రీడించుటకు వలనుగాదని యేదోయొక నెపము కల్పించుకొని చెలికత్తె పోఁగా, వారికిష్టసాధనమైనది. (సుఖించుటకు వీలైనది) వ్యాజమున నిష్టసాధనమైనది గనుకఁ బర్యాయోక్తము.

## 30. వ్యాజస్తుత్యలఙ్కారః.

ఉక్తిర్వ్యాజస్తుతిర్నిన్దాస్తుతిభ్యాం స్తుతినిన్దయోః,
కస్స్వర్ధుని వివేకస్తే నయసే పాపినో దివమ్, 65

వ్యాజస్తుతిం లక్షయతి.

ఉక్తిరితి. నిన్దాస్తుతిభ్యాం స్తుతినిన్దయోరుక్తిః వ్యాజస్తుత్యలఙ్కారః, యత్ర నిన్దావ్యాజేన స్తుతిరేవ క్రియతే యత్ర చ స్తుతివ్యాజేన నిన్దైవ

క్రియతే సా వ్యాజస్తుతిరిత్యర్థః, తత్రాద్యాముదాహరతి. క ఇతి. హే స్వర్ధుని గఙ్గే తే తవ కో వివేకః వివేకో నాస్తీత్యర్థః. యద్యస్మాత్పాపినః పాపనిలయాన్ దివం స్వర్గం నయసే ప్రాపయసే పాపినోఽపి స్వజలస్నానాత్స్వర్గం ప్రాపయామీతి యస్తవాభినివేశః అయమవివేక ఇత్యర్థః. దుష్టజనవర్ధనస్యానర్థాత్వాదిత్యాపాతతోభావః. అత్రోక్తనిన్దయా హేగఙ్గే త్వం పాపినోఽపి స్వర్గిణః కరోషి అతస్త్వత్ప్రభావో నిరవధిక ఇతి స్తుతిరేవ గమ్యతే అతో వ్యాజస్తుతిః, వ్యాజేన స్తుతిః వ్యాజస్తుతిరిత్యన్వర్థసంజ్ఞా.

నిందచేత స్తుతిగాని, స్తుతిచేత నిందగాని తోఁచునట్లు చెప్పినయెడల వ్యాజస్తుత్యలంకారమగును.

ఉ. పాపాత్ములను గూడ నీవు స్వర్గమందజేయుచున్నావు. గంగా ! నీకు వివేక మేదీ ?

ఇటఁ బాపాత్ములకుఁగూడ స్వర్గప్రాప్తి కలుగఁజేయుచున్నావు. ఇది యనుచితమను నింద. ఇది నిందవలె నగపడుచున్నది. ఆలోచింపఁగా నింద గాదు. పుణ్యాత్ములకు స్వర్గమిచ్చుట గొప్పకాదు. పాపాత్ములకుఁగూడ స్వర్గము నిచ్చుచున్నదని గంగాప్రభావాతిశయము కొనియాడఁబడినది. కనుక నింద యను మిషతో స్తోత్రముచేయఁబడినది. అందుచే నిది వ్యాజస్తుత్యలంకారము.

సాధుదూతి పునస్సాధు కర్తవ్యం కిమితః పరమ్,
యన్మదర్థం విలూనాసి దన్తైరపి నఖైరపి. 66

సాధ్వితి. ప్రియవిరహమసహమానా కాచిన్నాయికా నాయకం సమానేతుం దూతీం సంప్రేష్య తదుపభుక్తాం నఖచిహ్నాదిభిర్జ్ఞాత్వా స్తుతి వ్యాజేన తాముపాలభతే, హేదూతి సాధు సమ్యక్ పునరపి సాధు త్వయా సాధ్వాచరితం అతశ్శ్లాఘ్యాసీత్యర్థః, నను మయా ఏతత్ప్రశంసార్హం కిం కృతం యేన శ్లాఘ్యాస్మీత్యత ఆహ. కర్తవ్యమితి. అతః పరమన్యత్కిం కర్తవ్యం మదర్థం మన్నిమిత్తం గత్వేతి శేషః దన్తైరపి నఖైరపి విలూనాసి

చ్ఛినాసి మత్ప్రియకృతదన్తనఖక్షతైః విదారితాసీతి యత్ అతోన్యత్ పరమధికం కర్తవ్యం కిమస్తి అతస్త్వం సుసాధ్వీతి స్తూయస ఇత్యర్థః, స్వపీడామప్యవిగణయ్య పరకార్యప్రవృత్తః కస్యవాత్రాశాస్య ఇత్యాపాతతోర్థః. త్వం మదర్థం న గతాసి కింతు మత్కాన్తేన సహ రన్తుమేవ గతాసి ధిక్త్వాం దూతీమర్యాదోల్లఙ్ఘినీమితి నిన్దా గమ్యత ఇతి వ్యాజస్తుతిః, అత్ర వ్యాజరూపాస్తుతిః వ్యాజస్తుతిః.

స్తుతిచేత నిందయే పర్యవసానముగాఁ దేలినను వ్యాజస్తుత్యలంకారమే యగును.

ఉ. దూతికా! నాకొఱకు నఖములచేతను దంతములచేతను క్షతమైన యంగములు గలదాన వైతివి. మంచిదానవు! దూతికా! మంచిదానవు.

నాయిక, నాయకుని యొద్దకు దూతికను బంపఁగా దూతిక నాయకునితోఁ గ్రీడించి, నఖక్షతములు, దంతక్షతములు బొంది వచ్చినది. అట్టి దూతికను జూచి నాయిక యనిన మాట లివి. "అబ్బా! దూతికా! నాకొఱ కెంతకష్టపడితివే! అంగములన్ని నలిగిపోవు నంతగాఁ గష్టపడితివి." అని స్తుతిగా నగపడుచున్నదే కాని నిజముగా నిది నిందయే. "దూతికా! నీవు రమించుటకే పోయితివిగాని నాకొఱకుఁ బోయినదానవు కావు. ఛీ! ధర్మవిరుద్ధముగాఁ బ్రవర్తించితివి." అని నింద తోఁచుచున్నది. స్తుతివలన నిందదోఁచినది కావున వ్యాజస్తుత్యలంకారము.

## 31. వ్యాజనిన్దాలఙ్కారః.

నిన్దాయా నిన్దయావ్యక్తిర్వ్యాజనిన్దేతి గీయతే,
విధే సనిన్ద్యో యస్తే ప్రాగేకమేవాహరచ్ఛిరః. 67

నిన్దాయాఇతి. నిన్దయాన్యనిన్దాయాః వ్యక్తిః ప్రతీతిః వ్యాజనిన్దాఖ్యోలఙ్కార ఇతి గీయతే కథ్యతే ఇత్యర్థః. ఉదాహరతి. విధేఇతి.

సంసారనిర్విణ్ణస్తత్ప్రవర్తకం విధిముపాలభతే, హేవిధే బ్రహ్మన్ స హరః నిన్ద్యః నిన్దార్హః. కుతః యః ప్రాక్ పూర్వకాలే తే తవ ఏకమేవ శిరః అహారత్ చిచ్ఛేద నత్వితరమస్తకచతుష్టయమపీత్యర్థః. సమస్తమస్తకచ్ఛేదే తు పునస్సంసారనిర్మాతురభావాత్సర్వేఽపి సంసారభారక్లేశవిముక్తా స్స్వస్థ స్సుఖమాప్నుయు రిత్యర్థః. 'తవ నిర్మూలన మకృతవాన్ స శివఏవ నిన్ద్య ఇతి శ్లోకతాత్పర్యం. అత్ర హరనిన్దయా విషమసంసారం స్రష్టు ర్విధేర్నిన్దాఽభివ్యజ్యత ఇతి వ్యాజనిన్దా భవతి.

నిందవలన నింద స్ఫురించెనేని వ్యాజనిందాలంకార మగును.

ఉ. ఒక్కతల త్రుంచివేసిన శివు ననవలయుఁగాని బ్రహ్మ నేమన వలయును?.

దుఃఖమయప్రపంచమును బ్రహ్మ సృజించుచున్నాఁడనియు, శివుఁ డొక్కతల తీసివేయుటకు మాఱుగా నైదుతలలు గొట్టివేసినచో బ్రహ్మయే లేకుండఁబోవుననియు నప్పు డీదుఃఖమయప్రపంచము సృజింపఁబడ దనియు నభిప్రాయము.

"బ్రహ్మయొక్క తలలన్ని తీసివేసినవాఁడు కాఁడు, శివుఁడు తీసి వేయవలసియుండెను." అని శివనిందవలన, దుఃఖమయప్రపంచమును సృజించుచున్నాఁ డని బ్రహ్మనింద తోఁచుచున్నది. నిందచేత నింద స్ఫురించినది కావున వ్యాజనింద యనంబడును.

## 32. ఆక్షేపాలఙ్కారః (తద్భేదాః)

ఆక్షేపస్స్వయముక్తస్య ప్రతిషేధో విచారణాత్,
చన్ద్రం సన్దర్శయాత్మానమథవాఽస్తి ప్రియాముఖమ్. 68

అథాఽఽక్షేపః స చ త్రివిధః స్వయముక్తస్యైవ విచారణాత్ప్రతిషేధరూపః నిషేధాభాసరూపః తిరోహితనిషేధవ్యక్తవిధిరూపశ్చేతి. తత్రాద్యం లక్షయతి.

ఆక్షేపఇతి. స్వయముక్తస్య స్వేనైవోక్తస్య అర్థస్య విచారణాత్ప్రతిషేధః విచార్య ప్రతిషేధ ఇత్యర్థః, ల్యబ్లోపే పఞ్చమీ. ఆక్షేపోఽలఙ్కార ఇత్యర్థః, కశ్చిత్కఞ్చిదర్థం పూర్వం సంప్రార్థ్య పునస్స్వయమేవ అన్యస్య

సత్త్వేన తద్వైయర్థ్యం విచార్య తం నిషేధతీతి యదయమాక్షేప ఇతి నిష్కర్షః. ఉదాహరతి. చన్ద్రమితి. హేసఖే త్వమాత్మానం మాం చన్ద్రం సన్దర్శయ యథాహం చన్ద్రం పశ్యేయం తథా కుర్విత్యర్థః. నీవహి దృశాం ద్వికర్మకత్వాదాత్మానమితి ద్వితీయా. వస్తుతస్తు 'చన్ద్ర సన్దర్శయే'తి పాఠో యుక్తః. తదా హేచన్ద్ర ఆత్మానం సన్దర్శయేత్యర్థః. అథ స్వయమేవ విచార్య స్వోక్తం ప్రతిషేధతి. అథవేతి. అథవా చన్ద్రసన్దర్శనపక్షో మాభూదిత్యర్థః. కుతః? ప్రియాముఖం కాన్తావదనమస్తి విద్యతే. అతశ్చన్ద్రకార్యకారిణః తద్వదనస్య సత్త్వేన చన్ద్రవైయర్థ్యాత్తద్దర్శనం న కార్యమిత్యర్థః. అత్ర ప్రార్థితస్య చన్ద్రదర్శనస్య కాన్తాముఖసత్త్వేన వైయర్థ్యం విచార్య అథవేతి తత్ప్రతిషేధస్య సూచితత్వాదాక్షేపః.

మొదట నొకవిషయము చెప్పి, విచారించి, మరల దానికిఁ బ్రతిషేధము చెప్పుదుమేని నాక్షేపాలంకార మగును.

ఉ. చంద్రుఁడా నీదర్శన మిమ్ము, అటుగానియెడలఁ బ్రియురాలిముఖ మున్నది లెమ్ము.

మొదటఁ జంద్రదర్శనము కోరి, కొంచెము విచారించి, "చంద్ర దర్శనము లేకపోయినను నాప్రియురాలి ముఖ మున్నదిలెమ్ము. చంద్రుని బదులు నాప్రియురాలిముఖమే చాలును" అని చంద్రునియం దనాదరము కనఁబఱచెను. మొదట నాదరించి, పిమ్మట ననాదరించుట నిజోక్తవాఙ్నిషేధ మగునుగదా. కనుక నాక్షేపాలంకారము.

నిషేధాభాసమాక్షేపం బుధాః కేచన మన్వతే,
నాహం దూతీ తనో స్తాపస్తస్యాః కాలానలోపమః. 69

ద్వితీయం లక్షయతి. నిషేధాభాసమితి. కేచన బుధాః నిషేధాభాసం ఆభాసరూపం నిషేధమాక్షేపం మన్వతే అఙ్గీకుర్వన్తీత్యర్థః. తేషామయమాశయః, న నిషేధమాత్రమాక్షేపః, చమత్కారాభావాత్. కింతు యోనిషేధో బాధితత్వేన ఆభాసరూపస్సన్ అర్థాన్తరే పర్యవస్యన్ కంచిద్విశేషమాక్షిపతి స ఆక్షేప ఇతి. ఉదాహరతి. నేతి. కయాచిద్విరహార్తయా ప్రేషితా కాచిచ్చాతుర్యశాలినీ దూతీ కఞ్చిన్నాయకముద్దిశ్యాహ. హే

నాయక అహం దూతీ నాస్మి వక్ష్యమాణవాగ్విషయే. దూతీ న భవామి అతో మయా యద్వక్ష్యతే తత్సర్వం సత్యమేవ అత ఇయం దూతీత్వాత్తత్కాలో చితమృషావాదినీతి శఙ్కా న కార్యేతి భావః. అథ వక్తవ్యాంశమాహ. తనోరితి తస్యాస్త్వత్ప్రియాయాః తనోశ్శరీరస్య తాపః విరహసంతాపః కాలానలోపమః ప్రళయకాలవహ్నితుల్యః. అత్ర దూత్యుక్తావేవ నాహం దూతీతి నిషేధః-బాధితత్వాదాభాసరూపస్సన్ అహమనునయకాలోచిత కైతవవాదినీ న భవామి కింతు తథ్యవాదిన్యేవాస్మీత్యర్థే పర్యవస్యన్నిదానీ మేవాగత్య త్వయా సా జీవనీయా అన్యథా మృతిమియాదితి విశేష మాక్షిపతీత్యాక్షేపః.

నిషేధాభాసముకూడఁ గొందఱు విద్వాంసు లాక్షేపాలంకార మని చెప్పుదురు. నిషేధాభాస మనఁగా నిషేధమువలె నగపడునది.

ఉ. నేను దూతినిగాను. ఆమె తనుతాపము కాలాగ్నితుల్యముగా నున్నది.

నాయకునితో నొకదూతి చెప్పెడుమాట లివి. "ఓనాయకుఁడా! నీ ప్రియురాలు కామజ్వరముచేతఁ గ్రాఁగుచున్నది. నన్నుదూతిగా భావింపకుము. సాధారణముగా దూతిక లసత్యవాక్యమును జెప్పి నాయకులను వంచించి నాయికలకడకుఁ దీసికొనిపోవుదురు. అట్టి దూతికయే నేనని తలంతువేమో అట్లు తలంపకుము" అని భావము.

దూతియై యుండియు దూతినిఁ గానని చెప్పినది. నిజముగాదూతియే. కనుక దూతినిఁ గానని యే నిషేధము చెప్పినదో యది నిజమైన నిషేధము కాదు. నిషేధమువలె నగపడునదియేకాని నిషేధముకాదు. కనుక నిషేధాభాసము అను ఆక్షేపాలంకారము.

అలంకారసర్వస్వకారాదు లీతీరునఁ జెప్పుదురు—"నిషేధము మాత్రమే యాక్షేపాలంకారము కాదు. ఏనిషేధ మనుపపన్నమగుచు (వాస్తవముకాని దగుచు) నర్థాంతరమందుఁ బర్యవసించి, యొకవిశేషమును స్ఫురింపఁజేయునో యానిషేధ మాక్షేపము. నేను దూతిని గాదని దూతి చేసిన నిషేధ ముపపన్నము కాదు. ఏలయనఁగా నామె దూతి కాకపోలేదు.

దూతినిఁ గానను నిషేధ మనుపపన్నమగుచు "నేను యథార్థవాదిని, అబద్ధము చెప్పుదానను గాను" అను నర్థాంతరమందుఁ బర్యవసించి "ఓనాయకుఁడా! నీ విప్పు డవశ్యముగ వచ్చి నాయిక నుజ్జీవింపఁజేయవలయును" అను విశేష మును స్ఫురింపఁజేయుచున్నది. నిషేధ మనుపపన్నమగుచు నర్థాంతరమందుఁ బర్యవసించి విశేషమును స్ఫురింపఁజేయుచున్నది. కావున నాక్షేపాలం కారము.

ఆక్షేపోఽన్యో విధౌ వ్యక్తే నిషేధే చ తిరోహితే,
గచ్ఛ గచ్ఛసి చేత్కాన్త తత్రైవ స్యాజ్జనిర్మమ. 70

తృతీయం లక్షయతి. ఆక్షేపఇతి. విధౌ విధానే వ్యక్తే స్ఫుటే సతి నిషేధేప్రతిషేధేచతిరోహితే అస్ఫుటేసతి అన్య ఆక్షేపః. యత్రాభిమతనిషేధా నుద్ఘాటనపూర్వకమనభిమతం విధిం ప్రకటీకృత్య భఙ్గ్యన్తరేణాభిమతప్రతి షేధో గర్భీకృతస్స్యాత్ తత్రాక్షేప ఉచ్యతఇత్యర్థః ఉదాహరతి గచ్ఛేతి కాచిత్స్వకాన్తగమనమనిచ్ఛన్తీత్వయానగన్తవ్యమితి కణ్ఠతోఽనుక్త్వైవ స్వోక్తి చాతుర్యేణ తద్గమననిషేధం సూచయతి. హేకాన్త! త్వం గచ్ఛ. అహం గచ్ఛామి చేత్తవ మరణం భవేదతో గృహం గచ్ఛేయమిత్యాశఙ్కాయా మాహ. గచ్ఛసి చేదితి. త్వం గచ్ఛసిచేత్తత్రైవ త్వదుద్దేశ్యదేశఏవ మమ జనిః జన్మ స్యాత్ భవేత్. ప్రార్థనాయాం లిఙ్. తస్మిన్దేశే పునర్జన్మప్రార్థ యామీత్యర్థః మృత్వాప్యన్యస్మిన్ జన్మని తవైవ ప్రియా స్యాం నాన్యస్యేతి భావః. అతో మరణాన్న బిభేమీత్యనేన స్వమరణసూచకవచనేన మజ్జీవిత మిచ్ఛసిచేత్త్వం మా గచ్ఛేతి నిషేధో గర్భీకృతః. అత్ర గమననిషేధం ప్రచ్ఛాద్య విధేరేవ స్ఫుటీకరణాదాక్షేపః.

అభిమతమైన నిషేధమును బయలు పుచ్చక, ప్రకారాంతరముచే నానిషేధమును గర్భీకరించునట్లు తనకభిమతమైన విధిని ప్రకటించినను ఆక్షే పాలంకారమే యగును.

ఉ. ఓప్రియుఁడా! నీవు దేశాంతరమునకుఁ బోయిన నాకేమి? అనఁగా, పొమ్ము. నేను వెంటనే మరణము నొంది నీ వున్నదేశమందే పుట్టి నీకు ప్రేయసి నగుదును.

నాయకుని ప్రవాసమున కోర్వని నాయిక, తన్నొడఁబాసి పోవలదని కంఠోక్తముగాఁ జెప్పక, పోవలదనెడి నిషేధవాక్యమును గర్భీకరించి చెప్పినది.

## 33. విరోధాభాసాలఙ్కారః.

ఆభాసత్వే విరోధస్య విరోధాభాస ఉచ్యతే,
వినాపి తన్వి! హారేణ వక్షోజౌ తవ హారిణౌ. 71

అథ విరోధాభాసం లక్షయతి. ఆభాసత్వ ఇతి. విరోధస్యాభాసత్వే బాధే సతి సః విరోధాభాస ఉచ్యతే, యత్రాపాతతః స్ఫురతో విరోధస్య పర్యవసానే పరిహారః క్రియతే తత్ర విరోధాభాస ఇతి నిష్కర్షః. ఉదాహరతి. వినేతి. హే తన్వి సున్దరి తవ వక్షోజౌ కుచౌ హారేణ ముక్తాహారేణ వినాపి హారిణౌ హారవన్తౌ హృద్యౌ చ భవతః. అత్ర హారరహితావపి హారసహితావిత్యాపాతతః ప్రతీతస్య విరోధస్య హారరహితావపి మనోహరావితి శ్లేషభంగ్యాఽర్థాంతరస్వీకారేణ పరిహృతత్వాద్విరోధాభాసః.

విరోధమున కాభాసత్వమున్నయెడల విరోధాభాసాలంకారమగును.

విరోధమున కాభాసత్వ మనఁగా విరోధము దానున్నట్లగపడునే కాని నిజముగా విరోధము లేకుండ నుండుట.

ఉ. "ఓతన్వీ! నీకుచములు, హారరహితములయ్యు, హారులై యున్నవి." హారము లున్నప్పుడుగదా హారి యని చెప్పవలసినది. హారములు లేకున్నను హారులై యున్నవని చెప్పుట విరోధము. హారి యనఁగా హృద్యమని మఱియొక యర్థము కలదు. కావున, ముందు కనఁబడిన విరోధ మిప్పుడు పోయినది. అనఁగా విరోధమువలెఁ గన్పట్టినేకాని నిజముగా విరోధము లేదు. విరోధమున కాభాసత్వము కలదు. కావున విరోధాభాసాలంకారము.

## 34 విభావనాలఙ్కారః. (తద్భేదాః)

విభావనా వినాపి స్యాత్కారణం కార్యజన్మ చేత్,
అప్యలాక్షారసాసిక్తం రక్తం త్వచ్చరణద్వయమ్. 72

అథ విభావనా. సా చ షడ్విధా. కారణంవినా కార్యోత్పత్తిరూపా, హేతువైకల్యేఽపి కార్యోత్పత్తిరూపా, ప్రతిబంధకసత్త్వేఽపి కార్యోత్పత్తిరూపా, అకారణాత్ కార్యోత్పత్తిరూపా, విరుద్ధాత్కార్యోత్పత్తిరూపా, కార్యాత్కారణోత్పత్తిరూపా చేతి. తత్రాద్యాం లక్షయతి. విభావనేతి. కారణం వినా కార్యజన్మ కార్యోత్పత్తిర్వర్ణ్యతే చేద్విభావనా స్యాత్ ఉదాహరతి. అపీతి. హే కాన్తే త్వచ్చరణద్వయం అలాక్షారసాసిక్తం లాక్షారసలేపనరహితమపి రక్తం లోహితం జాతం. అత్ర లాక్షారసాలేపేన కారణం వినా కాన్తాపాదయుగళే రక్తిరూపకార్యోత్పత్తివర్ణనాద్విభావనా. లౌహిత్యం నైసర్గికమితి విరోధపరిహారః.

కారణము లేకుండగనే కార్యము గలిగినట్లు చెప్పుదుమేని విభావనాలంకార మగును. ఇది ఆఱువిధములు:—

ఉ. వనితా! లాక్షారసముచే నంతటఁ దడపఁబడక పోయినను, నీ చరణములు రక్తిమ కలిగియున్నని.

ఎఱ్ఱరంగు వేసిన నెఱ్ఱగా నుండవలయును. ఎఱ్ఱరంగు వేయుట కారణము. ఎఱ్ఱగా నుండుట కార్యము. ఎఱ్ఱరంగు వేయకుండగనే యెఱ్ఱనైనవి యని చెప్పితిమేనిఁ గారణములేకుండగనే కార్యము జరిగినదని చెప్పినట్లగును కనుక విభావనాలంకారము.

అయిన నెఱ్ఱరంగు వేయకుండఁగనే యేతీరున నెఱ్ఱపడెను? అని ప్రశ్నరావచ్చును. స్వభావముచేతనే యాస్త్రీ పదము లరుణములైనవని సమాధానము. లాక్షారస మనఁగా లక్కరసమని యర్థము. అలంకారార్థము లక్కరంగు పాదములకు స్త్రీలు పూసికొనెడు నాచారము కలదని దీనివలనఁ దేలుచున్నది.

హేతూనామసమగ్రత్వే కార్యోత్పత్తిశ్చ సా మతా,
అస్త్రైరతీక్ష్ణకఠినై ర్జగజ్జయతి మన్మథః. 73

ద్వితీయాం లక్షయతి. హేతూనామితి హేతూనాం కారణానామసమగ్రత్వేపి అపూర్ణత్వేపి వికలత్వేపీతి యావత్ కార్యోత్పత్తిశ్చకార్యోత్పత్తిరపి సా విభావనా మతా కవిసమ్మతా. ఉదాహరతి. అస్త్రైరితి. మన్మ

థః అతీక్ష్ణకఠినైరతీక్ష్ణైరకఠినైశ్చ అస్త్రైరరవిన్దాదిభిః పఞ్చభిః బాణైః జగల్లోకం జయతి వశీకరోతీత్యర్థః, లోకే తీక్ష్ణకఠినాన్యేవ జయే సమ్యూపర్ణ సాధనాని. అత్ర త్వనఙ్గస్యాస్త్రాణి అనిశితమృదుత్వాద్వికలాని తథాపి జగజ్జయరూపకార్యవర్ణనాద్విభావనా.

చాలినంత కారణము లేకుండినప్పుడు కార్యము కలిగిన దని చెప్పినను విభావనాలంకారమే యగును.

ఉ. తీక్ష్ణములు కఠినములు కాని యస్త్రములచేత మన్మథుఁడు సర్వలోకములను గెలుచుచున్నాఁడు. నిఖిలలోకములను గెలుచుటకుఁ దీక్ష్ణములు కఠినములుకాని యస్త్రములు చాలవు. అస్త్రములు కారణము గెలుపు కార్యము. కారణము చాలియుండక దుర్బలముగానున్నను గార్యము నెఱవేరినట్లుచెప్పెను గనుక విభావనాలంకారము.

కార్యోత్పత్తిస్తృతీయా స్యాత్సత్యపి ప్రతిబన్ధకే,
నరేన్ద్రానేవ తే రాజన్ దశత్యసిభుజఙ్గమః 74

అథ తృతీయాం లక్షయతి. కార్యోత్పత్తిరితి. ప్రతిబన్ధకే సత్యపి కార్యోత్పత్తి స్స్యాచ్చేత్సా తృతీయా విభావనేత్యర్థః. ఉదాహరతి నరేన్ద్రానితి. హేరాజన్ రామచన్ద్ర తే తవ అసిః ఖడ్గఏవ భుజఙ్గమః సర్పః నరేంద్రాన్ రాజ్ఞః విషవైద్యాంశ్చ. (నరేన్ద్రో విషవైద్యేపీతి రత్నమాలాయాం) దశతి తద్దంశనం కరోతి. అత్ర శ్లేషేణ మణిమన్త్రౌషధశాలినామపి విషవైద్యానాం సర్పదష్టతా వర్ణ్యతే లోకే మణిమన్త్రాదిభిస్సర్పదంశనం ప్రతిబధ్యతే. ఇహతు తేషు ప్రతిబన్ధకేషు సత్స్వపి సర్పదంశనరూపకార్యోత్పత్తివర్ణనాద్విభావనా.

ప్రతిబంధక ముండినప్పటికిఁ గార్యము కలిగిన దనిచెప్పినను విభావనాలంకారమే యగును.

ఉ. ఓరాజశ్రేష్ఠుఁడా! నీఖడ్గోరగము నరేంద్రులనే కఱచుచున్నది.

నరేంద్రు లనఁగా బాములవాండ్రని యర్థము కలదు. ఖడ్గోరగము కఱచుటకు (పాము కాటునకు) మంత్రౌషధ్యాదు లెఱుఁగునట్టి పాములవాండ్రు ప్రతిబంధకముగదా ప్రతిబంధక మున్నను ఖడ్గోరగము నరేంద్రులనే కఱచుచున్నదని చెప్పుటవలన విభావనాలంకారము.

అయిన, నరేంద్రుల నెట్లు కఱచుచున్నది? వారు మంత్రౌషధుల నెఱుఁగుదురే యని శంక రావచ్చును. నరేంద్రు లనఁగా రాజు లనికూడ నర్థముకలదు. కావున రాజులను గఱచుచున్నదని సమాధానము. ఈయుందాహరణమున శబ్దప్రతిబంధకమే కాని యర్థప్రతిబంధకము లేదు.

అకారణాత్కార్యజన్మ చతుర్థీ స్యాద్విభావనా,
శఙ్ఖాద్వీణానినాదోఽయముదేతి మహదద్భుతమ్,. 75

అథ చతుర్థీం లక్షయతి అకారణాదితి. అకారణాత్కారణభిన్నాదపి కార్యజన్మ కార్యోత్పత్తిశ్చేత్సా చతుర్థీ విభావనేత్యర్థః ఉదాహరతి. శఙ్ఖాదితి. అత్ర కామినీకణ్ఠః శఙ్ఖత్వేన తదీయగానం చ వీణానినాదత్వేనాధ్యవసీయతే. హేసఖి శఙ్ఖాత్కమ్బోః అయం వీణానినాదః వీణాధ్వనిః ఉదేతి శ్రూయత ఇత్యర్థః. మహదద్భుతమత్యాశ్చర్యం. శంఖాద్వీణానినాదస్య అశ్రుతచరత్వాదితిభావః అత్ర వీణానినాదే వీణైవ కారణం శఙ్ఖస్త్వకారణం-తాదృశాదపి వీణానినాదరూపకార్యోత్పత్తివర్ణనాద్విభావనా.

కారణము కానిదానిచేఁ గార్యము కలిగెనని చెప్పితి మేని విభావనాలంకారమగును.

ఉ. వీణారవము శంఖమునుండి పుట్టుచున్నది. ఎంత వింత, ఇందు వీణారవము పుట్టుటకు శంఖము కారణముగాఁ జెప్పఁబడినది. వీణారవమునకు శంఖమునకు నెట్టిసంబంధమును లేదు. శంఖమునుండి శంఖారవము పుట్టవలయునుగాని వీణారవ మెట్లు పుట్టును? కారణము కానిదానినిఁ గారణముగాఁ జెప్పెను గావున విభావనాలంకారము.

అయినను, పయిదాని నెట్లు సమర్థించుట? శంఖ మనఁగాఁ గమనీయమైన స్త్రీకంఠ మనియు, వీణారవ మనఁగా నాస్త్రీయొక్క కంఠస్వర

మనియు గ్రహింపవలయును. స్త్రీకంఠమునుండి శ్రావ్యమైనగీతము పుట్టెనని యర్థము.

విరుద్ధాత్కార్యనిష్పత్తిర్దృష్టా కాచిద్విభావనా,
శీతాంశుకిరణా స్తన్వీం హన్త సన్తాపయన్తి తామ్. 76

అథ పంచమీం లక్షయతి. విరుద్ధాదితి. విరుద్ధాద్విరుద్ధకారణాత్ కార్యనిష్పత్తిః కార్యోత్పత్తిరపి కాచిద్విభావనా దృష్టా ప్రసిద్ధేత్యర్థః. ఉదాహరతి శీతాంశ్వితి. శీతాంశుకిరణాశ్చన్ద్రకిరణాః తాం తన్వీం సున్దరీం సన్తాపయన్తి పరితప్తాం కుర్వన్తి, హన్తేతి విషాదే. అత్ర తాపనివర్తకత్వేన తాపవిరుద్ధైశ్శీతాంశుకిరణైః తాపోత్పత్తికథనాద్విభావనా.

విరుద్ధమైనదానిచేఁ గార్యము కలిగినట్లు చెప్పుదుమేని నదియును విభావనాలంకార మగును.

ఉ. ఆతన్విని శీతాంశుకిరణములు తపింపఁజేయుచున్నవి.

శీతాంశుకిరణములు (చంద్రకిరణములు) చల్లగా నుండుటచే వానికిఁ దాపము కలుగఁజేయు గుణ ముండదు. చల్లనికిరణములు తాపమునకు విరుద్ధములైనవి. విరుద్ధమైనదానిచేఁ గార్యము కలిగె నని చెప్పెను గావున విభావనాలంకారము.

అయిన, విరుద్ధముగా నిట్లు చెప్పవచ్చునా? పైవాక్యముయొక్క తాత్పర్యమేమి? అని యడుగవచ్చును. మలయానిలము. కీరశారికాగానములు, చంద్రకిరణములు విరహిణులకుఁ దాపము కలుగఁజేయు నని చెప్పుట కవిసమయసిద్ధముగాన నట్లు చెప్పెనని యెఱుంగునది.

కార్యాత్కారణజన్మాపి దృష్టా కాచిద్విభావనా,
యశఃపయోరాశిరభూత్కరకల్పతరోస్తవ. 77

అథ షష్ఠీం లక్షయతి. కార్యాదితి. కార్యాత్కారణజన్మాపి కారణోత్పత్తిరపి కాచిద్విభావనా దృష్టా-లోకే కారణాత్కార్యజన్మేతి మర్యాదాముల్లఙ్ఘ్య కార్యాదేవ కారణోత్పత్తిర్వర్ణితా చేద్విభావనాకాచి

ద్వర్ణేత్యర్థః. ఉదాహరతి. హేరాజన్ తవ కరఏవ కల్పతరుః తస్మాత్ యశఏవ పయోరాశిః అమ్బుధిరభూత్-సముద్రాత్కల్పతరూత్పత్తేశ్శాస్త్ర ప్రసిద్ధత్వా త్సముద్రః కారణం కల్పవృక్షః కార్యం-అత్రతు కార్యభూత కలత్పరోశేవ కారణభూతసముద్రోత్పత్తివర్ణనా ద్విభావనా.

లోకములోఁ గారణమువలనఁ గార్యోత్పత్తి యగుట సమంజసము. అట్లుగాక, కార్యంబువలనఁ గారణోత్పత్తిని వర్ణించినను విభావనయేయగును.

ఉ. ఓరాజా! నీ యశ స్సనెడి క్షీరసముద్రము నీహస్తమనెడికల్ప తరువువలన గ ల్గెను.

సముద్రమునుండి కల్పతరువు పుట్టిన దనుట శాస్త్రప్రసిద్ధము. అటు లుండ, ఇచ్చట కార్యభూతకల్పతరువువలనఁ గారణభూత సముద్రము వర్ణింపఁబడినది.

## 35. విశేషోక్త్యలఙ్కారః.

కార్యాజనిర్విశేషోక్తిస్సతి పుష్కలకారణే,
హృది స్నేహక్షయో నాభూత్స్మరదీపే జ్వలత్యపి. 78

అథ విశేషోక్తిం లక్షయతి. కార్యాజనిరితి. సమ్పూర్ణకారణే సత్యపి కార్యాజనిః కార్యానిష్పత్తిః విశేషోక్తిః. ఉదాహరతి హృదీతి. స్మరఏవ దీపః తస్మిన్ జ్వలత్యపి హృది కాన్తాహృదయే స్నేహస్య ప్రేమ్ణః తైలస్య చ క్షయో నాభూత్. లోకే దీపజ్వలనే సతి స్నేహక్షయో భవతి-అత్రతు స్మరదీపజ్వలనే సత్యపి తైలం న క్షీణమితి తైలనాశకారణే దీపజ్వలనే సత్యపి తదనిష్పత్తివర్ణనాద్విశేషోక్తిః.

ప్రసిద్ధకారణసమూహ ముండినను గార్య ముత్పత్తి కాలేదని చెప్పుదు మేని విశేషోక్త్యలంకార మగును.

ఉ. మన్మథదీపము వెలుఁగుచున్నప్పటికిని స్నేహక్షయము కాలేదు. స్నేహమనఁగాఁ జమురు. దీపము వెలుఁగుచున్నపుడు చమురు తగ్గిపోవల యును. దీపము వెలుఁగుట కారణము, స్నేహక్షయము (చమురుతగ్గిపోవుట) కార్యము. దీపము వెలుఁగుచుండినను స్నేహక్షయము కాలేదని చెప్పినయెడలఁ

గారణ ముండినను గార్యము జరుగలేదని చెప్పుటయే. కనుక విశేషోక్త్యలంకారము.

అయిన, స్నేహక్షయము కానిమాట నిజమేనా? దీపము వెలుఁగునప్పుడు స్నేహక్షయ మయి తీరవలయునుగదా యని శంకింపవచ్చును. స్నేహమనఁగా మైత్రి = ప్రేమ యనునర్థమును గలదు గావునఁ బ్రేమ తగ్గలేదని యర్థము చెప్పుకొనవలయును.

### 36. అసంభవాలఙ్కారః.

అసంభవోఽర్థనిష్పత్తేరసంభావ్యత్వవర్ణనమ్,
కో వేద గోపశిశుకశ్శైలముత్పాటయేదితి. 79

అసంభవం లక్షయతి అసంభవఇతి. అర్థనిష్పత్తేః కార్యసిద్ధేరసంభావ్యత్వవర్ణనం సంభావనాశక్యత్వవర్ణనమసంభవాలఙ్కారః యస్యకస్యచిత్కార్యస్య నిష్పత్తౌ విషయే ఇదం సంభావయితుమేవ నశక్యత ఇతి యత్ర వర్ణ్యతే తత్రాసంభవః. ఉదాహరతి. కఇతి. గోపశిశుకః గోపబాలకః కృష్ణః శైలముత్పాటయేత్ ఉన్మూలయిష్యతీతి కో వేద కోవా జానాతిస్మ న కోపి సంభావయితుం శక్నుయాదిత్యర్థః. అత్ర శిశుకృతస్య గోత్రోద్ధారస్యకోవేదేత్యసంభావ్యత్వవర్ణనాదసంభవాలఙ్కారః.

అర్థసిద్ధికి అసంభావ్యత్వమును జెప్పుటయేని నసంభవాలంకారమగును.

ఉ. గోపబాలుఁ డిట్లు కొండ నెత్తఁగలఁడని యెవ్వఁ డెఱుగును?

కృష్ణుఁడు గోవర్ధనగిరి నెత్తఁగలఁడని యెవ్వఁ డెఱుఁగునని యర్థము. గోపశిశువు కొండనెత్తుట యర్థసిద్ధి. శిశువు కొండనెత్తుట సాధారణముగ నసంభవము. కనుక నెవ్వఁడెఱుఁగునని చెప్పఁబడినది. అర్థసిద్ధికి (నిష్పత్తికి) అసంభావ్యత్వ (సంభవింపఁ దగకపోవుట) వర్ణనము చేయఁబడినది గనుక నసంభవాలంకారము.

### 37. అసఙ్గత్యలఙ్కారః. (తద్భేదాః)

విరుద్ధం భిన్నదేశత్వం కార్యహేత్వోరసఙ్గతిః,
విషం జలధరైః పీతం మూర్ఛితాః పథికాఙ్గనాః. 80

అథాసంగతిః. సాచ త్రిధా, కార్యహేత్వోర్భిన్నదేశత్వరూపా, ఏకత్ర కర్తవ్యస్య అన్యత్రకృతిరూపా. అన్యచ్చికీర్షోస్తద్విరుద్ధకృతిరూపా చేతి. తత్రాద్యాం లక్షయతి. విరుద్ధమితి. యయోః కార్యహేత్వోః భిన్నదేశత్వం భిన్నదేశావస్థానం విరుద్ధమనుపపన్నం తయోః తద్వర్ణ్యతేచేత్ సః అసఙ్గత్యలఙ్కారః. ఉదాహరతి. విషమితి. జరధరైర్మేఘైః విషంజలం కాలకూటశ్చ పీతం - పథికాఙ్గనాః వియోగివధ్వః మూర్ఛితాః. జలపూర్ణమేఘానాముద్దీపకత్వాత్తద్దర్శనాన్మూర్ఛాక్రాన్తా బభూవురిత్యర్థః. అత్ర విషమితి శ్లేషమూలాభేదాధ్యవసాయేన మేఘానాం కాలకూటపానే సతి పథికస్త్రీణాం మూర్ఛేతి ప్రతీయతే. లోకేహి యస్య విషపానం తస్యైవ మూర్ఛేతి విషమూర్ఛయోస్సమానదేశత్వముచితం - భిన్నదేశత్వంతు విరుద్ధం- ఇహతు మేఘానాం విషపానం స్త్రీణాం మూర్ఛేతి తయోర్విరుద్ధ భిన్నదేశత్వవర్ణనాదసఙ్గతిః.

కార్యకారణములకు విరుద్ధము, భిన్న దేశత్వము చెప్పినయెడల నసంగత్యలంకార మగును.

ఉ. జలధరములు విషము త్రాగినవి. అందువలనఁ బథికాంగనలు మూర్ఛిల్లిరి.

జలధరములు విషము త్రావుట కారణము, పథికాంగనలు మూర్ఛిల్లుట కార్యము. అనఁగా విషపానము కారణము. మూర్ఛ కార్యము. విషపానము జరిగిన దొకచోట మూర్ఛ సంభవించిన దొకచోట. అనఁగాఁ గార్యకారణములకు భిన్నదేశత్వము చెప్పఁబడినది. కనుక నసంగత్యలంకారము.

అయినను ఈవాక్యమును సమన్వయించు టెట్లు? విష మనఁగా నీరని యర్థము కలదు. మేఘములు నీరు త్రావినవి అనగా వర్షాగమము వచ్చినది. పాంథస్త్రీలు మోహమును బొందిరి, యని యర్థము.

అన్యత్ర కరణీయస్య తతోఽన్యత్ర కృతిశ్చ సా,
అపారిజాతాం వసుధాం చికీర్షన్ ద్యాం తథాఽకరోః. 81

ద్వితీయాం లక్షయతి. అన్యత్రేతి. అన్యత్ర కరణీయస్య కర్తుమర్హస్య తత్ర తస్మాదుచితదేశాత్ అన్యత్రానుచితస్థలే కృతిః కరణం చాన్యాఽసంగతిః, ఉదాహరతి.—అపారిజాతామితి పారిజాతవృక్షం భూమిం నయంతం కృష్ణ ముద్దిశ్య శక్రస్యేదం సోపాలమ్భవచనం. హే కృష్ణభవాన్ వసుధాం భూమిం అపారిజాతాం అపగతశత్రుసమూహాం పారిజాతరహితాంచ చికీర్షన్ విధాతు మిచ్ఛన్ ద్యాం స్వర్గం తథా అపారిజాతాం పారిజాతరహితాం అకరోః కృతవాన్. అత్ర శ్లేషమూలాభేదాధ్యవసాయేన భువమపారిజాతాం కర్తుమిచ్ఛన్ స్వర్గమేవ తాదృశం కృతవానితి అన్యత్ర భువి కర్తవ్యస్యా పారిజాతత్వస్య తతోఽన్యత్ర స్వర్గే క్రియావర్ణనాదసంగతిః.

ఏది యెచ్చటఁ గావింపఁదగినదో, దానిని అచ్చటఁ గావింపక వేఱొక చోటఁ గావించునట్లు చెప్పుటయు నసంగత మగును.

ఉ. ఇంద్రుఁడు కృష్ణునిఁజూచి చెప్పెడి సోపాలంభవచనము:—కృష్ణా! భూమిని అపారిజాతము (అప-అరి-జాతము)గాఁ జేయఁగోరి, స్వర్గము నే అపారిజాతముగాఁ జేసితివి.

భూమిని శత్రువులులేకుండఁ జేయఁగోరి స్వర్గము నట్లుచేసితివి. అనఁగా పోయినశత్రువులు అనునర్థమిచ్చు అపారిజాతముగా భూమినిచేయఁగోరి, స్వర్గమును అట్లు చేసితివనుట స్వర్గమందు పోయిన పారిజాతవృక్షమునుగాఁ జేసితివి.

> అన్యత్కర్తుం ప్రవృత్తస్య తద్విరుద్ధకృతిశ్చ సా,
> గోత్రోద్ధారప్రవృత్తోఽపి గోత్రోద్భేదం పురాఽకరోః.

తృతీయాం లక్షయతి. అన్యదితి. అన్యత్కార్యం కర్తుం ప్రవృత్తస్య తద్విరుద్ధకృతిః ప్రకృతకార్యవిరుద్ధకార్యకరణం చ సా అసంగతిః. ఉదాహరతి. గోత్రేతి గోత్రోద్ధారప్రవృత్తోఽపి గోత్రాయా ఉర్వ్యాః ఉద్ధారాయ ఉద్ధరణాయ ప్రవృత్తోఽపి త్వం గోత్రోద్భేదం గోత్రాణాం పర్వతానాము ద్భేదం ఖురఘట్టనైర్దళనం భువో దళనం చ పురా వరాహావతారే అకరోః కృతవానసీత్యర్థః. ఇదమపి తదానీమేవ కృష్ణముద్దిశ్య శక్రస్య సోపాలమ్భ వచనం. అత్రాపి శ్లేషమూలాభేదాధ్యవసాయేనైవ భూమ్యుద్ధరణప్రవృత్తోఽపి

తద్దళనమేవ కృతవానితి అన్యాద్భూమ్యుద్ధరణం కర్తుం ప్రవృత్తస్య కృష్ణస్య తద్విరుద్ధకృతిః భూమ్యుద్ధరణరూపకార్యవిరుద్ధతద్దళనరూపకార్యకరణం వర్ణితమితి లక్షణసంగతిః.

ఇదియు ఇంద్రుఁడు శ్రీకృష్ణుని పరిహసించిన సోపాలంభవచనమే. ఒకానొక కార్యముకు జేయఁబూనినవానికి, వేఱొక విరుద్ధకారణంబును వర్ణించుటయు అసంగతమే యగును.

ఉ. కృష్ణా! భూమి నుద్ధరించుటకుఁ బూనిన నీవు తద్విరుద్ధంబుగ భూమిని పెల్లగించితివి.

ఇచ్చట వరాహావతారకాలంబున భూమి నుద్ధరింపఁ బూనినపుడు, అతని పదఘట్టనంబులచే (గిట్టలయొక్క త్రొక్కుడులచేత) భూమి పెల్లగిల్లిన దానిని, యిప్పుడు, తద్విరుద్ధముగ వర్ణింపఁబడియె.

## 38. విషమాలఙ్కారః. (తద్భేదాః).

విషమం వర్ణ్యతే యత్ర ఘటనాఽననురూపయోః,
క్వేయం శిరీషమృద్వఙ్గీ క్వ తాదృఙ్మదనజ్వరః. 33

అథ విషమమ్. తత్త్రివిధం. అననురూపఘటనారూపం విరూపకార్యోత్పత్తిరూపం ఇష్టార్థోద్యమాదనిష్టావాప్తిరూపం చేతి. యత్రాఽననురూపయోః విసదృశయోర్ఘటనా సంబన్ధో వర్ణ్యతే తద్విషమమిత్యర్థః. ఉదాహరతి. క్వేతి. శిరీషమృద్వఙ్గీ శిరీషకుసుమమృదులగాత్రీ ఇయం క్వ కుత్ర-తాదృక్తథావిధః మదనజ్వరశ్చ క్వ. అతిమృదులత్వేన అతిదుస్సహత్వేన చాననురూపత్వాదనయోర్ఘటనాత్తాదృక్సన్తాపం కథం సోఢుం శక్నుయాదితి భావః. అత్రాఽననురూపయోర్ఘటనాదాద్యం విషమమ్.

అననురూపములైనవానికి ఘటన (సంబంధము) వర్ణింపఁబడెనేని విషమాలంకారమగును. అననురూపము లనఁగా నసదృశత్వము కలవి.

ఉ. దిరిసెనపువ్వువలె మృదువైన శరీరముగల యీకోమలి యేడ? మదనకృతమైన తాపమేడ?

అతిమృదుత్వముగల యంగనకును, అతిదుస్సహత్వముగల మదనజ్వరమునకును ఘటన వర్ణించినాడు గనుక విషమాలంకారము. అతిమృ

పుత్వముగల యంగనయు, అతిదుస్సహత్వముగల మదనజ్వరము ననను రూపములు.

విరూపకార్యస్యోత్పత్తిరపరం విషమం మతమ్,
కీర్తిం ప్రసూతే ధవళాం శ్యామా తవ కృపాణికా. 84

ద్వితీయం లక్షయతి. విరూపేతి. విరూపకార్యస్య కారణవిరుద్ధకార్యస్య ఉత్పత్తిర్జననమప్యపరమన్యద్విషమం మతమిష్టం. ఉదాహరతి. కీర్తిమితి. హేరాజన్ తవ శ్యామా నీలవర్ణా కృపాణికా ఖడ్గః ధవళాం శుభ్రాం కీర్తిం ప్రసూతే భవత్ఖడ్గమహిమ్నా శుభ్రా కీర్తిర్జాతేత్యర్థః. కారణంయద్గుణకం కార్యం తద్గుణకమేవేతి లోకస్థితిః. అత్ర శ్యామఖడ్గరూపకారణేన తద్విరుద్ధశుభ్రకీర్తిజననవర్ణనాద్ద్వితీయం విషమమ్.

విరూపకార్యోత్పత్తి చెప్పినను విషమాలంకారమే యగును. విరూప కార్యమనఁగాఁ గారణమునకు విరుద్ధమైన కార్యము. కారణవిలక్షణమైన స్వరూపముగల కార్యమనిభావము.

ఉ. నీ నల్లనికత్తి తెల్లనికీర్తి నీనుచున్నది. నల్లనికత్తి నల్లనికీర్తి నీనునన్నచో విరూపకార్యోత్పత్తిలేదు. నల్లనిది తెల్లదానినీనుట విరూపకార్యోత్పత్తి. కారణగుణము నలుపు. కార్యగుణము తెలుపు. నలుపువలనఁ దద్విరుద్ధమైన తెలుపు పుట్టినది. కావున విరూపకార్యోత్పత్తి. అందుచే విషమాలంకారము.

అనిష్టస్యాప్యవాప్తిశ్చ తదిష్టార్థసముద్యమాత్,
భక్ష్యాశయాహి మఞ్జూషాం దష్ట్వాఽఖుస్తేన భక్షితః. 85

తృతీయం లక్షయతి. అనిష్టస్యేతి. ఇష్టార్థసముద్యమాత్ అభిలషితార్థోద్యోగాదనిష్టస్యాఽనర్థస్య అవాప్తిశ్చ ప్రాప్తిరపి తత్ విషమమిత్యర్థః. యత్రేష్టలాభాశయా ప్రవృత్తౌ సత్యాం న కేవలమిష్టానవాప్తిః ప్రత్యుతాఽనర్థావాప్తిరపి భవతి తదప్యపరం విషమమితి నిష్కర్షః. ఉదాహరతి. భక్ష్యాశయేతి. ఆఖుర్మూషకః భక్ష్యాశయా భక్షణార్హద్రవ్యలాభతృష్ణయా అహిమం

జూషాం సర్పపేటికాం దష్ట్వా దన్తైశ్ఛిత్త్వా తేన సర్పేణ భక్షితః. భక్ష్య భ్రమేణ సర్పపేటికాం దష్ట్వా తద్వివరేణ ముఖం ప్రసార్య తత్రస్థసర్పేణ స్వయమేవ దష్టస్సన్ మృతోఽభూదిత్యర్థః. అత్ర భక్ష్యార్థం ప్రవృత్తౌ న కేవలం భక్ష్యానవాప్తిః-ప్రత్యుత స్వమరణరూపానర్థావాప్తిరపి జాతేతి తృతీయం విషమమ్.

ఇష్టసిద్ధినిఁ గోరి ప్రయత్నించినప్పు డిష్టసిద్ధి కాకపోవుటయు, ననిష్ట సిద్ధి యగుటయుఁ గూడ విషమాలంకార మగును.

ఉ. ఎలుక భక్ష్యములబుట్ట అనుకొని పాము పెట్టెను గొఱికి పాముచే భక్షింపఁబడెను.

ఎలుక భక్ష్యములకొఱకుఁ బ్రయత్నించినది. భక్ష్యములు దొరకలేదు. అనఁగా నిష్టసిద్ధి కలుగలేదు. భక్ష్యములు దొరకకపోఁగా, స్వప్రాణములను గూడఁ గోల్పోయెను. ఇష్టసిద్ధి కలుగక పోవుటయేగాక యనిష్ట సిద్ధికూడఁ గలిగినది. అందువలన విషమాలంకారము.

## ౩౭. సమాలఙ్కారః (తద్భేదాః).

సమం స్యాద్వర్ణనం యత్ర ద్వయోరప్యనురూపయోః,
స్వానురూపం కృతం సద్మ హారేణ కుచమణ్డలమ్. ౭౬

అథ సమమ్. తచ్చ త్రివిధం-అనురూపవర్ణనరూపం. కారణసారూప్య వర్ణనరూపం. అక్లేశేనకార్యసిద్ధివర్ణనరూపం చేతి. తత్రాద్యం లక్షయతి. సమ మితి. యత్రానురూపయో ర్వర్ణనం క్రియతే తత్ర సమాలఙ్కారః, యత్ర, అనురూపయోర్ద్వయోః ఘటనం వర్ణ్యతే తత్ర సమమితి నిష్కర్షః. ఉదా హరతి. స్వానురూపమితి. హారేణ ముక్తాహారేణ కుచమణ్డలం స్వానురూపం. స్వసదృశం సద్మ స్థానం కృతం అస్యాఙ్గస్య తదాశ్రయణయోగ్యత్వాదితి భావః. అత్ర ముక్తాహారస్య కుచమణ్డలమనురూపం స్థానమిత్యనురూప యోర్ఘటనం వర్ణితమతస్సమమ్.

అనురూపములైన రెండింటికి ఘటన (సంబంధము) వర్ణింతు మేని సమా లంకార మగును.

ప్రథమవిషమాలంకారమునకు వ్యతిరేకమయినది యీ సమాలంకారము. అననురూపములైనవానిఘటన విషమము. అనురూపములైనవానిఘటన సమము.

ఉ. హారముచేత స్వానురూపమైన మందిరముగాఁ గుచమండలము చేయఁబడెను.

హారము వసించుటకుఁ గుచమండలము తగిన మందిర మని యర్థము. హారముయొక్క శోభకుఁ గుచమండలముయొక్క శోభకు సరిపోయినది. హారమునకుఁ దగినచోటు కుచమండలము. హారము కుంచమండలము ననురూపములు (ఒకదాని కొకటి తగినవి). వీనికి ఘటన వర్ణింపఁబడెను. గావున సమాలంకారము.

సారూప్యమపి కార్యస్య కారణేన సమం విదుః,
నీచప్రవణతా లక్ష్మి! జలజాయాస్తవోచితా. 87

ద్వితీయం లక్షయతి. సారూప్యమితి. కార్యస్య కారణేన సారూప్యం అనురూప్యవర్ణనమపి సమం విదుః. ఉదాహరతి. నీచేతి. ప్రాయశః నీచానువర్తనశీలాం లక్ష్మీముద్దిశ్య ఇదం సోత్ప్రాసవచనం. హేలక్ష్మి! జలజాయాస్సముద్రోత్పన్నాయాస్తవ నీచప్రవణతా నికృష్టానుసరణశీలత్వం నిమ్నదేశాభిముఖ్యంచ ఉచితా అర్హా జలే నీచప్రావణ్యస్య స్వాభావికత్వాత్తదుత్పన్నాయాస్తవాపి నీచప్రవణతా కథం న స్యాత్ అతః కారణగుణక్రమాగతనీచప్రావణ్యవిషయే త్వం నోపాలభ్యేతి భావః. అత్ర జలస్య నీచప్రావణ్యం నిమ్నదేశాభిముఖ్యం లక్ష్మ్యాస్తు నికృష్టానువర్తిత్వం తయోశ్శ్లేషమూలాభేదాధ్యవసాయేన లక్ష్మ్యాః జనకసారూప్యవర్ణనాత్ ద్వితీయం సమమ్.

కారణముతోఁ గార్యమునకు సారూప్యము చెప్పుదుమేని సమాలంకార మగును. ఇది ద్వితీయ విషమాలంకారమునకు వ్యతిరేకమైనది, అనఁగాఁ, గారణమునకుఁ గార్యమునకు సరిపోయినది యని చెప్పుట సమాలంకార మని భావము.

ఉ. లక్ష్మీ! జలములోఁ బుట్టిన నీకు నీచాసక్తత యుక్తమేకదా.

నీచమైన జలములోఁ (గొప్పవంశములోఁ గాదని భావము) బుట్టితివి కావున నీవు నీచాసక్తవై యుండుట యుచితమే. నీచులయొద్దనే సాధారణముగా లక్ష్మి యుండు నని భావము. కారణము నీచవంశజననము, కార్యము నీచాసక్తత. రెండిటికి సరిపోయినది. అనఁగాఁ గార్యకారణములకు సారూప్యము చెప్పఁబడినది. కావున సమాలంకారము.

వినాఽనిష్టం చ తత్సిద్ధిర్యదర్థం కర్తురుద్యమః,
యుక్తో వారణలాభోఽయం స్యాల! తే వారణార్థినః. 88

తృతీయం లక్షయతి. వినేతి. యదర్థం యత్కార్యసిద్ధ్యర్థం కర్తురుద్యమః ప్రయత్నః అనిష్టం వినా తస్య సిద్ధిర్యది తదపి సమమిత్యర్థః. యత్కార్యసిద్ధ్యర్థం కర్తా ప్రవర్తతే తత్కార్యమనిష్టం వినా సిధ్యతి చేత్తదపి సమమితి నిష్కర్షః. ఉదాహరతి. యుక్తఇతి. మహ్యం వారణం దేహీతిచిరాత్ప్రార్థయతి రాజానువర్తనశీలం ద్వారి ద్వార్స్థైః కృతనివారణం స్యాలకం దృష్ట్వా రాజ్ఞస్సోపహాసవచనమిదం, హేస్యాల వారణార్థినః గజార్థినః నివారణార్థినశ్చ తే తవ అయం వారణలాభః యుక్తః చిరేణభవత్ప్రార్థితస్యవారణస్య అనాయాసేనైవ లాభాదస్మిన్విషయే లజ్జాం జహీహీత్యర్థః. అత్ర. వారణస్య శ్లేషమూలాభేదాధ్యవసాయే నేప్సితవారణరూపత్వాదనిష్టం వినా తల్లాభాచ్చ సమమ్.

కర్త యేకార్యంబును జేయ నుద్యోగించునో యాకార్యం బనిష్టము లేక సిద్ధించినట్లు వర్ణించిన నదియు సమాలంకారమే యగును.

ఉ. గజమును (వారణమును) గోరినయో బావా! రాజద్వారపాలకులచేత నీకు గజము (వారణము) లభించెను.

కార్యకర్త గజమునే (వారణమునే) కోరినాఁడు గాని, వారణమును (అనఁగా నివారణమును) గోరలేదు. అచ్చట కర్త తనయిష్టావాప్తిని బొందలేదు. శబ్దశక్తిమాత్రముచేఁ (శ్లేషచేఁ) బొందినట్లు తోఁచుచున్నది. ఇది

పరిహాసోక్తి గనుక ఇష్టావాప్తియైనట్లు చెప్పఁబడినది. అనఁగా, బావకు అనిష్టము (క్లేశము) కలుగక వర్ణించినందున నిది అక్లేశకార్యసిద్ధిరూపసమాలంకారము.

## 40 చిత్రాలఙ్కారః.

చిత్రం తత్ర ప్రయత్నశ్చేద్విపరీతఫలేప్సయా,
నమన్తి సన్తస్త్రైలోక్యాదపి లబ్ధుం సమున్నతిమ్. 89

చిత్రం లక్షయతి. చిత్రమితి. విపరీతఫలేప్సయా విపరీతఫలం ప్రాప్తుమిచ్ఛయా ప్రయత్నశ్చేత్ప్రవృత్తిర్యది తత్ర చిత్రమిత్యర్థః. యద్వా, 'విచిత్రం తత్ప్రయత్న, శ్చే' దితి పాఠః. తత్ప్రయత్నః తద్విపరీతఫలం ప్రాప్తుమితి యత్ర వర్ణ్యతే తత్ర విచిత్రమితి నిష్కర్షః. ఉదాహరతి నమన్తీతి. సన్తస్సత్పురుషాః త్రైలోక్యాత్ లోకత్రయాదపి సమున్నతిమౌన్నత్యం లబ్ధుం ప్రాప్తుం నమన్తి ప్రణమన్తి నమ్రా భవన్తి చ. అత్ర నమనం ప్రయత్నవిశేషః తస్య తు ఫలమ్రోదేశసంయోగః త్రైలోక్యాధికౌన్నత్యంతు తద్విపరీతఫలం తత్ప్రాప్తిమిచ్ఛయా నమనమితి వర్ణితత్వాద్భవతి చిత్రం. ఔద్ధత్యం విహాయ శ్రీరామచన్ద్రప్రణామేఽత్యున్నతపదప్రాప్తిర్భవేదన్యథాఽధోగతిరితి వివేకేన సత్పురుషాస్తం ప్రణమన్తీతి తాత్పర్యమ్

ఒకఫలము నపేక్షించి తద్విరుద్ధమైన ప్రయత్నము చేయఁబడెనేని విచిత్రాలంకారము. మఱియు, ప్రయత్నమునకు విరుద్ధమైన ఫలమపేక్షించి యాప్రయత్నము చేయఁబడునేని విచిత్రాలంకారము.

ఉ. మూఁడులోకములకంటె సమున్నతినిఁ బొందఁగోరి సజ్జనులు శ్రీరామునికి నమస్కరించుచుందురు.

కోరినది యున్నతి ప్రయత్నము ప్రణామము. ప్రయత్నమునకు విరుద్ధమైనది ఫలము. కనుక విచిత్రాలంకార మైనది.

## 41. అధికాలఙ్కారః.

అధికం పృథులాధారాదాధేయాధిక్యవర్ణనమ్,
బ్రహ్మాణ్డాని జలే యత్ర తత్ర మాన్తి న తే గుణాః. 90

అథాధికమ్. తచ్చ ద్వివిధం ఆధారాదాధేయాధిక్యవర్ణనరూపం ఆధేయాదాధారాధిక్యవర్ణనరూపం చేతి. తత్రాద్యం లక్షయతి. అధికమితి పృథులాధారాదతివిస్తృతత్వేన ప్రసిద్ధాధారాదాధేయస్య తదాశ్రితస్యాధిక్యవర్ణనమితి యత్తదధికమిత్యర్థః. ఉదాహరతి. బ్రహ్మాణ్డానీతి. హేరామ! యత్ర జలే బ్రహ్మాండాని బుద్బుదప్రాయాణి తిష్ఠన్తి తత్ర మహాజలే తవ గుణా అనన్తకల్యాణగుణాః న మాన్తి న నిలీయన్తే తత్పరిచ్ఛిన్నా న భవన్తీత్యర్థః. తాదృశజలస్యాపర్యాప్తత్వాత్కతిపయే ఏవ గుణాస్తత్ర న మాన్తి కిం పునస్సర్వే గుణా ఇత్యర్థః. అత్ర పృథులత్వేన ప్రసిద్ధజలరూపాధారాదాధేయానాం గుణానామాధిక్యవర్ణనాత్ప్రథమాధికభేదః.

గొప్ప యాధారమునకంటె నాధేయమున కాధిక్యమును జెప్పినచో నధికాలంకార మగును.

ఉ. ఏ జలములందు బ్రహ్మాండము లిమిడియున్నవో యచ్చట నీ గుణము లిముడవు.

జల మాధారము. గుణము లాధేయము. బ్రహ్మాండము లిమిడిన జలమని చెప్పుటచే జలము చాల విశాలమైనదని భావము. ఇంత విశాలమయిన జలమున నీగుణము లిముడ వనుటచే నాధారమునకంటె నాధేయమున కాధిక్యము చెప్పఁబడినది. కనుక నధికాలంకారము.

పృథ్వాధేయాద్యదాధారాధిక్యం తదపి తన్మతమ్,
కియద్వాగ్బ్రహ్మ యత్రైతే విశ్రామ్యన్తి గుణాస్తవ. 91

ద్వితీయం లక్షయతి. పృథ్వాధేయాదితి. అతిపృథుత్వేన ప్రసిద్ధాదాధేయాదాధారస్య తదాశ్రయస్యాధిక్యవర్ణనమితి యత్తదపి తత్ అధికం మతమ్. ఉదాహరతి. కియదితి. హేసీతాధీశ! వాగ్బ్రహ్మ కియత్? కిం పరి

మాణం స్యాత్? తత్పరిమాణమేతావదితి నిర్ణేతుమశక్యమేవేత్యర్థః. కుతః? యత్ర శబ్దబ్రహ్మణి ఏతే అపరిచ్ఛిన్నత్వేన పూర్వోక్తాస్తవానన్తకల్యాణగుణా విశ్రామ్యన్తి అసంబాధం తిష్ఠన్తీత్యర్థః. భవదీయభక్తవర్యవాగ్గోచరా భవన్తి. యద్వా, వేదపురాణేతిహాసాదిశబ్దగోచరా భవన్తి, అత్ర విశ్రామ్యన్తీత్యనేన తాదృగ్గుణాపేక్షయా తదాధారస్య వాగ్బ్రహ్మణః ఆధిక్యవర్ణనాదధికభేదః.

విస్తారమగు నాధేయముకంటె నాధారము మిక్కిలి విస్తారముగ వర్ణించుటయును అధికాలంకారమే యగును.

ఉ. ఓరామా! శబ్దబ్రహ్మము ఎంతవిస్తారమో అంతకంటె నీయనంత కల్యాణగుణములు భక్తుల వాక్కులయందు విశ్రాంతి నొందియున్నవి. అనఁగా గోచరము లగుచున్నవి.

## 42. అల్పాలఙ్కారః.

అల్పం తు సూక్ష్మాదాధేయాద్యదాధారస్య సూక్ష్మతా,
మణిమాలోర్మికా తేఽద్య కరే జపవటాయతే.

అల్పం లక్షయతి. అల్పమితి. సూక్ష్మాదల్పత్వేన ప్రసిద్ధాదాధేయాదాధారస్య సూక్ష్మతా వర్ణ్యత ఇతి యత్తదల్పం. ఉదాహరతి. మణీతి. విరహిణీం ప్రతి సఖీవచనమిదం, హేసఖి! తే మణిమాలోర్మికా మణిమయాఙ్గులీయకం అద్యాస్మిన్విరహకాలే కరే భవత్పాణౌ జపవటాయతే జపమాలేవాచరతి, పూర్వం రత్నమాలోర్మికా అఙ్గులిపరిచ్ఛిన్నత్వాత్సూక్ష్మా ఇదానీం తు కరేణ పరిచ్ఛిన్నా తత్రాపి జపమాలేవ లంబత ఇత్యాధారస్య సూక్ష్మత్వం విజ్ఞేయమ్.

సూక్ష్మమైన యాధేయముకంటె నధికమైన సూక్ష్మత యాధారమునకుఁ జెప్పుదుమేని నల్పాలంకార మగును.

ఉ. ఓతన్వీ! ఉంగరము నీచేతియందు జపమాలవలె నున్నది.

చేయి యాధారము. ఉంగర మాధేయము. వ్రేలికి మాత్రము పట్టఁదగినది యుంగరము. అనఁగా మిక్కిలి చిన్నది. ఇంత చిన్నయుంగరము చేతికిఁ బట్టవలె నన్నచోఁ జేయి కడు సన్నముగా నుండవలయును. చేతికిఁ బట్టిన దనుకొనుఁడు ఆచిన్నయుంగరము చేతికిఁబట్టి జపమాలవలె వ్రేలాడవలె నన్నచోఁ జేయి కడుంగడు సన్నముగా నుండవలయును. సూక్ష్మమైన యుంగరముకంటెఁ జేయి మిక్కిలి సూక్ష్మముగా నున్నదని భావము. అనఁగా సూక్ష్మమైన యాధేయము (ఉంగరము) కంటె నాధారము (చేయి) మిక్కిలి సూక్ష్మమైనదని చెప్పఁబడినది కావున నల్పాలంకారము.

## 43. అన్యోన్యాలఙ్కారః.

అన్యోన్యం నామ యత్ర స్యాదుపకారః పరస్పరమ్,
త్రియామా శశినా భాతి శశీ భాతి త్రియామయా. 93

అన్యోన్యం లక్షయతి. అన్యోన్యమితి. యత్ర పరస్పరముపకారో వర్ణ్యతే తత్రాన్యోన్యం నామాలఙ్కారః. ఉదాహరతి. త్రియామేతి. శశినా చన్ద్రేణ త్రియామా రాత్రిః భాతి. త్రియామయా శశీ భాతి అత్ర శశినా రాత్రిరుపకృతా తయా శశీ. ఏవం పరస్పరముపకారవర్ణనాదన్యోన్యాలంకారః.

పరస్పరము నుపకారము కలుగుచున్నట్లు చెప్పినచో నన్యోన్యాలంకారమగును. దానిచేత నిది దీనిచేత నది యుపకారమును బొందుచున్నట్లు వర్ణించినయెడల నన్యోన్యాలంకార మగునని యర్థము.

ఉ. రాత్రి చేతఁ జంద్రుఁడు శోభనొందుచున్నాఁడు. చంద్రునిచేత రాత్రి శోభను బొందుచున్నది.

## 44. విశేషాలఙ్కారః (తద్భేదాః.)

విశేషః ఖ్యాతమాధారం వినాప్యాధేయవర్ణనమ్,
గతేఽపి సూర్యే దీపస్థాస్తమశ్ఛిన్దన్తి తత్కరాః. 94

అథ విశేషం లక్షయతి. విశేషఇతి. ఖ్యాతం ప్రసిద్ధమాధారం వినా ప్యాధేయవర్ణనం తదాధేయస్య యత్ర కుత్రచిత్ స్థితివర్ణనమితియత్ సవిశేష ఉచ్యత ఇత్యర్థః. ఉదాహరతి. గత ఇతి. సూర్యేగతే అస్తంగతే సత్యపి దీపస్థాః దీపాశ్రితాస్సన్తః తత్కరా స్సూర్యకిరణా స్తమస్తిమిరం ఛిన్దన్తి నాశయంతి. అత్ర ప్రసిద్ధస్య సూర్యరూపాధారస్యాభావేఽపి తత్కిరణానాం దీపసమాశ్రితతోక్త్యా విశేషప్రభేదః.

ప్రసిద్ధమైన యాధారమును జెప్పకుండఁగనే యాధేయమును జెప్పితే మేని విశేషాలంకార మగును.

ఉ. సూర్యుఁ డస్తమించినను, దీపస్థము లగుచు సూర్యకిరణములు చీఁకటినిఁ బోఁగొట్టుచున్నవి.

ఇట నాధేయము సూర్యకిరణములు. ఆధారము సూర్యుఁడు. సూర్యుఁడు లేకున్నను సూర్యకిరణము లున్నవి యని చెప్పుట యాధారము లేకుండఁగనే యాధేయ మున్నది యని చెప్పుటయే యగును గావున విశేషాలంకారము.

సూర్యుఁ డస్తమించునప్పుడు తన తేజము నగ్నియందుంచి పోవు ననుట ప్రసిద్ధము.

"సౌరం తేజః సాయమగ్నిం సంక్రమతే,"

"అగ్నిం వా ఆదిత్యః సాయం ప్రవిశతి."

మొదలగు శ్రుతులు సూర్యుఁ డస్తమించునప్పుడు తన తేజస్సు నగ్నియందుంచు నని తెలియఁజేయు చున్నవి. రఘువంశము చదివిన విద్యార్థులీసందర్భమున "సరాజ్యం గురుణాదత్తం ప్రతిపద్యాధికం బభౌ, దినాన్తే నిహితం తేజః సవిత్రేవ హుతాశనః" అను శ్లోకమును స్మరింపఁ దగును.

విశేషస్సోపి యద్యేకం వస్త్వనేకత్ర వర్ణ్యతే,
అన్తర్బహిః పురః పశ్చాత్సర్వదిక్ష్వపి సైవ మే. 95

విశేషాన్తరం లక్షయతి. విశేష ఇతి. ఏకమేవ వస్తు అనేకత్ర వర్ణ్యతే యది సోఽపి తద్వర్ణనమపి విశేషప్రభేద ఏవేత్యర్థః. ఉదాహరతి. అన్తరితి. కస్యచిద్విరహిణో వచనమిదం. మే మమ అన్తరభ్యన్తరే బహిర్బాహ్యదేశే పురః పురోభాగే పశ్చాత్పృష్ఠదేశే తథా సర్వదిక్ష్వపి సమస్తాశాస్వపి సైవ ప్రియైవ, దృశ్యత ఇతి శేషః, నాన్యదిత్యర్థః. అత్రైకస్యా ఏవ కాన్తాయాః అనేకదేశేషు స్థితివర్ణనాద్విశేషభేదః.

ఒకవస్తువే యనేకస్థలములం దున్నట్లు వర్ణించితిమేని నదియును విశేషాలంకారమే యగును.

ఉ. మనస్సునందును (లోపల), బాహ్యప్రదేశమందును, సమ్ముఖప్రదేశమందును, వెనుకను, అది యిది యననేల, నా కన్నిదిక్కులయందును ప్రేయసియే (ప్రియురాలే) వనరుచున్నది.

ఒక్కప్రియురాలే యన్నిదిక్కులనుండినట్లు వర్ణింపఁబడెను గావున విశేషాలంకారము.

కిఞ్చిదారమ్భతోఽశక్యవస్త్వన్తరకృతిశ్చ సః,
త్వాం పశ్యతా మయా లబ్ధం కల్పవృక్షనిరీక్షణమ్. 96

విశేషాన్తరం లక్షయతి. కిఞ్చిదితి. కిఞ్చిదారమ్భతః యత్కిఞ్చిత్కార్యారమ్భాత్ అశక్యవస్త్వన్తరకృతిరసాధ్యకార్యాన్తరకరణం చ సః విశేషః. యత్ర యత్కిఞ్చిత్కార్యసిద్ధ్యర్థం ప్రవృత్తస్య దైవాదసాధ్యవస్త్వన్తరకరణం వర్ణ్యతే తత్రాపి విశేష ఏవేతి నిష్కర్షః. ఉదాహరతి. త్వామితి. హే రాజన్! త్వాం పశ్యతా మయా కల్పవృక్షనిరీక్షణమపి లబ్ధం ప్రాప్తం, త్వద్దర్శనార్థం మయి ప్రవృత్తే సతి అతివితరణశాలితయా త్వద్దర్శనేనైవ అర్థాద్దుర్లభకల్పవృక్షదర్శనమపి నిష్పన్నమిత్యర్థః. అత్ర రాజదర్శనోద్దేశేన ప్రవృత్తస్య దైవాదసాధ్యకల్పతరుదర్శనప్రాప్తివర్ణనాద్విశేషభేదః అతస్సోఽయం త్రివిధ ఇతి విజ్ఞేయమ్.

కించిదారంభమువలన నశక్యమైన మఱియొక వస్తువు సమకూరినట్లు వర్ణింపఁబడెనేని నదియును విశేషాలంకారమగును.

ఉ. ఓరాజా ! నిన్నుఁ జూచుచున్న నాకుఁ గల్పవృక్షనిరీక్షణము లభించినది.

ఇది రాజును జూచి యాచకుఁ డన్నమాట. రాజును జూచుట కించిదారంభము. కల్పవృక్షనిరీక్షణము, అశక్యమైన మతిదెుక్కవస్తువు సమకూరుట. కల్పవృక్షనిరీక్షణ మశక్యము. అశక్యమైన యీపని, రాజును జూచుట యనుకించిదారంభమువలన సమకూరినది. కనుక విశేషాలంకారము. రాజు కల్పవృక్షసదృశుఁ డనియు రాజును జూచినచోఁ గల్పవృక్షమును జూచినట్లే యనియు భావము.

## 45. వ్యాఘాతాలఙ్కారః (తద్భేదాః)

స్యాద్వ్యాఘాతోఽన్యథాకారి తథాకారి క్రియేత చేత్,
యై ర్జగత్ప్రీయతే హన్తి తై రేవ కుసుమాయుధః. 97

అథ వ్యాఘాతః. స ద్వివిధః. తథా కారిణ్యతథాకారిత్వక్రియా, సౌకర్యనిబద్ధకార్యవిరోధిక్రియా చేతి—తత్రాద్యం లక్షయతి. స్యాదితి. తథా కారి తథాభూతకార్యసాధనంఅన్యథాకారిఅతథా భూతకార్యసాధనం క్రియేత చేద్వ్యాఘాత స్స్యాత్, యద్వా యద్యత్సాధనతయా కేచిదుపాత్తం తదేవాన్యేన తత్ప్రతిభటేన తద్విరుద్ధసాధనం క్రియేత చేత్సోఽపి వ్యాఘాత ఇతి నిష్కర్షః ఆద్యముదాహరతి. యైరితి. యైః కుసుమైః కరణైః జగల్లోకః ప్రీయతే తృప్యతే తైరేవ జగదానన్దకరై రేవ కుసుమైః కుసుమాయుధః జగత్ హన్తి బాధతే. అత్ర జగత్ప్రీతిసాధనాన్యేవ కుసుమాని మన్మథేన తద్విరుద్ధజగత్పీడాసాధనాని కృతానీతి ప్రథమవ్యాఘాతభేదః.

దృశా దగ్ధం మనసిజం జీవయన్తి దృశైవ యాః,
విరూపాక్షస్య జయినీ స్తాః స్తువే వామలోచనాః. 98

ఆద్యస్యోదాహరణాన్తరమపి దర్శయతి. దృశేతి. విరూపాక్షస్య శివస్య దృశా నేత్రేణ దగ్ధం మనసిజం మదనం యా వామలోచనాః దృశా జీవయన్తి తా విరూపాక్షస్య జయినీః వామలోచనాః మనోహరనయనాః

స్త్రియః స్తువే. పురా విరూపాక్షః దృశైవ సాధనేన మదనం దగ్ధవాన్, ఇదానీం విరూపాక్షవిజయినీభిః. దృశైవ మదనో జీవితః అతో విరూపాక్షప్రతిభటత్వాత్తాః స్తౌమీతి తాత్పర్యం; శివేన మదనహననసాధనత్వేన కృతా దృక్ తద్విరోధినీభిః స్త్రీభిస్తద్విరుద్ధమదనజీవనసాధనీకృతేతి వ్యాఘాతః.

ఒక విధమైనకార్యమునకు సాధనమైన వస్తువు తద్విరుద్ధకార్యమునకు సాధనము చేయఁబడెనేని వ్యాఘాతాలంకార మగును.

ఉ. వేనిచేత జగత్తు సంతోషము నొందుచున్నదో వానిచేతనే మన్మథుఁడు హింసించుచున్నాఁడు.

స్త్రీల కటాక్షవిభ్రమాదులచేత జగత్తానందము నొందుచున్నది. స్త్రీల కటాక్షవిభ్రమాదులచేత మన్మథుఁడు జనులకు హింస కలుగఁ జేయుచున్నాఁడు.

స్త్రీల కటాక్షవిభ్రమాదులు జగదానందమునకు సాధనము. ఆనందమునకు విరుద్ధమైనది హింస. ఆహింసకే మన్మథుఁడు స్త్రీకటాక్షవిభ్రమాదుల సాధనముగాఁ జేసికొనినాఁడు. ఆనందమునకు సాధనముగానుండిన కామినీకటాక్షవిభ్రమాదులు, హింసకు సాధనముగాఁ జెప్పఁబడినవికావున వ్యాఘాతాలంకారము.

సౌకర్యేణ నిబద్ధాపి క్రియా కార్యవిరోధినీ,
దయాచేద్బాల ఇతి మయ్యపరిత్యాజ్య ఏవ తే. 99

సౌకర్యనిబద్ధకార్యవిరోధిక్రియారూపం లక్షయతి. సౌకర్యేణేతి. కార్యస్య నియుక్తకార్యస్య విరోధినీ క్రియా కర్మ నిబద్ధా చేత్సోపి వ్యాఘాతః, అయమర్థః, యేన సాధనేన యత్కార్య క్రియా కేనచిదఙ్గీకృతా తేనైవ సాధనేన తత్కార్యవిరోధక్రియా తదన్యేన సుకరం సమర్థితా చేత్సోపి వ్యాఘాత ఏవేతి. కార్యవిరోధిక్రియాయాం సౌకర్యంతు కారణస్య సుతరాం తదానుగుణ్యాం, ఉదాహరతి. దయేతి. కేనచిజ్జైత్రయాత్రోన్ముఖేన

రాజ్ఞా బాలత్వాద్యువరాజం రాజ్య ఏవ సంస్థాప్య గంతుం ప్రయత్నే కృతే సతిబాలత్వాదహం న పరిత్యాజ్యః కింతు సహైవ నేతవ్య ఇతి తన్నియోగా సహిష్ణోర్యువరాజస్య వచనమిదం. హేరాజన్ బాలఇతి తే తవ మయి దయా చేత్తర్హి అహం తే అపరిత్యాజ్యః. కింతు సహైవ నేతవ్యః ఏతావత్పర్యన్త మనియుక్తస్య పరిత్యాగఏవ నయుక్తః, అతో మత్స్థాపనం త్వన్మనసి కథం రోచతఇతి వాక్యతాత్పర్యమ్. అత్ర బాలత్వహేతునా యువరాజస్య రాజ్యస్థాపనే రాజ్ఞా నిర్ణీతే సతి తేనైవ హేతునా యువరాజేన తద్విపరీత సహానయనమేవ సమర్థితమితి వ్యాఘాతభేదః.

దిగ్విజయార్థమై ప్రయాణోన్ముఖుఁడైనరాజు యువరాజును బాలుఁడని రాచనగరున విడిచిపెట్టి పోవుటకు యత్నించఁగా నాయువరాజు చెప్పెడి వాక్యము.

ఉ. బాలుఁడని నీకుఁ గరుణ గలిగెనేని, నేను ఏవిధముచేతను విడిచి పెట్టఁదగనివాఁడను.

అనఁగా బాలుఁడని విడిచిపెట్టఁ దగదు. ఇంతకాలము నన్ను విడిచి పెట్టని వాఁడవగు నీవు, ఇప్పుడు విడిచిపెట్టిపోవుటకు నీకెట్లు మనస్సు పుట్టెను, అని యువరాజు అడిగెను. ఇచ్చట రాజు బాలత్వహేతువుచేత యువరాజును విడిచిపెట్టిపోవుటను యత్నింపఁగా యువరాజును బాలత్వకార ణముచేతనే తద్విపరీతసహనమును సుకరముగ సమర్థించుటవలన నిదియుం వ్యాఘాతాలంకారమే యగును.

## 46. కారణమాలాలఙ్కారః.

గుమ్భః కారణమాలా స్యాద్యథాప్రాక్ప్రాప్తకారణైః.
నయేన శ్రీః శ్రియా త్యాగస్త్యాగేన విపులం యశః 100

అథ కారణమాలాం లక్షయతి. గుమ్భయతి. ప్రాక్ప్రాప్తా పూర్వోత్తర దేశా అతిక్రమ్య యథాప్రాక్ప్రాప్తం యాని కారణాని తైర్గుమ్భః గ్రథనం కారణమాలేత్యుచ్యతే. ఉత్తరోత్తరకారణభూతైః పూర్వపూర్వ

వస్తుభిః పూర్వపూర్వకారణభూతై రుత్తరోత్తరవస్తుభిర్వా వ్యకృతో యస్సం దర్భస్సా కారణమాలేత్యుచ్యత ఇతి నిష్కర్షః తథాచ. ఉత్తరోత్తరకారణ భూతపూర్వపూర్వసందర్భః పూర్వపూర్వకారణభూతోత్తరోత్తరసందర్భశ్చేతి ద్వివిధా పర్యవసితా. తత్రాద్యాముదాహరతి. నయేనేతి. నయేన నీత్యా శ్రీః లక్ష్మీః భవతీతి శేషః. శ్రియా త్యాగః వితరణం, విద్యత ఇతి శేషః. త్యాగేన విపులం విస్తృతం యశః, విద్యత ఇతి శేషః అత్ర నయస్య స్వోత్తర శ్రీహేతుత్వాచ్ఛ్రియస్స్వోత్తరవితరణహేతుత్వాద్వితరణస్య స్వోత్తర యశోహేతుత్వా దుత్తరోత్తరకారణభూతపూర్వపూర్వసమ్భరూపః కారణ మాలాభేదః.

ఉత్తరోత్తరకారణభూతమగుపూర్వపూర్వవస్తువులచేతఁగాని, పూర్వ పూర్వకారణభూతములైన యుత్తరోత్తరవస్తువులచేతఁగాని రచనసల్పినచోఁ గారణమాల యగును.

ఉ. నీతిచేత సంపద, సంపదచేతఁ ద్యాగము, త్యాగముచేత యశము కలుగును.

ఇందుఁ బూర్వమైన నీతి, యుత్తరమైన సంపదకును; బూర్వమైన సంపద, యుత్తరమైనత్యాగమునకును; బూర్వమైన త్యాగ ముత్తరమైన యశస్సునకును గారణభూతములైనవి. అనఁగాఁ బూర్వపూర్వ వస్తువు లుత్తరోత్తరములకుఁ గారణభూతము లైనవి.

భవన్తి నరకాః పాపాత్పాపం దారిద్ర్యసమ్భవం,
దారిద్ర్యమప్రదానేన తస్మాద్దానపరో భవ.

ద్వితీయా ముదాహరతి. భవన్తీతి. నరకాః రౌరవాదయః పాపాద్దుష్ట కర్మణః భవన్తి, జనానామితి శేషః. పాపం దారిద్ర్యసమ్భవం దారిద్ర్యోత్పన్నం భవతి దారిద్ర్యం అప్రదానేన దాతృత్వాభావేన భవతి. తస్మాత్ కారణాత్ హేసఖే దానపరః దాతృత్వాసక్తోభవ యథాశక్తి సత్పాత్రసముదాయే దానం కుర్విత్యర్థః. అత్ర నరకాన్ ప్రతిపాపంహేతుః, పాపంప్రతి.

దారిద్ర్యం హేతుః, దారిద్ర్యం ప్రతి దానాభావో హేతుః. అత్రోత్త రోత్తరకారణగుమ్ఫనరూపః కారణమాలా భేదః.

ఉ. నరకములు పాపముచేతఁ, బాపము దారిద్ర్యముచేత, దారిద్ర్యము దానమీయ కుండుటచేత సంభవించును గాన, దానపరుఁడవు కమ్ము.

ఇట నుత్తరవస్తువైన పాపము పూర్వమైన (ముందున్న) నరకము నకు, నుత్తరమైన దారిద్ర్యము పూర్వమైన పాపమునకు, నుత్తరమైనయప్ర దానము పూర్వమైన దారిద్ర్యమునకుఁ గారణభూతములుగాఁ జెప్పఁబడినవి; అనఁగా నుత్తరోత్తరవస్తువులు పూర్వ పూర్వములకుఁ గారణభూతములుగా వర్ణింపఁబడినవి. కనుకఁ గారణమాలాలంకారము. దాని కిది కారణము దీని కది కారణ మని కారణములు వరుసగాఁ బుష్పమాలలోనిపుష్పములవలె నుండు నని తాత్పర్యము. ఉత్తరోత్తరపూర్వపూర్వము లనఁగా నేమో యని యింకను కొందఱకుఁ దెలియక సందేహముగా నుండవచ్చును.

అ, ఆ, ఇ, ఈ,

ఈ జతలలో "అ" పూర్వము, "ఆ" యుత్తరము. "ఇ" పూర్వము, "ఈ" యుత్తరము.

ఉత్తరోత్తరములు పూర్వపూర్వములకుఁ గారణము లైనప్పుడు ఆ, అకుఁ గారణ మగును. ఈ, ఇ కిఁ గారణ మగును. పూర్వపూర్వము లుత్త రోత్తరములకుఁ గారణము లై నప్పుడు అ, ఆ కుఁ గారణమగును. ఇ, ఈ కి గారణ మగును.

## 47. ఏకావళ్యలఙ్కారః.

గృహీతముక్తరీత్యార్థశ్రేణిరేకావళీ మతా,
నేత్రే కర్ణాన్తవిశ్రాన్తే కర్ణౌ దోస్స్తమ్భదోలినౌ. 102

ఏకావళీం లక్షయతి. గృహీతేతి. ఉత్తరోత్తరస్య పూర్వపూర్వ విశేషణత్వం పూర్వపూర్వస్య వా ఉత్తరోత్తరవిశేషణత్వం గృహీతముక్త

రీతిః తయా అర్థశ్రేణిః పదార్థపఙ్క్తిః ఏకావళీ మతా, తతః ఉత్తరోత్తరస్య పూర్వపూర్వవిశేషణత్వం యత్ర వర్ణ్యతే తత్రైకా, పూర్వపూర్వస్య ఉత్తరోత్తరవిశేషణత్వం యత్ర వర్ణ్యతే తత్రాన్యేతి ద్విధా భవతి తత్రాద్యామేవ సార్ధశ్లోకేనోదాహరతి. నేత్రే ఇతి. తస్య మహీభుజః శ్రీరామచన్ద్రస్య నేత్రే కర్ణాన్తయోః విశ్రాన్తే తత్పర్యన్తం ఆయతే ఇత్యర్థః. కర్ణా దోస్తమ్భదోలినౌ భుజపర్యన్తలమ్బమానావిత్యర్థః.

దోస్తమ్భౌ జానుపర్యన్తప్రలమ్బనమనోహరౌ,
జానునీ రత్నముకురాకారే తస్య మహీభుజః. 103

దోస్తమ్భావితి. దోస్తమ్భౌ జానుపర్యన్తప్రలమ్బనేన తత్పర్యన్తమాయతత్వేన మనోహరౌ జానునీ రత్నముకురాకారే మణిదర్పణసదృశే, విద్యేతే ఇతి శేషః. అత్ర పూర్వే నేత్రే ప్రత్యుత్తరయోః కర్ణయోర్విశేషణత్వం, కర్ణౌ ప్రతి దోస్తమ్భయోర్విశేషణత్వం, దోస్తమ్భౌ ప్రతి జానునోర్విశేషణత్వం, జానునీ ప్రతి రత్నముకురయోర్విశేషణత్వమిత్యేవముత్తరోత్తరస్య పూర్వపూర్వం ప్రతి విశేషణత్వాదాద్యైకావళీ, ఏవమన్యాప్యూహ్యా.

గృహీతముక్తరీతిచేఁ గూర్పఁబడిన యర్థపఙ్క్తి యేకావళి యగును.

గృహీతముక్తరీతి యనఁగా, గ్రహించినవానిని విడిచిపెట్టుపద్ధతి. ఈయర్థపఙ్క్తిలోఁ బూర్వపూర్వములకు ఉత్తరోత్తరములుగాని యుత్తరోత్తరములకుఁ బూర్వపూర్వములు గాని విశేషణభావము కలిగియుండును.

ఉ. రామచంద్రునకుఁ గన్ను లాకర్ణవిశాలములు; కర్ణములు బాహువులవఱకు నుండునవి; బాహువులు మోఁకాళ్లవఱకు వ్రేలాడునవి; మోకాళ్లు సుందరమైన దర్పణముల వంటివి.

ఇందుఁ గన్నులు మొదట గ్రహింపఁబడినవి. విడిచిపెట్టఁబడినవి. వెనుకఁ గర్ణములు గ్రహింపఁబడినవి. మరల విడిచిపెట్టఁబడినవి. ఈతీరుననే తక్కినవాని నూహించికొనవలయును.

కన్ను లాకర్ణాంతవిశాలము లన్నప్పుడు కన్నులు పూర్వము. ఆకర్ణాంతవిశాలము లుత్తరము. పూర్వమున కుత్తరము విశేషణము.

ఇట గృహీతముక్తరీతి యున్నది కావున నేకావళ్యలంకారము. ఏకావళి యనఁగా మాలావిశేషము. తత్సదృశ మైనది గనుక నీయలంకారమున కేకావళ్యలంకార మని పేరిడిరి.

## 48. మాలాదీపకాలఙ్కారః.

దీపకైకావళీయోగా న్మాలాదీపకముచ్యతే,
స్మరేణ హృదయే తస్యా స్తేన త్వయి కృతా స్థితిః. 104

అథ మాలాదీపకం లక్షయతి. దీపకేతి. దీపకైకావళ్యోర్యోగాన్మాలాదీపకముచ్యతే పణ్డితై రఙ్గీక్రియతే ఇత్యర్థః. యత్ర దీపకైకావళ్యోరలంకారయోః లక్షణే సంభవతః తత్ర మాలాదీపకం నామాలంకారఇతి నిష్కర్షః. ఉదాహరతి. స్మరేణేతి. కాచిత్ప్రియయాప్రేషితా తత్ప్రియం ప్రత్యాహ, తస్యాః భవత్ప్రియాయాః హృదయే స్మరేణ స్థితిః కృతా త్వద్విరహా త్తస్యాః మహతీ మన్మథపీడా జాతేత్యర్థః. తేన ప్రియాహృదయేన త్వయి స్థితిః కృతా మన్మథపరవశా సతీ త్వయ్యేవ మనో నివేశితవతీత్యర్థః. అత్ర పూర్వోత్తరవాక్యయోః స్థితిరేక ఏవ ధర్మ ఇతి దీపకం, గృహీతముక్తరీతిసద్భావాదేకావళిశ్చ తయోర్యోగా న్మాలాదీపకమ్.

దీపకము, ఏకావళ్యలంకారము ఈరెండును గలిసియుండినచో మాలాదీపకాలంకార మగును.

ఉ. మన్మథుఁ డాపెహృదయమందును అది నీహృదయమునందును వసించెను. ఇచ్చట "వసించెను" అనుక్రియ మన్మథునికి, హృదయమునకు రెండిటికి నన్వయించుచున్నది. కావున దీపకము. హృదయశబ్దము గ్రహింపఁబడి విడిచిపెట్టఁబడినది కావున నేకావళి. ఈరెండును గలిసియున్నవి కావున మాలాదీపకాలంకారము.

## 49. సారాలఙ్కారః.

ఉత్తరోత్తరముత్కర్షస్సార ఇత్యభిధీయతే.
మధురం మధు పీయూషం తస్మాత్తస్మాత్కవేర్వచః. 105

సారం లక్షయతి. ఉత్తరోత్తరమితి. పూర్వపూర్వాపేక్షయా ఉత్తరోత్తరం ప్రత్యుత్కర్షో వర్ణ్యతే చేత్తర్హి సార ఇత్యభిధీయతే సార ఇత్యలంకారః కవిభిరఙ్గీక్రియత ఇత్యర్థః. యత్ర పూర్వపూర్వాపేక్షయా ఉత్తరోత్తరస్య ఉత్కర్షః ప్రతిపాద్యతే తత్ర సారాలంకార ఇతి నిష్కర్షః. ఉదాహరతి. మధురమితి. మధు క్షౌద్రం మధురం మధురరససంయుక్తం తస్మాన్మధునః పీయూషమమృతం మాధురం తస్మాత్పీయూషాత్కవేర్వచో మధురం, అత్ర పూర్వపూర్వాపేక్షయా ఉత్తరోత్తరస్య ఉత్కర్షవర్ణనాత్సారాలంకారః.

ఉత్తరోత్తరము నుత్కర్షము వర్ణింతుమేని సారాలంకార మగును.

అ కంటె ఇ, ఇ కంటె ఉ, ఉ కంటె ఋ శ్రేష్ఠము. ఈతీరుగ దానికంటెనది దానికంటె నదిశ్రేష్ఠ మని చెప్పుట యుత్తరోత్తరము నుత్కర్షమును వర్ణించుట యగును.

ఉ. తేనె మధురము, దానికంటె, నమృతము మధురము, దానికంటెఁ గవివాక్కులు మధురములు.

## 50. యథాసంఖ్యాలఙ్కారః.

యథాసంఖ్యం క్రమేణైవ క్రమికాణాం సమన్వయః,
శత్రుం మిత్రం విపత్తిం చ జయ రక్షయ భఞ్జయ. 106

యథాసంఖ్యం లక్షయతి. యథాసంఖ్యమితి. యత్ర క్రమికాణాం సమానసంఖ్యాకానాం క్రమేణ ప్రథమస్య ప్రథమేన ద్వితీయస్య ద్వితీయేనేత్యాదిక్రమేణ సమన్వయో వర్ణ్యతే తత్ర యథాసంఖ్యాలంకారః. ఉదాహరతి. శత్రుమితి. హేరాజన్ త్వం శత్రుం జయ. మిత్రం రక్షయ.

ఆనన్దయ, విపత్తిం భఞ్జయ నివారయ, అత్ర క్రమికాణాం యథాక్రమేణ వర్ణనా ద్యథాసంఖ్యమ్.

క్రమముచేఁ గ్రమికాసమన్వయము గలుగఁ జెప్పినయెడల యథాసంఖ్యాలంకార మగును.

క్రమికాసమన్వయమనఁగాఁ గ్రమమునను సరించి చెప్పఁబడినపదార్థములకు సమన్వయము; క, ప. య చెప్పి వీనితోఁ గ్రమముగా చ, ర, క అన్వయించునట్లు చెప్పుట క్రమికాసమన్వయము కలుగఁజెప్పుట యనఁబడును. అనఁగా "క" తో "చ" అన్వయింపవలయును. "ప" తో "ర" అన్వయింపవలయును. "య" తో "క" అన్వయింపవలయును. క, ప, యలు, చ, ర, కలు క్రమముగాఁ జెప్పఁబడినవి. సమన్వయము క్రమముతప్పకుండఁ గలిగినది.

ఉ. శత్రువులను, మిత్త్రులను, విపత్తులను, గెలువుము, రంజిల్లఁ జేయుము, నశింపఁజేయుము.

శత్రువులను, మిత్త్రులను, విపత్తులను అనుమాటలును; గెలువుము, రంజిల్లఁజేయుము, నశింపఁజేయుము అనుమాటలును గ్రమముగాఁ జెప్పఁబడినవి. వానికి సమన్వయము క్రమము ననుసరించి కలుగుచున్నది. శత్రువులను అనుదానితో "గెలువుము" సమన్వయించుచున్నది. మిత్త్రులను అనుదానితో "రంజిల్లఁజేయుము" సమన్వయించుచున్నది. విపత్తులను అనుదానితో "నశింపఁజేయుము" సమన్వయించుచున్నది. శత్రువులను గెలువుము, మిత్రులను రంజింపుము, విపత్తులను భంజింపుము అని తాత్పర్యము.

దీనినే వామనాదులు క్రమాలంకార మందురు.

## 51. పర్యాయాలఙ్కారః (తద్భేదాః.)

పర్యాయో యది పర్యాయేణైకస్యానేకసంశ్రయః,
పద్మం ముక్త్వా గతా చన్ద్రం కామినీవదనోపమా. 107

అథ పర్యాయః. సద్వివిధః. ఏకస్య అనేకాశ్రయరూపః, అనేకస్యైకాశ్రయరూపశ్చేతి. తత్రాద్యం లక్షయతి.—పర్యాయ ఇతి. ఏకస్యైవవస్తు

నః పర్యాయేణానేకసంశ్రయః అనేకాశ్రయవర్ణనం యది తర్హి పర్యాయాలంకారః. ఉదాహరతి. పద్మమితి, కామినీవదనోపమా సున్దరీముఖసాదృశ్యం పద్మం ముక్త్వా చన్ద్రం గతా ప్రాప్తా, అత్రైకస్యాఏవ కామినీవదనోపమాయాః క్రమేణ పద్మచన్ద్రరూపానేకాశ్రయవర్ణనాత్పర్యాయః. యద్యప్యుపమాయాః పద్మాశ్రయణం కంఠతో నోక్తం, తథాపి పద్మం ముక్త్వా గతేత్యుక్త్యా ప్రాక్పద్మాశ్రయణం లభ్యతే వియోగస్య ప్రాప్తిపూర్వకత్వాత్-అతోఽహ్ని పద్మే స్థిత్వా రాత్రౌ చన్ద్రం గతేత్యర్థః.

ఒకవస్తువునకే యొకయాశ్రయము తరువాత మఱియొక యాశ్రయము దాని తరువాత మఱియొకయాశ్రయము నని పర్యాయంబున ననేకాశ్రయములు చెప్పినచోఁ బర్యాయాలంకార మగును.

ఉ. కామినియొక్క వదనకాంతి పద్మమును విడిచి చంద్రునిఁ బొందినది.

రాత్రియందుఁ బద్మములు ముకుళించుటయుఁ జంద్రుఁడు ప్రకాశించుటయు సర్వజనవిదితంబు. వనితయొక్క వదనకాంతి పద్మమును విడిచిపెట్టుటచేఁ బద్మములు ముకుళించెననియుఁ, జంద్రునియందుఁ బ్రవేశించుటచేఁ జంద్రుఁడు ప్రకాశించెననియుఁ గల్పింపఁబడినది. పద్మమును వనితావదనకాంతి విడచినదని చెప్పినందుచే నదివఱకు వనితావదనకాంతి పద్మమందున్నదని స్పష్టపడుచున్నది. వదనకాంతికి మొదటఁ బద్మము, తరువాతఁ జంద్రుఁడు నాశ్రయములుగాఁ జెప్పఁబడినవి. అనఁగా వదనకాంతికనేకాశ్రయములు చెప్పఁబడినవి. కనుకఁ బర్యాయాలంకారము.

ఏకస్మిన్యద్యనేకం వా పర్యాయ స్సోఽపి సమ్మతః,
అధునా పులినం తత్ర యత్ర స్రోతః పురాఽజని. 108

ద్వితీయం లక్షయతి. ఏకస్మిన్నితి-ఏకస్మిన్నాధారే క్రమేణవా క్రమేణైవ అనేకమాధేయం భవతి యది సోఽపి పర్యాయస్సమ్మతః. యత్ర ఏకస్మిన్నాధారే క్రమేణానేకాధేయాని వర్ణ్యంతే తత్ర పర్యాయభేద ఇతి నిష్కర్షః. ఉదాహరతి. అధునేతి. యత్ర నద్యాం స్రోతః ప్రవాహః పురాజని.

తత్ర నద్యాం అధునా పులినం దృష్టం, అత్ర ఏకస్యామేవ నద్యాం క్రమేణ స్రోతః పులినరూపానేకాధేయవర్ణనాత్పర్యాయ భేదః.

ఒకవస్తువునే పర్యాయమున ననేక వస్తువు లాశ్రయించినవని చెప్పిన నదియుఁ బర్యాయాలంకార మగును.

అనఁగా నొకయాధారమునందే యనేకవస్తువులు పర్యాయమున (ఒకటి పోయినతరువాతనొకటి నుండినట్లు చెప్పినచోఁ బర్యాయాలంకార మగును.

ఉ. వెనుకఁ బ్రవాహ మున్నచోట నిప్పు డిసుకతిన్నె యున్నది.

పర్యాయమున (కాలభేదముచేత) నిసుకతిన్నెయును బ్రవాహము నొక్కచోటనే (యాధారముననే) యున్నట్లు చెప్పఁబడెనుగనుకఁ బర్యాయాలంకారము.

## 52 పరివృత్త్యలఙ్కారః (తద్భేదాః).

పరివృత్తిర్వినిమయో న్యూనాభ్యధికయో ర్మిథః,
జగ్రాహైకం శరం ముక్త్వా కటాక్షాన్సరిపుశ్రియామ్. 109

పరివృత్తిం లక్షయతి. పరివృత్తిరితి. న్యూనాభ్యధికయోః అల్పాధికయోః మిథోఽన్యోన్యం వినిమయః పరివృత్తిః యత్ర స్వల్పవ్యయేన అధికస్వీకరణం అధికవ్యయేన స్వల్పస్వీకరణం సమేన సమస్వీకరణం వా వర్ణ్యతే తత్ర పరివృత్తి ర్నామాలంకార ఇతి నిష్కర్షః.

తత్రాద్యా ముదాహరతి. జగ్రాహేతి. సరాజా. ఏకమేవ శరం బాణం ముక్త్వా రిపుశ్రియాం కటాక్షాన్ జగ్రాహ, ఏకబాణమోచనపూర్వకమనేక శత్రులక్ష్మీకటాక్షాన్ స్వీకృతవానిత్యర్థః. రాజాయం పరాక్రమశాలిత్వాదేకేనైవ బాణేన రణే శత్రూన్ హత్వా తద్రాజ్యలక్ష్మీం ప్రాపేతి శ్లోకతాత్పర్యం, అత్రైకబాణరూపస్వల్పవస్తువ్యయేనానేకలక్ష్మీకటాక్షరూపవస్తు స్వీకారవర్ణనాత్ప్రథమపరివృత్తిః. ఏవం ద్వితీయే తృతీయే జ్ఞేయే.

న్యూనాధికముల వినిమయము పరివృత్త్యలంకారము. వినిమయ మనఁగా వస్తువులను మార్చుకొనుట.

కొద్ది దిచ్చి (న్యూనము) గొప్పది (అధికము పుచ్చుకొనుట గాని, గొప్ప దిచ్చి (అధికము) కొద్దిది (న్యూనము) పుచ్చుకొనుట గాని పరివృత్త్యలంకార మగునని యర్థము.

ఉ. ఆరా జొక్క బాణము విడిచి, శత్రురాజుల లక్ష్మీకటాక్షములను గొనె. ఒక్క బాణ మిచ్చి, గజతురగాదిసంపత్తినిఁ దీసికొనె నని యర్థము. ఇచ్చినది కొద్దిది. తీసికొనినది గొప్పది. కనుకఁ బరివృత్త్యలంకారము. ఈరాజొక్క బాణమువేయఁగానే శత్రురాజులు పలాయితులైరనియు వారి రాజ్యము నీతఁడు తీసికొనె ననియుఁ బై వాక్యములకుఁ దాత్పర్యము.

చంద్రాలోకములో గొప్పదిచ్చి కొద్దిదిపుచ్చుకొనుట కుదాహరణము చెప్ప లేదు. కావునఁ బ్రతాపరుద్రీయమునుండి గ్రహింపఁబడినది.

ఉ. యుద్ధములోఁ బ్రతాపరుద్రునిచే జయింపఁబడిన శత్రురాజులు బోయలు, చెంచులు మొదలగు నరణ్యనివాసుల కాభరణము లిచ్చి వల్కలాదులను బుచ్చుకొందురు.

ఇచ్చినవి భూషణాదులు (గొప్పవి.) పుచ్చుకొన్నవి. నారగుడ్డలు మొదలగునవి (కొద్దివి), ప్రతాపరుద్రునిచే జయింపఁబడిన శత్రురాజు లరణ్యములకుఁ బారిపోయి యచ్చట పీతాంబరాదిమృదువస్త్రములు పనికిరావు గావున నారగుడ్డలు మొదలుగునవి యవసరమగుటచే వాని నరణ్యవాసుల యొద్దఁ బుచ్చికొని వారికిఁ బ్రతిఫలమిచ్చుట కీరాజులయొద్ద రత్నాద్యాభరణములు తప్ప మఱియేమియు లేవు గనుక నవియే యిచ్చిరని పైపక్కులకుఁ దాత్పర్యము.

కొద్దిదిచ్చి గొప్పది, గొప్పదిచ్చి కొద్దివి పుచ్చుకొనుటమాత్రమే కాక సమమైన దిచ్చి సమమైనదానినిఁ బుచ్చుకొనుటగూడఁ బరివృత్త్యలంకారమని కావ్యప్రకాశకారాదులు వచించియున్నారు.

ఉ, ఆయేణాక్షి కటాక్ష మిచ్చి నాహృదయమును దీసికొనెను. వీణాక్షికటాక్షమున కెంతవిలువగలదో యతనిహృదయమున కంతవిలువ

గలదు. సమమైనకటాక్షమునొసంగి సమానమైన హృదయమును దీసికొనెనని చెప్పుటచేఁ బరివృత్త్యలంకారము.

ఆమె కడగంటిచూపు నాపైఁ బ్రసరించుట తోడనే నా మెకు వశుఁడ నైతి నని పైవాక్యముల భావము.

## 53. పరిసఙ్ఖ్యాలఙ్కారః.

పరిసఙ్ఖ్యా నిషిధ్యైకమేకస్మిన్వస్తుయన్త్రణమ్,
స్నేహక్షయః ప్రదీపేషు న స్వాంతేషు నతభ్రువామ్. 110

అథ పరిసంఖ్యాం లక్షయతి పరిసంఖ్యేతి. ఏకం వస్తు నిషిధ్య ఏకత్ర ప్రతిషిధ్య ఏకస్మిన్నన్యస్మిన్ యన్త్రణం నియమనం యత్సా పరిసంఖ్యే త్యర్థః, యత్రైకమేవ వస్తు ఏకత్ర నిషిధ్య అన్యత్ర నియమ్యతే తత్ర పరిసంఖ్యాలంకార ఇతి నిష్కర్షః. ఉదాహరతి. స్నేహేతి. ప్రదీపేషు దీపపాత్రేషు స్నేహక్షయ స్తైలనాశః అభూత్-నతభ్రువామఙ్గనానాం స్వాంతేషు హృదయేషు స్నేహక్షయః ప్రేమనాశః నాభూత్ అభివృద్ధిరేవాభూదిత్యర్థః. అత్ర శ్లేషమూలాభేదాధ్యవసాయేనైకస్యైవ స్నేహస్య దీపేషు నిషేధాత్తస్యైవ స్త్రీచిత్తేషు నియమనాచ్చ భవతి పరిసంఖ్యా.

ఒకవస్తువున కొకచోట యంత్రణము (నియమనము) చేసి మరియొకచోట నిషేధము చెప్పినచోఁ బరిసంఖ్యాలంకార మగును.

ఒకచోట నొకదానిని విధించి (ఉండునని చెప్పి) మఱియొకచోట నిషేధించుట (లేదనిచెప్పుట) పరిసంఖ్యాలంకార మని యర్థము. యంత్రణ మనఁగా నియమించుట.

ఉ. స్నేహక్షయము దీపములయందే కాని స్త్రీలచిత్తములందు లేదు.

స్నేహక్షయమునకు దీపములయందు విధి (నియమనము). స్త్రీచిత్తములయందు నిషేధము. దీపములు, స్త్రీచిత్తములు భిన్నములైనచోటులు. స్నేహక్షయ మొకచోట నుండునని చెప్పి వేఱొకచోట లేదని చెప్పినాఁడు గనుకఁ బరిసంఖ్యాలంకారము.

స్నేహక్షయమనఁగా జమురు తగ్గిపోవుట, మైత్రి (ప్రేమ) తగ్గిపోవుట, యని రెండర్థములు కలవు కావున, దీపములతో నన్వయించునప్పుడు చమురనియు, స్త్రీలచిత్తములతో నన్వయించునప్పుడు ప్రేమయనియు గ్రహింపఁదగినది.

## 54. వికల్పాలఙ్కారః.

విరోధే తుల్యబలయో ర్వికల్పాలంకృతిర్మతా,
సద్యశ్శిరాంసి చాపాన్వా నమయంతు మహీభుజః. 111

అథ వికల్పం లక్షయతి. విరోధఇతి. తుల్యబలయోస్సమప్రమాణకయో ర్విరోధే సతి యుగపత్కర్తుమశక్యత్వే సతి వికల్పాలంకృతిర్మతా. యత్ర తుల్యప్రమాణకయోః పదార్థయోర్యుగపత్ప్రాప్తౌ సత్యాం తయోర్విరోధేన యుగపత్కర్తు మశక్యత్వా త్తయోరన్యతర ఏవార్థః కర్తవ్యతయా నిశ్చియతే తత్ర వికల్పాలంకార ఇతి నిష్కర్షః ఉదాహరతి. సద్య ఇతి. మహీభుజో రాజాన స్సద్య స్తత్క్షణే శిరాంసి మస్తకాని చాపాని ధనూంషి వా నమయంతు సంధిరభిమతశ్చేన్నమ్రశిరస్కా భూత్వా తూష్ణీం తిష్ఠంతు - యుద్ధమభిమతం చేదౌద్ధత్యేన చాపానారోప్య యుద్ధసన్నద్ధా భవంత్వితి వికల్పితోయం వాక్యార్థః. అత్ర సంధివశాన్మానపరిత్యాగపూర్వకం శిరోనమనస్య విగ్రహవశాత్సాహంకారం ధనుష్కోటౌ మౌర్వ్యారోపణస్య చ ప్రాప్తౌ సత్యాం తయోర్విరోధేన యుగపత్కర్తుమశక్యత్వాదన్యతరదేవ కర్తవ్యతయా నిర్ణీయత ఇతి భవతి వికల్పః.

తుల్యబలము లైనవానికి విరోధముకలుగఁ జెప్పినచో వికల్పాలంకారమగును. తుల్యబలము లనఁగా సమానప్రాధాన్యముకలవి.

రెండుపనులు సమానప్రాధాన్యముకలవి యున్నవనుకొనుఁడు; ఆపనియైనఁ గావలె లేదా యీపనియైనఁ గావలె నని చెప్పుట తుల్యబలము గలవానికి విరోధము కలుగఁజెప్పుట యనఁబడును. ఆపని యైనచో సీపనికాదు. ఈపని యైనచో నాపనికాదు కనుక రెండుపనులకు విరోధము. రెండును సమానమైన ప్రాముఖ్యము కలవియే.

ఉ. ఆరాజు విజయయాత్రకై వచ్చినపుడు తక్కినరాజులు తలలైన ధనుస్సులైన వంతురుగాక.

తలలు వంచుటయనఁగా సంధి కొడఁబడుట. ధనుస్సులు వంచుట యనఁగా విల్లెక్కుపెట్టి యుద్ధమునకు సిద్ధపడుట.

తలలు వంచుట ధనుస్సులువంచుట తుల్యబలము కలవి. (సమాన ప్రాధాన్యముకలవి) తలలు వంచినచోఁ ధనుస్సులు వంచుటకు వీలులేదు. ధనుస్సులు వంచినచోఁ దలలు వంచుటకు వీలులేదు. కనుకఁ దుల్యబలములైన శిరోనమన ధనుర్నమనములకు విరోధము కన్పట్టుచున్నది. కనుక వికల్పాలంకారము.

వికల్ప మనుమాటలోనే "అది కాకుండినచో, నిది" యనునర్థము కలదు.

చమత్కారముగా నున్నచోటుల నలంకారమని చెప్పవలయునుగాని తుల్యబలవిరోధములుకల యన్నిస్థలములందును నలంకారమున్న దనఁజనదు.

"అన్నమైనఁ దినవలెఁ బస్తైన నుండవలెను" అనినప్పుడు తుల్యబల విరోధ మున్నను జమత్కారములేదు. కావున నలంకారము కలదనిచెప్పరాదు.

## 55. సముచ్చయాలఙ్కారః (తద్భేదాః.)

బహూనాం యుగపద్భావభాజాం గుమ్భస్సముచ్చయః,
నశ్యన్తి పశ్చాత్పశ్యన్తి భ్రమన్తి చ తవాఽహితాః. 112

అథ సముచ్చయః. స ద్వివిధః. అవిరుద్ధానేకసందర్భరూపకః - అహంపూర్వికావతామేకాన్వయరూపశ్చేతి తత్రాద్యం లక్షయతి—బహూనామితి. యుగపద్భావభాజాం యౌగపద్యార్హాణా మవిరుద్ధానామితి యావత్. తాదృశాం బహూనామనేకపదార్థానాం గుమ్భస్సందర్భస్సముచ్చయస్స్యాత్. యత్ర విరోధాభావేన యుగపత్సమాహర్తుం శక్యానాం బహూనాం పదార్థానామేకదా ప్రాప్తిర్వర్ణ్యతే తత్ర సముచ్చయాలంకార ఇతి నిష్కర్షః, ఉదాహరతి. నశ్యన్తీతి. హేరాజన్ తవ ద్విషః నశ్యన్తి క్షయిష్ణవో భవన్తి, తథా పశ్యన్తి పలాయనసమయే భూయః పరావర్త్య పశ్యన్తి,

త్యర్థః. తథా భ్రమన్తి కాన్దిశీకాస్సన్తస్సర్వత్ర భ్రమణం కుర్వన్తీత్యర్థః. భ్రశ్యన్తీతి పాఠే భ్రష్టా భవన్తీత్యర్థః. అత్ర శత్రుషు నాశపశ్చాదవలోకనభ్రమణక్రియాణాం విరోధాభావేన యుగపద్దమ్భవర్ణనాద్భవతి సముచ్చయః.

ఏకకాలమందు జరుగఁ దగుకార్యములను గూర్చి చెప్పినచో సముచ్చయాలంకార మగును.

ఉ. ఓరాజా! నీశత్రువులు పాఱిపోవుదురు. వెనుకకుఁదిరిగి చూతురు, జాఱిపడుదురు.

పాఱిపోవుటకును, దిరిగి చూచుటకును, జాఱిపడుటకును గొంచెముగఁ గాలభేద మున్నప్పటికి నేకకాలమందు జరిగినట్లే భావింపఁదగును.

ఒక కారణముచేతఁ గాఁగల కార్యమున కనేక కారణములు పూనికతోఁ దోడ్పడినట్లు చెప్పినను సముచ్చయాలంకార మగును.

అహంప్రథమికాభాజామేకకార్యాన్వయోఽపి సః,
కులం రూపం వయో విద్యా ధనం చ మదయన్త్యమమ్.

ద్వితీయం లక్షయతి. అహంప్రథమికేతి. అహంప్రథమికాభాజా మహంపూర్వికాభాజాం అహమేవ కార్యం కర్తుం శక్నోమీత్యేవంప్రకారేణ అహంకారయుక్తానామిత్యర్థః. కారణానామితి శేషః. ఏకకార్యాన్వయోపి ఏకస్మిన్కార్యే సాధనత్వేన అన్వయోపి సః సముచ్చయాలంకారః. యత్రైకస్మిన్ కారణే కార్యసిద్ధిహేతుత్వేన ప్రక్రాన్తే సతి అన్యేపి హేతవో యద్యహమహమికయా ఖలేకపోతన్యాయేన కార్యం సాధయన్తీతి వర్ణ్యతే తత్ర సముచ్చయస్స్యాదితి నిష్కర్షః. ఉదాహరతి. కులమితి. కులం సద్వంశః, రూపం సౌందర్యం, వయస్తారుణ్యం, విద్యా వేదశాస్త్రాదిసంపత్తిః, ధనం ప్రభూతరత్నకనకాదికం చ, అముం పురుషం మదయన్తి దృప్తం కుర్వన్తి అత్ర మదరూపకార్యే ఆభిజాత్యాదిషు ఏకమేవ సంపూర్ణం కారణం తాదృశానామన్యేషామపి కారణానామహమహమికయా మదరూప కార్యసాధనత్వవర్ణనాద్భవతి సముచ్చయభేదః.

ఒకకార్యము నొక్కఁడు చేయఁగలిగియుండఁగా ననేకులు వచ్చి నేను నేనని క్రమ్మి పనిచేసినట్లు చెప్పినను సముచ్చయాలంకారమని యర్థము.

ఉ. కులము, రూపము, యౌవనము, ధనము, విద్య యితనిని మదింపఁ జేసినవి. Acc. No. 378 Call. 494.8135 UMA

ఇతనిని మదింపఁజేయుటకు కులీనత్వ (గొప్పకులమునందుఁ బుట్టుట) మొక్కటి చాలియుండఁగా రూపయౌవనాదులు కూడఁ గారణము లైనవని చెప్పెను గావున సముచ్చయాలంకారము.

## 56. కారకదీపకాలఙ్కారః.

క్రమికైకగతానాం తు గుమ్ఫః కారకదీపకమ్,
గచ్ఛత్యాగచ్ఛతి పునః పాన్థః పశ్యతి పృచ్ఛతి. 114

అథ కారకదీపకం లక్షయతి. క్రమికేతి. క్రమికాః క్రమప్రాప్తాః ఏకగతాః ఏకకారకాన్వితాశ్చ యాః క్రియా స్తాసాం గుమ్ఫః గ్రథనం కారకదీపకమ్. యత్రైకకారక మనేకాః క్రియాః క్రమేణాన్వయన్తి తత్ర కారకదీపకమ్. యత్ర యౌగపద్యేన బహూనా మేకత్రాన్వయః తత్ర సముచ్చయ ఇతి భేదో ద్రష్టవ్యః, తత్సూచనాయైవై తల్లక్షణే తుశబ్దః ఉదాహరతి గచ్ఛతీతి పాన్థః ప్రియాం త్యక్త్వా గన్తు మసహమానః కశ్చిత్పథికః గచ్ఛతి యథాకథఞ్చి ద్వ్రజతి పునరాగచ్ఛతి తద్విరహమసహమానః భూయఏవా గచ్ఛతి తతః పశ్యతి ప్రియాముఖమనిమేషదృష్ట్యా పశ్యతి తతః పృచ్ఛతి మద్గమనం తే మనసే రోచతే కిమితి ప్రశ్నం కరోతి అత్ర గమనాది క్రియాణాం క్రమేణైకకర్తృకారకాన్వయాత్కారకదీపకాలంకారః. ఏకస్యాఽనేకాన్వయసాధర్మ్యేణ దీపకచ్ఛాయానుకారిత్వా త్తదన్వయస్య కారక ప్రతియోగిత్వాచ్చ కారకదీపకవ్యపదేశః.

క్రమప్రాప్తములు నేకకారకగతములు నగునర్థములయొక్క రచన కారకదీపకాలంకార మనఁబడును.

ఏకకారకగతము లనఁగా నేకకర్తతో నన్వయించునవి.

ఉ. పాంథుఁడుఁ బోవును, మరల వచ్చును; చూచును; అడుగును.

దీనిలోని క్రియలన్నియు నేకకర్తయగుపాంథునితో నన్వయించుచున్నవి. మఱియు నీక్రియలన్నియు క్రమముగాఁ జెప్పఁబడినవి. ఒకటేకర్తతో ననేకక్రియలకు సంబంధము కలదు కావున దీపకాలంకారము. పోవుట, వచ్చుట మొదలగుపను లన్నియు నొక్కసారి జరిగినవని యభిప్రాయము కాదు. కావున సముచ్చయాలంకారము కాదు. దీపకాలంకారాంశ మిందుండుటం జేసి దీనికిఁ గారకదీపకాలంకార మని పేరు వచ్చినది.

## 57 సమాధ్యలఙ్కారః.

సమాధిః కార్యసౌకర్యం కారణాన్తరసన్నిధేః,
ఉత్కణ్ఠితా చ కులటా జగామాస్తం చ భానుమాన్. 115

అథ సమాధిం లక్షయతి. సమాధిరితి. కారణాన్తరస్య ఆరమ్భకకారణాపేక్షయా అన్యకారణస్య సన్నిధేః సన్నిధానాత్కార్యస్యారబ్ధకార్యస్య సౌకర్యం సులభత్వం సమాధిరుచ్యతే, సముచ్చయే బహూనాం కారణానామహమహమికయా యుగపదేకకార్యాన్వయః ఇహ తు ఏకేన ప్రకృతకార్యారమ్భే సతి కాకతాళీయాగతేన కారణాన్తరేణ కార్యసౌకర్యమాత్రమితి భేదః. ఉదాహరతి. ఉత్కణ్ఠితేతి. కులటా జారస్త్రీ ఉత్కణ్ఠితా స్వతో గన్తుముత్సుకాభూత్, అస్మిన్నేవ సమయే భానుమాంత్సూర్యోప్యస్తం జగామాస్తంగతోఽభూత్, అత్ర ప్రియాభిసరణే కులటాయా ఉత్కణ్ఠైవ పర్యాప్తం కారణమత్రాన్తరే సూర్యేఽస్తం గతే సతి అన్ధకారోదయాదభిసరణసౌకర్యం జాతమితి సమాధిరలంకారః.

కార్యమునకు సంబంధించిన కారణముగాక మఱియొక కారణము వలనఁ గార్యసౌకర్యము (సౌలభ్యము) కలిగినయెడల సమాధ్యలంకారమగును.

ఉ. జారస్త్రీ ప్రియాభిసరణమును వాంఛించినది. సూర్యుఁ డస్తమించెను.

జారస్త్రీయొక్క ప్రియాభిసరణమునకుఁ గారణము వాంఛయే కాని వేఱొండు కాదు. సూర్యుఁ డస్తమింపవలయు నని చీఁకటి పడవలయు నని యాభోగపుఁబడంతి యపేక్షింపలేదు. అయినను గాకతాళీయన్యాయముగా నాపె ప్రియాభిసరణము వాంఛించినప్పుడే సూర్యుఁ డస్తమించెను. అందు వలన నాపెపనికి సౌకర్య మేర్పడినది. అనఁగాఁ గారణాంతరముచేతఁ గార్యమునకు సౌకర్య మేర్పడినది కనుక సమాధ్యలంకారము.

## 58. ప్రత్యనీకాలఙ్కారః.

ప్రత్యనీకం బలవతశ్శత్రోః పక్షే పరాక్రమః,
జైత్రనేత్రానుగౌ కర్ణావుత్పలాభ్యామధఃకృతౌ. 116

అథ ప్రత్యనీకం లక్షయతి. ప్రత్యనీకమితి. బలవతః ప్రబలస్య శత్రో స్సంబన్ధిని పక్షేమిత్రాదిసహాయే పరాక్రమః ప్రత్యనీకమిత్యుచ్యతే, యత్ర కశ్చిత్సాక్షాత్స్వశత్రౌ పరాక్రమితుమశక్తస్సన్ తదనువర్తినం జనం తిరస్కరోతీతి వర్ణ్యతే తత్ర ప్రత్యనీకాలంకార ఇతి నిష్కర్షః, ఉదాహరతి. జైత్రేతి. ఉత్పలాభ్యాం ఇన్దీవరాభ్యాం జైత్రనేత్రానుగౌ స్వజేతృనయనానువర్తినౌ కర్ణౌ అధఃకృతౌ తిరస్కృతౌ అధఃప్రదేశే కృతౌ చ, అత్ర శ్లేషమూలాభేదాధ్యవసాయేన ఉత్పలాభ్యాం సాక్షాత్స్వజేతృనేత్రాభిభవే సామర్థ్యాభావా త్కర్ణాన్తవిశ్రాన్తనేత్రానుసరణశీలే శ్రోత్రే అధఃకృతే ఇతి వర్ణనాద్భవతి ప్రత్యనీకమ్.

ఒకఁడు బలవంతుఁడైనశత్రువునకుఁ బ్రతీకారము చేయలేక యతని పక్షమువారికిఁ బరాభవము చేసినట్లు చెప్పినయెడలఁ బ్రత్యనీకాలంకార మగును.

ఉ. జైత్రనేత్రానుగములైనకర్ణముల నుత్పలము లధఃకరించెను.

జైత్రనేత్రము లనఁగా జయించునేత్రము లనియర్థము.

ఉత్పలములను జయించునవి నేత్రములు. నేత్రముల ననుసరించియుండునవి కర్ణములు. ఉత్పలములు తమను జయించునేత్రముల నేమియుఁ జేయలేక నేత్రముల ననుసరించి యుండెడు కర్ణముల నధఃకరించినవి.

సాధారణముగా నలంకారప్రియులైనజనులు పుష్పములను జెవులలోఁ బెట్టుకొందురు. ఇచ్చట నుత్పలములు చెవుల నధఃకరించిన వనఁగా గర్ణావతంసములుగా నుండినప్పు డుత్పలములు కర్ణములమీఁద నుండును. కర్ణము లుత్పలముల క్రింద నుండును గనుక నుత్పలములు కర్ణములను గ్రిందు చేసినవి (తిరస్కరించినవి) యనియర్థము. లక్ష్యలక్షణసమన్వయము చదువరులు సులభముగఁ జేసికొనవచ్చును.

అనీకమనఁగా సైన్యము. సైన్యముతో సమానమైనది ప్రత్యనీకము. లోకమునందు సాధారణముగా శత్రు తిరస్కారముకొఱకు సైన్యమును బంపుదురు. సైన్యమును బంపుట చేతఁగాని యెడల శత్రుసంబంధియైన మనుష్యునికెవనికో పరాభవము చేయుదురు. ఇట్లు శత్రుసంబంధి పరాభవముకూడ శత్రువుపైకి ననేకములు పంపుటతో సమానమైనదే కావున నీయలంకారమునకుఁ బ్రత్యనీకాలంకార మని పేరు వచ్చినది.

## 59. కావ్యార్థాపత్త్యలఙ్కారః.

కైముత్యేనార్థసంసిద్ధిః కావ్యార్థాపత్తిరిష్యతే,
స జితస్త్వన్ముఖేనేన్దుః కా వార్తా సరసీరుహామ్. 117

అథ కావ్యార్థాపత్తిం లక్షయతి. కైముత్యేనేతి. కైముత్యేన కైముతికన్యాయేన అర్థసంసిద్ధిః వస్త్వన్తరసంసిద్ధిః కావ్యార్థాపత్తిరిష్యతే. యత్ర దుస్సాధ్యార్థవర్ణనేన అన్యస్య సుకరవస్తునస్సిద్ధిః దణ్డాపూపికాన్యాయేన వర్ణితా తత్ర కావ్యార్థాపత్తి ర్నామాలఙ్కార ఇత్యర్థః. ఉదాహరతి. సఇతి. హేసఖి సః ప్రసిద్ధః జేతుమశక్య ఇతి భావః. ఇన్దుస్త్వన్ముఖేన జితః అభిఘాతః సరసీరుహాం పద్మానాం కా వార్తా కా కథా?, త్వన్ముఖేన పద్మాని జితానీతి కిమువక్తవ్యమిత్యర్థః. అత్ర దుర్జయేన్దుజయే వర్ణితే సతి సుజయసరసీరుహాంజయస్య కైముత్యనాయేనైవ లబ్ధత్వాత్కావ్యార్థాపత్తిః, కావ్యపదం 'పీనోదేవదత్తః దివానభుఙ్క్తే' ఇత్యాద్యర్థాపత్తినివారణాయ ప్రయుక్తమ్.

కైముత్యముచేత నర్థసంసిద్ధి కావ్యార్థాపత్తి యనంబడును.

కిముతశబ్దముయొక్క భావము కైముత్యము. కిముతయనఁగా మిక్కిలి యని యర్థము.

ఉ. ప్రేయసీ! నీముఖ మాచంద్రునే జయించినది పద్మములమాట చెప్ప నేల?

ఆచంద్రుఁ డనుటవలనఁ బద్మములను జయించిన (ముకుళింపఁజేసిన) చంద్రుఁ డని భావము. పద్మములను జయించిన చంద్రునే యాపెముఖము జయించినది. ఇఁకఁ బద్మముల జయించునని చెప్పవలయునా? అనఁగాఁబద్మములను మిక్కిలి సులభముగా జయింపఁ గలదని యర్థము.

దండాపూపికాన్యాయముచేతఁ బద్మజయమను ప్రయోజనము సిద్ధించుచున్నది. ఎలుక దండమును భక్షించినదనుటచేత దండభక్షణసహచరితమైన యపూప (కుడుములు, గారెలు మొదలగునవి) భక్షణము చెప్పకుండఁగనే యౌచిత్యమువలన నవగత మగుచున్నది. ఇదియే దండాపూపికాన్యాయము. ఆపెముఖము చంద్రుని జయించిన దనుటచేతఁ జంద్రవిజితములైనపద్మములను జయించె ననుట చెప్పనక్కఱలేదు. చెప్పకుండఁగనే యవగతమగుచున్నది.

ఇది కావ్యార్థాపత్త్యలంకారము. అర్థాపత్త్యలంకారమనినఁ జాలునే, కావ్యార్థాపత్తియని యేల చెప్పెను? అని శంక రావచ్చును. తాంత్రికార్థాపత్తి వేఱొకటి కలదు. కావున నిది తాంత్రికార్థాపత్తి కాదనియుఁ గావ్యసంబంధియైన యర్థాపత్తియనియుఁ గావ్యార్థాపత్తిలోని కావ్యశబ్దముచేత గ్రహింపవలయును.

## 60. కావ్యలిఙ్గాలఙ్కారః.

సమర్థనీయస్యార్థస్య కావ్యలిఙ్గం సమర్థనమ్,
జితోఽసి మన్ద కన్దర్ప మచ్చిత్తేఽస్తి త్రిలోచనః. 118

అథ కావ్యలిఙ్గం లక్షయతి:—సమర్థనీయస్యేతి. అతిదుష్కరత్వాత్సమర్థనసాపేక్షః సమర్థనీయః, తస్యార్థస్య సమర్థనం హేతుప్రదర్శనేనోప

పాదనం కావ్యలిఙ్గం, దుష్కరార్థముపన్యస్య తస్యాఽసంభావ్యత్వేన సమర్థనాపేక్షాయాం వాక్యార్థం పదార్థం వా హేతుం ప్రదర్శ్య సోఽర్థస్సమర్థ్యతే చేత్తత్కావ్యలిఙ్గమిత్యర్థః. తథా చ వాక్యార్థహేతుకం పదార్థహేతుకం చేతి కావ్యలిఙ్గాలఙ్కారస్య ద్వైవిధ్యమవగన్తవ్యం, తత్రాద్యముదాహరతి. జితోఽసీతి. హేమన్ద జడకన్దర్ప మన్మథ జితోఽసి మయా పరాజితోఽసీత్యర్థః. కుతః? మచ్చిత్తే త్రిలోచనశ్శివోఽస్తి త్వదీయదేహదాహకలోచనశాలిహరసన్నిధానాన్మమ భవజ్జయః కియానితిభావః. అత్ర దుష్కరమదనవిజయరూపార్థస్య 'మచ్చిత్తేఽస్తి త్రిలోచన' ఇతి వాక్యార్థేన సమర్థనాద్భవతి కావ్యలిఙ్గభేదః, ఏవం పదార్థహేతుకమూహ్యమ్.

సమర్థింపవలసిన యర్థమునకు సమర్థనమును (సాధనమును) జెప్పితి మేనిఁ గావ్యలింగాలంకార మగును.

ఉ. మన్మథుఁడు నాచే జయింపఁబడెను. నామనస్సులో శివుఁ డున్నాఁడు.

మన్మథజయము దుష్కరమైనది కావున యెట్లు జయించితివని ప్రశ్న వచ్చును గావున సమర్థింపవలసి యున్నది.

"నామనస్సులో శివుఁ డున్నాఁడు కావున జయించితిని" అని సమర్థించినాఁడు.

సమర్థింపవలసినది సమర్థింపఁబడినది కనుకఁ గావ్యలింగాలంకారము.

"నేను శివుని ధ్యానింతు ననియు, శివుఁడు మన్మథుని భస్మముచేసిన వాఁడు కావున శివసన్నిధానముచేత నతని జయించితిననియు" భావము. నైయాయికులమతమునం దొక లింగము కలదు. ఆలింగ మిది కాదని తెల్పుటకై కావ్యశబ్దమును విశేషముగఁ జేర్చి కావ్యలింగ మని చెప్పినాఁడు.

### 61. అర్థాన్తరన్యాసాలఙ్కారః (తద్భేదాః.)

ఉక్తి రర్థాంతరన్యాసస్స్యా త్సామాన్యవిశేషయోః,
హనూమానబ్ధిమతరద్దుష్కరం కిం మహాత్మనామ్. 119

అథార్థాంతరన్యాసం లక్షయతి. ఉక్తిరితి. సామాన్యవిశేషయోరుక్తి రర్థాంతరన్యాసస్స్యాత్. యత్ర విశేషే ప్రస్తుతే సతి తేన సహ అప్రస్తుత సామాన్యస్య అర్థాంతరస్య న్యాసః న్యసనం తథా సామాన్యే ప్రస్తుతే సతి తేన సహాప్రస్తుతవిశేషస్య న్యసనం చ సమర్థనార్థం భవతి తత్ర ద్వివిధోఽ ర్థాంతన్యాస ఇత్యర్థః. తత్రాద్యముదాహరతి. హనూమానితి. హనూమాన్ అబ్ధిం సముద్రం అతరత్ వ్యలఙ్ఘయత్ ఏవం ప్రస్తుతం విశేషం విన్యస్య తేన సహ అప్రస్తుతం సామాన్యం న్యస్యతి. దుష్కరమితి. మహాత్మనాం మహాను భావానాం దుష్కరం దుఃఖేన కర్తుం శక్యం కిం? న కిమపీత్యర్థః. అతో హనూమతోఽపి లోకాతిక్రాన్తప్రభావత్వాత్సముద్రతరణం తస్య కియ దితి సామాన్యేన సమర్థ్యత ఇతి భవతి ప్రథమోఽర్థాంతరన్యాసః.

సామాన్యమును, విశేషమును జెప్పినయెడల నర్థాంతరన్యాసాలంకార మగును.

ఒకసామాన్యవిషయమును జెప్పి, యట్టి దొక విశేషవిషయమును జెప్పుటగాని యొకవిశేషవిషయమును జెప్పి సామాన్యవిషయమును జెప్పుటగాని యర్థాంతరన్యాసాలంకార మగును.

ఉ. ఆంజనేయుఁడు సముద్రమును దాఁటెను. ఆహా మహాత్ములకు దుస్తరమైన కార్యము కలదా.

ఆంజనేయుఁడు సముద్రమును లంఘించెననుట విశేషము. మహాత్ము లకు దుస్తరమైన కార్యము లేదనుట సామాన్యవిషయము. ఇది విశేషమును జెప్పి సామాన్యమును జెప్పుట కుదాహరణము.

గుణవద్వస్తుసంసర్గాద్యాతి స్వల్పోఽపి గౌరవమ్,
పుష్పమాలానుషఙ్గేణ సూత్రం శిరసి ధార్యతే. 120

ద్వితీయం శ్లోకేనోదాహరతి:—గుణేతి. స్వల్పోపి నికృష్టోపి గుణవ ద్వస్తుసంసర్గాత్ గుణవదర్థసంపర్కాత్ గౌరవం గురుత్వం యాతి ప్రాప్నోతి. తథాహి, పుష్పమాలానుషఙ్గేణ సురభిమాల్యసంపర్కేణ సూత్రం తన్తుః, నిర్గుణోపీతి భావః. శిరసి ధార్యతే శిరసా వహనేన బహూక్రియత

ఇత్యర్థః. అత్ర గుణవదిత్యాదినా పూర్వార్థేన ప్రస్తుతం సామాన్యం నిర్దిశ్య తత్సమర్థకత్వేన తేన సహ పుష్పమాలానుషఙ్గేణేత్యప్రస్తుతవిశేషస్య న్యసనం కృతమితి ద్వితీయోఽర్థాంతరన్యాసః.

ఇఁక సామాన్యమును జెప్పి విశేషమును జెప్పుట కుదాహరణము చూపెదను.

ఉ. గుణవద్వస్తుసంసర్గమువలన స్వల్పవస్తువుకూడ గౌరవముపొందును. పూవులతోఁగూడి యుండుటవలన దారముకూడ శిరస్సున ధరింపఁబడు చున్నది.

స్వల్పవస్తువు గుణవద్వస్తువుతోఁ జేరినయెడల గౌరవముఁబొందుననుట సామాన్యవిషయము. స్వల్పవస్తువైన దారము గుణవద్వస్తువైన పూవుల గుంపుతోఁ జేరి యుండుటవలన శిరస్సున ధరింపఁబడుట యను గౌరవ మునుబొందుచున్నదనుట విశేషవిషయము. కనుక నర్థాంతరన్యాసాలంకారము.

## 62. వికస్వరాలఙ్కారః.

యస్మిన్విశేషసామాన్యవిశేషా స్సవికస్వరః,
స న జిగ్యే మహాన్తో హి దుర్ధర్షాస్సాగరా ఇవ. 121

అథ వికస్వరం లక్షయతి. యస్మిన్నితి. యస్మిన్ యత్ర విశేష సామాన్యవిశేషాస్సమర్థ్యసమర్థకభావేన ఉపమానరీత్యా వా వర్ణ్యంతే తత్ర ద్వివిధో వికస్వరాఖ్యోఽలఙ్కారః, తత్రోపమానరీత్యా వికస్వరముదాహరతి. సఇతి. స ప్రసిద్ధో రాజా న జిగ్యే కేనాపి జితో నాభూత్ కుతః? హి యస్మాన్మహాన్తః అత్యుత్కృష్టాః దుర్ధర్షాః దుర్జయాః ఇత్యర్థః, కుతః? ఇత్యాశంక్య ఉపమానప్రదర్శనముఖేన సమర్థయతి. సాగరాఇవేతి. అత్ర మహతాం దుర్ధర్షత్వం సామాన్యం నిర్దిశ్య తస్యాపి సాగరౌపమ్యేన సమర్థనాద్వికస్వరభేదః. ఏవం సర్వత్రాప్యూహ్యమ్.

ఒక విశేషమును జెప్పి దానిని సామాన్యముతో సమర్థించి, ఆసమర్థనము చాలదని యసంతృప్తితో మఱియొకవిశేషము నుపమానమూలముగఁ

గాని యర్థాంతరన్యాసమూలమునఁగాని చెప్పుట వికస్వరాలంకార మనఁబడును.

ఉ. అసంఖ్యాకములైన రత్నములు పుట్టుచోటగు హిమవత్పర్వతమునకు, మంచు సౌందర్యవిఘాతుకము కాదు. చంద్రకిరణములయందుఁ గళంకమట్లు గుణసమూహమునం దొకదోషము కనఁబడకుండ నుండును.

ఇందనంతరత్నప్రభవమైన హిమవత్పర్వతమునకు మంచు సౌందర్యవిఘాతుకము కాదనుట విశేషము. గుణసమూహమునం దొకదోషము కనఁబడకుండ నుండుననుట సామాన్యముచేత సమర్థించుట. ఈసమర్థనము ప్రసిద్ధమైనది కాదని (చాలదని), యసంతృప్తితో నుపమానమూలకముగఁ జంద్రునికిరణములందుఁ గళంకము లీనమై యుండునని మఱియొకవిశేషమును జెప్పినాఁడు. కనుక. వికస్వరాలంకారము. మల్లినాథుఁ డీయర్థమునకు మూలమైనశ్లోకమునకు వ్యాఖ్యానము వ్రాయుచు దానియందలి యలంకారము ఉపమానుప్రాణితమైన యర్థాంతరన్యాసమని చెప్పినాఁడు. వికస్వరమన్నను, ఉపమానుప్రాణితమైన యర్థాంతరన్యాసమన్నను విషేషభేదము కన్పట్టదు. అభిప్రాయ మొక్కటియె. ఇఁక నర్థాంతరన్యాసమూలమున మఱియొకవిశేషమును జెప్పుట కుదాహరణము జూపెదను.

ఉ. ఓ కాకీ! కర్ణకఠోరమైన నీయఱపు మాని మకరందశాలియైన మామిడిచెట్టు నాశ్రయింపుము. మామిడిచెట్టునం దుందువేని నిన్నుఁ గోకిల యని యనుకొందుము. (ఏలనఁగా) స్థానమహిమచేతఁ గొన్ని వస్తువులు ధన్యము లగుచున్నవి. నేపాళమహీపాలుని నొసటనున్న బురదను గస్తూరి యని యెవ్వఁడు శంకచేయఁడు? (అందఱు కస్తూరియనియే తలంతురని భావము.) ఇందు మామిడిచెట్టునందలి నిన్నుఁ గోకిలగాఁ దలంతుమనుట విశేషము. స్థానమహిమచేతఁ గొన్నివస్తువులు ధన్యము లగుచున్నవి. యను సామాన్యముచేతఁ బైవిశేషము సమర్థింపఁబడినది. ఈసమర్థనముతోఁ దృప్తిచెందక యర్థాంతరరూపమైన "నేపాళ......చేయఁడు?" అను విశేషమును జెప్పినాఁడు కావున వికస్వరాలంకారము.

## 63. ప్రౌఢోక్త్యలఙ్కారః.

ప్రౌఢోక్తి రుత్కర్షాహేతౌ తద్ధేతుత్వప్రకల్పనమ్,
కచాః కళిన్దజాతీరతమాలస్తోమమేచకాః 122

అథ ప్రౌఢోక్తిం లక్షయతి. ప్రౌఢోక్తిరితి. ఉత్కర్షాహేతౌ కార్యాతిశయాహేతౌ తద్ధేతుత్వప్రకల్పనం కార్యాతిశయకారణత్వవర్ణనం, యత్ర కార్యాతియాహేతునా తదుత్పాదనం వర్ణ్యతే తత్ర ప్రౌఢోక్తిరితి నిష్కర్షః. ఉదాహరతి కచా ఇతి. కచాః కాంతాచికురాః కళిన్దజాతీరే యమునారోధసి యే తమాలస్తోమాః తాపిఞ్ఛవృక్షసఙ్ఘాః తద్వన్మేచకాః శ్యామలా భవన్తీత్యర్థః. అత్ర కేవలతమాలానాం నైల్యసత్త్వేపి అతిశయిత తత్సిద్ధ్యర్థం కళిన్దజాతీరస్థత్వవిశేషణముపాత్తం అన్యథా తద్విశేషణమనర్థకం స్యాత్, నైల్యాతిశయే తు తత్తీరస్థత్వం న హేతుః తథాపి తద్ధేతుత్వకల్పనాత్ప్రౌఢోక్తిః.

వస్తువుయొక్క యుత్కర్షకు హేతువు కానిదాని నట్టియుత్కర్షకు హేతువని చెప్పుట ప్రౌఢోక్త్యలంకారము.

ఉ. ఆపెకురులు యమునానదీతీరతమాలసమూహములవలె నల్లగా నున్నవి.

తమాలవృక్ష మనఁగాఁ జీఁకటిచెట్టు. తమాలవృక్షమునకు సిద్ధముగా నలుపుగలదు.

యమునానదీతీరమున నుండుటవలన వచ్చిన నలుపుగాదు. అనఁగా తమాలవృక్షనైల్యాతిశయమునకు యమునాతీరస్థత్వము హేతువు కాదు. కాకపోయినను నల్లనివస్తువుయొక్క సమీపముననుండువస్తువు నల్లగా నుండుననుయుక్తి నాశ్రయించి నల్లని యమునానదీతీరమునందలి తమాలసమూహము లనిచెప్పి తమాలనైల్యోత్కర్షమునకు యమునాతీరస్థత్వము హేతువుగాఁ గల్పించినాఁడు. కావునఁ ప్రౌఢోక్త్యలంకారము.

యమునానదిలోని నీరు నల్లగా నుండునని ప్రసిద్ధి. ప్రౌఢోక్తి యనఁగాఁ ప్రౌఢులమాట. ప్రౌఢులు విచిత్రకల్పనలు చేయువారుకదా.

## 64. సంభావనాలఙ్కారః.

సంభావనం యదీత్థం స్యాదిత్యూహోఽన్యస్యసిద్ధయే,
యది శేషో భవేద్వక్తా కథితాస్స్యుర్గుణా స్తవ. 123

సంభావనం లక్షయతి. సంభావనమితి. అన్యస్య వివక్షితార్థస్య సిద్ధయే నిష్పత్తయే ఇత్థం స్యాదేవం స్యాదిత్యూహ స్తర్క ఇతి యత్తత్సంభావనమిత్యర్థః. ఉదాహరతి. యదీతి. హేరాజన్ శేషోఽనన్తో వక్తా భవేద్యది భవదీయగుణవర్ణనాపరస్స్యాచ్చేత్తర్హి తవ గుణాశ్శౌర్యౌదార్యాదిగుణాః కథితాస్స్యుః నిశ్శేషం కీర్తితాస్స్యుః అతోఽహమేకముఖత్వాత్ సాకల్యేన స్తోతుం కథం శక్నుయామితి భావః. అత్ర రాజగుణానామపరిమితత్వసిద్ధయే శేషో వక్తా చేద్గుణాః కథితా భవేయురిత్యూహవర్ణనాత్సంభావనమ్.

ఒకయర్థము సిద్ధించుట కిది యట్లయినయెడల నని వితర్కించుట సంభావనాలంకారము.

ఉ. ఓరాజా! శేషుఁడు వక్తయయినయెడల నీగుణము లెన్నఁబడును.

రాజుయొక్కగుణముల కగణ్యత్వసిద్ధికై, శేషుఁడు వక్తయైనయెడల నని వితర్కింపఁబడినది కావున సంభావనాలంకారము.

రాజుయొక్కగుణములను సహస్రముఖములు గలశేషుఁడు వర్ణింపవలయును గాని యేకవక్త్రముగల మనుష్యుఁడు వర్ణింప లేఁడని యర్థము.

రాజుయొక్కగుణము లగణ్యములు (అసంఖ్యాకములు) గా నున్నవని భావము.

## 65. మిథ్యాధ్యవసిత్యలఙ్కారః.

కిఞ్చిన్మిథ్యాత్వసిద్ధ్యర్థం మిథ్యార్థాన్తరకల్పనమ్,
మిథ్యాధ్యవసితిర్వేశ్యాం వశయేత్ఖస్రజం వహన్. 124

మిథ్యాధ్యవసితిం లక్షయతి. కిఞ్చిదితి. కిఞ్చిన్మిథ్యాత్వసిద్ధ్యర్థం. కిఞ్చిత్ప్రకృతస్య మిథ్యాభూతత్వసూచనాయ మిథ్యార్థాం కిఞ్చిన్మిథ్యాభూతా

ప్రకృతార్థకల్పనమితి యత్రా మిథ్యాధ్యవసితిరిత్యర్థః. ఉదాహరతి. వేశ్యామితి. యోహి వేశ్యాం వశీకర్తుమిచ్ఛతి స పురుషః ఖస్రజం గగనపుష్ప మాలాం వహన్ సన్ వేశ్యాం వశయేత్ వశీకుర్యాత్. గగనకుసుమమాలికా ధారణం సంభావితం చేద్వేశ్యావశీకరణం సంభావితమిత్యర్థః. గగనకుసుమ మాలికాధారణం యథాత్యన్తానుపపన్నం తథా వేశ్యావశీకరణమపీతి మిథ్యా ర్థాన్తరేణ తద్వశీకరణమిథ్యాత్వసిద్ధిర్భవతీతి మిథ్యాధ్యవసితిః.

ఒకదానియొక్క మిథ్యాత్వమును నిరూపించుటకై మఱియొక్క మిథ్యార్థమును గల్పించుట మిథ్యాధ్యవసిత్యలంకారము.

మిథ్య యనఁగా హుళక్కి.

ఉ. గగనకుసుమమాలను ధరించి వేశ్యను వశీకరింపుము.

వేశ్యను వశీకరించుట హుళక్కియని నిరూపించుటకై హుళక్కియైన గగనకుసుమమాలాధారణమును గల్పించినాఁడు. ఆకాశపుష్పమాలాధారణ మెంతనిజమో వేశ్యావశీకరణము నంతటినిజమే.

ఆకాశపుష్పములే హుళక్కి. వానిమాల యెక్కడనుండి వచ్చును? దానిని ధరించు టెట్లు! ఇదంతయు హుళక్కి. వేశ్యావశీకరణముకూడ హుళక్కియని నిరూపించుటకై గగనకుసుమమాలాధారణమును జెప్పెను. కావున మిథ్యాధ్యవసిత్యలంకారము.

## 66. లలితాలఙ్కారః.

ప్రస్తుతే వర్ణ్యవాక్యార్థ ప్రతిబిమ్బస్య వర్ణనమ్,
లలితం నిర్గతే నీరే సేతుమేషా చికీర్షతి. 125

అథ లలితం లక్షయతి. ప్రస్తుతఇతి. ప్రస్తుతే ధర్మిణి యో వర్ణ్యవా క్యార్థః తత్ప్రతిబిమ్బస్య తత్సదృశావర్ణ్యవాక్యార్థస్య వర్ణనం లలితం, ప్రకృతే నాయికాదిధర్మిణి తదీయప్రస్తుతవృత్తాన్తమవర్ణయిత్వా తత్సదృశా ప్రస్తుతం వర్ణ్యతే చేత్తర్హి లలితాఖ్యోఽలంకారఇతి నిష్కర్షః. ఉదాహరతి.

నిర్గతఇతి. ఏషా నాయికా నీరే ఉదకే నిర్గతే సతి అతిక్రాన్తే సతి సేతుం జల బన్ధనం చికీర్షతి కర్తుమిచ్ఛతి, స్వతస్సమాగతం కంచిద్దక్షిణనాయకం కోపా దుపేక్ష్య తస్మిన్ గత్వాన్యాసక్తే సతి పునస్తదానయనార్థం యత్నం కరో తీతి వర్ణనీయం వాక్యార్థమవర్ణయిత్వా తస్యాం తత్సదృశగతజలసేతుబన్ధన వృత్తాన్తస్య వర్ణనమితి భవతి లలితాలఙ్కారః.

ప్రస్తుతమందు వర్ణింపవలసిన వాక్యార్థమును వర్ణింపక తత్ప్రతిబింబ భూతమైన మఱియొక వాక్యార్థమును వర్ణించినయెడల లలితాలంకార మగును.

ఉ. ఆపె నీరుపోయిన తరువాతఁ గట్టువేయ నిచ్ఛగించుచున్నది. ఇది యొకనాయికను గుఱించి చెలికత్తె యనుమాటలు. ఈనాయిక, నాయకుఁడు తనదగ్గఱకు వచ్చినప్పు డుపేక్షించుటవలన నాతఁడు పోయి మఱియొక నాయికయం దాసక్తుఁ డయ్యెను.

ఇప్పుడు మొదటినాయిక యానాయకునికడకుఁ జెలినిఁ బంపఁగోరు చున్నది. ఇట్టినాయిక నుద్దేశించి చెలి పైమాటలు పల్కెను.

"ఈపె నాయకుఁడు చనినతరువాత నతనిఁ దోడ్కొని తెచ్చుట కిచ్ఛగించుచున్నది." అని చెప్పవలసియుండెను. ఈమాటలు చెప్పక తత్ప్రతి బింబభూతములైన (వానికి సరియైన) "ఈపె నీరు పోయినతరువాతఁ గట్టు వేయ నిచ్ఛగించుచున్నది" అనుమాటలను జెప్పినది కనుక లలితాలంకారము. ఆమాటల కీమాటలు ప్రతిబింబభూతములు; అనఁగా నీమాటలు వినుటవలన నామాటలయర్థము స్ఫురించును.

## ౬౭. ప్రహర్షణాలఙ్కారః (తద్భేదాః).

ఉత్కణ్ఠితార్థసంసిద్ధిర్వినా యత్నం ప్రహర్షతి,
తామేవ ధ్యాయతే తస్మై నిసృష్టా సైవ దూతికా. 261

అథ ప్రహర్షణం, తత్త్రివిధం. యత్నం వినా ఈప్సితార్థసిద్ధిరూపం వాఞ్ఛితార్థాదధికార్థసిద్ధిరూపం ఉపాయార్థయత్నాత్ఫలసిద్ధిరూపంచేతి. తత్రా

ద్యం. లక్షయతి. ఉత్కణ్ఠితేతి. సర్వేన్ద్రియసుఖాస్వాదో యత్ర భవతి తద్విషయకభావవిశేష ఉత్కణ్ఠేత్యుచ్యతే, తద్విషయో యోఽర్థః తత్సంసిద్ధిర్యత్నం వినా స్యాద్యది తర్హి ప్రహర్షణం స్యాదిత్యర్థః. ఉదాహరతి. తామితి. యా యస్య పరమప్రేమాస్పదీభూతా తామేవ ధ్యాయతే తత్ప్రాప్తిః కదా వా స్యాదితి చిన్తయతే తస్మై నాయకాయ సైవ చిన్తితైవ దూతికా సతీ నిసృష్టా ప్రేషితా. నాయికా స్వకాన్తానయనాయ తదభిలషితామేవ దూతీం సతీం దైవాత్తస్మై ప్రేషితవతీత్యర్థః. అత్ర యస్యాం నాయకస్యాత్యన్తానురాగః సైవ దైవాన్నాయికయా దూతికా సతీ తస్మై ప్రేషితేతి యత్నం వినా ఈప్సితార్థసిద్ధివర్ణనాత్ప్రహర్షణమ్.

ప్రయత్నములేకయే యుత్కంఠితార్థము సిద్ధించినట్లు చెప్పుదుమేని ప్రహర్షణాలంకారమగును.

ఉ. ఒకదూతికను మనస్సులోఁగోరి ధ్యానించుచున్న నాయకుని యొద్ద కాదూతికయే నాయికచేఁ బంపఁబడెను.

ఏదూతికను నాయకుఁడభిలషించెనో, యాదూతిక నాయకుని ప్రయత్నములేకయే యతనియొద్దకు నాయికచే దైవవశమునఁ బంపఁబడెను. ప్రయత్నములేకయేయుత్కంఠితార్థము సిద్ధించినదికావునఁ ప్రహర్షణాలంకారము.

దేనియందు సర్వేంద్రియములకు సుఖాస్వాదము కలుగునని తలంతుమో దానినిఁ బొందుటయందు మనోరథసహితమైనయిచ్ఛ యుత్కంఠ యనంబడును.

వాఞ్ఛితాదధికార్థస్య సంసిద్ధిశ్చ ప్రహర్షణమ్,
దీపముద్యోతయేద్యావత్తావదభ్యుదితో రవిః. 127

ద్వితీయం లక్షయతి. వాఞ్ఛితాదితి. వాఞ్ఛితాత్ స్వాభిలషితాత్ అధికార్థస్య సంసిద్ధిశ్చ ప్రహర్షణమ్, కేనచిత్కంచిదర్థమపేక్ష్య యత్నే కృతే సతి తేన తస్మాదప్యధికార్థో లబ్ధశ్చేత్తదపి ప్రహర్షణమిత్యర్థః. ఉదాహరతి. దీపమితి. యావద్దీపముద్యోతయేద్వస్తుప్రకాశాయోజ్జ్వలయేత్తావత్తదైవ

రవిస్సూర్యః అభ్యుదితః అత్ర పదార్థప్రకాశార్థం దీపోద్యోతన ప్రయత్నే సతి దైవాత్తదైవ దీపాదప్యధిక ప్రకాశస్య సూర్యస్యోదయాత్ప్రార్థితార్థాదధికార్థసిద్ధిరూపమిదం ప్రహర్షణమ్.

వాంఛితార్థమునకంటె నధికమైన యర్థసంసిద్ధికూడఁ బ్రహర్షణమే.

ఉ. పదార్థములను కనుఁగొనుటకు దీపమునకుఁ బ్రయత్నించుచుండఁగా నంతకన్న ప్రకాశమైన సూర్యుఁ డుదయించెను.

యత్నాదుపాయసిద్ధ్యర్థాత్సాక్షాల్లాభః ఫలస్య చ,
నిధ్యఞ్జనౌషధీమూలం ఖనతా సాధితో నిధిః. 128

తృతీయం లక్షయతి. యత్నాదితి. ఉపాయసిద్ధ్యర్థాదుపాయప్రాప్తిహేతుభూతాద్యత్నాత్సాక్షాత్ఫలస్య కార్యస్యైవ లాభః ప్రహర్షణమిత్యర్థః. ఫలంప్రాప్తుం తదుపాయసంపాదనాయ యత్నేకృతేసతి తత్రైవ యది ఫలలాభస్స్యాత్ తదా ప్రహర్షణమితి నిష్కర్షః. ఉదాహరతి. నిధ్యఞ్జనేతి. నిధ్యఞ్జనస్య నిక్షేపప్రదర్శనాఞ్జనస్య యదోషధీమూలం తత్ఖనతా ఖనకేన అఞ్జనప్రకృతిభూత మోషధీమూలముద్ధరతేత్యర్థః, నిధిర్నిక్షేపఏవ సాధితః. అత్ర నిధ్యుపాయాఞ్జనమూలముద్ధర్తుం యత్నే కృతే సతి దైవాత్తత్రైవ నిధిర్దృష్టో భూదిత్యుపాయార్థయత్నాత్ఫలమేవ సాక్షాత్ప్రాప్తమితి భవతి తృతీయం ప్రహర్షణమ్.

ఫలసాధనసిద్ధికొఱకుఁ బ్రయత్నము చేయుచుండఁగా ఫలములభించుట కూడఁ బ్రహర్షణాలంకారమగును.

ఉ. నిధ్యంజనౌషధియొక్క వేఱుకొఱకుఁ ద్రవ్వుచుండఁగా వానికి నిధియే దొరికినది.

ఇచ్చట ఫలము నిధి. ఫలసాధనము (ఫలమును సాధించునది) అంజనము. అంజనసిద్ధికొఱకుఁ జేసిన ప్రయత్న మోషధియొక్క వేఱు త్రవ్వుట. వేఱు త్రవ్వుచుండఁగానే నిధిదొరకినది. ఫలసాధనసిద్ధికొఱ కేదో ప్రయత్నము జేయుచుండఁగా ఫలమే లభించినది. కనుక ప్రహర్షణము.

## 68. విషాదనాలఙ్కారః.

ఇష్యమాణవిరుద్ధార్థసమ్ప్రాప్తిస్తు విషాదనమ్,
దీపముద్యోతయేద్యావన్నిర్వాణ స్తావదేవ సః. 129

విషాదనం లక్షయతి ఇష్యమాణేతి. ఇష్యమాణస్య ప్రార్థ్యమానస్య విరుద్ధో యోఽర్థ స్తత్సంపాదనం విషాదనమిత్యుచ్యతే. యత్రేప్సితార్థసిద్ధ్యర్థం యత్నే కృతే సతి దైవాత్తద్విరుద్ధానిష్టార్థప్రాప్తిర్భవతీతి వర్ణ్యతే తత్ర విషాదనమితి నిష్కర్షః. ఉదాహరతి. దీపమితి. యావద్యదా దీపముద్యోతయేత్ ఉద్యోతనాయ యత్నం కుర్యాత్తావదేవ సదీపః నిర్వాణః నష్టోఽభవత్, అత్రేష్యమాణదీపద్యోతనయత్నే సతి తద్విరుద్ధానిష్టనిర్వాణమాపతితమితి భవతి విషాదనమ్.

ఇచ్ఛగించినదానికి విరుద్ధముగా నగుట విషాదనాలంకారము.

ఉ. ఎంతలోఁ జమురుపోసి దీపము నెగఁద్రోయ నిచ్ఛగించెనో యంతలోనే దీపము చల్లారిపోయెను. చమురుపోసి దీప మెగఁద్రోయఁగోరి చమురు తెచ్చునంతలో దీపము చల్లారినదని భావము. దీపము వెలిఁగించుట కిచ్ఛగించెను. అయిచ్ఛకు విరుద్ధముగా దీప మాఱిపోయెను. కనుక విషాదనము.

## 69. ఉల్లాసాలఙ్కారః (తద్భేదాః).

ఏకస్య గుణదోషాభ్యాముల్లాసోఽన్యస్య తౌ యది,
అపి మాం పావయేత్సాధ్వీ స్నాత్వేతీచ్ఛతి జాహ్నవీ

అథోల్లాసం లక్షయతి. ఏకేతి. ఏకస్య గుణదోషాభ్యాం హేతుభ్యామన్యస్య తౌ యది గుణదోషౌ స్యాతాం చేత్తదోల్లాసః, అయమత్ర నిష్కర్షః, అన్యగుణేన తదన్యగుణోత్పత్తివర్ణనే అన్యదోషేణ తదన్యస్య దోషోత్పత్తివర్ణనే అన్యగుణేన తదన్యస్య దోషోత్పత్తివర్ణనే అన్యదోషేణ తదన్యస్య గుణోత్పత్తివర్ణనే చ చతుర్విధ ఉల్లాసస్స్యాదితి. తత్రాద్యముదాహరతి. అపీతి. ఇయం సాధ్వీ పతివ్రతా స్నాత్వా మత్ప్రవాహే స్నానం

కృత్వా పావయేదితి స్నానేన మాం పవిత్రాం కుర్యాదితి జాహ్నవీ గఙ్గా నదీ ఇచ్ఛతి జగత్పావన్యాః గఙ్గాయా అపి పతివ్రతామహిమగుణేన తదీయస్నానా త్పావనత్వగుణో వర్ణిత ఇతి భవతి ప్రథమోల్లాసః.

ఒక్కనిగుణదోషములచేత మఱియొకనికి గుణదోషములు ప్రాప్తించుట యుల్లాస మనంబడును. ఒకనిగుణముచేత మఱియొకనికి గుణమును, దోషముచేత దోషమును, గుణముచేత దోషమును, దోషముచేత గుణమును గలుగుట యుల్లాసమని యర్థము.

ఉ. సాధ్వి (పతివ్రత) నాయందు స్నానముచేసి నన్నుఁ బావనము చేసెడునని గంగ యిచ్ఛగించును. ఆపెయొక్క పాతివ్రత్యమహిమగుణము చేత గంగకుఁ బవిత్రతాగుణము వర్ణింపఁబడినది. ఇది గుణముచేత గుణము కలుగుట కుదాహరణము.

కాఠిన్యం కుచయోస్స్రష్టుం వాఞ్ఛన్త్యః పాదపద్మయోః,
నిన్దన్తి విశ్వధాతారం త్వద్ధాటీష్వరియోషితః. 131

ద్వితీయం శ్లోకేనోదాహరతి. కాఠిన్యమితి, త్వద్ధాటీషు అరియోషితః పాదచారేణ పలాయమానా శ్శత్రుస్త్రియః కుచయోస్స్రష్టుం యత్కాఠిన్యం తత్పాదపద్మయోస్స్వకీయమృదుచరణయోర్వాఞ్ఛన్త్యః చరణయోరేవ కాఠిన్యం స్యాచ్చేజ్జీవేమేతీచ్ఛన్త్యస్సత్యః విశ్వధాతారం జగద్ధాతారం నిన్దన్తి, అయం విధిః కుచయోః కాఠిన్యమసృష్ట్వా పాదయోరేవ తత్స్రజేద్యది తర్హ్యస్మిన్పాదసంచారసమయే బహూపకారీ స్యాత్, తథా న నిర్మితవానతస్తం ధిగితి నిన్దాం కుర్వన్తీత్యర్థః. అత్ర ధాటీషు వనభూమౌ పలాయమానానామరిస్త్రీణాం ధావనవిరోధిచరణమార్దవదోషేణ తయోః కాఠిన్యమసృష్ట్వా వ్యర్థం కుచయోరేవ సృష్టవతో విధేర్నిన్దాదోషో వర్ణిత ఇతి ద్వితీయోల్లాసః,

ఉ. ఓరాజా! నీయుద్ధయాత్రలయందుఁ గుచములకాఠిన్యమును బాదములయందుండవలయునని కోరునట్టి శత్రురాజస్త్రీలు బ్రహ్మను నిందింతురు.

స్త్రీలకుఁ బాదములు కోమలములుగా నుండును. పాఱిపోవలసి వచ్చి నప్పుడు పాదములు దృఢముగా నుండవలయును. ఆరాజు యుద్ధ యాత్రలు చేసినప్పు డతని శత్రువుల భార్యలు "అయ్యో మాపాదములు మృదువుగా నున్నవి, కనుక శీఘ్రముగాఁ బాఱిపోవ వలనుగా కున్నది. ఆ పెట్టినకాఠిన్య మును బ్రహ్మ వ్యర్థముగాఁ గుచములలోఁ బెట్టెను గాని పాదములలోఁ బెట్టక పోయెను. బ్రహ్మదేవుఁడా! ఛీ నీవు ఔచిత్యము నెఱుఁగవు" అని నిందింతు రని భావము. ఈస్త్రీలయొక్క పాదములకాఠిన్యాభావ దోషముచేత బ్రహ్మకు దోషము వర్ణింపఁబడినది. ఇది దోషముచేత దోషము కలుగుట కుదాహరణము.

తదభాగ్యం ధనస్యైవ యన్నాశ్రయతి సజ్జనం,

తృతీయముదాహరతి. తదితి. ధనం నికృష్టమాశ్రయతి సజ్జనంతు నాశ్రయతీతి యత్తద్ధనస్యైవాభాగ్యం సజ్జనస్య తు న కోపి దోష ఇతి భావః. అత్ర సజ్జనగుణేన తదనాశ్రయణం ధనస్య దోషత్వేన వర్ణితమితి భవత్యన్య గుణేన అన్యదోషోత్పత్తిరూప ఉల్లాసః.

ఉ. సత్పురుషు నాశ్రయింపకుండుట ధనముయొక్క భాగ్య హీన త్వము.

ధనము సత్పురుషులవద్ద నుండకుండుట దాని భాగ్యహీనత్వమే యని యర్థము. సజ్జనుల మహిమగుణముచేత ధనమునకు సజ్జనుల నాశ్రయింప కుండుట యను దోషము వర్ణింపఁ బడినది. ఇది గుణముచేత దోషము కలు గుట కుదాహరణము.

లాభోయమేవ భూపాలసేవకానాం న చేద్వధః. 132

చతుర్థముదాహరతి. లాభ ఇతి. ఇత్థం హితాచరణతత్పరాణాం సేవ కానాం రాజ్ఞా న కిఞ్చిదపి దీయతే చేత్తత్కథమితి కేన చిత్పృష్టే సతి కస్య చిదిదముత్తరం, హేసఖే భూపాలసేవకానాం రాజభృత్యానాం వధో నచే త్తత్కృతహింసా నాభూద్యది అయమహింసనరూపఏవ లాభః ఇతరలాభో నాస్త్యేవేతి భావః. అత్ర రాజక్రౌర్యదోషేణ సేవకానాం వధం వినా ప్రాణై

స్సహ వినిర్గమనం గుణత్వేన వర్ణితమితి భవతి దోషేణ గుణవర్ణనరూప ఉల్లాసః.

ఉ. రాజసేవకులకు వధము లేకయుండెనా యదియే లాభము. చంప కుండ నుండినయెడల రాజసేవకులకుఁ బ్రాణములు దక్కుటయే లాభ మని యర్థము. రాజుయొక్క క్రౌర్యదోషము చేత సేవకులకు వధాభావము (ప్రాణములు దక్కుట) గుణముగా వర్ణింపఁబడినది. ఇది దోషముచేత) గుణము కలుగుట కుదాహరణము.

## 70. అవజ్ఞాలఙ్కారః. (తద్భేదాః)

తాభ్యాం తౌ యది న స్యాతామవజ్ఞాలంకృతిర్మతా,
స్వల్పమేవామ్బు లభతే ప్రస్థః ప్రాప్యాపి సాగరమ్. 133

అథావజ్ఞా సా ద్వివిధా, అన్యగుణేనాన్యగుణాభావవర్ణనరూపా అన్య దోషేణాన్యదోషాభావవర్ణనరూపా చేతి. ద్వివిధామపి తాం లక్షయతి. తా భ్యామితి. తాభ్యాం గుణదోషాభ్యాం తౌ గుణదోషౌ న స్యాతాం యది అవ జ్ఞాలంకృతిః మతా ఇష్టా, అన్యగుణేన అన్యగుణాభావః అన్యదోషేణాన్య దోషాభావశ్చ వర్ణ్యతే యది తదా ద్వివిధావజ్ఞేత్యర్థః, ఆద్యాముదాహరతి. స్వల్పమితి. ప్రస్థోనామ వ్రీహ్యాది పరిచ్ఛేదకో దారుపాత్రవిశేషః, ససాగరం ప్రాప్యాపి స్వల్పమేవ అమ్బు లభతే ప్రాప్నోతి, బహుజలపూర్ణార్ణవప్రవేశే సత్యపి ప్రస్థస్య స్వపరిమితజలమాత్రలాభః నతు బహుళజలలాభ ఇతి సముద్రవృద్ధ్యా తత్ప్రవిష్టప్రస్థస్య వృద్ధ్యలాభవర్ణనాదన్యగుణేనాన్య గుణాలాభవర్ణనరూపావజ్ఞా.

గుణదోషములచే నవిరెండు (గుణదోషములు) కలుగవేని నవజ్ఞా లంకారమగును. ఒకవస్తువుయొక్క గుణమువలన మఱియొకవస్తువునకు గుణము కాని, దోషమువలన దోషముకాని కలుగనియెడల నవజ్ఞాలంకార మనం బడును.

ఉ. తూమును (ప్రస్థపరిమాణపాత్రము) సముద్రములో ముంచినను స్వల్పజలమునే పొందును.

సముద్రమున కపారజలముండుట గుణము. ఆగుణము తూమునకు రాలేదు. ఒకవస్తువుయొక్క గుణమువలన మఱియొకవస్తువునకు గుణము కలుగమి కిది యుదాహరణము.

మీలన్తి యది పద్మాని కా హానిరమృతద్యుతేః,

ద్వితీయాముదాహరతి. మీలన్తీతి. పద్మాని మీలన్తి యది సంకుచన్తి చేత్ అమృతద్యుతేశ్చన్ద్రస్య కా హానిః? సకలజనానన్దకరే సుధాకరేభ్యుదితే సతి సకలజనానామానన్దేన ముఖవికాసో భవతి. ఏవంసతి కమలానామేవ ముకుళీభావశ్చేత్తావతా చన్ద్రస్య కా నిన్దేత్యర్థః. అత్ర కమలముకుళీభావదోషేణ చన్ద్రస్య తదప్రాప్తివర్ణనాదన్యదోషేణాన్యదోషాభావవర్ణనరూపా ద్వితీయావజ్ఞా.

ఉ. పద్మములు ముకుళించినచోఁ జంద్రుని కేమిహాని? మీలనము (ముడుచుకొనిపోవుట) పద్మములదోషము. ఈదోషమువలనఁ జంద్రునికి దోషము ప్రాప్తింపలేదు. దోషముచే దోషము ప్రాప్తింపమి కిది యుదాహరణము.

## 71. అనుజ్ఞాలఙ్కారః.

దోషస్యాభ్యర్థనానుజ్ఞా తత్రైవ గుణదర్శనాత్. 134
విపదస్సంతు నశ్శశ్వద్యాసు సంకీర్త్యతే హరిః,

అథానుజ్ఞాం లక్షయతి దోషస్యేతి. తత్రైవ దోషస్థలఏవ గుణదర్శనాద్ధేతోః దోషస్యాభ్యర్థనాయాచ్ఞా అనుజ్ఞేత్యుచ్యతే. ఉదాహరతి. విపదఇతి. నోస్మాకం విపద ఆపదః శశ్వత్సదా సంతు భవంతు, యాసు విపత్సు హరిస్సంకీర్త్యతే, సమ్పన్నాస్తు ధనమదాన్ధత్వాత్కదాచిదపి హరిం న స్మరంతి ఆపన్నాస్తు తద్రక్షకం హరిం సంస్మరన్తీతి హరిసంకీర్తనరూపగుణదర్శనాదనిష్టాపి విపత్ప్రార్థితేతి భవత్యనుజ్ఞా, ఇదంతు వీతరాగాణాం వచనమ్.

దోషమునందు గుణమునుజూచి దోషమే కావలయునని కోరినచో నను‌జ్ఞాలంకారమని చెప్పుదురు.

ఉ. ఆపదలందు భగవంతుని (హరిని) ధ్యానింతుము. మాకు నిరంతరము నాపదలే యుండునుగాక.

ఆపదలు దోషము. ఈదోషమునందలి గుణము భగవద్ధ్యానము. దోషమునందలి గుణమునుజూచి దోషమే (ఆపదలే) కావలయునని కోరెను. కనుక ననుజ్ఞాలంకారము.

## 72 లేశాలఙ్కారః.

లేశస్స్యాద్దోషగుణయోర్గుణదోషత్వకల్పనమ్. 135
అఖిలేషు విహఙ్గేషు హన్త స్వచ్ఛన్దచారిషు,
శుకపఞ్జరబన్ధస్తే మధురాణాం గిరాం ఫలమ్. 136

లేశం లక్షయతి. లేశఇతి. దోషగుణయోః క్రమేణ గుణదోషత్వకల్పనం లేశస్స్యాత్, అనుకూలత్వాద్దోషస్యాపి గుణత్వం ప్రతికూలత్వాద్గుణస్యాపి దోషత్వం యత్ర కల్ప్యతే తత్ర ద్వివిధో లేశ ఇత్యర్థః. క్రమేణ ద్వావపి పూర్వోత్తరార్ధాభ్యాముదాహరతి. అఖిలేష్వితి. రాజబహుమానలాభేన చిరకాలం రాజధాన్యాం విదుషి పుత్త్రే నివసతి సతి తద్దర్శనోత్సుకస్య స్వగృహస్థస్య పితుర ప్రస్తుత ప్రశంసారూపమిదం వచనం, హేశుక అఖిలేషు సర్వేషు విహఙ్గేషు పక్షిషు త్వదన్యసర్వమూకపక్షిషు స్వచ్ఛన్దచారిషు యథేచ్ఛం చరత్సు సత్సు తే తవ పఞ్జరబన్ధః నిరోధనమితి యత్ తన్మధురాణాం శ్రావ్యాణాం గిరాం వాచాం ఫలం హేపుత్త్ర త్వదన్యేష్వపణ్డితజనేషు సర్వేషు స్వగృహేషు సుఖం తిష్ఠత్సు తవాయం రాజధాన్యాం చిరకాలవాసః త్వదీయపాణ్డిత్యమూలక ఇతి త్వత్పాణ్డిత్యమేవ ప్రతికూలమభూదితి వక్తవ్యే తత్ప్రత్యాయనాయ తత్సరూపశుకవృత్తాన్తో వర్ణితః, అత్ర ప్రథమార్ధే సర్వవిహఙ్గేషు దోషభూతమవాగ్మిత్వం స్వచ్ఛన్దచారహేతుత్వాద్గుణత్వేన వర్ణితం, ఉత్తరార్ధేతు శుకవాగ్మిత్వం గుణభూతం బన్ధనహేతుత్వాద్దోషత్వేన వర్ణితమితి భవతి ద్వివిధో లేశః.

దోషమునకు గుణము, గుణమునకు దోషము కల్పింపఁబడెనేని లేశాలంకారమగును.

ఉ. చిలుకా స్వచ్ఛందముగా సంచరించు పక్షులన్నిటిలో నీకు——అయ్యో పంజరబంధము నీమధురవాక్కుల ఫలము.

పక్షులకు మధురవాక్కులు లేకపోవుట దోషము. ఈదోషమునకు ఫలముగా నాపక్షులకు స్వచ్ఛందసంచారము గుణము చెప్పఁబడినది. చిలుకకు మధురవాక్కులుండుట గుణము. ఈగుణమునకు ఫలముగా పంజరమున బంధింపఁ బడుట యను దోషము చెప్పఁబడినది. కనుక లేశాలంకారము.

రాజున కభిమతుఁడైన విద్వాంసుఁడు చిరకాలము రాజునొద్దరాజధానిలో నుండుటచే నా విద్వాంసునితండ్రి పుత్త్రదర్శనోత్కంఠుఁడై "ఓపుత్త్రుఁడా! చదువురాని నీతోడివారందఱు స్వచ్ఛందముగాఁ దిరుగుచున్నారు. నీవు విద్యావంతుఁడవగుటచే రాజసభయందుఁ గట్టుపడియున్నావు" అనుకొనుమాటలు చిలుక యుదాహరణము వలన స్ఫురించుచున్నవి. చిలుకవలన విద్వాంసుఁడు స్ఫురించుచున్నాఁడు. అయ్యో యని సంతాపము నొందు దానివలన విద్వాంసుని తండ్రి స్ఫురించుచున్నాఁడు. ఈ యర్థమునందును లేశాలంకారముచు సమన్వయము చేయవచ్చును. తండ్రి సోమరిపిల్లల విద్యావిహీనత్వ దోషమునకు స్వచ్ఛంద సంచారగుణమును, కుమారుని విద్యాతిశయగుణమునకు రాజసభానిబద్ధత్వదోషమును జెప్పినాఁడు కనుక లేశాలంకారము.

పైయుదాహరణమున కీ రెండవయర్థ మప్రస్తుతప్రశంసారూప మనవచ్చును.

## ——73. ముద్రాలఙ్కారః.——

సూచ్యార్థసూచనం ముద్రా ప్రకృతార్థపరైః పదైః,
నితమ్బగుర్వీ తరుణీ దృగ్యుగ్మవిపులా చ సా. 137

ముద్రాం లక్షయతి. సూచ్యార్థేతి. సూచ్యార్థస్య సూచనీయస్య వస్తునః ప్రకృతార్థపరైః ప్రకృతార్థప్రతిపాదనాయ ప్రయుక్తైః పదైరేవ సూచనం ముద్రేత్యుచ్యతే, ప్రకృతార్థప్రతిపాదకైరేవ పదైః ప్రకృతస్య సూచ్యస్య

యత్ర సూచనం క్రియతే తత్ర ముద్రాఖ్యోఽలంకారః. ఉదాహరతి. నితమ్బగుర్వీతి సా ప్రకృతా తరుణీ నాయికా నితమ్బగుర్వీ స్థూలనితమ్బేత్యర్థః, తథా దృగ్యుగ్మే లోచనయుగళే విపులా విశాలాక్షీయుగళేత్యర్థః, అత్ర నాయికా సౌన్దర్య ప్రతిపాదనపరే వచనే లోచనవైపుల్య ప్రతిపాదనపరేణ దృగ్యుగ్మవిపులేతిపదేన ఏతద్వృత్తస్య యుగ్మవిపులానామధేయమితి ప్రకృతసూచ్యవృత్తనామ్నస్సూచనాద్భవతి ముద్రా.

ప్రస్తుతార్థము నిచ్చుపదములచేత సూచ్యార్థ సూచనమైనయెడల ముద్రాలంకార మనఁబడును. సూచ్యార్థ మనగా సూచింపఁ దలఁచినయర్థము.

ఉ. గీ. "హరినిఁ గీర్తించుచున్నవా డతఁడు వినుము
సాటిలేనిది సువ్వో యీ తేటగీతి."

ఇందుఁ బ్రస్తుతార్థము హరికీర్తనము విని దానిని స్తుతించుట. ఈ తేటగీతి (అనఁగా నీ తేటయైనపాట) సమానము లేనిదిగా నున్నది. అతిమనోహరమైనదిగా నున్నది యని యర్థము. తేటగీతి యను రెండుపదములు తేటయైన పాట యని ప్రస్తుతార్థమును బోధించుచున్నవి.

సూచ్యార్థమిందుఁ బద్యము తేటగీతి యని. తేటగీతి యను రెండు పదములు ప్రస్తుతార్థమును బోధించుచుఁ బద్యము తేటగీతి యని సూచ్యార్థమును సూచించుచున్నవి. కావున ముద్రాలంకారము. సంస్కృత చంద్రాలోకములోని యుదాహరణము తెనుఁగులోనికి మార్చుటకు వలను గాకున్నందునఁ గ్రొత్త యుదాహరణము చెప్పఁబడినది.

## 74. రత్నావళ్యలఙ్కారః.

క్రమికాప్రకృతార్థానాం న్యాసం రత్నావళిం విదుః,
చతురాస్యః పతి ర్లక్ష్మ్యా స్సర్వజ్ఞస్త్వం మహీపతే. 138

రత్నావళిం లక్షయతి. క్రమికేతి. క్రమికాః లోకప్రసిద్ధపౌర్వాపర్యయుక్తాః యే అప్రకృతార్థాః తేషాం న్యాసం క్రమేణైవ నివేశనం రత్నావళిం రత్నావళినామకమలంకారం విదుః. అయమత్ర నిష్కర్షః, యత్ర ప్ర

కృతస్య ప్రసిద్ధాప్రకృతబ్రహ్మాదితాదాత్మ్యప్రత్యాయనాయ ప్రకృతార్థప్రతిపాదనసమర్థైః పదైః ప్రసిద్ధక్రమమవిసృజ్యైవ ప్రకృతార్థో నిర్దిశ్యతే తత్ర రత్నావళిరితి. ఉదాహరతి. చతురాస్యఇతి. హేమహీపతే త్వం చతురాస్యః బ్రహ్మా చారువదనశ్చ, తథా లక్ష్మ్యాః పతిః విష్ణుః రాజ్యలక్ష్మీశ్వరశ్చ. తథా సర్వజ్ఞః శివః అశేషజ్ఞశ్చ, అత్ర బ్రహ్మావిష్ణుమహేశ్వరా ఇతి ప్రసిద్ధసహావాదానాం వాచకైః పదైః ప్రసిద్ధపాఠక్రమేణైవ ప్రకృతస్య రాజ్ఞః ప్రతిపాదనాద్రత్నావళిః, అత్ర రాజ్ఞః ప్రసిద్ధబ్రహ్మాది తాదాత్మ్యం చ ప్రతీయతే.

ప్రకృతార్థములను వరుసగఁ జెప్పినచో రత్నావళ్యలంకారమందురు.

ఉ. ఓరాజా ! నీవు చతురాస్యుఁడవు; లక్ష్మీపతివి; సర్వజ్ఞుఁడవు.

ఇచ్చటఁ జతురాస్యాది పదములచేత రాజు వర్ణింపఁబడినాఁడు. చతురాస్యాదిపదములు ప్రకృతార్థములు. ఈపదములవలన రాజునకు బ్రహ్మావిష్ణు రుద్రాత్మత తోఁచుచున్నది.

బ్రహ్మ విష్ణు రుద్రు లని క్రమము ప్రసిద్ధమై యున్నది.

రుద్ర బ్రహ్మ విష్ణు లనికాని, విష్ణు బ్రహ్మ రుద్రు లనికాని బ్రహ్మ రుద్ర విష్ణు లనికాని, విష్ణు రుద్ర బ్రహ్మ లనికాని, రుద్ర విష్ణు బ్రహ్మ లనికాని క్రమము ప్రసిద్ధముగా లేదు. ప్రసిద్ధమైన క్రమము ననుసరించి చతురాస్య (1 చతురమైన యాస్యముకలవాఁడు, 2 బ్రహ్మ), లక్ష్మీపతి (1 ఐశ్వర్యము కలవాఁడు, 2 విష్ణువు), సర్వజ్ఞ (1 అన్ని తెలిసినవాఁడు, 2 శివుఁడు); పదములు ప్రయోగింపఁబడినవి. కనుక రత్నావళ్యలంకారము.

## 75. తద్గుణాలఙ్కారః.

తద్గుణస్స్వగుణత్యాగాదన్యదీయగుణగ్రహః,
పద్మరాగాయతే నాసామౌక్తికం తేఽధరత్విషా. 139

తద్గుణం లక్షయతి. తద్గుణఇతి. స్వగుణత్యాగాదన్యదీయగుణస్య గ్రహః స్వీకారః తద్గుణ ఇత్యుచ్యతే, ఉదాహరతి. పద్మరాగాయత ఇతి.

హే సఖి తే నాసామౌక్తికం నాసికాభూషణముక్తామణిః అధరత్విషా ఓష్ఠకాన్త్యా పద్మరాగాయతే పద్మరాగమణిరివాచరతి అత్ర నాసామౌక్తికస్య స్వధావళ్యత్యాగేన అన్యాధరరక్తతాస్వీకారవర్ణనాద్భవతి తద్గుణః.

స్వగుణమును విడిచి యన్యగుణమును గ్రహించుట తద్గుణ మగును.

ఉ. ఓకాంతా! నీబులాకిముత్యము, నీపెదవియొక్క కాంతిచేఁ బద్మరాగమువలెఁ బ్రకాశించుచున్నది. ఇందు బులాకిముత్యము స్వగుణమైన తెలుపును విడిచి, యన్య (పెదవియొక్క) గుణమైన యెఱుపును గ్రహించినది కావునఁ దద్గుణాలఙ్కారము.

## 76. పూర్వరూపాలఙ్కారః (తద్భేదాః).

పునస్స్వగుణసంప్రాప్తిః పూర్వరూపముదాహృతమ్,
హారకణ్ఠాంశులిప్తోఽపి శేషస్త్వద్యశసా సితః. 140

అథ పూర్వరూపం, తచ్చ ద్వివిధం. పునః స్వగుణప్రాప్తిరూపం. వికారే సతి పూర్వావస్థానువృత్తిరూపం చేతి. తత్రాద్యం లక్షయతి. పునరితి. పునస్స్వగుణస్య సంప్రాప్తిః స్వీకారః పూర్వరూపమిత్యుచ్యతే. స్వగుణత్యాగేన అన్యగుణస్వీకారే సతి కుతశ్చిద్ధేతోః పునస్స్వకీయగుణమేవ ప్రాప్నుయాద్యది తదా పూర్వరూపం నామాలంకార ఇతి నిష్కర్షః. ఉదాహరతి. హారేతి. హే రామచన్ద్ర శేషోఽనన్తః హారకణ్ఠాంశుభిః శివగళశోభాభిః లిప్తః రఞ్జితోఽపి శ్యామీకృతోఽపీత్యర్థః త్వద్యశసా సితః, అభూదితి శేషః కీర్తిధావళ్యేన గరళనైల్యం విహాయ పునః స్వకీయమేవ ధావళ్యం ప్రాప్తవానిత్యర్థః. అత్ర శేషస్య ధావళ్యత్యాగపూర్వకం విషనైల్యస్వీకారే సతి రాజకీర్త్యా పునః స్వధావళ్యవర్ణనాత్పూర్వరూపమ్.

స్వగుణమువిడిచి మరల స్వగుణమును గ్రహించినట్లు వర్ణించినచోఁ బూర్వరూపాలంకారము.

ఉ. ఓరాజా! నీలవర్ణములైన హారకంఠాంశువులచేత నల్లపడినవాఁడయ్యును శేషుఁడు నీయశస్సుచేఁ దెల్లపడినాఁడు.

శేషుని మొదటిరంగు తెలుపు. ఆ తెలుపు హారకంఠాంశువులచే నలుపాయెను. రాజు యశస్సుచే నలుపు మరలఁ దెలుపాయెను. శేషుఁడు మొదటఁ గోల్పోయిన తెల్లవర్ణమును గారణాంతరముచే మరలఁ బొందెను. కనుక పూర్వరూపాలంకారము.

పూర్వావస్థానువృత్తిశ్చ వికృతే సతి వస్తుని,
దీపే నిర్వాపితేఽప్యాసీత్కాఞ్చీరత్నైర్మహన్మహః. 141

ద్వితీయం లక్షయతి పూర్వేతి. వస్తుని వికృతే వికారయుక్తే సత్యపి పూర్వావస్థాయాః ప్రాగవస్థాయాః అనువృత్తిరనుసృతిః నివృత్తిరిత్యర్థః. సా పూర్వరూపమిత్యుచ్యతే. ఉదాహరతి. దీపఇతి. దీపే నిర్వాపితే సత్యపి, కయాచిన్ముగ్ధయేతి శేషః. కాఞ్చీరత్నైః తదీయమేఖలాఖచితమణిభిః మహద్దీపాదప్యుత్కృష్టం మహః కాంతిరాసీత్ ఆవిరభూదిత్యర్థః. కయాచిన్ముగ్ధయా లజ్జావశాద్రతికాలే దీపే నష్టీకృతే సత్యపి కాఞ్చీరత్నైరేవ పూర్వావస్థాపరప్రకాశకత్వలక్షణా నివృత్తిరహితాఽభూదితి వర్ణనాద్భవతి పూర్వరూపభేదః.

ఎచ్చట నొకవస్తువు మొదట వేఱు రూపమును బొంది మరలఁ దన మొదటి రూపమును బొందునో యదియు పూర్వరూపాలంకారమే యగును.

దీని కుదాహరణము అశ్లీలమగుటచేఁ దెలిఁగింపలేదు.

## 77. అతద్గుణాలఙ్కారః

సంగతాన్యగుణానఙ్గీకారమాహురతద్గుణం,
చిరం రాగిణి మచ్చిత్తే నిహితాఽపి న రజ్యసి. 142

అతద్గుణం లక్షయతి సంగతేతి. సంగతః స్వసంయుక్తః యోఽన్యపదార్థస్తస్య యో గుణస్తస్యానఙ్గీకారం అస్వీకరణమతద్గుణాఖ్యమలంకారమాహుః. స్వసంయుక్తాన్యనిష్ఠగుణస్య స్వస్మింత్సంక్రమణయోగ్యస్యాపి యత్రాసంక్రమణం వర్ణ్యతే తత్రాతద్గుణఇతి నిష్కర్షః. ఉదాహరతి. చిరమితి. స్నిహ్యంతమపి నాయకముపేక్ష్య కుపితాం నాయికాముద్దిశ్య నాయకవచన

మిదం హేనాయికే రాగిణి త్వద్విషయకప్రేమయుక్తే అరుణే చ మచ్చిత్తే చిరం చిరకాలం నిహితా స్థాపితాఽపి త్వం న రజ్యసి అనురక్తా లోహితా చ న భవసి. చిరమనుసరంతమపి మాం కిమితి నానుగృహ్ణాసీతి తాత్పర్యం. అత్ర రక్తే మనసి స్థితాయాం నాయికాయాం స్వసంయుక్తమనోనిష్ఠరాగా సంక్రమణోక్తి రతద్గుణః.

సంగతమైన యన్యపదార్థగుణమును స్వీకరింపకుండుట యతద్గుణము. తనదగ్గఱఁగాని తనతోఁ గలిసిగాని యున్న యన్యపదార్థముయొక్క గుణమును స్వీకరింపకుండుట యతద్గుణ మని యర్థము.

ఉ. నాథా! రాగయుక్తమైన నాచిత్తమునందు నీవు చిరకాలముండి నప్పటికి రక్తుఁడవు కాలేదు.

రాగయుక్తమైన దానియందుండినవాఁడు (ఎఱ్ఱరంగుగల దానియం దుండినవాఁడు) రక్తుఁడగుట (ఎఱ్ఱరంగు గలవాఁడగుట) సామాన్యముగా జరుగుపని కాని యతఁడు రాగయుక్తమైన చిత్తమునందుఁ జిరకాల ముండియు రక్తుఁడు కాలేదని చెప్పఁబడినది. అతనితో భార్యాచిత్తము సంగత మైనది. సంగతమైనదానిగుణము నతఁడు స్వీకరింపలేదు (పొందలేదు.) కనుక నతద్గుణాలంకారము.

"ఓనాథా! నేను నిన్నుఁ జిరకాలమునుండి ప్రేమించుచున్నను నీకు నాయందుఁ బ్రేమ కలుగలేద"ని పైయుదాహరణమున కర్థము.

## 78. అనుగుణాలఙ్కారః.

ప్రాక్సిద్ధస్వగుణోత్కర్షోఽనుగుణః పరసన్నిధేః,
నీలోత్పలాని దధతే కటాక్షైరతినీలతామ్. 143

అనుగుణం లక్షయతి. ప్రాగితి. ప్రాక్సిద్ధః గుణవత్సన్నిధానాత్పూర్వం స్థితో యస్స్వగుణః తస్య పరసన్నిధేః గుణవదన్యసన్నిధానాద్య ఉత్కర్షోఽతిశయ స్సోఽనుగుణ ఇత్యుచ్యతే. ఉదాహరతి. నీలోత్పలానీతి. నీలోత్పలాని నాయికాకర్ణాన్తగతేన్దీవరాణి కటాక్షైః నాయికాకటాక్షవీక్షణైః

అతినీలతాం పూర్వా దభ్యధికనైల్యం దధతే బిభ్రతి. అత్ర స్వతో నీలానామ ప్యుత్పలానాం కటాక్షప్రసారేణాతినైల్యవర్ణనాద్భవత్యనుగుణాలంకారః.

ఒక వస్తువు మునుపు సిద్ధముగానున్న గుణమునే పరసన్నిధివలన మఱి యెక్కువగాఁ బొందినటులఁ జెప్పుదుమేని అనుగుణాలంకార మగును.

ఉ. నల్లకలువలు కామినియొక్క కడకంటిచూపులచేత నధికనీలిమ నొందెను.

కర్ణావతంసములుగాఁ గామిని పెట్టుకొనిన నల్లకలువ లాపెకటాక్ష వీక్షణములవలన మఱియెక్కువ నీలిమను దాల్చె నని యర్థము.

నల్లకలువలకుఁ బూర్వసిద్ధమైన నలుపు గలదు. కామినీనేత్రసన్నిధి వలనఁ—గర్ణములలో ధరించినప్పుడు నేత్రములకు దగ్గఱగానుండుటచే—నధికనైల్యమును బ్రాపించినవి. కనుక ననుగుణాలంకారము.

## 79. మీలితాలఙ్కారః (తద్భేదాః)

మీలితం యది సాదృశ్యాద్భేదఏవ న దృశ్యతే,
రసో నాలక్షి లాక్షాయాశ్చరణే సహజారుణే. 144

మీలితం లక్షయతి—మీలితమితి. సాదృశ్యాద్గుణాదినాన్యస్యాన్య సదృశత్వాద్భేదః ఉభయోః వైలక్షణ్యం న లక్ష్యతే యది తదా మీలితమి త్యర్థః. ఉదాహరతి. రసఇతి. సహజారుణే స్వభావరక్తే చరణే నాయికాపదే లాక్షాయా యావకస్య రసో నాలక్షి చరణాపేక్షయా వ్యక్త్యంతరత్వేన నాలక్ష్యతేత్యర్థః. అత్ర చరణాలక్తకరసయోరారుణ్యగుణసామ్యాద్భేదాన ధ్యవసాయ ఇతి భవతి మీలితం.

సాదృశ్యమువలన భేదమే కనఁబడకపోయినయెడల మీలనాలంకార మగును.

ఉ. ఆవనితయొక్క సహజారుణిమములైన చరణములయందు లాక్షార సము కన్పట్టుచున్నదికాదు.

లాక్షారసమునకుఁ జరణములకు సామ్యము రక్తవర్ణము. ఈసామ్యము వలన రెండింటికి భేదమే లేదని చెప్పఁబడినది. ఎట్లనఁ, బాదములయందు

లాక్షారసమున్న విషయమే తెలియుటలేదని చెప్పఁబడినది. అనఁగా నా యెఱుపులో నీయెఱుపు కలిసిపోయి భేదము కానవచ్చుచుండలేదని తాత్పర్యము. కనుక మీలనాలంకారము.

మల్లికామాల్యధారిణ్య స్సర్వాఙ్గీణార్ద్రచన్దనాః,
క్షౌమవత్యో న లక్ష్యంతే జ్యోత్స్నాయామభిసారికాః.

ద్వితీయోదాహరణం దర్శయతి. మల్లికేతి. అత్ర చన్ద్రికాభిసారికాణాం ధవళిమగుణసామ్యాద్భేనానధ్యవసాయ ఇతి లక్షణసంగతిః.

ఇందు వెన్నెలకును అభిసారికాస్త్రీలకును తెల్లదనమనెడి గుణసామ్యము వలన అభేదత్వము వర్ణింపఁబడుటయు మీలితాలంకారమే యగును.

ఉ. మల్లెపూలు, తెల్లచీరలు, తెల్లగంధము అను నివి శరీరమాద్యంతమును వ్యాపింపఁగా తెల్లనివెన్నెలయందు భేదపడక కనఁబడనివారైరి.

## ౭౦. సామాన్యాలఙ్కారః.

సామాన్యం యది సాదృశ్యాద్విశేషో నోపలక్ష్యతే,
పద్మాకరం ప్రవిష్టానాం ముఖం నాలక్షి సుభ్రువామ్. 146

సామాన్యం లక్షయతి. సామాన్యమితి. సాదృశ్యాత్సాధర్మ్యాత్, కాన్త్యతిశేషః, విశేషః (ఉపమానోపమేయయోః) పరస్పరవ్యావర్తకధర్మః నోపలక్ష్యతే నావధార్యతే యది తర్హి సామాన్యమిత్యుచ్యత ఇత్యర్థః ఉదాహరతి. పద్మేతి. పద్మాకరం ప్రవిష్టానాం సరోమధ్యగతానాం సుభ్రువాం సున్దరీణాం ముఖం జాతావేకవచనం ముఖానీత్యర్థః. నాలక్షి నావధారితం. అత్ర సరః ప్రవిష్ట స్త్రీముఖానామబ్జైరత్యన్తసాదృశ్యేన వ్యావర్తకధర్మానుపలమ్భాద్భవతి సామాన్యమ్.

సామ్యమున విశేషము చూపట్టదేని సామాన్యాలంకారము. రెండిటికిని భేదప్రతీతి యుండినను భేదకధర్మవివేకము కానరాకుండెనేని సామాన్యాలంకారమని తాత్పర్యము.

ఉ. పద్మాకరములోఁ జొచ్చిన సుందరులయొక్క ముఖమును దెలిసికొన వీలులేకపోయెను.

ఇందు ముఖపద్మములకు భేద మున్నది. లేకపోలేదు. అయినను, సామ్యమే యగపడుచు నిది ముఖ మిది పద్మ మని భేదము కన్పట్టినదికాదు. కనుక సామాన్యాలంకారము. ఇవియును మీలనాలంకారము వలెనే యున్నదే భేదమేమి? అని చదువరులకు సందియము కలుగవచ్చును. మీలనాలంకారములో నొకవస్తువుచేత మఱియొక వస్తువునకు భిన్నస్వరూపము లేకుండఁజేయఁబడును. సామాన్యాలంకారమునం దట్లు కాదు. రెండు వస్తువులకును భిన్నస్వరూపము లుండినప్పటికి వ్యావర్తక ధర్మము—(భేదక ధర్మము) దీనినే విశేషమందురు—కన్పట్టదు. అందువలన రెండువస్తువులకు భేదము కనుఁగొనుటకు శక్యము గాకుండును.

## 81. ఉన్మీలితాలఙ్కారః.

భేదవైశేష్యయోః స్ఫూర్తా వున్మీలితవిశేషకౌ,
హిమాద్రిం త్వద్యశోమగ్నం సురాశ్శీతేన జానతే. 147

అథోన్మీలితవిశేషకావేకార్థేన లక్షయతి. భేదేతి. భేదవైశేష్యయో ర్భిన్నత్వ విశేషధర్మయోః స్ఫూర్తౌ ప్రకాశనే సతి క్రమేణోన్మీలిత విశేషకాఖ్యావలఙ్కారౌ భవత ఇత్యర్థః, ద్వయోస్సాదృశ్యేన భేదే తిరోహితే సతి దైవాత్కారణాన్తరాద్యత్ర భేదోపలమ్భస్తత్రోన్మీలితం, యత్ర భిన్నత్వేన గ్రహణేపి విశేషాస్ఫూర్తౌ సత్యాం దైవాద్విశేషధర్మగ్రహణా దిదమేవ ముఖమిత్యాది వివేకో భవతి తత్ర విశేషక ఇతి నిష్కర్షః, తత్రాద్యము దాహరతి. హిమాద్రిమితి. హే శ్రీరామచన్ద్ర సురా దేవా స్త్వద్యశోమగ్నం భవత్కీర్త్యన్తరితం సాదృశ్యాత్తదేకతాపన్నమిత్యర్థః. హిమాద్రిం శీతేన శైత్యగుణేన జానతే తదుభయభేదం నిశ్చిన్వన్తీత్యర్థః, అత్ర యశసా అభిన్నస్య హిమాద్రేశ్శైత్యధర్మేణ భిన్నత్వేన స్ఫురణాదున్మీలితమ్.

భేదస్ఫూర్తి చెప్పఁబడెనేని నున్మీలితాలంకారమగును.

ఉ. ఓరాజా! సురలు నీయొక్క యశస్సున మునిఁగిన హిమవత్పర్వత మును శీతముచేతఁ దెలిసికొందురు.

ప్రపంచమునంతట రాజుయొక్క యశోరాశియున్నది. యశస్సు తెల్లదిగనుకఁ బ్రపంచమంతయు తెల్లపడినది. హిమాచల మిది యని గుఱుతుపట్టుటకు వలనుగాకుండెను. అయినను ఈయశోరాశికిని హిమాచలమునకును భేద విస్ఫూర్తి చెప్పఁబడినది. హిమాచలము శీతముగానుండును. యశోరాశి శీతముగా నుండదు. శీతత్వమే భేదము. ఈభేదముచేత సురలు హిమాద్రిని గుఱుతు పట్టుచున్నారు. ఇచ్చట భేదము చెప్పఁబడినది గనుక నున్మీలితాలంకారము. ఈయలంకారము మీలనాలంకారమునకు వ్యతిరిక్తమైనది.

## 82. విశేషకాలఙ్కారః.

లక్షితాన్యుదితే చన్ద్రే పద్మాని చ ముఖాని చ,

విశేషకముదాహరతి. లక్షితానీతి చన్ద్రే ఉదితే సతి పద్మాని ముఖాని చ ఇమాని పద్మాని ఇమాని స్త్రీముఖానీతి వివిచ్య గృహీతానీత్యర్థః. ముఖానాం పద్మానాం విశేషాస్ఫూర్తౌ సత్యాం చన్ద్రోదయకృతముకుళనేన ఇమాని పద్మాని చన్ద్రోదయేపి వికాసయుక్తత్వాదిమాని స్త్రీముఖానీతి వివిచ్య గృహీతానీతి కథనాత్ విశేషకః.

విశేషము కన్పట్టుచుండె నేని విశేషకాలంకార మగును. ఇది సామాన్యాలంకారమునకు వ్యతిరిక్తమైనది. సామాన్యాలంకారములో విశేషము కన్పట్టదు. పద్మాకరములోఁ జొచ్చిన యువతుల ముఖము కనుఁగొనుటకు వలను గాకపోయె ననినప్పుడు విశేషము (భేదకధర్మము) కన్పట్టలేదు. కమలము లివి ముఖ మిది యని కనుఁగొన శక్యము కాకపోయెను. అట్లుకాక యొకానొక కారణముచే విశేషము (భేదకధర్మము) కన్పట్టి సామ్యముగల రెండువస్తువులను వేఱువేఱుగ గుర్తించుటకు శక్యమగునేని విశేషకాలంకారము.

ఉ. చంద్రుఁడుదయింపఁగాఁ గమలములు, ముఖములు, కనుఁగొనఁబడెను (వేఱువేఱుగ గుర్తింపఁబడెను).

చంద్రోదయమైన వెంటనే కమలములు సంకోచమును బొందెను. ముఖములు సంకోచమును బొందలేదు. కమలములయందు విశేషము (భేదక ధర్మము) సంకోచము. ముఖములయందు విశేషము (భేదకధర్మము) సంకోచాభావము ఇట్లు విశేషము చంద్రోదయకారణముచేఁ గన్పట్టుచున్నది. కనుక విశేషకాలంకారము.

### 83. గూఢోత్తరాలఙ్కారః (తద్భేదాః)

కిఞ్చిదాకూతమహితం స్యాద్గూఢోత్తరముత్తరమ్. 148
యత్రాసౌ వేతసః పాన్థ తత్రేయం సుతరా సరిత్.

గూఢోత్తరం లక్షయతి. కిఞ్చిదితి. కిఞ్చిదాకూతేన ఆశయేన మహితం చ మత్కృతం యదుత్తరం తద్గూఢోత్తరం స్యాదిత్యర్థః. ఉదాహరతి. కేనచిత్కిఞ్చిద్విషయకప్రశ్నే కృతే సతి తత్ర కేనచిత్సాశయగర్భముత్తరం దీయతే చేత్తద్గూఢోత్తరం స్యాదిత్యర్థః. ఉదాహరతి యత్రేతి అస్యాస్సరితః కుత్ర వా తరణమార్గ ఇతి పృచ్ఛన్తం పాన్థముద్దిశ్య తత్సఙ్గమే సాభిలాషాయాః కస్యాశ్చి దిదముత్తరం. హే పాన్థ అసావదూరే పరిదృశ్యమానః వేతసో వఞ్జుశకుఞ్జః యత్ర యస్మిన్ దేశే వర్తతే తత్ర దేశే ఇయం పురోవర్తిని సరిత్ నదీ సుతరా సుఖేన తరితుం శక్యా, తం దేశం గచ్ఛ, జనసమ్మర్దరహితే ఏతన్ని కుఞ్జే ఆవయోర్యథేచ్ఛం విహారో భవిష్యతీతి తస్యా ఆకూతమితి స్వాకూత గర్భముత్తరం తత్ప్రష్టయా తయా తస్య దత్తమితి భవతి గూఢోత్తరమ్.

ప్రశ్నకంటెను, మఱియొక యుత్తరముకంటెనునభిన్నమైన యుత్తరము కథితం బయ్యెనేని నుత్తరాలంకారము. అనఁగాఁ బ్రశ్నమేదో యుత్తరమదేయై యుండినను, రెండుప్రశ్నలకు నొకటే యుత్తరమైనను నుత్తరాలంకారమని తాత్పర్యము.

### చిత్రోత్తరాలఙ్కారః.

ప్రశ్నోత్తరాన్తరాభిన్నముత్తరం చిత్రముత్తరమ్. 149
కేదారపోషణరతాః కే ఖేటాః కిం చలం వయః.

అథ చిత్రోత్తరం తద్ద్వివిధమ్. ప్రశ్నాభిన్నోత్తరముత్తరాన్తరాభిన్నోత్తరంచేతి, ఉభయమప్యేకార్థేన లక్షయతి. ప్రశ్నోత్తరేతి ప్రశ్నోత్తరాన్తరాభిన్నం ప్రశ్నాభిన్నముత్తరాభిన్నం చ యదుత్తరం తచ్చిత్రోత్తరమిత్యర్థః. కేన చిత్కిఞ్చిద్విషయకప్రశ్నే కృతే సత్యన్యేన చతురజనేన తత్ప్రశ్నవాక్యమేవోత్తరత్వేన దత్తం చేత్తత్ప్రశ్నాభిన్నోత్తరమిత్యర్థః. కేనచిదర్థద్వయవిషయకప్రశ్నే కృతే సతి తస్యోత్తరద్వయే వాచ్యేఽన్యేన నిపుణజనేన ఏకమేవోత్తరముత్తరాన్తరాభిన్నత్వేన దత్తం చేత్ప్రశ్నద్వయస్యాప్యేకమేవోత్తరం దత్తం యది తదుత్తరాన్తరాభిన్నోత్తరమిత్యుచ్యత ఇత్యర్థః. ఉభయమపి క్రమేణైకార్థేనోదాహరతి. కేదారేతి. దారపోషణరతాః భార్యాపోషణాసక్తాః కేవా స్యుః ఇతి ప్రశ్నః, ఉత్తరేతు కేదారపోషణరతా ఇత్యఖండమేవ పదమ్, కేదారాణాం వ్రీహ్యాద్యుత్పాదకక్షేత్రాణాం పోషణే వర్ధనే యే రతాః ఆసక్తాః, కృషిజీవనా ఇత్యర్థః, తఏవ దారపోషణరతా ఇత్యుత్తరవాక్యార్థః, 'కృషితో నాస్తి దుర్భిక్ష' మితిన్యాయేన తేషామేవ కుటుమ్బరక్షణశక్తిరిత్యర్థః, అత్ర కేదారపోషణరతా ఇతి ప్రశ్నస్యైవోత్తరత్వా త్ప్రశ్నాభిన్నోత్తరనామకం చిత్రోత్తరమ్.

ద్వితీయముదాహరతి కే ఖేటా ఇతి. ఖే గగనే అటన్తి సంచరన్తీతి ఖేటా గగనసంచారిణః కేవా భవేయుః, తథా చలం చఞ్చలమస్థిరమిత్యర్థః, కింవా భవేదితి ప్రశ్నద్వయం, తస్య భేదేనోత్తరద్వయే దాతవ్యేప్యుత్తరాన్తరమనుక్త్వా చాతుర్యేణ తదభిన్నమేకమేవోత్తరం చతురః ప్రాహ, వయ ఇతి. ఇదం లిఙ్గవచనశ్లేషేణ ప్రశ్నద్వయస్యాప్యుత్తరమ్, తత్ర ప్రథమాబహువచనమికారాన్తం చ వయఇత్యేతత్పదం కేఖేటాఇత్యస్యోత్తరం, గగనసంచారిణః కేవా భవేయురితి ప్రశ్నేకృతేసతి వయః పక్షిణఏవ తాదృశ ఇతితదర్థః, కిం చలమిత్యస్యతు సకారాన్తం ప్రథమైకవచనాన్తం చ వయ ఇతి పదముత్తరం. అస్థిరం కిం భవేదితి ప్రశ్నే వయో బాల్యాదికమేవ తాదృశమితి తదర్థః అత్ర వయ ఇత్యేకమేవ పదం కే ఖేటాః కించలమితి ప్రశ్నద్వయస్యోత్తర

మభూదితీదముత్తరాన్తరాభిన్నోత్తరనామకం చిత్రోత్తరమ్. ఏతదుదాహరణాన్తరాణి విదగ్ధముఖమణ్డనే ద్రష్టవ్యాని.

ఇచ్చట "కేదారపోషణరతాః కేఖేటాః కిం చలం వయః" అనియుదాహరణ మున్నది. కే? దారపోషణరతాః (భార్యాపోషణమం దాసక్తికలవారెవ్వరు?) అని ప్రశ్న.

కేదారపోషణరతాః (క్షేత్రములను రక్షించుటయం దాసక్తిగలవారు) అని సమాధానము. ప్రశ్నకు నుత్తరమునకు భేదములేదు. ఇది తెలుఁగునకుఁ బనికిరాదు, ఏలనఁగా "కే" అను సర్వనామము తెలుఁగునఁ బ్రయోగింపఁగూడదు. కే? ఖేటాః (ఆకాశమందు సంచరించునవియేవి? అని యొక ప్రశ్న. కించలం (చలమైనది యేది?) అని మఱియొక ప్రశ్న. ఈ రెండిటికి "వయః" అని యుత్తరము. "వయః" అనఁగాఁ బక్షులని, వయస్సని యర్థము కలదు గావున రెండు ప్రశ్నములకు సరిపోయినది. "వయః" అని తెలుఁగులోఁ బ్రయోగింపరాదు కావున నిదియుఁ తెలుఁగునకుఁ బనికిరాదు. కావుననే గూఢోత్తర చిత్రాలంకారములకు క్రొత్తయుదాహరణములు చెప్పవలసి వచ్చెను.

ప్ర. ఎద్దీశున కశ్వంబగు (ఈశ్వరునకు వాహనమేదో?)
ఉ. ఎద్దీశున కశ్వంబగు (ఎద్దు ఈశ్వరునకు వాహనము)
ఇచ్చటఁ బ్రశ్నయు నుత్తరము నొకటే.
ప్ర. కృషికు లెద్దాని వాంఛింతు రెల్లయప్డు?
ప్ర. విడెము నెద్దాన నొక్కంగఁ గడఁగు నరుఁడు?
ఉ. పంట నని యుత్తరము చెప్పువాఁడ! సఖుఁడ!

ఇందు రెండు ప్రశ్నములకు "పంటన్" అని యొకటే యుత్తరము. ఇది యుత్తరాలంకారము.

## 84. సూక్ష్మాలఙ్కారః.

సూక్ష్మం పరాశయాభిజ్ఞేతరసాకూతచేష్టితం. 150
మయి పశ్యతి సా కేశైస్సీమన్తమణిమావృణోత్.

సూక్ష్మం లక్షయతి—సూక్ష్మమితి. పరాశయాభిజ్ఞః అన్యాభిప్రాయవేదీ ఇతరో య స్తస్య సాకూతచేష్టితం. సాభిప్రాయచేష్టావిశేషస్సూక్ష్మమిత్యుచ్యతే, కేనచిచ్చతురజనేన లోచనాదిచేష్టయైవ స్వాభీష్టే ప్రార్థితే సతి తదభిప్రాయవేదినః కస్యచిజ్జనస్య తదుచితస్వాభిప్రాయసూచకచేష్టావిశేషస్సూక్ష్మాఖ్యోఽలంకార ఇతి నిష్కర్షః. ఉదాహరతి. మయీతి. సంకేతకాలజ్ఞానేచ్ఛయా త్వయి గతే సతి తయా నాయికయా కిమాచరితమితి కేనచిత్సఖ్యా పృష్టస్య కస్యచిదిదం వచనం, మయి పశ్యతి సాభిప్రాయం విలోకయతి సతి సా నాయికా సీమన్తమణిం స్వీయకేశబద్ధభూషణరత్నం కేశైరావృణోదాచ్ఛాదితవతీ, ఆవయోస్సంకేతకాలః క ఇత్యాశయేన తత్పరిజ్ఞానార్థం మయి సాకూతం పశ్యతి సతి సా మదాశయం జ్ఞాత్వా సూర్యాస్తమయానన్తరమన్ధకారోదయే సతి ఆవయోస్సంకేతకాలఇత్యభిప్రాయసూచకం స్వకీయకేశైస్సీమన్తమణితిరోధానరూపం చేష్టావిశేషం కృతవతీత్యర్థః, అత్ర నాయకాభిప్రాయం జానన్త్యా నాయికయా సాకూతం కేశైర్మణ్యావరణం కృతమితి భవతి సూక్ష్మమ్.

పరభావవేదియైన యితరుని సాభిప్రాయచేష్టితము సూక్ష్మ మనఁబడును. అనఁగా రాముఁడు, రంగడు నను వారిద్ద ఱున్నప్పుడు రంగనియొక్క భావము నెఱిఁగి రాముఁడు సాభిప్రాయముగ నొక చేష్ట సల్పెనేని సూక్ష్మాలంకారమగునని యర్థము. పరభావవేదియొక్క యితరుని విషయమైన సాభిప్రాయచేష్టితమనికూడఁ జెప్పవచ్చును.

ఉ. నేను జూచుచునుండఁగాఁ గామిని తనసీమంతమణినిఁ దనవెండ్రుకలలోఁ గప్పివేసెను.

సంకేతకాల మెప్పుడో తెలిసికొనవలయు నని గోరుచున్న ప్రియునిఁ జూచి కామిని పాపెటలోని రత్నమును గేశములతోఁ గప్పివేసెను. ఇట్లు కప్పుటలోనేమి యభిప్రాయము? కామిని ప్రియుని భావము గ్రహించినది. సూర్యుఁ డస్తమించిన తరువాత సంకేతకాల మను నభిప్రాయముతో సీమంతమణినిఁ గచములచే మూసెను. సీమంతమణి సూర్యుఁడని, కేశములు చీఁకటియని

యభిప్రాయము, సీమంతమణిని గేశములతోఁ గప్పుటలోని యభిప్రాయము. సూర్యుఁడు చీఁకటిచే నావరింపఁ బడినప్పుడనియై యున్నది. పరుని (ప్రియుని) భావ మెఱిఁగి, కామిని సాభిప్రాయచేష్టను (సీమంతావరణము) సల్పెను గావున సూక్ష్మాలంకారము.

### 85. పిహితాలఙ్కారః.

పిహితం పరవృత్తాన్తజ్ఞాతుస్సాకూతచేష్టితం, 151
ప్రియే గృహాగతే ప్రాతః కాన్తా తల్పమకల్పయత్.

పిహితం లక్షయతి—పిహితమితి. పరవృత్తాన్తజ్ఞాతుః పరకీయవృత్తాన్తజ్ఞస్య సాకూతచేష్టితం సాభిప్రాయచేష్టావిశేషః పిహితమిత్యుచ్యతే, పరవృత్తాన్తం తదీయలక్షణైః జ్ఞాత్వా కణ్ఠతోఽనుద్ఘాట్యైవ స్వస్య తదభిజ్ఞతాస్తీత్యభిప్రాయగర్భః ఇతరజనచేష్టావిశేషః పిహితమిత్యుచ్యతే ఉదాహరతి. ప్రియ ఇతి. ప్రియే కాన్తే ప్రాతః ప్రాతఃకాలే గృహాగతే స్వగృహం ప్రత్యాగతే సతి కాన్తా తత్ప్రియా తల్పం శయ్యాం అకల్పయత్, ఆస్తరణాదినా సజ్జీకృతవతీత్యర్థః, రాత్రౌ సపత్నీగృహే యథేష్టవిహారేణ జాగరణం కృత్వా ప్రాతఃకాలే ప్రియే స్వకీయగృహం ప్రత్యాగతే సతి తద్గతకుఙ్కుమాదిచిహ్నైస్తదీయవృత్తాన్తం జ్ఞాత్వా గామ్భీర్యాత్కణ్ఠతస్తమనుద్ఘాట్యైవ రాత్రౌ మత్సపత్నీగృహే జాగరణాచ్ఛ్రాన్తోసి అతోఽస్యాం శయ్యాయాం సుఖం శేష్వేత్యభిప్రాయేణేయం తల్పకల్పనచేష్టేతి భవతి పిహితమ్.

పరవృత్తాంతము నెఱిఁగిన వ్యక్తియొక్క సాభిప్రాయచేష్టనము పిహిత మనంబడును.

ఉ. ప్రియుఁడు ప్రాతఃకాలమున నిల్లు చేరఁగనే భార్య ప్రక్క వేసెను.

ప్రియుఁడు మఱియొక స్త్రీతో రాత్రియంతయు క్రీడించి వచ్చెనని భార్య తెలిసి పాపము! రాత్రియంతయు నిద్రలేక యలసియున్నాఁడు నిద్రించుఁగాక యనునభిప్రాయముతోఁ బ్రక్క వేసెను. ప్రియవృత్తాంత జ్ఞాత్రి

యయిన భార్య సాభిప్రాయముగ శయ్యను వేసినది. కనుక పిహితాలంకారము. అయినను దీనికిని సూక్ష్మాలంకారమునకును భేదమేమి? అని శంక రావచ్చును. సూక్ష్మాలంకారములోఁ బరభావము నెఱిఁగి సాభిప్రాయ చేష్టితముచేత నుత్తరము సమర్థింపఁబడును. పిహితాలంకారములో సాభిప్రాయచేష్టితముచేతఁ బరునిభావము ప్రకాశము చేయఁబడును. ఇదియే భేదము.

## 86. వ్యాజోక్త్యలఙ్కారః.

వ్యాజోక్తిరన్యహేతూక్త్యా యదాకారస్య గోపనమ్ 152
సఖి పశ్య గృహారామపరాగైరస్మి ధూసరా,

వ్యాజోక్తిం లక్షయతి. వ్యాజోక్తిరితి. అన్యహేతూక్త్యా హేత్వన్తరకథనేన ఆకారగోపనం స్వీయవిలక్షణాకారనిగూహనమితి యత్సా వ్యాజోక్తిః, యత్ర కేనచిన్నిపుణేన గోప్యహేతుకృతమాకారవైలక్షణ్యం హేత్వన్తరకల్పనేన నిగూహ్యతే తత్ర వ్యాజోక్తిరితి నిష్కర్షః, ఉదాహరతి. సఖీతి చౌర్యకృతరతికాలే భూతలలుఠనలగ్నధూళిధూసరితస్వాఙ్గవికారః సఖ్యా మావిజ్ఞాయి-ఇతి హేత్వన్తరకథనేన తద్గోపనం కుర్వత్యాః కస్యాశ్చిదిదం వచనం, హే సఖి అహం గృహారామపరాగైః గృహోపవనపుష్పరేణుభిః ధూసరా ధూసరవర్ణా కృతాస్మి మాం పశ్య. అత్ర చౌర్యకృతసురతహేతుకం స్వాంగవైవర్ణ్య మారామవిహారకాలీనపుష్పపరాగరూపహేత్వన్తరకల్పనేనాచ్ఛాదితమితి భవతి వ్యాజోక్తిః.

హేత్వంతరముచెప్పి, యాకారగోపనము చేయుట వ్యాజోక్తి యనఁబడును.

వ్యాజోక్తియనఁ గపటవాక్యమని యర్థము. నిజమును దాఁచుటకై యసత్యహేతువు చెప్పుట వ్యాజోక్తి యని చెప్పఁజనును.

ఉ. ఓసఖీ! గృహారామమునందలి పుష్పరజము దేహమునిండఁ బడి ధూసరవర్ణము గలదాననైతిని.

ఒకస్త్రీ జారపురుషునితోఁ గ్రీడించుకాలమున భూమిమీఁదఁ బొరలాడుటవలన నామెకు నొడలినిండ దుమ్మంటినది. తాను బొరలాడినందున, దుమ్మంటినసంగతి కప్పిపెట్టుటకై తనభూసరత్వమునకు వేఱొక కారణము (గృహారామపరాగము పడుట)ను జెప్పినది కావున వ్యాజోక్త్యలంకారము.

## 87. గూఢోక్త్యలఙ్కారః.

గూఢోక్తిరన్యోద్దేశ్యా గీర్యదన్యం ప్రతి కథ్యతే. 153
వృషాఽపేహి పరక్షేత్రాదాయాతి క్షేత్రపాలకః,

గూఢోక్తిం లక్షయతి. గూఢోక్తిరితి. అన్యః ఉద్దేశ్యో యస్యాస్సా అన్యం ప్రతి వక్తవ్యేత్యర్థః. గీర్వాక్యం అన్యముద్దిశ్య కం కంచిదప్రకృతం ప్రతి పద్యత ఇతి యత్ సా గూఢోక్తిః, ఇదముద్దిశ్య కించిద్వస్తువర్ణ్యం తద్గోప్యం కర్తైర్నా విజ్ఞాయీతి తదేవ వాక్యం తదన్యమప్రకృతముద్దిశ్య శ్లేషభఙ్గ్యా కథ్యతే చేత్సా గూఢోక్తిరితి నిష్కర్షః ఉదాహరతి. వృషేతి. కస్మింశ్చిత్కాముకే పరకళత్రముపభుఞ్జానే సతి తత్పత్యురాగమనం దూరతో దృష్ట్వా కాచిదాహ, హే విట త్వం పరకళత్రముత్సృజ్యాపగచ్ఛ, తత్పతిరయమాయాతీతి సాక్షాదుక్త్యా తటస్థానాం ప్రకాశస్స్యాదితి మనసి కృత్వా తదన్యం పరక్షేత్రస్య భక్షకం సమీపస్థం కంచిద్వృషభముద్దిశ్య తద్రహస్యస్థలసమీపస్థాయా దూత్యా ఇయముక్తిః, హే వృష బలీవర్ద పరక్షేత్రాత్పరకీయసస్యభూమేః పరకళత్రాచ్చ త్వమపేహ్యపసర, కుతః? క్షేత్రపాలకః సస్యభూమీశ్వరః కళత్రస్వామీ చ ఆయాత్యాగచ్ఛతి, అత్ర శ్లేష భఙ్గ్యా గూఢమిమమర్థం కాముకో జానీయాన్నాన్య ఇత్యాశయేన తం ప్రతి సాక్షాదనుక్త్వా తదుద్దేశ్యకమేవ వాక్యమిదం తటస్థవంచనార్థమన్యం ప్రతి కథితమితి భవతి గూఢోక్తిః.

ఒకవిషయ మొకరికిఁ జెప్పఁదలచి యది దగ్గఱను జుట్టుపట్లను నుండువారికిఁ దెలియకుండులాగున నన్యుని సంబోధించి గూఢముగాఁ జెప్పుట గూఢోక్తి యనంబడును.

ఉ. ఓవృషభమా! క్షేత్రపాలకుఁడు వచ్చుచున్నాఁడు. దూరముగాఁ బొమ్ము.

పరదారతోఁ గ్రీడించుచున్న యొక కాముకునిఁగూర్చి చెప్పఁదలఁచిన మాట లివి. కాముకునికిఁ జెప్పక యితరుల పొలములో మేయుచు సమీపముననున్న యెద్దును సంబోధించి చెప్పెను. "ఓకాముకుఁడా! లేచి పొమ్ము. నీవిటకత్తెయొక్క భర్త వచ్చుచున్నాఁడు" అని పైమాటల కర్థము. ఇట్లు చెప్పినచో వినువారి కందఱకుఁ దెలియు నని యెద్దును సంబోధించి గూఢముగాఁ జెప్పెను. కనుక గూఢోక్త్యలంకారము. క్షేత్రమనఁగాఁ గళత్రమనికూడ నర్థము కలదు.

## 83. విపృతోక్త్యలఙ్కారః.

విపృతోక్తిశ్శ్లిష్టగుప్తం కవినాఽఽవిష్కృతం యది. 154
వృషాఽపేహి పరక్షేత్రాదితి వక్తి ససూచనమ్,

విపృతోక్తిం లక్షయతి. విపృతోక్తిరితి. శ్లిష్టగుప్తముక్తరీత్యాశ్లేషనిగూహితం వస్తు కవినా ఆవిష్కృతం స్పష్టీకృతం యది తదా విపృతోక్తిః. ఉదాహరతి. వృషేతి. హేవృష త్వం పరక్షేత్రాదపేహి అపసర ఇతి ససూచనం కాముకస్య ప్రకాశనం యథాస్యాత్ తథా వక్తి వదతి తద్భర్త్రాగమనాత్పా(?)గేవ త్వమపసరేతి తత్సహచరః కశ్చిత్తముద్దిశ్య హితమపదిశతీత్యర్థః, అత్ర శ్లేషగుప్తార్థస్య కవినైవ ససూచనమితి స్పష్టీకృతత్వాద్భవతి విపృతోక్తిః.

శ్లిష్టగుప్తమైనదానినిఁ గవి బయల్పఱచెనేని విపృతోక్త్యలంకారమగును.

శ్లిష్టగుప్తమనఁగా శ్లేషయుక్తమైనదియు గుప్తమైనదియు ననియర్థము. దాని నెటులేనిఁ గవి బయల్పఱచుట విపృతోక్తి యనంబడును.

ఉ. ఓవృషభమా! పరక్షేత్రమునుండి దూరముగాఁ బొమ్ము, క్షేత్రపాలకుఁడు వచ్చుచున్నాఁడని ససూచనముగా నతఁడు చెప్పెను.

ఇవి కవిమాటలు. ససూచనముగా ననుటచేత గుట్టుబయలగుచున్నది. "ఓవృషభమా......న్నాడు"అను మాటలలో సూచ్యార్థ మొకటి యున్నదని తెలియుచున్నది. కనుక వివృతోక్త్యలంకారము.

## 89. యుక్త్యలఙ్కారః.

యుక్తిః పరాతిసంధానం క్రియయా మర్మగుప్తయే. 155
త్వామాలిఖన్తీ దృష్ట్వాన్యాం ధనుః పౌష్పం కరేఽలిఖత్,

యుక్తిం లక్షయతి. యుక్తిరితి. మర్మగుప్తయే స్వరహస్యగోపనాయ క్రియయా స్వమర్మచ్ఛాదకభ్రమసంపాదకక్రియావ్యాజేన పరాతిసంధానమనాప్తపురుషవఞ్చనం యుక్తిరిత్యుచ్యతే. 'వ్యళీకమతిసంధాన'మిత్యమరః. అతిరహస్యే కర్మణి ప్రవృత్తేన కేనచిత్స్వరహస్యప్రకాశభీరుణా మధ్యే కస్మిన్నప్యనాప్తే సమాగతే స్వమర్మప్రకాశో మాభూదితి కయాచిత్క్రియయా తస్య భ్రాన్తిం సంపాద్య యత్ర వఞ్చనం క్రియతే తత్రయుక్తిరితి నిష్కర్షః, ఉదాహరతి. త్వామితి. విరహాతురాం నాయికాముపేక్షమాణం నాయకముద్దిశ్య సఖీవచనమిదం, హేనాయక త్వత్ప్రియా త్వామాలిఖన్తీ వినోదార్థం త్వత్ప్రతికృతిం పటాదౌ లిఖన్తీ సతీ అన్యామనాప్తాం కాఞ్చిద్దృష్ట్వా కరే పౌష్పం ధనుః మన్మథచాపమలిఖత్ తల్లేఖనేన హేతునా ఇయం మన్మథం లిఖతీతి తస్యా భ్రమం నిష్పాద్య స్వకీయప్రియవిషయాం రతిం కామనామాచ్ఛాదితవతీత్యర్థః అత్ర రహస్యనిగూహనాయ పౌష్పధనుర్నిర్మాణక్రియయా తటస్థాయాః వఞ్చనం కృతమితి భవతి యుక్తిః.

మర్మమును గుప్తముగా నుంచుటకై యేదో యొకపనిచే నితరులను వంచించుట యుక్తి యనంబడును.

ఉ. ఓనాయకుఁడా! నీప్రతిమను జిత్రించుచున్న నీ ప్రియురాలు, స్వసఖీభిన్నయైనస్త్రీ తనసమీపమునకు రాఁగానే ప్రతిమయొక్క హస్తమునఁ బుష్పధనుస్సు లిఖించెను.

దూతిక నాయకునికిఁ జెప్పినమాట లివి.

మఱియొకస్త్రీ తనదగ్గఱకు వచ్చినప్పుడు ప్రతిమను జూచి నాయకుని ప్రతిమను గీయుచున్నదని తెలిసికొనునేమో యని యనుమానపడి యావిషయమును గప్పి పెట్టుటకై ప్రతిమచేతిలోఁ బుష్పధనుస్సు లిఖించెను. అంతఁ బ్రతిమకు మన్మథలక్షణము లేర్పడెను. ఆస్త్రీ ప్రతిమను జూచి మన్మథుఁ డనుకొనవలయునుగాని నాయకుఁ డనుకొనుటకు వీలులేదు. ఏల యనఁగా, మనుష్యునికిఁ బుష్పధను స్సుండదు. అది మన్మథునికిమాత్రమే యుండును.

నాయకునియందలి యనురాగమును గోప్యముగా నుంచుటకు నాయిక పుష్పధనుస్సును లిఖించుట యను పనిచేత స్త్రీని వంచించినది. కనుక యుక్త్యలంకారము.

## 90. లోకోక్త్యలఙ్కారః.

లోకప్రవాదానుకృతిర్లోకోక్తిరితి కథ్యతే. 156
సహస్వ కతిచిన్మాసాన్మీలయిత్వా విలోచనే,

లోకోక్తిం లక్షయతి. లోకేతి. లోకప్రవాదస్య లౌకికసంభాషణస్యానుకృతిరనుకరణం. తదనుకరణాలాప ఇతి యావత్, సా లోకోక్తి రితి కథ్యత ఇత్యర్థః. ఉదాహరతి. సహస్వేతి. సుదూరవర్తిభర్తృకాం తద్దర్శనోత్సుకాం నాయికాముద్దిశ్య కస్యాశ్చిత్సఖ్యా ఇయముక్తిః. హేసఖి విలోచనే నేత్రే మీలయిత్వా నిమీల్య కతిచిత్త్రిచతురాన్మాసాన్ సహస్వ తత స్తవప్రియః క్షేమేణాగమిష్యతీతి భావః. అత్ర మీలయిత్వా విలోచనే ఇతి లోకసంభాషణానుకరణాల్లోకోక్తిః.

లోకోక్తులను జెప్పినచో లోకోక్త్యలంకార మగును.

ఉ. మూఁడునాలుగు నెలలు కన్నులు మూసికొనియుండుము.

కన్నులు మూసికొనియుండుమనుట లోకోక్తి. కన్నులు మూసి కొమ్మనఁగా నిజముగా రెండుకన్నులు మూసికొని యంధత్వమును బొందుమని యర్థముకాదు. ఓపికతో నుండు మని యర్థము.

## 91. ఛేకోక్త్యలఙ్కారః.

ఛేకోక్తిర్యత్ర లోకోక్తిస్స్యాదర్థాంతరగర్భితా. 157
భుజఙ్గ ఏవ జానీతే భుజఙ్గచరణం సఖే,

అథ ఛేకోక్తిం లక్షయతి. ఛేకోక్తిరితి. యత్ర లోకోక్తిరర్థాన్తరగర్భితా స్యాత్తత్ర ఛేకోక్తిః. యత్ర లోకవాదానుకారి వాక్యమేవ అర్థాన్తరగర్భితాకారేణ ప్రయుజ్యతే తత్ర ఛేకోక్తిరితి నిష్కర్షః. ఉదాహరతి. భుజఙ్గఏవేతి. కేనచి త్కస్యచిద్వృత్తాన్తే పృష్టే సతి స్వయమజానన్నివ స్వసమీపవర్తినం కఞ్చిన్నిర్దిశ్య అయమేవ తద్వృత్తాన్తం జానాతీతి యస్సోపహాసం బ్రూతే తస్యోక్తిరియం, హేసఖే భుజఙ్గ ఏవ సర్ప ఏవ భుజఙ్గచరణం సర్పపాదం జానాతి, న కోప్యన్యస్తత్పదం వేత్తి, అతోయమేవ ధనార్జనాదౌ తత్సమాచారిత్వాత్తద్వృత్తాన్తమపి జానాతీతి లోకప్రవాదాభిప్రాయే సతి భుజఙ్గశబ్దస్య విటవాచిత్వాత్సచాయం చ ద్వావపి విటావతస్తదీయవ్యభిచారాది రహస్యం సర్వమప్యయమేవ వేత్తీత్యర్థాన్తరగర్భితేయం లోకోక్తిర్భవతి.

లోకోక్తి యర్థాంతర గర్భితమై యుండునేని ఛేకోక్త్యలంకారమగును.

అనఁగా నంతరార్థము లోకోక్తిగా నుండినయెడల ఛేకోక్తి యగునని తాత్పర్యము.

ఉ. పాముకాళ్లు పామే యెఱుఁగును.

"అహేః పాదానహిరేవ వేత్తి" యను సంస్కృతలోకోక్తి కిది తెలుఁగు. రామునివృత్తాంతము రంగడు గోవిందు నడుగఁగా దగ్గఱనున్న గోపాలునిఁ జూపి "పాముకాళ్లు పామే యెఱుఁగును" అని గోవిందుఁడు రంగనికిఁ జెప్పెను. ఇట్లు చెప్పుటలో గోవిందుని యభిప్రాయమేమి?

రామునివృత్తాంతము గోపాలునికిఁ దప్ప మఱియొకనికిఁ దెలియదని గోవిందుని యభిప్రాయము. ధనార్జనాది విషయములయందు రామగోపాలు

లిద్దఱు కలిసి పనిచేయుదురనియు, వారిద్దఱి వృత్తాంతము వారికే తెలియవలయునుగాని మఱియొకరికిఁ దెలియదనియు నభిప్రాయము పైలోకోక్తిలో గర్భితమై యున్నది. లోకవిదితములైన ధనార్జనాది విషయములలోనే కాక విటవ్యాపారమునందును సహచారు లని మర్మప్రకాశనముకూడఁ బైలోకోక్తిచే గర్భీకృతము. కావున ఛేకోక్త్యలంకారము. పైనుదాహరింపఁబడినది సంస్కృతలోకోక్తి. మఱియొక తెలుఁగు లోకోక్తి యుదాహరింపఁబడియెడిని.

ఉ. ఏ పుట్టలో నే పామున్నదో.

రామావధానులను నిరసించుచుండిన కృష్ణశాస్త్రులను జూచి భీమాచార్యు లీపైలోకోక్తి వచించిరి. రామావధానులుకూడ విద్వాంసుఁడై యుండవచ్చుననియు నెవరిశక్తి యెంతయో, యెవరి కేశక్తియున్నదో తెలిసికొనుటకు వీలులేదనియు భీమాచార్యుల యభిప్రాయము. ఈయభిప్రాయమా లోకోక్తియందు గర్భితమై యున్నది కావున ఛేకోక్త్యలంకారము.

## 92. వక్రోక్త్యలఙ్కారః.

వక్రోక్తిశ్శ్లేషకాకుభ్యామపరార్థప్రకల్పనమ్, 158
ముఞ్చ మానం దినం ప్రాప్తం నేహ నన్దీ హరాన్తికే,

వక్రోక్తిం లక్షయతి వక్రోక్తిరితి. శ్లేషేణ కాక్వా వా అపరార్థప్రకల్పనం 'వక్త్రభిప్రేతాదన్యార్థే వాక్యతాత్పర్యకల్పనం వక్రోక్తిః. కేనచిదృజుబుద్ధ్యైవ వాక్యే ప్రయుక్తే సతి కోపాదివశాదన్యేన శ్లేషేణ కాక్వావా తద్వచనస్యార్థాంతరం కల్పయిత్వా యత్ర వక్రభాషణం క్రియతే తత్ర వక్రోక్తిరితి నిష్కర్షః, ఆద్యాముదాహరతి. ముఞ్చేతి. స్వస్య అన్యాసంగాది కృత కోపవశేన సురతసుఖపరాఙ్ముఖీం కాఞ్చిన్నాయికాముద్దిశ్య కశ్చిన్నాయకః ప్రాహ. ముఞ్చేతి. హేప్రియే దినమహః ప్రాప్తం ప్రభాత సమయః ప్రాప్త ఇత్యర్థః. అతో మానం కోపం ముఞ్చ త్యజేత్యేవమృజుమ

తినా నాయకేన వాక్యే ప్రయుక్తే సతి కోపవశాన్నాయికాస్య వాక్యస్యా న్యార్థం ప్రకల్ప్య వక్రోక్త్యోత్తరమాహ. నేతి. హేశఠ ఇహ మన్నికటే నన్దీ నన్దికేశ్వరః న విద్యతే, కింతు హరాన్తికే శివసన్నిధౌ వర్తతే, అతః ప్రాప్తం నన్దినం మాముఞ్చేత్యేవం కథం కథ్యత ఇత్యర్థః. తథా చాన్యాసంగపరవశేన త్వయోన్మత్తేనైవం న ప్రలపితవ్యమితి భావః. అత్ర కాల విలమ్బహేతుం మానం విసృజేత్యర్థపరస్య నాయకవాక్యస్య శబ్దశ్లేషేణ ప్రాప్తం నన్దినం నత్యజేత్యర్థాంతరకల్పనాద్భవత్యాద్యా వక్రోక్తిః. ఏవం ద్వితీయా వ్యాహ్యా.

శ్లేషముచేతఁగాని కాకుస్వరముచేతఁగాని యర్థాంతరము కల్పించిన యెడల వక్రోక్త్యలంకారమగును.

ఉ. సూరకవి—వేలుపెవ్వఁడు? సోముఁడు. చంద్రుఁడా యేమి? కాఁడు. శివుఁడు.

ఇద్దఱు మిత్రులు ముచ్చటలాడుచున్నారు. ఒకఁడు సూరకవి వేలు పెవ్వఁడని యడిగెను. వాఁడు సోముఁడని బదులు చెప్పెను. సోముఁడనఁగాఁ జంద్రుఁడని యర్థముకలదు. కావునఁ జంద్రుఁడాయని యతఁడు మరలఁ బ్రశ్నించెను. చంద్రుఁడు కాఁడు శివుఁడని వాఁడు మరలఁ బ్రత్యుత్తర మిచ్చెను. ఇందులో సోముఁడను శబ్దమునకు శ్లేషవిధముచేత రెండర్థములు కలవు. అందువలనఁ జంద్రుఁడా యని యర్థాంతరము కల్పింపఁబడినది. కావున వక్రోక్త్యలంకారము.

ఉ. ఓసీ! కన్నులు కలఁగినవే. కన్నులు కలుగఁబట్టియే మీరు చూడఁ గలిగినది.

కలఁగు, కలుగు భిన్నములైనను మాటలాడునప్పుడు భేదము తెలియదు గాన నీయుదాహరణము చెప్పఁబడెను.

ఉ. ఏమే! వంటయింటిలో నేమిచేయుచున్నావు, వండుకొన్నాను. మీరుతిందురు! నాకిప్పుడు తీఱదు.

ఇది భార్యాభర్తలకు జరిగిన సంభాషణము. నేను శయనించినానను నభిప్రాయముతో భర్త వచింపఁగా "పండుకొను" అనుదానికి "ఫలముకొను" అని యర్థాంతరము నూహ చేసి " మీరు తిందురు" అని భార్యచెప్పినది. ఇచ్చట శ్లేషము చేత నర్థాంతరకల్పనము.

ఇఁకఁ గాకుస్వరము చేత నర్థాంతరకల్పనమున కుదాహరణము.

ఉ. ఓ ప్రియురాలా! అవిచార్యముగా నీ కీ కోప ముచితముకాదని ప్రార్థింపఁబడిన యొక కాంత, ఉచితముకాదు లెమ్మని మాలతోఁ గాంతునిఁ గొట్టెను. ఉచితముకాదు లెమ్మని నప్పుడు స్వరవికారముచేత నుచితమే వని యర్థాంతరము స్ఫురించుచున్నది. కనుక వక్రోక్త్యలంకారము.

ఉ. నాయనా! నాకుఁ బావురాలు కొనిపెట్టవే. ఆడుకోవలయును. అని విద్యార్థి తండ్రి నడిగెను. తండ్రి పావురాలా! కొనిపెట్టెదను లెమ్మని వీఁపుమీఁద నంటఁ జఱచెను.

"పావురాలా! కొనిపెట్టెదను లెమ్ము" అను తండ్రి మాటలకు స్వరభేదముచేత "కొనిపెట్టెదను" అని యర్థాంతరము గోచరమగుచున్నది. కాకు స్వరముచేత నర్థాంతరము కల్పింపఁబడినది కనుక వక్రోక్త్యలంకారము.

ఇచ్చట సంస్కృతోదాహరణములను దెలుఁగులోఁ జెప్పుటకు వీలు లేనందునఁ గ్రొత్తయుదాహరణములు వ్రాయంబడినవి.

## 93. స్వభావోక్త్యలఙ్కారః.

స్వభావోక్తి స్స్వభావస్య జాత్యాదిస్థస్య వర్ణనమ్. 159
కురఙ్గైరుత్తరఙ్గాక్షైః స్తబ్ధకర్ణైరుదీక్షితమ్,

స్వభావోక్తిం లక్షయతి. స్వభావోక్తిరితి. జాత్యాదిస్థస్య కురఙ్గత్వాది జాతౌ వర్తమానస్య, అత్రాదిశబ్దేన క్రియాదిః గృహ్యతే, స్వభావస్య వర్ణనం యది తదా స్వభావోక్తిరిత్యుచ్యతే. యత్ర యథార్థవస్తువర్ణనం చారు యథాతథా క్రియతే తత్ర స్వభావోక్తిర్నామాలంకార ఇతి నిష్కర్షః.

ఉదాహరతి. కురఙ్గైరితి. ఉత్తరఙ్గాక్షైః ఉద్గతతరఙ్గలోచనైరతిచఞ్చలలోచనైరిత్యర్థః. స్తబ్ధకర్ణైరచాఞ్చల్యం యథా తథోర్ధ్వప్రసారితకర్ణైరిత్యర్థః. కురఙ్గైరుదీక్షితం దృష్టం వ్యాధార్దితా ఏవం దదృశురిత్యర్థః. అత్ర చారు యథాతథా వ్యాధాదిదర్శనరూపః కురఙ్గత్వజాతిస్వభావో వర్ణిత ఇతిభవతి స్వభావోక్తిః.

జాతి గుణాదులయందున్న స్వభావమును వర్ణింతుమేని స్వభావోక్త్యలంకారమగును.

ఉ. తరంగాయమాణములైన కన్నులు గలవియై స్తబ్ధకర్ణములు గలవియై జింకలు చూచెను. జింకలు చూచునప్పటి స్థితి స్వాభావికముగ వర్ణింపబడినది కనుక స్వభావోక్త్యలంకారము.

## 94. భావికాలఙ్కారః.

భావికం భూతభావ్యర్థసాక్షాత్కారస్య వర్ణనమ్. 160
అహం విలోకయే ద్యాపి యుధ్యన్తేఽత్ర సురాసురాః,

అథ భావికం లక్షయతి. భావికమితి. భూతభావ్యర్థ సాక్షాత్కారస్య గతార్థస్య భవిష్యదర్థస్య చ యస్సాక్షాత్కారస్తస్య వర్ణనం యత్తద్భావికమిత్యుచ్యతే. యత్రాతీతానాగతే ప్రత్యక్షత్వేన వర్ణ్యేతే తత్ర ద్వివిధో భావికాలంకార ఇతి నిష్కర్షః. తత్రాద్యముదాహరతి. అహమితి. సురాసురాః దేవదానవాః అత్ర ప్రదేశే యుధ్యన్తే యుద్ధం కుర్వన్తి అహమద్యాపి విలోకయే, అత్ర దేవదానవయుద్ధస్యాతీతస్య ప్రత్యక్షత్వేన వర్ణితత్వాద్భావికాలంకారో భవతి. ఏవం ద్వితీయమప్యూహ్యమ్.

జరిగినవి, జరుగఁబోవునవి, యిప్పుడు జరుగుచున్నట్లు వర్ణించితిమేని భావికాలంకారము.

ఉ. సురాసురు లల్లదె యుద్ధము చేయుచున్నారు. నేను జూచుచున్నాఁడను.

సురాసురుల యుద్ధము జరిగి యుగములు గడచినప్పటికి నిప్పుడు జరుగుచున్నట్లు చెప్పినాఁడు గనుక భావికాలంకారము. దీనిచే స్థానభీషణత్వ మును భావింపవచ్చును.

కవులు, చరిత్రకారులు వర్ణించునప్పుడు వెనుక జరిగినవి, ముందు జరుగునవి ప్రత్యక్షముగఁ గనులయెదుటఁ దోచుచున్నట్లు వర్ణింతురు. అస్థల ములందెల్ల భావికాలంకారమే యున్నదని యెఱుఁగఁ దగును.

తైమూరు ఢిల్లీపట్టణవీథులను రక్తమయము కావించుచున్నాఁడు. ఎల్లెడ నాక్రందనధ్వనులు వినవచ్చుచున్నవి. గృహోపరిభాగంబుల నగ్ని జ్వాలలు చెలరేఁగుచున్నవి.

తైమూరుచేసిన ఘోరకృత్యములు ప్రత్యక్షముగ జరిగినట్లు చరిత్ర కారుఁడు చెప్పెను. శ్రోత తనయెదుట నున్నాఁడని యతఁడు భావించి చెప్పెను. ఈవర్ణనము చదువువారికి మనస్సులలో ఢిల్లీపట్టణమును తైమూ రును సాక్షాత్కరింతురు. భావనాప్రపంచమునకుఁ బరివర్తనమునొంది చదు వరులు నెత్తురుమడుగులను, నగ్నిజ్వాలలను, మనోనేత్రముతోఁ జూచు చుందురు. ఆక్రందనధ్వనులను జ్ఞానకర్ణముతో వినుచుందురు.

## 95. ఉదాత్తాలఙ్కారః.

ఉదాత్తమృద్ధిశ్చరితం శ్లాఘ్యం చాన్యోపలక్షణమ్. 161
సానౌ యత్రాభవద్యుద్ధం తద్ధూర్జటికిరీటినోః,

అథోదాత్తం లక్షయతి. ఉదాత్తమితి. శ్లాఘ్యం శ్లాఘార్హం బుద్ధిస్స మృద్ధిమచ్చ చరితం కాకవద్దేవదత్తగృహమిత్యాదిపద్వాచ్యోపలక్షణం సద్వ ర్ణ్యతే యది తదుదాత్తమిత్యుచ్యతే. ఉదాహరతి. సానావితి. ధూర్జటింప్రతి కస్యచిదిదంవచనం, అత్ర శౌర్యాదిసమృద్ధిమచ్ఛివార్జున యుద్ధరూపచరితం సానురూపవాచ్యార్థస్య ఉపలక్షణం సద్వర్ణితమితి భవత్యుదాత్తాలఙ్కారః.

సమృద్ధిని వర్ణించినను, వర్ణ్యమునకు మహాపురుషశ్లాఘ్యచరిత మంగ ముగా (ఉపలక్షణముగా) వర్ణించినను నుదాత్తాలంకారమగును.

సమృద్ధికుదాహరణము:— రత్నస్తంభములయందుఁ బ్రవిష్టములైన ప్రతిబింబసమూహములచే నావరింపఁబడియున్న రావణుని హనుమంతుఁడు కష్టముమీఁదఁ దెలిసికొనెను.

రావణుని దేహము లెక్కలేని రత్నస్తంభములయందుఁ బ్రతిఫలించిన దనియుఁ బ్రతిబింబ మేదో రావణుఁ డెవఁడో తెలిసికొనుటకు వీలులేకహను మంతుఁడు కష్టపడెననియు నర్థము.

ఇచట రావణుని యైశ్వర్య సమృద్ధి మనోహరముగఁ గవి వర్ణించెను గనుక నుదాత్తాలంకారము.

అన్యోపలక్షణమైన శ్లాఘ్యచరితము (మహాపురుషచరితము) న కుదా హరణము:—ఏపర్వతశిఖరమునందు శివునికిని అర్జునునికిని యుద్ధము జరిగె నో యది యిది.

ఇందు వర్ణ్యము హిమాచలము. ధూర్జటి కిరీటుల చరిత మిచ్చటనంగ ముగా వర్ణింపఁబడినది. ఈవర్ణనము వర్ణ్యమున కుత్కర్షాపాదకము.

## 96. అత్యుక్త్యలఙ్కారః.

అత్యుక్తిరద్భుతా తథ్య శౌర్యౌదార్యాది వర్ణనమ్. 162
త్వయి దాతరి రాజేన్ద్ర యాచకాః కల్పశాఖినః,

అత్యుక్తిం లక్షయతి. అత్యుక్తిరితి. అద్భుతాతథ్యశౌర్యౌదార్యాది వర్ణనమాశ్చర్యకరమిథ్యాభూతశౌర్యౌదార్యాదిగుణవర్ణనం యది తదా త్యుక్తిరిత్యుచ్యతే. ఉదాహరతి. త్వయీతి, హేరాజేన్ద్ర త్వయి దాతరి సక లాభీష్టప్రదే సతి యాచకాః అర్థినః కల్పశాఖినస్సురతరవోఽభవన్ త్వద్ద త్తాపరిమితధనాదిపరిపూర్ణాస్సంతః యాచకా అపి స్వార్థిభ్యోఽభీష్టాని దదురి త్యర్థః. అత్ర రాజదానస్య యాచకాః కల్పశాఖిన ఇత్యుక్త్యాఽపరిమితత్వం

ప్రతిపాదితమతోద్భుతత్వం మిథ్యాభూతత్వం చ, తథా చాద్భుత మిథ్యాభూతదానగుణో వర్ణితఇతి భవత్యత్యుక్త్యలంకారః.

అద్భుతమును, మిథ్యారూపమునైన శౌర్యాదార్యాదివర్ణన మత్యుక్తి యనంబడును.

ఉ. ఓరాజా! నీవు దాతవై యుండఁగా, యాచకులు కల్పవృక్షములగుచున్నారు.

ఇది దానవర్ణనము. అద్భుతముగా నున్నది. మఱియు మిథ్యారూపముగా నున్నది. ఏలనఁగా యాచకులు కల్పవృక్షములు కాలేరు.

## 97. నిరుక్త్యలఙ్కారః.

నిరుక్తిర్యోగతో నామ్నా మన్యార్థత్వప్రకల్పనమ్. 163
ఈదృశైశ్చరితైర్జానే సత్యం దోషాకరో భవాన్,

నిరుక్తిం లక్షయతి. నిరుక్తిరితి. యోగతః అవయవశక్తివశాత్ నామ్నాం దోషాకరాది నామధేయానాం అన్యార్థత్వప్రకల్పనం యది తదా నిరుక్తిరిత్యుచ్యతే. ఉదాహరతి. ఈదృశైరితి చన్ద్రోపాలమ్భనపరం విరహిణ్యా వచనమిదం, హేచన్ద్ర ఈదృశైరీదృగ్విధైశ్చరితైర్నిర్నిమిత్త విరహిణీ పీడనాది దుశ్చరితైర్హేతుభిః భవాన్ సత్యం యథార్థం దోషాకరః దోషాణామాకరఇతి యథార్థనామక ఇత్యహం జానే నిశ్చినోమి. అత్ర దోషాం రాత్రిం కరోతీతి వ్యుత్పత్త్యా నిశాకరార్థకస్య దోషాకరశబ్దస్య దోషాణామాకరఇతి వ్యుత్పత్తిబలేనాన్యార్థకల్పనాన్నిరుక్తిః.

యోగమువలన (వ్యుత్పత్తివలన) నామముల కన్యార్థము కల్పించితి మేని నిరుక్త్యలంకారము.

ఉ. ఓ చంద్రుఁడా! ఇవ్విధమైన నీచరితములవలనఁ దెలిసికొనుచున్నాను. నీవు నిజముగా దోషాకరుఁడవు.

విరహిణియైన స్త్రీ చంద్రునిఁగూర్చి చెప్పినమాట లివి. దోషాకర శబ్దమునకు దోషను (రాత్రిని) జేయువాఁడని ప్రసిద్ధార్థముండఁగా యోగము వలన దోషముల కాకరుఁడని యన్యార్థము కల్పింపఁబడినది. కనుక నిరుక్త్యలంకారము.

## 93. ప్రతిషేధాలఙ్కారః.

ప్రతిషేధః ప్రసిద్ధస్య నిషేధస్యానువర్ణనమ్. 164
న ద్యూతమేతత్కితవ క్రీడనం నిశితైశ్శరైః,

ప్రతిషేధం లక్షయతి. ప్రతిషేధఇతి ప్రసిద్ధస్య నిర్జ్ఞాతస్య నిషేధస్య అనువర్ణనమనుభాషణం ప్రతిషేధః, యత్ర కథ్యమానో నిషేధః నిర్జ్ఞాతత్వేన స్వతోఽనుపయోగాదర్థాంతరగర్భతయా చమత్కారకారీ భవతి తత్ర ప్రతిషేధాలంకార ఇతి నిష్కర్షః. ఉదాహరతి. నేతి. యుద్ధరఙ్గే సన్నద్ధం శకునిముద్దిశ్య కస్యచిత్ సోపహాసవచనమిదం. హేకితవ ధూర్త శకునే ఏతత్పరిదృశ్యమానం యుద్ధకర్మ ద్యూతమక్షదేవనం న భవతి కింతు నిశితైస్తీక్ష్ణైః శరైః క్రీడనం విహారః, అత్ర యుద్ధస్య ద్యూతత్వనిషేధో జ్ఞాతఏవ తథాపి పునః కీర్త్యమానస్సన్ తవ ద్యూతకర్మణ్యేవ ప్రాగల్భ్యం న తు యుద్ధఇతి పరిహాసగర్భత్వేన చారుతా హేతుర్భవతీతి భవతి ప్రతిషేధాలంకారః, ఏతచ్చ కితవపదేన స్పష్టీకృతమ్.

చెప్పకుండఁగనే ప్రసిద్ధమయియున్న నిషేధమును మరలఁ జెప్పుట ప్రతిషేధ మనంబడును.

ఉ. ఓ ద్యూతకారుఁడా! ఇది జూదము కాదు. వాఁడిబాణముల తోడి ఖేలనము.

యుద్ధమునకు వచ్చిన జూదరునిఁజూచి శూరుఁడనెడి మాటలివి. "సులభముగా నాడుటకు జూద మనుకొనుచున్నావేమో! యుద్ధము జూదముకాదు. వాఁడిబాణములతో నాట" అనియర్థము. జూదరికి జూదము

నందేకాని యుద్ధమునఁ గౌశలము లేదని ధ్వని. జూదము యుద్ధముకాదను నిషేధ మిదివఱకే ప్రసిద్ధము. చెప్పవలసిన పనిలేదు. ఐనప్పటికిని "ఇది యుద్ధము. జూదము కాదు" అని స్పష్టముగా నిషేధమును జెప్పినాఁడు గనుకఁ బ్రతిషేధాలంకారము.

బాలుఁడు యుద్ధమునకుఁ బోవ నుంకించునేని "బాలకా! ఇదిబంతులాటకాదు. బాణములతోఁ బోరాటము." అని చెప్పుదుము. ఇట్టియుదాహరణముల నింక నూహింపవచ్చును.

## 99. విధ్యలఙ్కారః.

సిద్ధస్యైవ విధానం యత్తామాహుర్విధ్యలంకృతిమ్. 165
పఞ్చమోదఞ్చనే కాలే కోకిలః కోకిలో భవేత్,

విధిం లక్షయతి. సిద్ధస్యేతి, సిద్ధస్యైవ జ్ఞాతస్యైవ విధానమితి యత్తాం విధ్యలంకృతిమాహుః కథయన్తి, యత్ర విజ్ఞాతస్యైవ వస్తునో విధిరనుపయుక్తస్స న్నర్థాన్తరగర్భత్వేన చమత్కారహేతుర్భవతి తత్ర విధ్యలంకృతిరితి నిష్కర్షః. ఉదాహరతి. పఞ్చమేతి. పఞ్చమోదఞ్చనే పఞ్చమస్వరోత్పాదకే కాలే వసంతే కోకిలః పికః కోకిలో భవేత్, తదానీమేవ కోకిల ఇతి, వ్యపదేశార్హో భవేత్ న త్వితరకాలే తదా పఞ్చమస్వరోత్పత్త్యభావాదితి భావః. అత్ర కోకిలే కోకిలత్వే సిద్ధే తస్యైవ పునః విధానం నిరర్థకం సద్వసంత సమయే పఞ్చమస్వరశాలితయా సర్వజనహృద్యో భవతీత్యర్థాన్తరం గర్భీకరోతీతి భవతి విధిః.

సిద్ధమైనదానినే మరల విధించుట విధి నాఁ బరఁగును. నిర్ జ్ఞాతమైన దానిని మరల విధించుట యనుపయుక్తముగా నుండును. అయినను, అర్థాన్తర గర్భీకరణముచేతఁ దద్విధానము చారుతరముగా నుండవలయును. అప్పుడలంకార ముండును.

ఉ. పంచమస్వరావిష్కరణకాలమందుఁ గోకిల కోకిల యగును.

కోకిల యదివఱకే కోకిలయై యున్నది. కోకిలకు సిద్ధముగానున్న కోకిలత్వమును మరల విధించుట యనుపయుక్తముగాఁ గన్పట్టుచున్నదికాని, కోకిల పంచమస్వరశాలిత్వముచేతఁ గోకిల యగు నని యర్థము చేసికొనవలయును. కనుక, కోకిల వసంతకాలమునఁ గోకిల యగు నని కోకిలత్వపునర్విధానము మనోహరత్వమును బోధించును. కోకిలకుఁగోకిలత్వమువిధించుటవలన సకలజనహృదయంగమత్వము గర్భీకృత మైనది కనుక విధ్యలంకారము.

## 100. హేత్వలఙ్కారః.

హేతోర్హేతుమతా సార్ధం వర్ణనం హేతురుచ్యతే. 166
అసావుదేతి శీతాంశుర్మానభేదాయ సుభ్రువామ్,

హేతుం లక్షయతి. హేతోరితి హేతోః కారణస్య హేతుమతా కార్యేణ వర్ణనం సంబద్ధవర్ణనం యది తదా హేత్వలంకృతిరిత్యుచ్యతే. ఉదాహరతి. అసావితి. అసౌ శీతాంశుశ్చన్ద్రః సుభ్రువాం స్త్రీణాం మానభేదాయ కోపశమనాయ ఉదేతి, అత్ర విధూదయరూపహేతోర్మానభేదనరూపకార్యస్య చ సంబద్ధవర్ణనాద్భవతి హేతుః.

హేతువును, హేతుమంతముతోఁ గూడ నొకటే వాక్యములో వర్ణించుట హేత్వలంకార మనఁబడును. హేతుమంత మనఁగా, హేతుసాధ్యము. అనఁగా హేతువువలన నగుపని. హేతువును, హేతువువలననగుపనిని, ఒక్కవాక్యమున వర్ణించితి మేని హేత్వలంకార మగును.

ఉ. స్త్రీల మానచ్ఛేదము చేయుటకొఱకుఁ జంద్రుఁ డుదయించుచున్నాఁడు.

ఇచ్చటఁ జంద్రోదయము హేతువు. స్త్రీమానచ్ఛేదము చంద్రోదయమువలన నగుపని. ఈరెండు నొకవాక్యమునఁ జెప్పఁబడినవి. కనుక

హేత్వలంకారము. హేతువు చెప్పి, తత్సాధ్యమైన పనినిఁగూడఁ జెప్పుట ఫలాంతర నిషేధముకొఱకని తెలిసికొనవలయును.

హేతుహేతుమతోరైక్యం హేతుం కేచిత్ప్రచక్షతే,
లక్ష్మీవిలాసా విదుషాం కటాక్షా వేఙ్కటప్రభోః!

అస్యైవ లక్షణాన్తరమాహ. హేత్వితి. హేతుహేతుమతోః కారణకార్యయోరైక్యమభేదం కేచిత్కవయః హేతుం ప్రచక్షతే కథయన్తి యత్ర కార్యావశ్యంభావ తచ్ఛైఘ్ర్యాదిసూచనాయ హేతుకార్యయోరభేదో వర్ణ్యతే సాపి హేత్వలంకృతిరితి కేచిదాహురిత్యర్థః. ఉదాహరతి. లక్ష్మీతి. హే వేఙ్కటప్రభో వేఙ్కటాచలస్వామిన్ తవ కటాక్షాః విదుషాం పణ్డితానాం సదా త్వత్పదకమలధ్యానవతామిత్యర్థః. లక్ష్మీవిలాసాస్సంపత్సమృద్ధయో భవన్తీత్యర్థః, అత్ర భవత్కటాక్షమాత్రేణైవ జ్ఞానినాం సమృద్ధయో భవన్తీతి వక్తవ్యే కార్యశైఘ్ర్యాది సూచనాయ కటాక్షా ఏవ లక్ష్మీవిలాసా ఇత్యభేదవర్ణనాద్భవతి హేత్వలంకారః.

ఇత్థం శతమలంకారా లక్షయిత్వా నిదర్శితాః. 168
ప్రాచామాధునికానాం చ మతాన్యాలోచ్య సర్వశః,

ఉక్తానలంకారాన్ సంకలయ్య నిగమయతి ఇత్థమితి. స్పష్టమ్.

ఇతి శ్రీబుధరఞ్జనీవ్యాఖ్యా వ్యాఖ్యానసహితః
చన్ద్రాలోకస్సమాప్తః.

హేతువునకు, హేతుమంతమునకు నైక్యము చెప్పినను హేత్వలంకార మగునని భట్టలోల్లటప్రభృతులగు నాలంకారికులు చెప్పుదురు హేతుమంత మనఁగా హేతువువలన నగు పని.

ఉ. వేంకటప్రభువుయొక్క కటాక్షములు, విద్వాంసులకు లక్ష్మీవిలాసములు.

కటాక్షములు హేతువు. హేతువైన కటాక్షములవలనఁ గలుగునవి లక్ష్మీవిలాసములు. ఆయనకటాక్షమువలన విద్వాంసులకు సంపద కలుగు నని భావము. ఈయుదాహరణములోఁ గటాక్షములే లక్ష్మీవిలాసములు (సంపద్విలాసములు) అని యభేదోక్తి చెప్పఁబడినది. కనుక హేత్వలంకారము.

అక్కిరాజు ఉమాకాంతంగారిచే రచియింపఁబడిన

చంద్రాలోకవివరణము ముగిసెను.

378

H·202

4

చెన్నపురి: వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్‌వారి
'వావిళ్ల' ప్రెస్సున ముద్రితము—1938.

# సంస్కృతగ్రంథములు.

## సంస్కృతకావ్యములు.

| | ప్రతి 1-కి రు. | అ. |
|---|---|---|
| ఋతుసంహారము, ఆంధ్రటీకాతాత్పర్యసహితము ... | 0 | 8 |
| కాదంబరి, మేలుప్రతి ... | 1 | 8 |
| కుమారసంభవము, సవ్యాఖ్యానము, మేలుప్రతి ... | 0 | 14 |
| ,, సంస్కృతాంధ్రటీకాతాత్పర్యసహితము ... | 1 | 8 |
| గీతగోవిందము, (అష్టపది) ఆంధ్రటీకాతాత్పర్యవివరణసహితము | 1 | 4 |
| కవిరాక్షసీయము, ద్వ్యర్థికావ్యము, సంస్కృతాంధ్ర టీకాతాత్పర్యసహితము ... | 0 | 12 |
| దశకుమారచరిత్రము, క్రొత్తకూర్పు ... | 0 | 12 |
| నైషధము, సవ్యాఖ్యానము, 6 సర్గలు ... | 1 | 0 |
| నీతిశాస్త్రము, ఆంధ్రతాత్పర్యసహితము ... | 0 | 2 |
| పుష్పబాణవిలాసము, సంస్కృతాంధ్రవ్యాఖ్యానసహితము | 0 | 4 |
| ప్రశ్నోత్తరరత్నమాల, సటీకాతాత్పర్యము ... | 0 | 8 |
| సంస్కృత (నాగరిలిపి) బాలశిక్ష ... | 0 | 3 |
| బిల్హణచరిత్ర, సటీక, చక్కనికూర్పు ... | 0 | 8 |
| భర్తృహరిసుభాషితము, సాంధ్రపద్యతాత్పర్యము ... | 0 | 14 |
| డిటో కాలికోబైండు ... | 1 | 2 |
| డిటో సవ్యాఖ్యానాంధ్రటీకాతాత్పర్యము, ఏనుఁగు లక్ష్మణకవి, ఏలకూచి బాలసరస్వతి, పుష్పగిరి తిమ్మన ఈముగ్గురి ఆంధ్రపద్యములుగూడ నిందు చేర్పఁబడినవి. | 2 | 0 |
| భాషామంజరి, సటీకాతాత్పర్యము ... | 0 | 4 |
| భారవి, సవ్యాఖ్యానము, 9 సర్గలు ... | 0 | 12 |
| భోజచరిత్ర, ఆంధ్రటీకాతాత్పర్యసహితము ... | 1 | 8 |
| మాఘము, సవ్యాఖ్యానము, 6 సర్గలు, చక్కనికూర్పు ... | 1 | 0 |
| ,, ,, 7-12 సర్గలు, పాతప్రతి | 0 | 8 |

| | | ప్రతి 1-కి రూ. | అ. |
|---|---|---|---|
| మాఘము, 3 సర్గలు, సమాసతాత్పర్యసంస్కృతాంధ్ర వ్యాఖ్యానసహితము | ... | 2 | 0 |
| మేఘసందేశము, సవ్యాఖ్యానము | ... | 0 | 6 |
| ,, సంస్కృతాంధ్రవ్యాఖ్యానసహితము, చిన్నసైజు | | 0 | 12 |
| రఘువంశము 6 సర్గలు, పదచ్ఛేద అర్థ ఆకాంక్ష శబ్ద సమాస తాత్పర్య వ్యాఖ్యానసహితము | ... | 5 | 0 |
| రఘువంశము 10 సర్గలు, సవ్యాఖ్యానము | ... | 1 | 0 |
| విక్రమార్కచరిత్ర, ఆంధ్రటీకా తాత్పర్యసహితము | ... | 1 | 0 |
| హంససందేశము, సవ్యాఖ్యానము | ... | 0 | 5 |
| హితోపదేశము, చక్కనికూర్పు | ... | 0 | 8 |

## నా ట క ము లు.

| | | | |
|---|---|---|---|
| ఉత్తరరామచరిత్రము, సవ్యాఖ్యానము | ... | 1 | 0 |
| వేణీసంహారము, సవ్యాఖ్యానము, నూతనముద్రితము | ... | 1 | 4 |
| శాకుంతలనాటకము, సవ్యాఖ్యానము, క్రొత్తకూర్పు | ... | 1 | 8 |

## భరతశాస్త్రము.

| | | | |
|---|---|---|---|
| అభినయదర్పణము, సాంధ్ర తాత్పర్యము | ... | 1 | 0 |
| భరతరసప్రకరణము, సాంధ్ర తాత్పర్యము | ... | 0 | 8 |

## భాణములు.

| | | | |
|---|---|---|---|
| పంచబాణవిజయము, చక్కనికూర్పు | ... | 0 | 4 |
| వసంతతిలకభాణము, చక్కనికూర్పు | ... | 0 | 4 |

## చంపూగ్రంథములు.

| | | | |
|---|---|---|---|
| భారతచంపు, సవ్యాఖ్యానము, నూతనముద్రితము | ... | 2 | 0 |
| రామాయణచంపు, సవ్యాఖ్యానము | ... | 2 | 0 |
| విశ్వగుణాదర్శచంపు, సవ్యాఖ్యానము, క్రొత్తకూర్పు | ... | 1 | 0 |

వావిళ్ల రామస్వామిశాస్త్రులు, అండ్ సన్స్,
292, ఎస్ప్లనేడ్, మదరాసు.